Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: పూర్ణిమ ఉ. 6.40 వరకు, అనంతరం బహుళ విదియ తె. 3.50 వరకు; నక్షత్రం: ఉత్తర రా.10.25 వరకు, అనంతరం హస్త; అమృతకాలం: సా. 3.20 నుండి 4.55 వరకు; వర్జ్యం: ఉ.7.36 వరకు; దుర్ముహూర్తం: ఉ. 6.00 నుండి 7.36 వరకు; రాహుకాలం: ఉ. 9.00 నుండి 10.30 వరకు; యమగండం: మ. 1.30 నుండి 3.00 వరకు;

సంపుటి:56 • సంచిక:321 • శనివారం 3 మార్చి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+4 • వెల: 5.00 • Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad



తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో శుక్రవారం ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న గ్రేహౌండ్స్ పోలీసులు

భారీ ఎన్‌కౌంటర్

10 మంది మావోల మృతి

ఆరుగురు మహిళలు • మృతుల్లో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్, అతని భార్య? • గ్రేహౌండ్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ మృతి • 2 గంటల పాటు ఏకబిగిన ఎదురుకాల్పులు • పెద్దమొత్తంలో ఆయుధాలు స్వాధీనం

పోరాడి ఓడిన పోలీస్



ఎన్‌కౌంటర్‌లో మరణించిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం , ప్రభన్యూస్: మావోయిస్టులకు మరోసారి కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన పూజారి కాంకేడ్ వద్ద శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనలో గ్రేహౌండ్ కానిస్టేబుల్ ఒకరు మృతి చెందారు. ఇటీవల కాలంలో మావోయిస్టుల కార్యకలాపాలు సరిహద్దు ప్రాంతాల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో మావోయిస్టుల ప్రాబల్యాన్ని అరికట్టేందుకు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన పోలీస్ ఉన్నతాధికారులు ఇటీవల కాలంలో సమావేశ మయ్యారు. ఈ సరిహద్దుల్లోనే మావోయిస్టులు కార్యకలాపాలు నియంత్రించేందుకు జాయింట్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇరు రాష్ట్రాల పోలీసులు సరిహద్దు ప్రాంతాల్లో కూంబింగ్‌ను విస్తృతం చేశారు. ఈ కూంబింగ్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన బీజాపూర్ జిల్లా పూజారి కాంకేడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పోలీసులకు తారసపడ్డారు. పోలీసులపై కాల్పులు జరపడంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఘటనలో పాల్గొన్న గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ మృతిచెందాడు. మృతుల్లో 6 మహిళా మావోయిస్టులు ఉండగా, నలుగురు పురుషులు ఉన్నారు.

హరిభూషణ్‌పై రూ.30 లక్షల రివార్డు

2 లో

హెలీకాప్టర్ ద్వారా ఇద్దరు మావోల మృతదేహాలు తరలింపు

ఎదురుకాల్పుల్లో మృతి చెందిన ఇరువురు మావోయిస్టుల మృతదేహాలను సంఘటనా స్థలం నుంచి హెలీకాప్టర్‌లో భద్రాచలం తరలించారు. వీరితో పాటు మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ మృతదేహాన్నికూడా భద్రాచలం తీసుకువచ్చారు. మావోల ఎదురు కాల్పుల్లో మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ➪ 2వ పేజీలో...

భద్రాచలంలో పోస్టుమార్టం జరపండి

వీడియో తీయండి • రాష్ట్ర హోంశాఖకు హైకోర్టు ఆదేశం

2 లో

పసుపు రైతులకు శుభవార్త

స్పైసెస్ పార్క్ ఏర్పాటుకు సహకరిస్తాం

మంత్రి కేటీఆర్‌కు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర సర్కార్ విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కొద్దికాలం కిందట పరిశ్రమల శాఖ మంత్రి కె.టి. రామారావు రాసిన లేఖకు కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు ప్రతిస్పందించారు. కేంద్ర స్పైసెస్ బోర్డు ఆఫీసులో తెలంగాణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని తెలియజేస్తూ కేటీఆర్‌కు లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే ట్రైడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్ పథకం కింద పసుపు కొరకు ప్రత్యేకంగా ఒక స్పైసెస్ పార్క్‌ను నెలకొల్పుతామని చెప్పారు. పసుపు పంట మార్కెటింగ్, రీసెర్చ్ ద్వారా పంట అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రాల వ్యవసాయ శాఖలపై ఉంటుందని సురేష్ ప్రభు లేఖలో పేర్కొన్నారు. స్పైసెస్ బోర్డు ద్వారా పసుపుతో పాటు ఇతర సుగంధ ద్రవ్యాల ఎగుమతులు, నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ కవిత సురేష్ ప్రభును కలిసి పసుపు బోర్డు స్థాపనకు సహకరించాలని కోరారు. స్పైస్ పార్క్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 42 ఎకరాల భూమిని కేటాయించి, రూ.30 కోట్లు మంజూరు చేసిందనీ మంత్రికి వివరించారు. స్పందించిన కేంద్ర మంత్రి సురేశ్ ప్రభు కేంద్రం తరపున రూ. 20 కోట్లు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

కృష్ణా జలాలపై సర్దుకుపోదాం

లభ్యత నీరు 33 టీఎంసీలు • తెలంగాణకు 24 టీఎంసీలు.. ఏపీకి 9 టీఎంసీలు • బోర్డు త్రిసభ్య కమిటీలో చర్చ • ఎల్లుండి తుది నిర్ణయం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: వేసవి కాలం సమీపించింది. రిజర్వాయర్ల లో నీటినిలువలు అంతంతమాత్రమే ఉన్నాయి. మరో వైపు తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులకింద సాగు చేసిన రబీ పంటలకు ఇంకా ఒకటి రెండు తడుల నీరు అవసరం ఉంది. ఈ నేపద్యంలో శుక్రవారం కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. జలసౌధలోని కృష్ణా బోర్డు కార్యాలయంలో బోర్డు సభ్యకార్యదర్శి పరాశరన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధర్, ఏపీనుంచి ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు పాల్గొని కృష్ణాబేసిన్ పరిధిలో నీటినిలువలు, రెండు రాష్ట్రాల సాగు , ➪ 5వ పేజీలో...

హస్తినకు విభజన సెగ

గవర్నర్‌కు ఢిల్లీ పిలుపు



• హుటాహుటిన రావాల్సిందిగా హోంశాఖ ఆదేశం
• నేడు ఢిల్లీకి గవర్నర్ • విభజన సమస్యలపై కేంద్రానికి నివేదిక
• రెండ్రోజులపాటు అక్కడే బస
• ప్రధానిని కలిసే అవకాశం?

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌ను హుటాహుటిన ఢిల్లీ బయలుదేరి రావాలని కేంద్ర హోంశాఖ సమాచారం అందించినట్టు తెలుస్తోంది. దీంతో గవర్నర్ శనివారం ఉదయం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. విభజన సమస్యలపై పోరాడేందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రశేఖర రావు, చంద్రబాబు నాయుడులు నిర్ణయించడంతో పాటు ఈనెల 5వ తేదీనుంచి ప్రారంభమవుతున్న లోక్‌సభ రెండో విడత సమావేశాలను అడ్డుకోవాలని చంద్రబాబు నిర్ణయించిన సంగతి తెలిసిందే. విజయవాడలో శుక్రవారం సుదీర్ఘంగా సాగిన పార్లమెంటరీ పార్టీ భేటీలో కేంద్రంపై యుద్ధాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో తెరాస ఎంపీలతో సీఎం చంద్రశేఖరరావు సమావేశం కానున్నారు. రాష్ట్రానికి రావలసిన నిధులు, కాళేశ్వం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టాలని ప్రతిపాదించారు. విభజన సమస్యలపై గవర్నర్ నరసింహన్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాలకు చెందిన మంత్రుల కమిటీ పలు దఫాలు సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చర్చించిన అంశాలను, తీసుకున్న నిర్ణయాలను గవర్నర్ నివేదిక రూపంలో కేంద్ర హోంశాఖకు అందజేసే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నిధులు, ఉద్యోగాల పంపిణీతో పాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై గవర్నర్ ఢిల్లీ పర్యటనలో చర్చించే వీలుందని ప్రచారం జరుగుతోంది. విభజన అంశాలకు సంబంధించి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఈనెల 5న ఢిల్లీకి రావాలని హోంశాఖ ఇప్పటికే ➪ 3వ పేజీలో...

చంద్రబాబుకు అమిత్ షా ఫోన్

• ఢిల్లీ రావాలంటూ ఆహ్వానం • 5న చర్చిద్దామని ప్రతిపాదన
• బృందాన్ని పంపిస్తానని ఏపీ సీఎం హామీ

అమరావతి, ఆంధ్రప్రభ: ఒకవైపు కేంద్రంపై పోరాటానికిసంబంధించిన అజెండాతో పార్లమెంట్ సభ్యుల సమావేశాన్ని నిర్వహిస్తున్న తరుణంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా నుంచి ఫోన్ రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విభజన చట్టంలోని సమస్యలు, నిధులు, ప్రాజెక్టుల విషయమై చర్చిం చడానికి సిద్ధంగా వున్నామని, ఒకసారి ఢిల్లీకి రావాలంటూ చంద్రబాబును ఆహ్వానించారు. ఏ.పి.పై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్న అమిత్‌షా కేంద్రం ఎప్పుడూ సత్సంబంధాలనే కోరుకుంటోందని పేర్కొన్నట్టు సమాచారం. ఇప్పటికే క్రితం రోజు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సమక్షంలో ➪ 3వ పేజీలో...

మిచిగాన్ వర్సిటీలో కాల్పులు



ఇద్దరు మృతి నిందితుడి కోసం గాలింపు

3

మారణహోమాలు.. ఆర్తనాదాలు

ఆదుకునే రెడ్‌క్రాస్ ఏదీ?



సిరియా శరణార్థి శిబిరంలో సేవలందిస్తున్న ఐరాస రెడ్‌క్రాస్ సిబ్బంది (ఫైల్)

మందగించిన సేవాసంస్థల పనితీరు
ప్రజల్లో కొరవడుతున్న సేవాభావం
నిర్వీర్యమవుతున్న స్కౌట్స్ & గైడ్స్
సమాచార విప్లవంతో ఆకాంక్షల్లో మార్పు
సేవాసంస్థలు క్రియాశీలకమవ్వాలి
హక్కుల సంస్థల ఆశాభావం

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచం ఇప్పుడు కూడా దాదాపు అదే స్థాయి అంతర్గత విపత్తుల్ని ఎదుర్కొంటోంది. వివిధ దేశాల్లో మారణహోమాలు సాగుతున్నాయి. లక్షలాదిమంది విగతజీవులవుతున్నారు. కోట్లాది మంది క్షతగాత్రులవుతున్నారు. ప్రపంచ యుద్ధ సమయంలో రెండు పక్షాలు పరస్పరం దాడులకు పాల్పడితే ఇప్పుడు అందుకు భిన్నంగా ఒకేదేశంలో ప్రభుత్వ దళాలు, ఉగ్రమూకలు, తిరుగుబాటుదార్ల మధ్య దాడులు సాగుతున్నాయి. వీటిలో సాధారణ పౌరులు బలైపోతున్నారు. అంతర్జాతీయ ఆర్థిక, శాంతి అంశాల అధ్యయన సంస్థ ఇటీవల 162 దేశాల్లో పరిస్థితుల్ని స్వయంగా పరిశీలిస్తే 18దేశాల్లో జనజీవనం అస్తవ్యస్థంగా ఉన్నట్లు గుర్తించింది. ఇవన్నీ అంతర్గత యుద్ధంతో సతమతమౌతున్నాయి. కానీ దురదృష్టవశాత్తు ప్రపంచయుద్ధాల సమయంలో మృతులు, క్షతగాత్రులకు అందిన సేవలు మాత్రం ఇప్పుడు వీరెవరికీ లభించడం లేదు. రెడ్‌క్రాస్ వంటి అంతర్జాతీయ సేవా సంస్థ ➪ 3వ పేజీలో...

ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు నేడే

త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ కౌంటింగ్ • త్రిపురలో బీజేపీదే గెలుపు అంటూ ఎగ్జిట్‌పోల్స్

11



పాస్ పుస్తకాలకు అష్టకష్టాలు..!


ఒక్క బిడ్ రాక ఇబ్బందులు
మరోసారి గడువు పెంపు
ఈ నెల 5కు టెండర్ గడువు పెంపు
కొనసాగుతున్న ఆన్‌లైన్ ఇబ్బందులు
ఫొటోలు, ఆధార్ కార్డుల సేకరణ మరింత క్లిష్టం

వివరాలు 3లో...



రష్యా-అమెరికా యుద్ధోన్మాదం

మేం తల్చుకుంటే విధ్వంసమే
లక్ష్యం ఎక్కడున్నా దాడి పక్కా
అణ్వాయుధాలతో పుతిన్ వీడియో ప్రదర్శన
అమెరికాకు పరోక్ష హెచ్చరిక



3 లో



మేం దేనికైనా సిద్ధమే
మీ బెదిరింపులకు వెరవం
మా సైనిక శక్తి తిరుగులేనిది
దేశాన్ని కాపాడుకుంటాం
రష్యాకు పెంటగాన్ జవాబు



కించపరచాలన్న ఉద్దేశం లేదు

• ప్రధానిపై కేసీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ కవిత వివరణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు టిఆర్ఎస్‌ను ఇరకాటం లో పడేశాయి. ఆయన మాటలను సమర్థించలేక టిఆర్ఎస్ నేతలు ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం మంత్రి కెటిఆర్ తన తండ్రి నోరు జారాడని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు చెప్పి లైట్‌గా తీసుకోవాలని కోరారు. శుక్రవారం రంగంలోకి దిగిన ఎంపి కవిత తండ్రిని వెనకేసుకొచ్చారు. మాటల మధ్యలో మాట దొర్లిన విషయం వాస్తవమేనని, అంతేకాని సంకుచిత స్వభావంతో ప్రధానిని అవమానించాలన్న ఉద్దేశ్యం ఏ మాత్రం లేదన్నారు. ప్రధాన మంత్రి గారు అనడానికి బదులు పొర పాటుగా ప్రధాన మంత్రి గాడు అని వచ్చిందన్నారు. ప్రధానిని అవమా నించడమంటే మనల్ని మనం అవమానించుకున్నట్లేనని మాకు తెలుసన్నారు.

ప్రధాన మంత్రి అంటే తమకెంతో గౌరవం అని పేర్కొన్నారు. రైతుల వేదనను చూడలేకే కెసిఆర్ ఆవేదనతో మాట్లాడారని సమర్థించారు. ఏమీ లేని అంశాన్ని పట్టుకుని బిజెపి నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దావోస్‌లో 600 కోట్ల ప్రజలు తనకు ఓట్లేశారని ప్రధాని మోడీ కామెంట్ చేశారని, అయితే భారతదేశంలో ఉన్నది కేవలం 130 కోట్ల మందేనని ఆమె పేర్కొన్నారు. దీనిపై మేం అదెలా సాధ్యమని మాట్లాడామా అని అన్నారు. పెద్ద బహిరంగసభల్లో కొన్నికీలకమైన అంశాలపై మాట్లాడే సమయంలో తప్పులు దొర్లుతుంటాయని పేర్కొన్నారు. దీన్ని అర్థం చేసుకోలేని బిజెపి నేతలు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్టీని బలోపేతం చేద్దాం

• నిర్మలాసీతారామన్‌తో రాష్ట్ర బీజేపీ నేతల చర్చలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ భాజపా రాష్ట్ర నేతలు సమావేశమయ్యారు. శుక్రవారం దివంగత నేత వి. రామారావు ఇంట్లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో పార్టీనీ బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలు చర్చించారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీ పట్ల సీఎం కేసీఆర్ ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలు, వాడిన పదజాలాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ప్రధాని పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడంపై పలువురు నేతలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం, రాష్ట్రంలో పార్టీని ఏ విధంగా పటిష్టం చేయాలన్న అంశంపై కేంద్రమంత్రితో నేతలు సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు చేరవేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రం రాష్ట్రా నికి ఇస్తున్న నిధులు, వివిధ అభివృద్ధి పథకాల్లో అందిస్తున్న సహకారం...తదితర అంశాలపై కేంద్ర మంత్రులు శాఖల వారిగా సమీక్షలు నిర్వహించేలా చూస్తామని ఈ సందర్భంగా మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర నాయకులకు హామీఇచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం ఎన్నో చర్యలుచేపడుతోందని, అనేక అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్రియాశీలంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కేంద్రమంత్రులు తరుచుగా తెలంగాణలో పర్యటించి సమీక్షలు, సమావేశాలు నిర్వహించేలా చూస్తానని రాష్ట్ర నేతలకు ఆమె భరోసా కల్పించారు. ప్రధాని పట్ల కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్య లను ఆయన వెంటనే ఉపసంహరించు కోవాలని, ఒకవేళ పొరపాటున ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు అయితే...దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని సమావే శంలో పాల్గొన్న పలువురు నేతలు డిమాండ్ చేశారు.

కేంద్రం చేపడుతున్న అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ పథకాల పట్ల పార్టీ కార్యకర్తలకు విశదీకరించడానికి...వచ్చే పార్లమెంట్ సమావేశాల తరువాత మళ్ళీ రాష్ట్రా నికి వస్తానని మంత్రి నిర్మలా సీతారామన్ పార్టీ నాయకులకు చెప్పినట్లు సమాచారం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్, శాసనసభా పక్ష నాయ కుడు కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ఎన్వీఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ రాంచందర్ రావు తదితరులు హాజరయ్యారు.

కేసీఆర్ చవకబారు మాటలతో రాష్ట్ర పరువు తీశారు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రధాని నరేంద్రమోదీపై ముఖ్యమంత్రి కేసీఆర్ చవకబారు విమర్శలు చేసి తెలంగాణ పరువు తీశారని భాజపా సీనియర్ నాయకుడు నల్లు ఇంద్రసేనారెడ్డి విమర్శిం చారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఉపసంహరిం చుకునేంత వరకు భాజపా పోరాటం చేస్తుందని హెచ్చరించా రు. శుక్రవారం నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో పలువురు పార్ట నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంద్రసేనారెడ్డి మాట్లా డుతూ....కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను చూడలేకనే సిం కేసీఆర్ ఒకింత కఠినంగా మాట్లాడాల్సి వచ్చిందని నిజామాబాద్ ఎంపీ కవిత చెప్పడంపై మండిపడ్డారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని దుయ్యబట్టారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం ఇస్తున్న నిధులను కేసీఆర్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ...వారి ఉసురు పోసుకుంటున్నదన్నారు. ఈ విషయాలపై సిఎం కేసీఆర్‌ను కవిత ఎందుకు నిలదీయం లేదని ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాలుగా రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ఏంచేశారని ఆయన నిలదీశారు. రైతు రుణమాఫీ చేయని వారు, రైతులకు బేడీలు వేసిన ఘనత దేశంలోఒక్క కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత కారణంగా రైతులు ఒకపక్క ఆత్మహత్యలు చేసుకుంటుంటే....ఏనాడైనా సిఎం కేసీఆర్ వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు కృషి చేశారా? అని అడిగారు. కనీసం ఆత్యహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని సిఎం కేసీఆర్‌గానీ....ఆయన మంత్రివర్గ సభ్యులు పరామర్శించిన దాఖలాలు కూడా లేవన్నారు. రైతులు పడుతున్న సమస్యలను చూడలేక మాట్లాడారని కవిత వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

భారీ ఎన్‌కౌంటర్

10 మంది మావోల మృతి



(మొదటిపేజీ తరువాయి)

ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ మృతదేహం వద్ద నివాళులర్పించారు. సుశీల్ కుమార్ సేవలను కొనియాడారు.

ఎన్‌కౌంటర్ మృతుల వివరాలను ప్రకటిస్తాం : ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ మృతుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన సంఘటన వివరాలను వెల్లడించారు. సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టేందుకు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా సరిహద్దు ప్రాంతమైన బీజాపూర్ జిల్లా పూజారి కాంకేడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పోలీసు బలగాలకు తారసపడ్డారన్నారు. పోలీసులపై మావోయిస్టుల కాల్పులు జరపగా పోలీసులు సైతం ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపారన్నారు. ఈ కాల్పుల్లో 10 మావోయిస్టులు మృతి చెందినట్లుఎస్పీ తెలిపారు. కూంబింగ్‌లో పాల్గొన్న గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతి చెందిన 10 మావోల్లోనే ఇద్దరు మృత దేహాలతో పాటు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతదేహాన్ని హెలీకాప్టర్ ద్వారా భద్రాచలం తరలించామన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మరో 8 మంది మృతదేహాలను తరలించేందుకు వాతావరణం అనుకూలించక పోవడంతో శనివారం తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. మృతిచెందిన వారి వివరాలు ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. సరిహద్దు ప్రాంతంలో పోలీసు బలగాలు ఇంకా కూంబింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీపేర్కొన్నారు. సంఘటనా స్థలంలో మావోయిస్టుల వద్ద ఆయుదాలు, నగదు, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ భాస్కరన్, భద్రాచలం ఏఎస్పీ సునీల్ దత్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పెద్దమొత్తంలో ఆయుధాలు స్వాధీనం

ఎన్‌కౌంటర్ ప్రదేశంలో పోలీసులు పెద్దమొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఏకే 47, ఎస్సాల్లార్, త్రినాట్‌త్రి, ఐదు ఇన్సాఫ్ రైఫిల్స్, రెండు సింగిల్‌బోర్ రైఫిల్స్, మూడు క్లైమర్ మైన్స్, ఆరు రాకెట్ బాంబులు, రెండు సోలార్ ప్లేట్లు, సోని రేడియో, రూ. 41వేల నదదు, పార్టీసాహిత్యం లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ భారీ మూల్యాన్ని చెల్లించుకుంది. కొంతకాలంగా భీజాపూర్ జిల్లా కేంద్రంగా చేసుకుని రెండు రాష్ట్రాల్లో కార్యాకలాపాలను కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీకి తాజా ఎన్‌కౌంటర్‌తో ఎదురు దెబ్బ తగిలింది. మృతుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఇద్దరు ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్ దంపతులు, మరో నేత బడే చొక్కారావు ఆలియాస్ దామోదర్ ఉన్నట్లుగా తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన యాప నారాయణ ఆలియాష్ హరిభూషణ్ మావోయిస్టు పార్టీలో అంచెలంచెలుగా కీలక నేతగా ఎదిగారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్ర పార్టీకి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన సతీమణి గంగారం గ్రామానికి చెందిన జజ్జరి సమ్మక్క ఆలియాస్ శారధ కూడా ఎన్‌కౌంటర్‌లో మృతిచెందినట్లుగా ప్రచారం సాగుతోంది. కాగా మరో నేత చొక్కారావు ఆలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. దామోదర్ గతంలో ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలు (కెకెడబ్ల్యూ) కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల కార్యదర్శిగా కొనసాగుతున్నారు.







భద్రాచలంలోనే శవపరీక్షలు

• ఆ ప్రక్రియను వీడియో తీయండి • తెలంగాణ హోంశాఖకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్ కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలకు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలని హైకోర్టు తెలంగాణ హోంశాఖను ఆదేశించింది. అది సాధ్యం కాని పక్షంలో తెలంగాణలోని ఏ జిల్లాలో అయినా ఇద్దరు డాక్టర్లున్న ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే ఆ ఇద్దరు వైద్యుల్లో ఒకరు, ఫోరెన్సిక్ నిపుణుడై ఉండాలని హైకోర్టు తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోస్టుమార్టం ప్రక్రియ మొత్తాన్ని వీడియో, ఫోటోలను తీయాలని కూడా హైకోర్టు ఆదేశించింది. మృతుల వేలిముద్రలు సేకరించి రసాయన విశ్లేషణ (కెమికల్ అనాలిసిస్)కు పంపాలని హైకోర్టు సూచించింది. శవపరీక్ష నివేదికను రెండు వారాల్లో తమకు సమర్పించాలని తెలంగాణ హోంశాఖ మఖ్యకార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ కె.విజయ లక్ష్మితో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. ఎన్‌కౌంటర్ పై దర్యాప్తును సిట్/ సీబీఐ కి అప్పగించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ పౌర వాక్కుల సంఘం అధ్యక్షుడు గడ్డం.లక్ష్మణ్ హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో అత్యవసర ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు . ఈ సందర్భంగా తెలంగాణ అదనపు అడ్వకేట్ జనరల్ జె.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ...తెలంగాణ సరిహద్దుల వెలుపల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పోలీసులకు - మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయన్నారు. ఈ ఎన్ కౌంటర్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఊసూర్ ప్రాంతంలోని పూజారికంకర్ పోలీసు ఠాణా పరిధిలో జరిగిందని తెలిపారు. భద్రతా కారణాల వల్ల రెండు మృతదేహాలకు భద్రాచలం ప్రభుత్వాసుపత్రిలోనే శవపరీక్ష నిర్వహించేలా చూడాలని ఛత్తీస్‌గఢ్ పోలీసులు తెలంగాణ పోలీసులను కోరినట్లు తెలిపారు. అందువల్లనే ఆ రెండు మృతదేహాలను భద్రాచలం ఆస్పత్రికి తరలించినట్లు విన్నవించారు.

పిటిషనర్ తరపున న్యాయవాది వి.రఘునాథ్ వాదనలు వినిపిస్తూ.. ఈ ఎదురు కాల్పుల్లో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసులు సంయుక్తంగా పాల్గొన్నారన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించేలా తెలంగాణ హోంశాఖను ఆదేశించాలని అభ్య ర్థించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మృతుల వేలి ముద్ర లు సేకరించి, రసాయన విశ్లేషణకు పంపాలన్నారు. అలాగే శవపరీక్ష ఫోరెన్సిక్ నిపుణుల చేత జరిపించాలని, శవపరీక్ష నిర్వహించే సమయంలో పోలీసులను అనుమతించరాదన్నారు. ఘటనపై దర్యాప్తును సీబీఐ / ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు.

పోలీసుశాఖకు సుశీల్ కుమార్ స్ఫూర్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఖమ్మం జిల్లా చర్ల ప్రాంతంలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని పౌర హక్కుల సంఘాల నేతలు పేర్కొన డాన్ని రాష్ట పోలీసు అధికారుల సంఘం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమైతే సుశీల్ కుమార్ ఎందుకు అమరు డయ్యాడో చెప్పా లని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను భయభ్రాం తులకు గురి చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించేకూల్చుడు, పేల్చుడు, చంపుడు ఇంకెన్నాళ్ళని నిలదీశారు. మావోయిస్టులకు మాత్రమే పౌరహక్కులుంటాయాని, వాటిని మాత్రమే కాపాడాలని, పోలీసులకు పౌరహక్కులు ఉండవని తేల్చిన పౌర హక్కుల సంఘాల వైఖరి మారాలన్నారు. తీవ్రవాదుల కొమ్ము కాయడం ఎంత వరకు సమంజసమన్నారు. సుశీల్‌కుమార్ కుటుంబానికి రూ.40లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.



చనిపోయిన సుశీల్‌కుమార్

మేకవనంపల్లిలో విషాద ఛాయలు



వికారాబాద్, ప్రభన్యూస్ : గ్రేహౌండ్స్ పోలీసులకు - మావోయిస్టులకు ఎదురెదురుగా జరిగిన కాల్పులలో గ్రేహౌండ్స్ జవాన్ మరణించారు. వికారా బాద్ జిల్లా, మొమిన్‌పేట మండలం మేకవనంపల్లి గ్రామంలో నివసిస్తూ విద్య నభ్యసించిన బోపన పల్లి సుశీల్ కుమార్(28) సాధారణ కానిస్టేబుల్‌గా 2004 నుంచి విధులు నిర్వహిస్తూ 2015లో గ్రేహౌండ్స్ లోకి మారారు. బీదర్ కు చెందిన శారద విజయ కుమార్‌ల ఏకైక కుమారుడు సుశీల్ కుమార్ కాగా ఆయనతో పాటు అక్క, చెల్లెలు ఉన్నారు. మొమిన్ పేట మండలం, మేక వనపల్లి గ్రామానికి తన మేన మామల వద్దకు వచ్చిన సుశీల్ కుమార్ 1 నుంచి 5 వరకు మేకవనంపల్లిలో అనంతరం 6 నుంచి 8 వ తరగతి వరకు చిల్కూర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివి అనంతరం తిరిగి 10 వతరగతి వరకు మేకవనంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించారు. జూనియర్ కళాశాల సహితం మేకవనంపల్లిలో ఉంటు సదాశివపేటలో విద్య నభ్యసించారు. భార్య డాక్టర్ సుష్మా, కూతురు శశి(4) ఉన్నారు. తల్లి వృత్తి రీత్యా ఐసిడిఎస్ సూపర్ వైజర్‌గా రిటైర్ కాగా తండ్రి టైలర్‌గా జీవనం సాగిస్తున్నారు. సుశీల్ కుమార్ స్వస్థలం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ కావటంతో మృతదేహాన్ని ప్రభుత్వం బీదర్‌కు తరలించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

మూడు నెలల పోరులో గ్రేహౌండ్స్ పైచేయి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తమ సత్తాను చాటుతున్న మావోయిస్టులు తెలంగాణ లోనూ తమ పూర్వ వైభవం కోసం గడచిన మూడు మా సాలుగా చేస్తున్న పోరాటమే పూజారి కాంకేడ్ ఎన్‌కౌం టర్. సరిహద్దుల్లో నిత్యం యుద్ధ వాతావరణం, ఎవరి ప్రయత్నాలు వారివి, ఇందులో చివరకి గ్రేహౌండ్స్ పైచేయి సాధించింది. నక్సలైట్లకు ఒకప్పుడు ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలు పెట్టని కోటలుగా నిలిచాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చర్చల పేరుతో మావోయిస్టు ఉద్యమంపై కోలుకోని దెబ్బ పెట్టారు. అప్పటి నుంచి తిరిగి పూర్వవైభవం కోసం మావోయిస్టులు వీలున్నప్పుడల్లా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇందులో భాగంగానే శృతి, సాగర్‌ల మొదటి ఎన్‌కౌం టర్. ఆ తర్వాత కొద్ది రోజుల క్రితం తుపాకుల గూడెం ఎన్‌కౌంటర్. ఉద్యమకారులు ఎంతమంది అసువులు బాసినా మావోయిస్టులు తమ ప్రయత్నాలను ఏ మాత్రం వీడలేదని తాజా ఎన్‌కౌంటర్ రుజువు చేస్తోంది. తెలంగాణలోఉద్యమానికి సరైన పునాదులు లేవని భావించిన రాష్ట్ర నేతలు కొంత మంది ఖమ్మం సరిహద్దులలోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ పరిసర ప్రాంతాలలో మకాం వేసి అదను కోసం చూస్తున్నారు.

ఇందులో భాగంగానే సరిహద్దులలో జరిగే రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకాలను కలిగించారు. ముగ్గురు ఇన్‌ఫార్మర్లను కూడా మావోయిస్టులు హత మార్చడంతో పాటు మణుగూరు ప్రాంతంలోని బిఎస్ఎన్ఎల్ టవర్లను సుజాతక్క దళం పేల్చి వేసింది. మావోయిస్టుల కదలికలపై గట్టి నిఘా పెట్టిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) సమాచారంతో గ్రేహౌండ్స్ దళాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి చివరకు పైచేయిని సాధించారు.

హరిభూషణ్‌పై తప్పించుకున్నాడా?

పూజారి కాంకేడు ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ మావోయిస్టు కార్యదర్శి హరిభూషణ్ అలియాస్ జగన్ మృతిపై పోలీసు అధికారులు తలో మాటను చెబుతున్నారు. హరిభూషణ్ మరణించాడని, అతడిపై 50 కేసులున్నాయని, రూ. 30 లక్షల రివార్డు ఉందని పేర్కొన్న పోలీసు అధికారులు ఆ తర్వాత ఆయన మరణంపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మృత దేహాలను పూర్తిగా పరిశీలిస్తే తప్ప ఆయన గురించి స్పష్టత రాదని అంటున్నారు. మృతులలో హ రిభూషణ్ భార్య సమ్మక్క ఉందని చెబుతున్నా హరిభూషణ్ ఉన్నాడా? లేడా సమాధానం చెప్పలేకపోతున్నారు.

సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఛత్తీస్‌ఘడ్ - తెలంగాణ రాష్ట్రా ల సరిహద్దులలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు కార్యదర్శితో సహా మొత్తం పలువురిని హత్య చేసిన పోలీసులు ఎన్‌కౌంటర్‌గా ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కా సమాచారంతోనే మావోయిస్టు నేతలను సజీవంగా పట్టుకుని ఆ తర్వాత హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించారన్న అనుమానాలు రేకెత్తుతున్న తరుణంలో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజల సమస్య లను ప్రత్యేకించి ఆదివాసీ సమస్యలను పరిష్కరించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి మనుగడనే ప్రశ్నార్థకం చేసే విధానాలను అవలంభిస్తున్నాయన్నారు.

హరిభూషణ్‌పై రూ. 30 లక్షల రివార్డు

దాదాపు 50 వరకు కేసులున్నాయంటున్న పోలీసులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఖమ్మం జిల్లా చర్ల సమీపంలోని తలపలగుట్ట - పూజారి కాంకేడు ప్రాంతంలో గురువారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆ పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్ అలియాస్ జగన్ హతమైనట్లు సమాచారం. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించలేదు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితుడైన హరిభూషణ్ ఉత్తర తెలంగాణ లోని కరీంనగర్, ఖమ్మం, వరంగల్ డివిజన్లలో కార్యకలా పాలు పెంచేందుకు విస్తృతంగా ప్రయత్ని స్తున్నట్లు కొంత కాలంగా పోలీసుల దృష్టిలో ఉంది. ఈయన కదలి కలపై నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూనే ఉన్నా యి. హరిభూషణ్‌పై దాదాపు 50 కేసులున్నాయని, రూ. 30 లక్షల రివార్డు కూడా ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. అగ్ర నేతగా ఎప్పటి నుంచో పోలీసుల హిట్ లిస్టులో ఉన్న హరి భూషణ్ కోసం పలు పర్యాయాలు విస్తృతమైన కూంబింగ్‌ను కూడా నిర్వహించారు.

మావోయిస్టు ప్రాబల్యం ఎక్కువ

ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం పూర్తిగా మావోయిస్టు ప్రాబల్యం అధికం. ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు చురుగ్గా ఉన్నాయని కొంత కాలంగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రా లకు చెందిన పోలీసు బలగాలు సమిష్టి కూంబింగ్‌ను నిర్వహిస్తున్నాయి. మారుమూల గ్రామాలలో పోలీసులు తనిఖీలను కొంత కాలంగా ముమ్మరం చేశారు. తనిఖీలలో వచ్చిన సమాచారంతో మావోయిస్టులు ఈ ప్రాంతంలో తిరుగుతున్నట్లు తెలిసింది. దీంతో వారం రోజులుగా పోలీసులు అటవీ ప్రాంతంలో కూంబింగ్‌ను తీవ్రం చేయడంతో పాటు పరిసర ప్రాంతాలన్నింటినీ బలగాలతో చుట్టుముట్టారు.





రెండేళ్ళ క్రితం ఎన్‌కౌంటర్

సరిగ్గా రెండేళ్ళ క్రితం భద్రాద్రి - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దులలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురు కాల్పులలో సౌత్ సెంట్రల్ జోన్ కార్యదర్శి లచ్చన్నతో పాటు ఏడుగురు దళ సభ్యులు మరణించారు. అప్పట్లో హరిభూషణ్ కూడా మృతి చెందినట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు ప్రకటించాయి. అయితే ఈ ప్రకటనను వెంటనే తెలంగాణ పోలీసులు తోసిపుచ్చారు. దీంతో హరిభూషణ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారని, కీలక నేత కావడంతో ఆయనను రహస్య ప్రాంతానికి తీసుకు వెళ్ళి విచారిస్తున్నారన్న వార్తలు కూడా వెలువడ్డాయి. దాదాపు నాలుగేళ్ళుగా తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు చేసిన ప్రయత్నాలు తాజా ఎన్‌కౌంటర్‌తో సఫలమయ్యాయి.

పోలీసుల నిర్బంధం ఎక్కువ కావడంతో పూజారి కాంకేడ్ ప్రాంతంలో తలదాచుకుంటున్న మావోయిస్టులు ఒక్కొక్కరుగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పారి పోయేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని పట్టుకున్న పోలీసులు మావో యిస్టుల స్థావరం ఆచూకీని తెలుసుకుని అత్యంత పకడ్బంధీగా మావో యిస్టులు దాక్కున్న స్థావరంపై దాడి చేసి సఫలులయ్యారు. ఈ దాడి గురువారం సాయంత్రం నుంచే మొదలైనప్పటికీ రాత్రి పొద్దుపోయిన తర్వాత అసలు కాల్పులు మొదలైనట్లు తెలుస్తోంది. పోలీసుల దాడి నుంచి కూడా కొంత మంది తప్పించుకున్నారని అనుమానిస్తున్న పోలీసులు పరిసర ప్రాంతాలలో గాలింపును తీవ్రం చేశారు.

అధికారులకు ముందే తెలుసా?

పూజారి కాంకేడ్ ప్రాంతంలో మావోయిస్టులను చుట్టిముట్టిన విషయాన్ని కూంబింగ్ బలగాలు ముందుగానే ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేశాయి. ఇక్కడి నుంచి అందిన సూచనల మేరకే కాల్పులు జరిగాయని స్పష్టమవుతోంది. మావోయిస్టులు చాలా మంది ఉన్నారని, వారి వద్ద అధునాతనమైన ఆయుధాలున్నాయన్న విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే మరిన్ని అదనపు బలగాలను రంగంలోకి దించి అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో మావోయిస్టుల స్థావరంపై దాడిని ప్రారంభించారు. ఈ దాడిలో మొత్తం 10 మంది మావోయిస్టులు హతులవగా, అందులో ఆరుగురు మహిళలున్నారని ఎన్‌కౌంటర్ పూర్తయిన తర్వాత తేల్చారు. ఎన్‌కౌంటర్‌లో ఎట్టి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా భద్రాచలంలో, ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్‌లోనూ మరో హెలికాప్టర్‌లను ఉంచారు. అంతేకాకుండా ఏ క్షణంలోనైనా మరిన్ని అదనపు బలగాలను రంగంలోకి దింపేందుకు ఇరు రాష్ట్రా లకు చెందిన అధికారులు సమాయాత్తం చేశారు. ఎన్‌కౌంటర్ ఆపరేషన్ పూర్తయిన వెంటనే హెలికాప్టర్ ద్వారా మృతదేహాలను తరలించడం, బీజాపూర్, భద్రాచలం, కొత్తగూడెంలలో అంబులెన్స్‌లు, అదనపు వాహనాలను కూడా ఉంచారు. మధ్యాహ్నంలోగా శవాలన్నీ భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చాడం సాధ్యమైందని అధికారులు అంటున్నారు.

సంస్కారం గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కాంగ్రె స్ నేతలు నిద్రలేచినప్పటి నుంచి సిఎం కెసిఆర్‌ను, ఆయన కుటుంబ సభ్యుల ను, మంత్రులను తిడుతుంటే సిఎల్‌పి నే త జానారెడ్డి నీతులు వల్లిసు న్నారని వి ద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ధ్వజమె త్తారు. శుక్రవారం టిఆర్ఎస్ఎల్‌పి కార్యాలయంలో జరిగిన మీడి యా సమా వేశంలో ఎంఎల్ఎ గ్యాదరి కిషోర్, ఎంఎ ల్‌సిలు గంగాధర్‌గౌడ్, పూల రవిందర్ తదితరులతో కలిసి మంత్రి మాట్లాడా రు. సంస్కారం గురించి జానారెడ్డి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించిన ట్లుందని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో ఎవరికి వారే తామే పెద్ద నేతలమన్నట్లు ఫీలవుతున్నారని, నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొండాలను మోరీలలో పడేస్తామని ఒకాయనంటే, బట్టలూడదీసి కొడతామని మరొకాయన మాట్లాడారని, అప్పుడు జానారెడ్డి సంస్కారం ఏమైందని నిలదీశారు. తుంగతుర్తి సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడినదానిలో ఎక్కడ కుసంస్కా రం ఉందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారన్నారు. బస్సులో ఉన్న కాంగ్రెస్ నేతలలో కెటిఆర్ కన్న పెద్ద నేతలు ఎవ రున్నారన్నారు. ప్రపంచమంతా తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర విశిష్టతను చాటు తూ ఎన్నో పరిశ్రమలను రాష్ట్రా నికి వచ్చేలా కృషి చేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాదిరిగా కెటిఆర్ దొడ్డిదారిన రాజకీయాలలోకి రాలేదని, ప్రజల కోసం పోరాడిన నేత అని మంత్రి పేర్కొన్నారు. కెటిఆర్ సంస్కారం గురించి మాట్లాడుతున్న జానారెడ్డి ముందుగా తన పక్కన కూర్చునే వారికి సంస్కారం నేర్పాలన్నారు. బస్సు యాత్రలో కాంగ్రెస్ నేతలు కెసిఆర్‌ను తిడుతుంటే ఎందుకు నివారించడం లేదని జానారెడ్డిని ప్రశ్నించారు.

(మొదటిపేజీ తరువాయి)

కూడా తన విధుల్ని పరిమితం చేసుకోవడంతో దాడుల్లో మృతుల దేహాలకు దహన సంస్కారాలు కూడా కొరవడ్డాయి. క్షతగాత్రులకు వైద్యసేవలు అందడం లేదు. లక్షలాదిమంది రోహింగ్యా ముస్లింలు మయన్మార్ ప్రభుత్వ సేనల దాష్టీకానికి గురై ప్రాణాలు అరచేతబట్టుకుని బంగ్లాదేశ్‌కు పారిపోయారు. అక్కడ ప్రభుత్వ శరణార్థి శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ తలదాచుకున్నారు. సిరియాలో ఐసీస్ ఉగ్రమూకల ఏరివేత పేరిట సొంత పౌరులపై కూడా ఆ దేశ రక్షణదళాలు బాంబులదాడి కొనసాగిస్తున్నాయి. ఐక్య రాజ్యసమితి ఆదేశాల్ని కూడా తుంగలో తొక్కి రష్యా ప్రత్యక్షంగా ఈ దాడుల్లో పాలుపంచుకుంటోంది. ఇప్పటికే వేలాదిమంది చనిపోగా లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. తీవ్రగాయాలకు లోనై చావుబతుకుల మధ్య కొట్టాడుతున్నారు. కానీ వీరెవరికీ కనీస వైద్య సాయం అందడంలేదు. ఆకలిదప్పులు తీర్చే సేవా సంస్థలు ఇక్కడ కనిపించడం లేదు. ఇదొక్కటే కాదు.. అర్మేనియా, అజర్‌బైజాన్‌లలో అంతర్యుద్ధం సాగుతోంది. లక్షలాదిమంది ఇళ్ళు, వాకిళ్ళొదిలి శరణార్థుల్లా సరిహద్దు దేశాలకు పారిపోతున్నారు. జాంబియా, అంగోలా, మలావి, మొజంబిక్‌లలో ప్రభుత్వాలపై తిరుగుబాట్లు జరుగుతున్నాయి. వీటిని అణిచేసేయత్నంలో భద్రతా బలగాలు సాధారణ పౌరుల్ని మట్టు బెట్టేస్తున్నాయి. ఈజిప్ట్‌లో ఐసీస్ సృష్టించిన విలయతాండవంలో లక్షలాది మంది రోడ్డుపాలయ్యారు. దుండగుల కాల్పుల్లో శరీర భాగాల్ని కూడా కోల్పోయి దీనావస్థలో ఉన్నారు. అంగోలాలో ప్రజాతిరుగుబాటును అణిచేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పశ్చిమ పపువా ద్వీపవాసులు ఇండోనేషియా నుంచి స్వాతంత్రం కోసం జరుపుతున్న పోరాటంలో ప్రభుత్వ బలగాలు వారిపై తరచూ దాడులకు పాల్పడుతున్నాయి. రష్యాలో ఐసీస్ ఉగ్రవాదుల ఏరివేత పేరిట నగరాలపై బాంబుదాడులు నిర్వహిస్తున్నారు. కాంగో రిపబ్లిక్‌లో అంతర్యుద్ధం కారణంగా ఐదులక్షల మంది ఐక్యరాజ్యసమితి శరణార్థి శిబిరాలకు తరలిపోయారు. కానీ ఆహారం, ఆరోగ్యం అందక అలమటిస్తున్నారు. దక్షిణఅమెరికా లోని పెరూలో చోటు చేసుకున్న తిరుగుబాటులో 70వేల మందికి పైగా పౌరులు మృతి చెందారు. 13 లక్షల మందికి పైగా క్షతగాత్రులయ్యారు. దక్షిణ సూడాన్‌లో ప్రభుత్వ బలగాల అణచివేతలో 55వేల మంది మృతిచెందారు. లక్షలాదిమంది కళ్ళు, కాళ్ళు, చేతులు, ఇతర శరీర భాగాల్ని పోగొట్టుకున్నారు. ఇళ్ళూ, పొలాలు కరవై నడిరోడ్డున పడ్డారు. ఉక్రెయిన్‌లో 2013నుంచి అంతర్యుద్ధం సాగుతూనే ఉంది. 2017లోనే 16 వేల మందికి పైగా పౌరులు సైనికదళాల కాల్పుల్లో మరణించారు. ప్రభుత్వం, పౌరసంఘాల మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందం ఇక్కడ అమలు కావడంలేదు. ఇక మయన్మార్‌లో గత ఏడు దశాబ్దాలుగా హింస ప్రజ్వరిల్లుతూనే ఉంది. ముఖ్యంగా చైనా సరిహద్దుల్లోని ఆ దేశ భూభాగంలో ప్రభుత్వ దళాల ఊచకోత దారుణంగా ఉంది. ఆఫ్రికాలోని డార్ఫర్‌లో 2016 నుంచి జనవరి నుంచి ఇప్పటివరకు సాగుతున్న అంతర్యుద్ధంలో 3.90లక్షల మంది గల్లంతయ్యారు. వీరి జాడ తెలీక కుటుంబసభ్యులు ఆందోళనతో గడుపుతున్నారు. ఇక సోమాలియ అంతర్యుద్ధం వేలాదిమందిని బలిగొంది. లక్షలాది మందిని నిరాశ్రయుల్ని చేసింది. కొన్నివారాల క్రితం వరకు రోహింగ్యాల గురించి మాత్రమే మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇప్పుడు సిరియాను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కథనాలు వెలువడుతున్నాయి. కానీ ఒక్క సిరియా లేదా మయన్మార్‌లలో మాత్రమే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో అంతర్యుద్ధాలు, ఉగ్రమూకల దాడులు, భద్రతా బలగాల కాల్పుల మధ్య సాధారణ జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

కానీ క్షతగాత్రులకు వైద్యసాయం అందడంలేదు. ఆఖరకు మృతులకు కడపడి కర్మకాండలు కూడా జరగడంలేదు. తల్లిదండ్రుల్ని కోల్పోయిన పసివారికి ఆదరణ దొరకడంలేదు. కనీసం ఓదార్చే దిక్కు కూడా కనిపించడంలేదు. ఒకప్పుడు రెడ్‌క్రాస్ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ స్థాయిలో మానవతాదృక్పథంతో బాధితుల్ని ఆదుకునే సేవా సంస్థలు చురుగ్గా పనిచేసేవి. కానీ కొంతకాలంగా వీటి పనితీరు మందగించింది. ఒక్క రెడ్‌క్రాసే కాదు.. మదర్‌థెరిసా నెలకొల్పిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ తరపున అభాగ్యులు, యుద్ధ బాధితులు, అన్నార్తులను ఆదుకునేవారు. అలాగే రామకృష్ణ మఠం వంటి సంస్థలు కూడా ఇలాంటి సేవలు అందించేది. ప్రపంచవ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గౌడ్స్ విభాగాల విద్యార్థులు కూడా ఇలాంటి సేవల్లో ముందుండేవారు. కొంతకాలంగా వీరి కార్యక్రమాలు తగ్గుముఖం పట్టడంతో బాధితుల్ని ఆదుకునే ఆసరా కొరవడింది.

ఆదుకునే రెడ్‌క్రాస్ ఏదీ?



ప్రపంచంలోనే సేవా దృక్పథంలో అగ్రగామిగా గుర్తింపు పొందిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌కు దాదాపు అన్ని దేశాల్లోనూ శాఖలు ఉన్నాయి. రెడ్‌క్రిసెంట్ ఉద్యమం పేరిట ఇందులో 9.70కోట్ల మంది సభ్యులు ఉన్నారు. జాతి, కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంత, వయోబేధాల్లేకుండా అభాగ్యుల్ని మానవతావాదంతో ఆదుకోవడంలో వీరు ముందుండేవారు. సొంత వ్యాపారపనిపై లావర్డీ అనే నగరానికి వెళ్ళిన జీన్‌హెన్రీడ్యూనంట్ అదే సమయంలో ఆస్ట్రియా, ఫ్రాన్స్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో మృత్యువాతపడ్డ వేలాదిమంది అభాగ్యుల్ని చూసి చలించిపోయారు. లక్షలాది మంది క్షతగాత్రులైనప్పటికీ కనీసం వారి శరీరభాగాలపై పడ్డ రక్తపు మరకల్ని శుభ్రం చేసేందుకు కూడా అక్కడెవరూ అందుబాటులో లేకపోవడాన్ని చూసి చలించిపోయారు. వ్యాపార పనిని పక్కనపెట్టి అత్యంత హృదయ విదారకర పరిస్థితుల్లో ఉన్న యుద్ధ బాధితుల్ని ఆదుకోవాల్సిన బాధ్యతను తలకెత్తుకున్నారు. తనవద్దనున్న కొద్దిపాటి ధనంతోనే అవసరమైన మందులు, ఇతర వైద్య సామగ్రిని కొనుగోలు చేసి క్షతగాత్రులకు ఆరోగ్య సేవలు అందించారు. ఇటువంటి దుర్ఘటనల్లో గాయాలపాలైన వారికి వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ పిలుపునిచ్చారు. ఇదే రెడ్‌క్రిసెంట్ ఉద్యమంలా మొదలైంది. 1864లో జెనీవాలో జరిగిన ఒక అంతర్జాతీయ సమావేశంలో 14దేశాలు రెడ్‌క్రిసెంట్ ఉద్యమంలో భాగస్తులు అవుతున్నట్లు ప్రకటించాయి. దీనికి గుర్తుగానే రెడ్‌క్రాస్‌ను రూపొందించాయి. నిష్పాక్షికత, మానవత, ఐక్యత, విశ్వజనీయత, సమతుల్యత, స్వచ్ఛంద సేవ అనే ఏడు సూత్రాల ప్రాతిపదికన రెడ్‌క్రాస్ ఉద్యమాన్ని విస్తరించారు. రష్యా, టర్కీ యుద్ధంలో బాధితులకు రెడ్‌క్రాస్ సేవలు అందించింది. సైనికుల్లో నైతికబలం పెంచింది. మొదటి, రెండో ప్రపంచ యుద్ధాల్లో క్షతగాత్రుల కోసం రెడ్‌క్రాస్ భారీ ఎత్తున వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేసింది. ఇందుకోసం అంతర్జాతీయ సమాజం నుంచి ప్రత్యేకంగా నిధులు సేకరించింది. అప్పటి నుంచి రెడ్‌క్రాస్ సేవకు చిహ్నంగా మారిపోయింది. అన్ని దేశాల్లోనూ ఈ సంస్థకు ఆదరణ ఉంది. ఆయా దేశాల మొదటిపౌరులే అక్కడి రెడ్‌క్రాస్ శాఖలకు అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కొచ్చేసరికి ఈ దేశాధ్యక్షుడు రెడ్‌క్రాస్ దేశీయ శాఖ గవర్నర్‌గా వ్యవహరిస్తుంటే రాష్ట్ర గవర్నర్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా, జిల్లా కలెక్టర్‌లు జిల్లా శాఖాధిపతులుగా ఉంటున్నారు. ఈ సంస్థకి ఇచ్చే విరాళాలకు ఆదాయపన్ను మినహాయింపు ఉంటోంది. ప్రతి ఏటా ఇందులోకి కొత్తగా లక్షలాదిమంది కార్యకర్తలు చేరారు. కానీ కొంతకాలంగా దీనికి ఆదరణ తగ్గుతోంది. ఇందుకు కారణం ప్రజల్లో తరగుతున్న సేవా భావమే. మూడ్నాలుగు దశాబ్దాలక్రితం వరకు విద్యార్థి దశలోనే స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాలుండేవి. ఆసక్తి, ఉత్సాహం కలిగిన విద్యార్థుల్ని అందులో భాగస్తుల్ని చేసేవారు. చిన్ననాటి నుంచి సామాజిక సేవా దృక్పథాన్ని నూరిపోసేవారు. కానీ ఇప్పుడు ఈ విభాగాలు నిర్వీర్యమయ్యాయి. పేరుకే తప్ప విద్యార్థి భాగస్వామ్యం వీటికి కొరవడింది. ఇదొక్క భారత్‌కే పరిమితం కాదు.. ప్రపంచ వ్యాప్తంగా సమాచార విప్లవం చోటు చేసుకోవడంతో విద్యార్థుల ఆకాంక్షలు, లక్ష్యాల్లో మార్పు వచ్చింది. ఇదే రెడ్‌క్రాస్ వంటి సంస్థల పనితీరు తగ్గుముఖం పట్టేందుకు కారణమైంది.

సిరియాలోని గౌటా, డమస్కోస్ నగరాలపై ఐసీస్ ఉగ్రమూకల ఏరివేత పేరిట ప్రభుత్వ, రక్షణదళాలు జరుపుతున్న దాడుల్లో లక్షలాది మంది క్షతగాత్రులయ్యారు. కనీసం వారికి వైద్యసాయం అందడంలేదు. కాల్పుల్లో పాలుపంచుకుంటున్న రష్యా కూడా ఈ దిశగా పౌరుల ఆరోగ్య సేవలపై దృష్టిపెట్టలేదు. ఇప్పటికే మృతిచెందిన వేలాదిమంది పార్థివదేహాలు గుట్టలుగుట్టలుగా పడున్నాయి. వీటికి అంతిమసంస్కారం చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. రెడ్‌క్రాస్ వంటి సేవా సంస్థలు క్రియాశీలకంగా వ్యవహరిస్తే కనీసం మృతుల హక్కులను అయినా గౌరవించగలిగే అవకాశము ఉంటుందంటూ పలువురు హక్కుల సంస్థల కార్యకర్తలు వాపోతున్నారు.

చంద్రబాబుకు అమిత్ షా ఫోన్

(మొదటిపేజీ తరువాయి)

అన్ని అంశాలపై చర్చ జరిగిందని, సమస్యలపై ఒక అవగాహనకు రావడం జరిగిందని పేర్కొన్నారు. అయితే మిత్రధర్మానికి అనుగుణంగానే ఇంతకాలం ఓపిక పట్టామని, ప్రజల దృష్టిలో పలచన అయిన పరిస్థితుల్లోనే ఉద్యమపంథాను ఎంచుకోవడం అనివార్యమైందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ నెల 5వ తేదీన ఢిల్లీకి తాను రాలేనని సున్నితంగా స్పష్టం చేసిన ముఖ్యమంత్రి తమ తరపున కేంద్ర మంత్రి సుజనా చౌదరి, శ్రీకాకుళం ఎం.పి రాంమోహన్ నాయుడు, ఏ.పి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సి.కుటుంబ రావులు పాల్గొంటారని అమిత్‌షాతో ముఖ్యమంత్రి చెప్పారు. ఈ చర్చలకు పార్లమెంట్‌లో తమ ఎం.పి.లు నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. దాదాపు అయిదు నిమిషాల పాటు ఇరువురు నేతల మధ్య ఫోన్ సంభాషణ జరగగా, గురువారం ఉపరాష్ట్రపతి వద్ద జరిగిన భేటీ వివరాలను కూడా ఈ సందర్భంగా అమిత్‌షా చంద్రబాబు వద్ద ప్రస్తావించారు.

హస్తినకు విభజన సెగ

(మొదటిపేజీ తరువాయి)

కోరింది. గత నెల 23వ తేదీన జరగవలసిన ఈ సమావేశం తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థనతో ఈనెల 5వ తేదీకి వాయిదా పడింది. గత నెల భారత ప్రధాని నరేంద్రమోడీతో ప్రత్యేకంగా సమావేశమైన ఏపీ సీఎం చంద్రబాబు విభజన సమస్యలను పరిష్కరించకోవడంపట్ల తన అసంతృప్తిని వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణించి వీలైనంత త్వరలో అన్ని చక్కబడేలా ముందుకు సాగుతామని మోడీ హామీ ఇచ్చారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంస్థలన్నీ తెలంగాణకే దక్కుతాయని ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రులు, అధికారులు వాదిస్తుండగా, జనాభా ప్రకారం ఏపీకి 58 శాతం, తెలంగాణాకు 42 శాతం సంస్థలు రావలసి ఉంటుందని ఏపీ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. సుప్రీంకోర్టులో ఉన్నత విద్యామండలి కేసుకు సంబంధించిన ఇచ్చిన తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు గతంలోనే కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు లేఖ కూడా రాశారు. రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్ళు అవుతున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారం దిశగా కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసంతృప్తితో ఉన్నారు.

రాష్ట్రానికి గిరిజన విశ్వ విద్యాలయం, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మంజూరు చేయాలని గతంలో అనేక లేఖలు రాసినా, వ్యక్తిగతంగా అభ్యర్థించినా కేంద్రం స్పందించలేదని తెలంగాణ సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గవర్నర్ ఢిల్లీ పర్యటనలో ఈ అంశాలన్నింటిపై కేంద్ర ప్రభుత్వం ఆరా తీసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీనుద్దేశించి సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగంపై కూడా కేంద్రం గవర్నర్‌ను నివేదిక కోరి ఉండవచ్చన ప్రచారం జరుగుతోంది. గవర్నర్‌ను హుటాహుటిన హస్తినకు రమ్మని కేంద్రం ఆదేశించడంతో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో వేడెక్కిన విభజన రాజకీయాలు ఢిల్లీకి తాకే అవకాశం ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. రెండు రోజులపాటు ఢిల్లీలో గవర్నర్ ఉంటారని అవసరమైతే ప్రధాని మోడీని, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర నాయకులను కలిసే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది. గవర్నర్ ఢిల్లీ పర్యటనకు సంబంధించి రాజ్‌భవన్ అధికారులను ఆరా తీసే ప్రయత్నం చేయగా ఆయన పర్యటన సాధారణమేనని పర్యటనకు ప్రత్యేక కారణాలు ఏవీ లేవని వివరించారు.

పాస్ పుస్తకాలకు అష్టకష్టాలు

ఆంధ్రప్రభ, హైదరాబాద్: రెండో దఫా కలిసి రావడంలేదు. రైతాంగానికి అండగా నిల్చే మంచి కార్యానికి ఎందుకో అనుకోని అవాంతరాలు అడ్డుగా వస్తున్నాయి. మొదటి టెండర్‌ను ప్రభుత్వమే వద్దని రద్దు చేయగా..రెండో టెండర్‌కు ఒక్క దరఖాస్తూ రాలేదు. దీంతో నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలకు టెండర్ గడువును ప్రభుత్వం పొడిగించింది. క్లిష్టంగా మారిన ఈ సమస్యను త్వరగా ముగించి పట్టాదార్ పాస్ పుస్తకాల జారీలో నెలకొన్న జాప్యానికి ముగింపు పలకాలని చూస్తోంది. టెండర్ల దాఖలుకు చివరితేదీ అయిన శుక్రవారం నాటికి ఒక్క బిడ్ కూడా రాకపోవడంతో మరోసారి గడువును పొడిగించారు. ఈ నెల 5 మధ్యాహ్నం 3 గంటలకు బిడ్ల దాఖలుకు చివరి గడువును నిర్దేశించారు. మార్చి 11న రాష్ట్రమంతటా ఏక కాలంలో 71.75 లక్షల మంది రైతులకు పాస్ పుస్తకం కం టైటిల్ డీడ్ అందించాలన్న సంకల్పం మరింత జాప్యం కానున్నది. కాగా పాస్ పుస్తకాల ముద్రణకు అవసరమైన సర్వే నెంబర్ల డిజిటలైజేషన్ రెండెంకెలకు కూడా చేరలేదు. తహశీల్దార్ల డిజిటల్ సంతకాలు లేక ఆన్‌లైన్‌లో రికార్డుల నమోదు క్లిష్టంగా మారింది.

సాంకేతికత అందడం లేదు...

వారంలోగా ప్రయోగాత్మకంగా 11వేల పాస్ పుస్తకాలను ముద్రించి అందించాల్సి ఉండగా సాంకేతిక సమాచార లోపం కారణంగా ముద్రణ చేయలేకపోయామంటూ ప్రభుత్వ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. కావాల్సిన సమాచారంలో జాప్యమే వారితో తెగదెంపులకు ప్రధాన కారణమైంది. మౌలిక వసతులు, ఇతరత్రా సౌకర్యాల కల్పనలో రెవెన్యూ వర్గాలనుంచి సహకారం అందలేదు.

ఆన్‌లైన్‌లో అప్‌డేషన్ జాప్యం...

భూ దస్త్రాల ప్రక్షాళన తర్వాత ఎల్ఆర్‌యూపి(ల్యాండ్ రికార్డ్స్ అప్‌డేషన్ ప్రాసెస్) పోర్టల్‌లో ఇప్పటివరకు 50 శాతంపైగా భూములే నిక్కచ్చిగా నిక్షిప్తం చేశారు. 99లక్షల ర్వే నెంబర్లే ఇందులో పొందుపర్చారు. మిగతా సమాచారం అంతా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చలేదు. ఈ ప్రక్రియకు మరికొంత సమయం పట్టనుంది. నమూనాగా స్వీకరించిన మండలాల్లో కూడా నూతన సమాచారం సిద్దంగా లేకపోవడం, తహశీల్దార్ల డిజిటల్ సంతకాలు, రైతుల ఫోటోలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవనున్నాయి. ఆధార్ నెంబర్‌లను సేకరించడం కూడా ఇంకా గాడిలో పడలేదు. దీంతో ఐఎల్ఎఫ్ఎస్ సంస్థ ముందుకొచ్చిన ధరణి ప్రాజెక్టులో గ్రామాలనుంచి సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్ చేయడం కష్టంగా మారుతోంది. ఆన్‌లైన్‌లో తహశీల్దార్ల డిజిటల్ సంతకాలకు శుక్రవారంనుంచి ప్రభుత్వం అనుమతించింది. 10లక్షల 61వేలకుపైగా సర్వే నెంబర్లలోని 4లక్షల 33వేల రైతులకు చెందిన 11 లక్షల ఎకరాలకు డిజిటల్ సంతకాలు చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో పంటల విస్తీర్ణం, రైతుల సంఖ్య భారీగా తగ్గినట్లు తేలింది. వ్యవసాయ శాఖ నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం 1.24 కోట్ల ఎకరాలుగా నమోదైంది. గత లెక్కలతో పోల్చితే ఇది 30లక్షల ఎకరాలు తక్కువగా తేల్చారు. రైతుల సంఖ్య కూడా 10 లక్షలు తగ్గినట్లుగా స్పష్టమైంది. ఉద్యానవన పంటల విస్తీర్ణం 4.4 లక్షల ఎకరాలు తగ్గగా, సాదాబైనామాలు, వివాదాస్పద భూముల లెక్కలు నమోదు చేయలేదని వ్యవసాయ శాఖ పేర్కొంది.

రష్యా - అమెరికా యుద్ధోన్మాదం

మేం తల్చుకుంటే విధ్వంసమే

- లక్ష్యం ఎక్కడున్నా దాడి పక్కా
- అణ్వాయుధాలతో పుతిన్ వీడియో ప్రదర్శన
- అమెరికాకు పరోక్ష హెచ్చరిక



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన అమ్ములపొదిలోని సరికొత్త అణ్వాయుధాలను ప్రపంచం ముందు ఉంచారు. ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత యుద్ధాసక్తి గల ప్రసంగాల్లో ఒకటైన ప్రసంగాన్ని చేశారు. తాము ప్రపంచంలో ఏ ప్రాంతం పైన అయినా దాడి చేయగలమని, అమెరికా నిర్మిత క్షిపణి కవచం కన్ను సైతం కప్పగలమని పుతిన్ తెలిపారు. ఈ నెల 18న ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఆయన ప్రసంగించారు. పుతిన్ సునాయసంగా గెలుపొందుతారని పోల్స్ సూచిస్తున్నాయి. రష్యా మిత్రపక్షాల్లో ఏ ఒక్కదానిపై అణు దాడి జరిగినా అది రష్యాపై జరిగినట్టుగా భావిస్తామని, వెంటనే స్పందిస్తామని పుతిన్ చెప్పారు. సిరియా లాంటి మిత్రదేశాల గురించి ఆయన స్పష్టంగా చెప్పలేదు. కానీ చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే యుద్ధక్షేత్ర అణ్వాయుధాలను వినియోగించరాదని అమెరికాను పరోక్షంగా హెచ్చరించినట్టుంది. మద్దతు కూడగట్టడం కోసం ఆయన తరచుగా సైనిక స్వరం వినిపిస్తుంటారు. పశ్చిమ దేశాల దిగ్బంధంలో రష్యా ఉన్నదని చెబుతుంటారు. సెంట్రల్ మాస్కోలోని సమావేశ మందిరంలో రష్యా రాజకీయ మేధావులను ఉద్దేశించి పుతిన్ గురువారం ప్రసంగించారు. ఆ సందర్భంగా తాను మాట్లాడుతున్న కొత్త క్షిపణుల వీడియోను తన వెనుక ఉన్న అతిపెద్ద స్క్రీన్‌పై ప్రదర్శించారు.

రష్యాను వెనుకబాటుతనంలో ఉంచడంలో వారు విజయం సాధించలేకపోయారు అని పశ్చిమ దేశాలను ప్రస్తావిస్తూ అన్నారు. గతంలో రష్యాను విస్మరించినవారు ఇకపై రష్యా చెప్పేది కూర్చొని వినాలని తెలిపారు. ప్రస్తుతం వారు సరికొత్త వాస్తవికతను పరిగణనలోకి తీసుకోవాలి. ఇవాళ నేను చెబుతున్న ప్రతిదీ బుకాయింపు కాదని అర్థం చేసుకోవాలి అని పుతిన్ చెప్పారు.

రష్యా అధ్యక్షుడు చెప్పినట్టుగా అభివృద్ధి చెందుతున్న లేదా సిద్ధంగా ఉన్న కొత్త ఆయుధాల్లో ఖండాంతర గతిశీల క్షిపణి ఒకటి. అది ఆచరణలో అపరిమితమైన అవధిని కలిగి ఉంది. ఉత్తర, దక్షిణ ధృవాల గుండా దాడి చేయగలదు. ఏదేనీ క్షిపణి రక్షక వ్యవస్థలను పక్కదారి పట్టించగలదు.

పుతిన్ అణు విద్యుత్‌తో పనిచేసే ఒక చిన్నపాటి ఇంజిన్ గురించి కూడా మాట్లాడారు. ఆ ఇంజిన్‌ను ఏదేనీ తక్కువ ఎత్తులో ఎగిరే క్రూయిజ్ క్షిపణులకు అమర్చిన పక్షంలో ఆ క్షిపణులు అపరిమితమైన అవధిని సంతరించుకుంటాయి. ప్రపంచంలో ఇలాంటిది మరెక్కడా లేదు అని రష్యా అధ్యక్షుడు సభికులను ఉద్దేశించి అన్నారు. కొంతకాలానికి ఇది ఎక్కడో ఒక చోట కనిపించవచ్చు. కానీ అప్పటికే మనవారు మరోదాన్ని నిర్మించి ఉంటారు అని తెలిపారు.

ఆయన ఏకరువుపెట్టిన ఇతర కొత్తసూపర్ ఆయుధాల్లో జలాంతర్గత అణు డ్రోన్‌లు, ఒక సూపర్‌సోనిక్ ఆయుధం, ఒక లేజర్ ఆయుధం ఉన్నాయి.

ఆయన చూపిన ఒకానొక వీడియో క్లిప్పులో ఫ్లోరిడా రాష్ట్రాన్ని పోలినట్టుగా ఉన్న మ్యాప్‌పైన ఒక అణ్వస్త్రం పరిభ్రమిస్తూ కనిపించింది. పుతిన్ వీడియో ప్రదర్శిస్తున్నంత సేపు సభికుల్లోని రష్యా చట్టసభ సభ్యులు, ఇతర ప్రముఖులు తరచుగా లేచినిలబడి ఆయన్ను ప్రశంసించారు. రష్యా జాతీయ గీతంతో వీడియో ప్రదర్శన ముగిసింది. రష్యా సరిహద్దుల వెంబడి నాటో నిర్మించిన అధునాతన సాంకేతికతలు అమెరికా రంగంలోకి దించిన ఒక క్షిపణి నిరోధక వ్యవస్థ నిరుపయోగంగా మిగిలిపోతాయని పుతిన్ అన్నారు. నేడు నేను చెప్పిన ప్రతిదీ సామర్థ్యం ఉన్న ఏదేనీ దురాక్రమణ దారును తిప్పికొడుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.

దేనికైనా సిద్ధమే

- మీ బెదిరింపులకు వెరవం
- మా సైనిక శక్తి తిరుగులేనిది
- దేశాన్ని కాపాడుకుంటాం
- రష్యాకు పెంటగాన్ జవాబు



వాషింగ్టన్: కొత్త తరపు అజేయమైన ఆయుధాలను అభివృద్ధి చేయడం ద్వారా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రచ్ఛన్న యుద్ధం నాటి ఒడంబడికలను బాహటంగా ఉల్లంఘించారని అమెరికా శుక్రవారం నిందించింది. అమెరికా మిలటరీ దేశాన్ని కాపాడుకోవడానికి సర్వసన్నద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అమెరికా ప్రభుత్వానికి చాలా కాలంగా తెలిసిన విషయాన్ని అధ్యక్షుడు పుతిన్ నిర్ధారించారు. గతంలో రష్యా దీనిని కొట్టిపారేసింది అని శ్వేత సౌధం పాత్రికేయ కార్యదర్శి సారా శాండర్స్ తెలిపారు. రష్యా గత దశాబ్ద కాలంగా ఒడంబడిక షరతులను నేరుగా ఉల్లంఘిస్తూ అస్థిరపరిచే ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేస్తూ వస్తున్నదని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా, దాని మిత్రదేశాలు ఎదుర్కొంటున్న బెదిరింపులను అర్థం చేసుకున్నారని పాత్రికేయ కార్యదర్శి తెలిపారు. స్వదేశ పరిరక్షణకు కంకణబద్ధులైనారని చెప్పారు. శక్తి సామర్థ్యాలతో శాంతి పునరుద్ధరణకు కృతనిశ్చయంతో ఉన్నారని ఆమె అన్నారు. అమెరికా రక్షణ సామర్థ్యాలు నిరంతరం ప్రథమ స్థానంలో ఉంటాయని, ఏ ఒక్క దేశానికి తర్వాతి స్థానంలో ఉండవని విలేకరులకు చెప్పారు. ప్రస్తుతం 700 బిలియన్ డాలర్లతో కొత్తగా రక్షణ బడ్జెట్ వచ్చింది. మన మిలటరీ కనీవినీ ఎరుగని రీతిలో బలపడుతుంది. మన అణ్వాయుధ సంపత్తి నవీకరణ, అద్వితీయమైన మన సామర్థ్యాల దిశగా అమెరికా ముందుకు సాగుతున్నది అని శాండర్స్ తెలిపారు.

అమెరికా లక్ష్యంగా పుతిన్ ప్రసంగం, రష్యన్ వీడియోపై దేశ అంతర్గత వ్యవహారాల శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. రష్యా ప్రభుత్వం అమెరికాపై దాడి చేస్తుండటాన్ని ఆ వీడియో చూపుతున్నది. అది కచ్చితంగా మాకు ఆందోళనకరమైనది. అది అత్యంత నిర్మాణాత్మకమైనదని కానీ బాధ్యతాయుతమైనదని కానీ నేను అనుకోను అంతర్గత వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి హీతెర్ నెర్ట్ విడిగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు.

పుతిన్ చేసిన ప్రకటన ఆశ్చర్యం కలిగించలేదని పెంటగాన్ పేర్కొంది. దేశాన్ని కాపాడుకోవడానికి తాము సర్వసన్నద్ధంగా ఉన్నట్టు తెలిపింది. మా క్షిపణి రక్షక వ్యవస్థ ఒక్కనాటికీ వారిని ఉద్దేశించింది కాదని వారికి బాగా తెలుసు. ఒక విశ్వసనీయమైన అణ్వాయుధ నిరోధకతను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం మాకు ఉంది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ దేశాన్ని కాపాడుకోవడానికి సర్వసన్నద్ధంగా ఉన్నామనే ధీమా మాకు ఉంది పెంటగాన్ ముఖ్య అధికారప్రతినిధి డానా వైట్ విలేకరులతో అన్నారు. ఇదే అంశంపై సాయుధ సేవల సభా కమిటీ ఛైర్మన్ మేక్ తోర్న్‌బెర్రి స్పందించారు. అధికారంలో ఏ పార్టీకి చెందిన అధ్యక్షుడు ఉన్నప్పటికీ చాలా కాలంగా రష్యా దూకుడుకు కళ్లెం వేయలేదు. అది అనేక ఒడంబడికల ఉల్లంఘనలు కావొచ్చు, ఎన్నికల వాచాలత్వం, తప్పుడు వార్తా కథనాల కల్పన లేదా సార్వభౌమ దేశాల దురాక్రమణ కావొచ్చు. ఈ రకమైన రష్యా దూకుడుకు ఒక్కరంటే ఒక్క అమెరికా అధ్యక్షుడు కూడా కళ్లెం వేసినపాపాన పోలేదు అని మేక్ విమర్శించారు. రష్యా అధునాతన అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తుందని, ప్రచ్ఛన్న యుద్ధం నాటి ఒడంబడికను ఉల్లంఘిస్తున్నదని మా కమిటీ అదే పనిగా చెబుతూ వస్తున్నది. అయినా కానీ అది నిజమేనని అంగీకరించడానికి ఒబామా ప్రభుత్వానికి ఆరేళ్ళు పట్టింది. ఆ తర్వాత ఎలాంటి చర్య తీసుకోలేదు. అలాంటి నిష్క్రియాపరత్వమే నేటి మన ఈ పరిస్థితికి దారి తీసింది అని మేక్ వాపోయారు.

మిచిగాన్ సెంట్రల్ వర్సిటీలో కాల్పులు.. ఇద్దరి మృతి

మౌంట్ ప్రైజెంట్, అమెరికా: సెంట్రల్ మిచిగాన్ యూనివర్శిటీలో ఒక నివాస హాలు వద్ద శుక్రవారం చోటు చేసుకున్న కాల్పుల్లో ఇద్దరు దుర్మరణం చెందారని స్కూల్ తెలిపింది. దాడికి పాల్పడినట్టుగా భావిస్తున్న 19 ఏళ్ళ అనుమానితుని కోసం దర్యాప్తు అధికారులు గాలిస్తున్నారు. మృతులు తమ విద్యార్థులు కారని యూనివర్శిటీ తెలిపింది. స్కూల్‌లో దాదాపు 23వేల మంది విద్యార్థులు ఉన్నారు. అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు స్కూల్ విజ్ఞప్తి చేసింది. ఇతర మృతులు, గాయపడినవారి వివరాలు, కాల్పులకు కారణాలు తెలియరాలేదని తెలిపింది. లాన్‌సింగ్‌కు దాదాపు 112.6 కి.మీ.ల దూరంలో మౌంట్ ప్రైజెంట్‌లోని క్యాంపస్‌లో క్యాంప్‌బెల్ హాలులో కాల్పులు గురించి స్కూల్ ఉదయం దాదాపు 9.30 గంటలకు తన ఫేస్‌బుక్ పేజీలో అప్రమత్తం చేసింది. విద్యార్థులకు ఒక ఆటోమేటెడ్ ఫోన్ మెస్సేజ్ కూడా పంపించింది. వసంతకాలపు సెలవులు మొదలవుతాయనగా తరగతులకు చివరి రోజున కాల్పులు చోటు చేసుకున్నాయి. మద్యం, పొగాకు, మారణాయుధాలు, పేలుడు పదార్థాల బ్యూరో తన ఏజెంట్లను క్యాంపస్‌కు పంపింది.

ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు పోస్టులు మంజూరు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదయ్యే క్రిమినల్ కేసుల విచారణకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టుకు పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ శివశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా జడ్జి, ప్రధాన పరిపాలనాధికారి, సూపరింటెండెంట్ (హెడ్ క్లర్క్), సూపరింటెండెంట్ (ట్రాన్స్‌లేటర్), సీనియర్ అసిస్టెంట్ (యుడిబిసి), స్టెనోగ్రాఫర్ గ్రేడ్ -1 (పర్సనల్ అసిస్టెంట్) పోస్టులు ఒక్కొక్కటి చొప్పున మంజూరయ్యాయి. అదే విధంగా 5 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 2 టైపిస్టు పోస్టులు, 3 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, ఎక్సామినర్, కాపీయిస్ట్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున, 5 ప్రాసెస్ సర్వర్ పోస్టులు, 1రికార్డు అసిస్టెంట్ పోస్టు, 5 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు మంజూరు చేశారు. ఒక ఫుల్‌టైమ్ మసాల్చి పోస్టు కూడా మంజూరు చేశారు. ఈ పోస్టుకు మాత్రం వేతనం కంటింజెన్సీ నిధుల నుంచి చెల్లిస్తారు.

'నీట్' సజావుగా నిర్వహించండి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మొదటిసారిగా నేషనల్ పూల్‌లో చేరినందున నీట్ పరీక్ష సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. నీట్ పీజీ పరీక్షలపై మంత్రి శుక్రవారం వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. నేషనల్ పూల్‌లో చేరినందున 50 సీట్లు వదలాల్సి ఉందని, అదే సందర్భంగా జాతీయ స్థాయిల్లో ఇతర రాష్ట్రా ల్లో రాష్ట్రా నికి చెందిన విద్యార్థులు సీట్లు దక్కించుకుంటారని, దాదాపు 8 వేల మందికి అవకాశాలు లభించగలవని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తాజా పరిస్థితులను బట్టి ప్రవేశాల ప్రక్రియను రూపొందించాలని, పరీక్షలు పారదర్శకంగా జరిగేందుకు కృషి చేయాలని కోరారు.

కోవూరులో సైకో హల్‌చల్

- మహిళపై అత్యాచార యత్నం.. గొంతు కోసివేత

నెల్లూరు, ప్రభ న్యూస్ : నెల్లూరు జిల్లాలోని కోవూరు పట్టణం సైకో భయంతో వణికిపోతోంది. గురువారం రాత్రి గుర్తుతెలియని సైకో పట్టణంలోని పలు ప్రాంతాల్లో దాదాపు 15 ఇళ్లల్లో ప్రవేశించి హల్‌చల్ చేశాడు. ఓ మహిళపై అత్యాచార యత్నానికి ఒడిగట్టి, గొంతుకోశాడు. మరో ముగ్గురు మహిళలపై దాడి చేశాడు. వేకువజామున ముగ్గు వేస్తున్న ఓ మహిళపై దాడిచేసి గాయపరిచిన సైకో మరో ఇంట్లో దంపతులపై దాడికి దిగాడు. కోవూరు పట్టణం గురువారం రాత్రి వణికిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గురువారం రాత్రి 10.40 గంటల సమయంలో కోవూరు పట్టణంలోని నాయీబ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న జలదంకి విజయమ్మ అనే మహిళ ఇంట్లో ప్రవేశించి ఆమెపై అత్యాచార యత్నానికి ప్రయత్నించాడు. ఆమె కేకలు వేయడంతో తనవద్ద ఉన్న సాధనంతో ఆమె గొంతు కోసి పరారయ్యాడు. అనంతరం కోవూరు పట్టణంలో ఆపోతుల వారి వీధిలో నివాసం ఉంటున్న వంటేరు వెంకమ్మ అనే 70 సంవత్సరాల మహిళ ఇంట్లో ప్రవేశించిన సైకో ఆమె తలను గోడకేసి కొట్టి గాయపరిచి పరారయ్యాడు. అక్కడి నుంచి పూనూరువారి వీధిలో చేజర్ల నాగమణి అనే మహిళ వేకువజామున ముగ్గు వేస్తుండగా ఆమెపై దాడిచేసి గాయపరిచాడు. తదుపరి నాగార్పమ్మ ఆలయ సమీపంలో ఆచారి ఇంట్లో ప్రవేశించిన సైకో వారిపై దాడికి దిగాడు. అనంతరం కాపు వీధిలో నివాసం ఉంటున్న సుభాషిణి అనే మహిళ ఇంట్లో ప్రవేశించిన సైకో భార్యభర్తలను ఇద్దరిని గాయపరిచి పరారయ్యాడు. అక్కడ ఇద్దరు యువకులు సైకోను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో వారిపై కూడా దాడికి దిగిన సైకో దొమ్మరిపాళెం వైపు పారిపోయాడు.

'అడ్వాంటేజ్' వేదికగా కార్తి అవినీతి

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

శనివారం 3 మార్చి 2018

సంస్కరణల రెండో పార్శ్వం!

ఆర్థిక సంస్కరణలు అవములులోకి వచ్చిన తర్వాత ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం తాళవృక్ష ప్రమాణంలో పెరిగి పోయింది. లైసెన్స్ రాజ్ రద్దయిన తర్వాత కూడా అవినీతి ఊడలు వేయడానికి ఆశ్రిత పెట్టుబడిదారీ విధానమే కారణం. గాలి, నీరు, ఆకాశం అనే తేడా లేకుండా అన్ని స్థాయిల్లో, అంతటా అవినీతి త్రివిక్రమ అవతారం ఎత్తుతోందని ప్రతిపక్షంలో ఉన్న ప్రతి నాయకుడూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తుంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ కూడా అదే మార్గాన అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయంటే, దానికి ఆశ్రిత పెట్టుబడిదారీ విధానమే కారణం. కార్పొరేట్, పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వంలో పనులు చేయించిపెట్టే వర్గం ప్రత్యేకంగా తయారైంది. టూజీ స్పెక్ట్రమ్ కుంభకోణంలో నీరా రాడియా వంటి వారిపేర్లు తరచూ వినిపించేవి. ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ అవినీతి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నా, ఆ వ్యవస్థ అలాగే, కొనసాగుతోందనడానికి ఇటీవల బయటపడిన పంజాబ్ నేషనల్ బ్యాంకు, రోటోమ్యాక్ కుంభకోణాలు నిదర్శనం. ఇవన్నీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ఆధారంగా చోటు చేసుకున్నవే. మోడీ ప్రభుత్వం అవినీతి నిర్మూలన కోసం,నల్లధనానికి కళ్లెం వేయడం కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అవన్నీ ఏకపక్షంగా ఉన్నాయన్న కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు అతీతంగా లేవు. బినామీ ఆస్తుల స్వాధీనం బిల్లుతో పాటు విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ఉద్దేశించిన బిల్లును సోమవారం నుంచి తిరిగి ప్రారంభమయ్యే పార్లమెంటు రెండో దశ బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. బ్యాంకులకు రుణాలు ఎగవేసి విదేశాల్లో తిష్ఠ వేసిన విజయ్ మాల్యా, లలిత్ మోడీ సరసన కొత్తగా చేరిన నీరవ్ మోడీ వంటి వారంతా అధికార పార్టీకి సన్నిహితులే. మోడీ ప్రభుత్వం ఆర్థిక నేరస్థులపట్ల తరతమ భేదం లేకుండా కఠినంగానే వ్యవహరించాలను కుంటున్నట్టు స్పష్టం అవుతోంది. నీరవ్ మోడీ సన్నిహిత బంధువు మెహెల్ చోక్సీకి చెందిన 1200 కోట్ల రూపాయల విలువ చేసే 41ఆస్తులను స్వాధీనం చేసుకోవడం కూడా ఈ దిశలో వేసిన ముందడుగే. అదే సందర్భంలో పూర్వపు యూపీఏ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న కుంభకోణాల విషయంలో కూడా ఇదే వేగంతో చర్యలు తీసుకుంటే మోడీ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్టు కనిపించేది. ఎంపిక చేసిన కేసుల దర్యాప్తు విషయంలోనే ప్రభుత్వం వేగాన్ని పెంచుతోంది. ఇందుకు ఉదాహరణగా మాజీ ఆర్థికమంత్రి పి. చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరాన్ని పదకొండేళ్ళ క్రితం నాటి కేసులో అరెస్టు చేయడమే. చిదంబరం, ఆయన భార్య నళిని కార్పొరేట్ లాయర్లు. కనుక,వృత్తి పరంగా వారికి ప్రత్యర్థులుంటారు. కార్పొరేట్ సంస్థల మధ్య పరోక్షంగా యుద్ధం సాగినప్పుడు ఇలాంటి పాత కేసులన్నీ బూజు దులుపుకుని పైకివస్తాయి. యూపీఏ హయాంలో ఆర్థిక నేరాల కేసుల్లో అరెస్టయిన వారు కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తమను అరెస్టు చేయించిందని ఆరోపించేవారు. ఏ పార్టీ లేదా, కూటమి అధికారంలో ఉన్నా కార్పొరేట్ సంస్థల మధ్య జరిగే యుద్ధంలో భాగంగా ఇలాంటి కేసులు తెరమీదికి వసున్నవే. అవినీతిని అంతం చేయాలన్న చిత్తశుద్ధితో పాలకులు చర్యలు తీసుకుంటున్నారన్న అభిప్రాయాన్ని జనానికి కలిగించలేకపోతున్నారు. చైనాలో కూడా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత అవినీతి బాగా పెరిగిపోయింది.

ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన కొత్తలోనే టెలికమ్యూనికేషన్ రంగంలో అవినీతికి పాల్పడిన ఆనాటి కేంద్ర మంత్రి సుఖ్‌రామ్ అరెస్టు అయ్యారు. ఈ రంగంలో ప్రైవేటు సంస్థలకు లైసెన్స్‌లు ఇవ్వడానికి ఆయన ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలే ఇందుకు కారణం. అలాగే, గనుల లైసెన్స్‌ల కోసం జార్ఖండ్, చత్తీస్‌గఢ్, అవిభక్త ఆంధ్రప్రదేశ్, కర్నాటక, గోవా,ఒడిషాలలో ఆశ్రిత పెట్టుబడిదారులనుంచి పాలకులు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. వీటిలో కొన్నింటిపై కేసులు నమోదయ్యాయి, వివిఐపీలు జైళ్ళకు వెళ్ళారు. తిరిగి బెయిల్‌పై బయటికి వచ్చారు. ఈ మొత్తం లావాదేవీలు పరిశీలిస్తే, సరళీకృత ఆర్థిక విధానాల వల్ల మంచి జరగకపోగా, రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై మరొకరు బురద జల్లుకోవడం, కేసులు నిలబడకపోవడం గడిచిన పాతిక సంవత్సరాలుగా చూస్తున్నాం. వీటివల్ల ప్రచారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. స్వాహా అయిన సొమ్ము తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ అయిందీ లేదు. అందుకే ప్రధాని మోడీ ఇప్పుడు కొత్త బిల్లుకు రూపకల్పన చేశారు. ఇది స్వదేశంలో పన్నుల ఎగవేతదారులకు కూడా వర్తింపచేస్తేనే ముందడుగు వేసినట్టు.

మంచి మాట

ఇరుపక్షాల వాదనలూ వినకుండా తీసుకునే నిర్ణయాలెప్పుడూ సరైనవి కావు.

-ఫోక్లిడెస్



శంకరాజీయం

-శంకర్ రాజ్, సీనియర్ పాత్రికేయులు

కార్తీ చిదంబరం వ్యవహారాలు రోజురోజుకీ అవినీతి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. ఆయనపైమోపిన అభియోగాలను నిశితంగా పరిశీలిస్తే, లండన్ నుంచి రాగానే ఆయనను సిబిఐ అధికారులు అరెస్టు చేయడం పెద్దగా ఆశ్చర్యమనిపించదు. కార్తీ తాజాగా లండన్ పర్యటనలో ఎక్కడెక్కడికి వెళ్ళారో, ఎవరెవరిని కలిశారో పరిశీలించడం వల్లే, సీబీఐ, దాని ఆర్థిక నేరాల విభాగం అధికారులు ఆయన అరెస్టును చివరి వరకూ అత్యంత గోప్యంగా ఉంచారు. తన కుమార్తె విద్యావసరాల కోసం వెళ్ళినట్టు కార్తీ చెబుతున్నప్పటికీ, అక్కడ ఆయన తనకు గల రహస్య బ్యాంకు ఖాతాలను మూసివేయడానికీ, అక్రమ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు దర్యాప్తు సంస్థలకు అందకుండా చేయడం కోసమూ లండన్ పర్యటనను వినియోగించుకున్నట్టు తెలుస్తోంది. అక్రమ ఆర్థిక లావాదేవీలు దేశాలే కాదు, ఖండాలూ దాటి పోయాయి. కార్తీ మీద మొదటి అభియోగం పది లక్షల రూపాయిల లావాదేవీలకు సంబంధించింది. ఐఎన్ఎక్స్ మీడియా, అడ్వాంటేజ్ స్ట్రాటజిక్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌కి మధ్య వ్యవహారానికి సంబంధించింది. ఇకరెండో అభియోగం పన్ను ఎగవేతకు తోడ్పడేటందుకు ఆయన ఆరు కోట్ల రూపాయిలు లంచం తీసుకున్నారన్నది. దీని ఆధారంగానే కార్తీని అరెస్టు చేశారు. అదేమిటో చూద్దాం.

ఫిబ్రవరి 17వ తేదీన ఐఎన్ఎక్స్ మీడియా సహ వ్యవస్థాపకురాలు ఇంద్రాణీ ముఖర్జీ వాంగ్మూలాన్ని భారతీయ శిక్షాస్మృతి 164వ సెక్షన్ కింద అధికారులు మేజిస్ట్రేట్ సమక్షంలో అధికారులు నమోదు చేశారు. ఆమె ఒక హత్య కేసులో నిందితురాలు. ప్రస్తుతం కస్టడీలో ఉన్నారు. తానూ, తన భర్త పీటర్ ముఖర్జీ తోపాటు హోటల్‌లో కార్తీని కలుసుకున్నామనీ, తమ సంస్థ (ఐఎన్ఎక్స్ మీడియా)కు విదేశీ పెట్టుబడులను తెచ్చుకోవడానికి సాయపడేందుకు పది మిలియన్ డాలర్లను (ఆరు కోట్ల రూపాయిలను) విదేశీ కరెన్సీలో చెల్లించాలని కార్తీ డిమాండ్ చేశారని ఆమె ఆ వాంగ్మూలంలో పేర్కొన్నారు. అలాంటి వాంగ్మూలాలను ఉపసంహరించుకోవడానికి వీలు లేదు. రెండోది ఆ వాంగ్మూలం పూర్తిగా ఆధారాలతోకూడి ఉండాలి. ఈ కేసులో ఇంద్రాణీ వాంగ్మూలంలోని అంశాలు ఆమె నిజాయితీపై ఆధారపడి ఉంటాయి. ఆమె, ఆమె భర్త పీటర్ ముఖర్జీ ఇద్దరూ కూడా కుమార్తె షీనా బోరా హత్య కేసులో అనుమానితులుగా సీబీఐ కస్టడీలో ఉన్నారు. అందువల్ల ఆమె సీబీఐని ప్రసన్నంచేసుకోవడానికి ఆ వాంగ్మూలాన్ని ఇచ్చి ఉండవచ్చు. లేదా సీబీఐ అధికారులే ఆమెపై ఒత్తిడి చేసి ఆ వాంగ్మూలాన్ని ఇప్పించారని వాదించవచ్చు. ఆమె మానసిక స్థితి సజావుగా లేదని కాంగ్రెస్ ఆరోపించింది.

కార్తీని ఇంద్రాణీ, ఆమె భర్త హోటల్‌లో కలుసుకుని పదేళ్ళయింది. ఆమె తన వాంగ్మూలాన్ని ఇవ్వడానికి ఇంత కాలం ఎందుకు పట్టింది. సీబీఐ అధికారులు చెప్పేదేమంటే, ఆమె కార్తీని కలుసుకున్న సంగతి తమకు ఇదివరకే తెలుసనీ, ఇందుకు సంబంధించిన ఆధారాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడానికి ఇంత కాలం పట్టిందని సీబీఐ అధికారులు చెబుతున్నారు. మొదట ప్రయాణం గురించి, హోటల్‌లో రూం బుక్ చేసుకోవడం, కార్లు అద్దెకు తీసుకోవడం, తేదీలు, వేళలు మొదలైన వివరాలు సేకరించి వాటిని సరిచూసుకున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ వివరాలన్నీ సరిపోలిన తర్వాత ఇంద్రాణీని ప్రశ్నించి, వాంగ్మూలాన్ని నమోదు చేశామని అధికారులు వివరించారు. హత్య కేసులో అనుమానితురాలు కావచ్చు, ఆ నేరంతో ఆమెకు ప్రమేయం ఉన్న మాటా నిజమే కావచ్చు, కార్తీతో తమ సమావేశం గురించి ఆమె వాస్తవాలే చెప్పారంటున్నారు. ఇంద్రాణీ, ఆమె భర్త పర్యటనల వివరాలన్నింటినీ పరిశీలించాం. వారు హోటల్‌లో బస చేయడం గురించి తెలుసుకున్నాం. ప్రతి అంశాన్నీ నమోదు చేశామని వారంటున్నారు.

అందువల్ల అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న పి. చిదంబరం వీరి మధ్య ఒప్పందం కుదరడానికి తోడ్పడ్డారా అన్నది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. ఈ వ్యవహారంతో చిదంబరానికి ప్రత్యక్షంగా సంబంధం ఉందని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇంద్రాణీ ముఖర్జీ వాంగ్మూలంతో ఆ విషయం తేటతెల్లమైందంటున్నారు. ఇది బహిర్గతమనీ, ఇది ముమ్మాటికీ రాజకీయ అవినీతేనని బీజేపీ అధికార ప్రతినిధి జివిఎల్ నరసింహారావు అంటున్నారు. వాస్తవానికి చిదంబరానికి వ్యతిరేకంగా ఇటుక, ఇటుక పేరుస్తూ సీబీఐ కేసును తయారు చేస్తోంది. ఆయనే ఈ వ్యవహారంలో కీలక



పాత్ర వహించాడని సీబీఐ అభిప్రాయపడుతోంది.

నిజానికి ఆర్థిక శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఇంతకుముందు తయారుచేసిన కేస్ షీట్‌లో చిదంబరం పేరు ఉంది. పీటర్, ఇంద్రాణీ ముఖర్జీ ముంబాయి కేంద్రంగా ఐఎన్ఎస్ మీడియాను నడిపేవారు. ఇప్పుడు అది 9ఎక్స్ పేరిట ఉంది. నార్త్ బ్లాక్‌లో తాము చిదంబరాన్ని కలుసుకున్నామని వారు ఈడీ అధికారులకు చెప్పారు. అప్పటి ఆర్థిక మంత్రి చిదంబరం తన కుమారుని వ్యాపారాలకు తోడ్పడమనీ, ఇందుకోసం విదేశీ కరెన్సీని జమ చేయమని చెప్పినట్టు వారు ఈడి అధికారుల ఇంటరాగేషన్‌లో తెలిపారు. ఒకవేళ అటువంటి సమావేశం జరిగి ఉన్నట్టయితే, నార్త్ బ్లాక్ సందర్శకుల పుస్తకాలు, రికార్డుల్లో స్పష్టంగా ఎంట్రీలు ఉండి ఉండాలి. చిదంబరాన్ని కలుసుకున్న తర్వాత ఇంద్రాణీ, పీటర్ ముఖర్జీ ఢిల్లీలోని హోటల్ హయత్‌లో కార్తీ చిదంబరాన్ని కలుసుకున్నారు. దీనికి కూడా రికార్డు నమోదయి ఉండాలి. ఈ సమావేశంలోనే కార్తీ చిదంబరం ఒక మిలియన్ డాలర్ల (ఆరు కోట్ల రూపాయిల విలువ) విదేశీ కరెన్సీని చెల్లించాలని డిమాండ్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. తన చేతులకు మురికి అంటకుండా ఈ లంచం సొమ్మును ఛెస్ మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో లేదా, అడ్వాంటేజ్ స్ట్రాటజిక్ కన్సల్టింగ్ ప్రైవేటు లిమిటెడ్‌లకు జమ చేయమని చెప్పారట. ఛెస్ మేనేజ్‌మెంట్ సంస్థ కార్తీ స్వంత సంస్థ.

ఇక్కడ అడ్వాంటేజ్ సంస్థ యాజమాన్య ప్రయోజనాల స్థాయిని నిరూపించగలిగితేనే కార్తికి నేరాన్ని ఆపాదించగలం. అడ్వాంటేజ్‌కు సంబంధించిన వారికే డబ్బందింది కార్తికి కాదు. తన తండ్రి చిదంబరం మాదిరిగానే కార్తి కూడా చాలా తెలివైన వ్యక్తి. ఆర్థిక వ్యవహారాల్లో పక్కదారులు ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. చీకటి సామ్రాజ్యమూ ఆయనకు కరతలామలకమే. పక్కదారి వ్యవహారాలను ప్రధాన స్రవంతిలో నిర్వహిస్తే కార్తి పట్టుబడిపోతాడు. డైరెక్టర్ పదవినుంచి తప్పుకుని అనుకూలతలు తనకు అందినట్లు ఆధారాలు లేకుండా బయటపడిపోయాడు. అంటే ఆయన కేసు నుంచి తప్పుకుంటాడా? లేదు. క్రియ ఎఫ్ఎమ్‌సిజి డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రోచెస్టర్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు చెందిన డైరెక్టర్లు సిబిఎన్ రెడ్డి, ఎస్. భాస్కరరామన్, రవి విశ్వనాథన్, వి. పద్మ రాసిన నాలుగు విల్లులను చూడండి. అన్నీ ఒకే విధంగా ఉన్నాయి. తమ భాగాలను మొత్తం అదితి చిదంబరానికి చెందేలా రాశారు. అదితి ఎవరనేది తెలుసుకోవడానికీ లేదా అంచనా వేయడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. ఈ విల్లులను తయారు చేయించింది కార్తి చిదంబరం. ఆయన కుమార్తె అదితి. ఇదే నిజమైతే కార్తి ఇబ్బందుల్లో చిక్కుకున్నట్లే. ప్రయోజనాలు తనకు అంటకుండా బయటపడి ఉండవచ్చు కానీ, విల్లుల ప్రకారం ఆయనకు 60శాతం లబ్ధి చేకూరుతోందని తేలుతోంది. ఐఎన్ఎక్స్ మీడియా నుంచి ఆయన కంపెనీకి ఈ నగదు అందింది. మిగిలిన 40శాతం షేర్ల తాలూకు ప్రయోజనాలూ ఆస్బ్రిడ్జ్ హోల్డింగ్స్ అనే కంపెనీకి చెందుతాయి. దీని నేపథ్యాన్ని పరిశీలిస్తే.. ఇందులో కార్తి 95శాతం వాటా కార్తిదేనని తేలింది. కార్తికి సన్నిహితుడయిన మోహనన్ రాజేష్ చేతుల్లో ఇప్పుడు అంతా ఉంది. వీటన్నిటికీ తోడు కార్తి యాజమాన్యంలో ఉన్న ఓ కార్పొరేట్ సంస్థకు పరోక్షంగా ప్రయోజనం దక్కుతోంది. ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎఫ్ఐపిబి)నుంచి అక్రమంగా అనుమతి తెచ్చుకోవడానికి పది లక్షల రూపాయలను చెల్లించారని సిబిఐ తెలియజేస్తోంది. చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అంటే ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి ఆయన తన పదవిని ఉపయోగించారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఇంత పక్కా ఆధారం కారణంగానే కార్తిని అరెస్టు చేశారు. ఆయన్ను ఎప్పుడో అరెస్టు చేసుండాల్సింది. కేసుకు సంబంధించిన ఆధారాలను నాశనం చేసేందుకు కార్తి ప్రయత్నిస్తున్నారని దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణ రుజువైతే, కేసు మరింత తీవ్రంగా తయారవుతుంది. బెయిలు కూడా వచ్చే పరిస్థితి ఉండదు. బెయిలును నిరాకరించడానికి ఇదే ప్రధాన కారణం. చిదంబరాన్ని ఉచ్చులో బిగించడమే ఇక్కడ సిబిఐ లక్ష్యంగా కనిపిస్తోంది. ఇందులో వారు విజయం సాధిస్తే ప్రధాన నిందితుడు పి. చిదంబరమే అవుతారు. కార్తి రెండో స్థానానికి వెడతారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా చిదంబరం అనుచితమైన పనులకు పాల్పడ్డారా అనేది తేలాల్సుంది. చట్టం ఆయన్ను పట్టుకోవాల్సుంది.

ఈ అంశంలో కాంగ్రెస్ తన పాత పంథానే అనుసరించింది. రాజకీయ కక్ష తీర్చుకోవడానికే ఈ మొత్తం వ్యవహారాన్ని నడుపుతోందని ఆరోపిస్తోంది. కక్ష అనే బదులు నిందితుడు కోర్టులో కేసును ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి. విచారకరమైన అంశాన్ని గమనించండి. కక్ష తీర్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేసే వారు కార్తి, ఆయన కుటుంబ సభ్యులే కావాలి. చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో కార్తికి వ్యతిరేకంగా ట్వీట్ చేసిన సాధారణ పౌరుణ్ణి 2012లో అరెస్టు చేయించిన ఉదంతాన్ని అందరూ ఈ సందర్భంగా గుర్తుచేసుకోవచ్చు. కార్తిని ఈ నెల 6వ తేదీ వరకూ సిబిఐ కస్టడీకి పంపారు. ఆయనకు ఇంటి భోజన సౌకర్యాన్ని సైతం నిరాకరించారు. తన దగ్గరున్న మొత్తం ఆధారాలు, పత్రాలతో సిబిఐ అతణ్ణి విచారిస్తుంది. అతడి చేత అంగీకరింపజేయడం అంత సులభం కూడా కాదు. ఎందుకంటే.. తప్పించుకోవడం అతనికి బాగా తెలుసు. విచారణకు సహకరించకపోవచ్చు. అతనేం చెబుతాడు.. నేరాన్ని అంగీకరిస్తాడా లేదా అనేది ఇప్పుడు సిబిఐ ముందున్న ప్రధానమైన ప్రశ్న.

నీరవ్ మోడీ-పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం నుంచి దేశం దృష్టిని మరల్చేందుకు మోడీ ప్రభుత్వం చిదంబరం కేసును ఎగదోస్తుండవచ్చు. 1200 కోట్ల రూపాయలతో నీరవ్ దేశం నుంచి పరారైన ఉదంతం ప్రభుత్వాన్ని చాలా ఇరుకున పెట్టింది. పార్టీకి ఇది పెద్ద దెబ్బే. 2019లోగా దీన్ని మరమ్మతు చేసుకునేందుకు మోడీ ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఇదే వ్యూహాన్ని కొనసాగించవచ్చు కూడా. హామీ ఇచ్చినట్లుగా స్విస్ బ్యాంకు ఖాతాలలో ఉన్న నల్ల ధనాన్ని నరేంద్ర మోడీ తీసుకురాలేకపోవచ్చు.

అధికారుల్ని మోసం చేసే విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఆపలేకపోవచ్చు. అంతకుమించిన పెద్ద చేపను జైలులో వేశానని చెప్పుకోవడానికి లాలూ ప్రసాద్ యాదవ్, విక్రమ్ కొఠారీ.. ఇప్పుడు కార్తి చిదంబరం.. లను ఉదాహరణగా చూపించవచ్చు. పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ అల్లుడు గురపాల్ సింగ్ సైతం ఇలాంటి ఇబ్బందినే ఎదుర్కొంటున్నారు. సింభోలి సుగర్స్‌కు సంబంధించి 97కోట్ల 85లక్షల రూపాయల రుణాన్ని ఎగవేశారని ఆయనపై ఆరోపణ. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సన్నిహితంగా ఉండే ఆర్పీ ఇన్ఫోసిస్టమ్ లిమిటెడ్‌పై కూడా సిబిఐ కేసు నమోదు చేసింది. కెనరా బ్యాంకు, మరో 16 రుణ సంస్థలను 500 కోట్ల రూపాయలకు ముంచారనేది ఆరోపణ. ఏ కేసులోనూ బీజేపీకి చెందిన వారెవరూ రుణాలు ఎగగొట్టిన వారిలో లేరు. 2019 ఎన్నికల్లో ఎన్డీఏ అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతోందనే స్వరాన్ని వినిపించడానికి బీజేపీకి ఇది ఉపయోగిస్తుంది. హిందూస్థాన్ లీవర్స్‌నూ, విజయ్‌మాల్యా, నీరవ్ మోడీలను మరిచిపోండి. 2019లో ఎత్తి చూపడానికి బీజేపీకి మరిన్ని పెద్ద చేపలు సిద్ధంగా ఉన్నాయి.

విద్యా వ్యవస్థలో నాణ్యత తీసికట్టు

ఇప్పటికే మన దేశ విద్యా వ్యవస్థ నాణ్యతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టు అన్న చందంగా ఉన్నాయి. దీనికి తోడు ఇప్పుడు పరీక్షలను నిర్వహిస్తున్న విధానంతో అధికారులు ఉన్న కాస్త పరువుకు కూడా పాతరేస్తున్నారు. విద్యా వ్యవస్థ ప్రక్షాళనలో చూపించాల్సిన ప్రతాపాన్ని. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులపై చూపిస్తూ వాళ్ల బంగారు భవిష్యత్‌తో ఆటలాడుకుంటున్నారు. రోజుకో నిబంధనతో విద్యార్థులను, తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. తాజా పరీక్షల్లో అధికారులు, భద్రతా సిబ్బంది ఓవర్ యాక్షన్ తీవ్ర విమర్శలకు తావిచ్చింది. విద్యార్థులను సవాలక్ష నిబంధనలతో అడ్డగోలు రూల్స్‌తో, వాళ్ల మానసికస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

పరీక్షా హాళ్లలో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా, హైటెక్ మోసాలు జరగకుండా, ప్రశ్నాపత్రాలు లీకవకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవడం తప్పేమీ కాదు. సంప్రదాయాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం క్షమార్హం కాదు. అమ్మాయిలు చెవులకు పోగులు పెట్టుకోకూడదు, చీరలు ధరించకూడదు, చుడీదార్‌లు వేసుకోకూడదు. ముక్కుపుడక పెట్టుకోకూడదు. చేతులకి గాజులు వేసుకోకూడదని చెప్పడం ఎటువంటి భద్రతా చర్యలో వాళ్లకే తెలియాలి. పైపెచ్చు వాళ్లకు జీన్స్, టీషర్ట్స్ వేసుకోవాలంటూ ఉచిత సలహాలు ఇవ్వడం భారతీయ సంప్రదాయాలను దెబ్బతీయడమే అవుతుంది.

కనీస అర్హతలు లేనివాళ్లు భద్రతాధికారులా? పరీక్షా కేంద్రాల్లో భద్రతా సిబ్బంది అతి చేష్టలు చూస్తుంటే ఒళ్లు జలదరించకమానదు. చదువులు మధ్యలో వదిలేసిన, కనీస జ్ఞానం లేని, మనుషులతో ఎలా వ్యవహరించాలో తెలియని వ్యక్తులను భద్రతా సిబ్బందిగా నియమిస్తున్నారు. ఈ పరిస్థితికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఇక విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రాలకు వస్తున్న తల్లిదండ్రులపై కూడా వీళ్లు జులుం చూపిస్తున్నారు. మొరటుగా నెట్టివేయడం, లాఠీచార్జీ చేయడం వంటి సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రశాంతంగా జరగాల్సిన పరీక్షలను భద్రత పేరిట మారుస్తుంటే విద్యా శాఖాధికారులు ఏం చేస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న?

భద్రత్ ఫుల్.. సౌకర్యాలు నిల్..! భద్రతా చర్యలంటూ తెగ హడావుడి చేస్తున్న అధికారులు పరీక్షా కేంద్రాల్లో కనీస సౌకర్యాలపై మాత్రం నోరు మెదపడం లేదు. తాజాగా జరిగిన చాలా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు తాగేందుకు మంచినీళ్లు కూడా లేవు. వాళ్లు సొంతంగా వాటర్ బాటిల్ తెచ్చుకున్నా అనుమతించలేదు. ఇదెక్కడి చోద్యమో తల్లిదండ్రులకు అంతుపట్టడంలేదు. విద్యార్థులు ఒక్క చిన్న పొరపాటు చేసినా, ఒక్క నిమిషం ఆలస్యమైనా సహించమని చెపుతున్న అధికారులు తమకు మాత్రం తప్పులు, పొరపాట్లు చేసేందుకు సంపూర్ణ హక్కులు ఉన్నాయని పరోక్షంగా చెపుతున్నారు. ఇటీవల ఆన్ లైన్‌లో నిర్వహించిన ఓ ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యతలను ప్రఖ్యాత సంస్థకు అప్పగించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన పరీక్ష రాత్రి పదిన్నరకు ఆరంభమైంది. సర్వర్ డౌన్, సిస్టమ్ డౌన్ అంటూ ఏవో అడ్డగోలు కారణాలు చెప్పి సదరు సంస్థ తప్పించుకుంది. ఒక్క నిమిషం నిబంధనతో పరీక్ష రాయలేక జీవితాలను పోగొట్టుకున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారు? వాళ్లకు ఇప్పుడు అధికారులు ఏమని సమాధానం చెపుతారు?

విద్యార్థి మానసికస్థైర్యాన్ని దెబ్బతీయరాదు!

పరీక్షా కేంద్రాల బయట భద్రతా సిబ్బంది చేస్తున్న హంగామా చూస్తుంటే పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు, వాళ్లతో పాటు వచ్చిన తల్లిదండ్రులు ఏమైనా టెర్రరిస్టులా అన్న అనుమానం రాకమానదు. స్మగ్లింగ్ చేసేవాళ్లని, తీవ్రవాదులను కట్టడి చేయడం ప్రభుత్వానికి ఎలానూ చేతకాలేదు. అందుకే నూనూగు మీసాల వయస్సున్న పిల్లలపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారా అని కొందరు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో ఓ కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను కూడా విధించారు. బయట ఇంత హడావుడి చేస్తున్న పరీక్షా కేంద్రాల లోపల మాత్రం అరకొర సౌకర్యాలతో విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో విద్యార్థి పరీక్ష ఎలా రాయగలుగుతాడు? ఏడాది పాటు అష్ట కష్టాలకోర్చి చదివిన చదువును జీవితంపై కోటి ఆశలతో పేపర్‌పై పెట్టేందుకు వస్తున్న విద్యార్థి మానసికంగా ఏ చిన్న దెబ్బ తగిలినా తట్టుకోలేడు. ఈ విషయం మన తోలు మందం అధికారులకు ఎందుకు అర్థం కావడం లేదో..!!



డా. ఆర్.బీ. అంకం



కర్లపాలెం హనుమంతరావు
8142283676

నల్ల మేతగాళ్లు

ఇవాళ నీకు మహాభారతంలో నుంచి ఓ మంచి కథ వినిపిస్తారా! సంజయుడనే ఓ రాజు. సంతానం లేదు. నారదులవారే ఓ సారి కల్పించుకొని 'గుణవంతుడు, రూపవంతుడయిన కొడుకు పుడతాడని ఆశీర్వదించాడు. గుణాన్నేమన్నా కోసుకు తింటామా? రూపాలతో ఏమన్నా వ్యాపారాలు చేయబోయామా? చెమట, రక్తం, కన్నీళ్లు.. చివరికి ఉమ్మి కూడా బంగారు సొమ్ముగా మారిపోవాలి. అట్లాంటి రూకలు రాల్చే సుపుత్రుణ్ని ప్రసాదించమని మొండికేసాట్ట ఆ డబ్బుపిచ్చి మారాజు. అట్లా పుట్టిన వాడే సువర్ణష్ఠీవి. ఆ బంగారు బాబుని దొంగలు ఎత్తుకెళ్లారోసారి. నిధులకోసం పొట్టకోసి చూస్తే వట్టి పేగు చుట్టలు, మాంసం ముద్దలు! చిర్రెత్తి పోయి చెత్త కుండీలో గిరాటేసి పోయార్ట ఆ చిన్నబాలుణ్ని.

'అందుకే ఎర్ర చందనం దుంగల్లాంటి బిడ్డల్ని కాదు.. ఎవర్ హీరో నీరవ్ మోదీల్లాంటి ఘనుల్నో, వాళ్లకి సహకారమందించే సర్కారు మార్కు బడాబాబుల్నో కొడుకులుగా కోరుకోమనేది. కహానీ బాగుంది కానీ బాబాయ్ .. ఇప్పుడా బంగారుబాబుగాడి గోల ఇంతర్జంటుగా ఎందుకు గుర్తుకొచ్చిందో!'

'ఈ మధ్య వస్తున్న వార్తలు వింటుంటే నీకూ ఇట్లాంటి కథలే బుర్రకు తట్టుండాలి న్యాయంగా! అపరాల ధరవరలు ఆకాశాన్నంటుతున్నట్లు.. అవినీతి అధికారుల లెక్కలూ అంగారక గ్రహానికి ఎగబాకుతున్నాయంట.. వింటంలేదట్రా!'


'జి.ఎస్.టి, డిజిటల్ పేమెంటంటూ వచ్చే జీతం రాళ్ల మీదట్లా దొంగ దెబ్బలు తీస్తా ఉంటే ఎంత పెద్ద అధికారులయితే మాత్రం పాపం ఇంకేం చేస్తారు బాబాయ్.. పాపిష్టి పన్లకు పాల్పడ్డం తప్ప?'

'అహాఁ! అందుకేనంటావా పోయినేడాది మన అధికారుల దగ్గర పట్టుబడ్డ అక్రమార్జన సొమ్ము సిటీ మెట్రో ప్రాజెక్టు సగం నిధులకు సరిసమానంగా ఉండిందీ! ఈ లెక్కన ఏ.సి.బివాళ్లు దాడి చెయ్యని.. చెయ్యలేని.. చెయ్యడానికి మనసొప్పని సొమ్మంతా లెక్క చూస్తే మన పోలవరం, కాళేశ్వరాల పెంచిన అంచనాలక్కూడా మించుంటుందేమో గదా?! సమాచార హక్కు చట్టాలు, అన్నాహజారేలు అన్నం నీళ్లూ మానేసి దీక్షలకు దిగడాలు, అవినీతి నిరోధక శాఖల అడుగడుగు నిఘాలు, కాలు కదిపినా చాలు వళ్లు ఝల్లుమనిపించే విజిలెన్సువాళ్లు ఝుళిపించే కొరడాలు, న్యాయస్థానాల మార్కు నిష్పాక్షిక విచారణలు, జనాల చీదరింపులు.. ఎన్ని ముళ్ల కంచెలడ్డంగా ఉన్నా .. ఇదేందిరా 'పచ్చిగడ్డే' పరమాన్నమంత హుషారుగా మన అధికారులిలా చేలల్లోపడ్డ ఆంబోతుల్లా లంచాలు మేసెయ్యడాలూ?!'

'లంచాలు' ఏంటి బాబాయ్.. మరీ అంత మొరటు మాట? ముడుపులు, నైవేద్యాలు, నజరానాలు, మామూళ్లు, ఫలహారాలు, ప్రసాదాలు, చాయ్ పానీలు, విరాళాల్లాంటి నాజూకు సహస్రనామాలు వేలకు వేలుంటేనూ! అయినా ఇవాళే ఈ అరాచకాలన్నీ కొత్తగా పుట్టినట్లా తత్తర్లేంటంట! పరగడుపునే భగవంతుడి ముందు బోర్లాపడిపోయి 'నాకిది కావాలి.. వాడికది ఇవ్వద్దం'టూ కోరికల చిట్టా విప్పి.. బదులుగా కొట్టే ముష్టి ముప్పై రూపాయల మూడు టెంకాయలనే మంటారో? భూమి పుట్టినప్పట్నుంచే బహుమానాలు పుట్టుకొచ్చాయంటారు పెద్దలు.

'జనంచాకిరీ చేయడానికని కదరా సర్కారు నెల నెలా జీతభత్యాలు ధారపోసేదీ అధికారులకీ! అదనంగా ఈ 'చాయ్ పానీ'లకని గుంజటం అన్యాయమనిపించడం లేదట్రా నీక్కూడా?'

'సర్కారు నౌఖరీలనే అందలాలకు బల్లకింది చేతులే అదో రకమైన అందం.. చందం. 'రంచనుగా బడికి పోరా!' అంటే జీళ్లు కొనుక్కోడానికి డబ్బులిమ్మంటున్నాడు చడ్డీలేసుకోడం కూడా రాని బుడ్డికుంకడు. నోరూ వాయీ లేని మూగ గేదైనా నోటికింత పచ్చిగడ్డందకపోతే పాదుగుమీద వేలైనా వెయ్యనివ్వదు కదా! నోరున్న మనిషి..



అందునా సర్కారు మనిషి. నోరు కుట్టేసుకోమంటే బుద్ధిగా దారం, దబ్బనం కొని తెచ్చేసుకుంటాడనే! ఇంతగా ఆగ్రహిస్తున్నావ్ గానీ బాబాయ్.. నీ నాలిక్కే ఓ బొట్టు తేనెచుక్క అంటిందే అనుకో.. చప్పుమని చప్పరించెయ్యకుండా నిగ్రహించుకోగలవా? నీళ్లమడుగులో చేపలాంటిది బాబాయ్ అధికారి పదవి. తడవకుండా చేపెట్లా ఈతకొట్టలేదో.. డబ్బూ దస్కం అంటకుండా సర్కారు అధికారి కూడా తన ధర్మానికి న్యాయం చెయ్యలేడు.'

'ఆహాఁ! మేతగాళ్లను కూడా ఓ గొప్ప సృజనాత్మక కళకారులుగా ఆవిష్కరించిన తమ ఘనతను మెచ్చుకు తీరాల్సిందే!'

'నీ మెప్పుల మెడల్సు మెడల్లో వేసుకుని డప్పుట్టుకొని ఊరేగాల్సింది నిజానికి నేను కాదు బాబాయ్! ఇక్కడ నీరవ్ మోదీ, కతారియా తరహా భాయిలతో కల్సి అందినన్ని రాళ్ళు దండుకునే దండనాయకులు. అక్కడ నయా నయా ప్రాజెక్టుల డొంకల్లో దొరికినన్ని దోరమగ్గిన పళ్లు పోగేసుకునే పురుషోత్తంరెడ్డి లాంటి దొడ్డదొరలు! జీతమెట్లాగూ చేతికొచ్చేదే. గీతానికే చేతికళలు అవసరం. వాటిమీదా నువ్విలా వేళాకోళాలు సాగిస్తూ కూర్చుంటే.. సర్కారువారి దస్త్రాలు ఒక్కంగుళమైనా ముందుక్కదలని మొండి రథాలయిపోతాయ్. అమెరికాలాంటి అగ్రరాజ్యాల్లో కూడా పన్లెంతో మందకొడిగా సాగేరోజుల్లో.. మన దగ్గర సర్కారు కార్యాలయాలెంత మందు దుకాణాల్లా కళకళ లాడేవో గుర్తుందా నీకు? అందుక్కారణం.. ప్రభుత్వం తాలూకు కామందులవారికి కావలసినంత మందు-మాకూ అందటమే! ఆర్థికరంగం పరిపుష్టి సర్కారు నౌకర్ల 'ముష్టి' పన్లమీదే ఆధార పడుండేది.'

'బాగుందిరా బాబూ పెడతర్కం! నీ వాలకం చూస్తుంటే.. సర్కారు మార్కు అక్రమార్జనను కూడా ఏ సవరణలైనా చేసి రాజ్యాంగబద్ధం చెయ్యాలని డిమాండ్లు రేపెట్టట్లున్నావుగా ఇవాళో.. రేపో?!'

'సందర్భానికి తగ్గ సూచనిచ్చినందుకు నిన్ను అభినందించకుండా ఉండలేం బాబాయ్! అక్రమార్జనను సర్కారుద్యోగుల హక్కుగా గుర్తించి తీరక తప్పదు! సిటిజన్ ఛార్టుల్లో మాదిరి ప్రభుత్వ కార్యాలయాల్లో 'ఈ ఫలానా పనికి పైన ఇంత.. ఆ ఫలానా పనికి బల్ల అడుగునుంచి ఇంతింత'ని రేట్లు ఫిక్స్ చేసేస్తే.. అస్పష్టత తొలగిపోతుంది. అవాయిడబుల్ పోటీలు.. అన్వాంటెడ్ లిటిగేషన్లతో అయే జాప్యం నివారణయిపోతుంది. ఆదాయానికి మించిన ఆస్తులున్నవారిని గుర్తించి గౌరవిస్తే.. తరువాతొచ్చే తరాలకు ప్రేరణ కల్పించినట్లవుతుంది. ఆదాయప్పన్ను వెల్లడి పత్రాల్లో కూడా అదనపు ఆస్తులు ప్రకటించుకునే సంస్కరణలు వెంటనే చేపట్టాలి. జీతభత్యాల తరహాలో గీతభత్యాల మీదా పన్ను రాయితీలు ప్రకటించాలి.

అవినీతి నిరోధక శాఖ, విజిలెన్సు డిపార్టుమెంటులాంటి అభివృద్ధి నిరోధక శాఖలను వెంటనే రద్దు చేసెయ్యాలి. ఆ ఆఫీసు కార్యాలయాలను సర్కారుద్యోగుల బేరసారాల కేంద్రాలుగా మార్చాల్సుంది వెంటనే. అవినీతి నిరోధక శాఖ సిబ్బందిని నీతి నిరోధక కార్యకలాపాలకు ఉపయోగించుకోవడం ద్వారా సమస్యలుత్పన్నం కాకుండా సర్దుకోవచ్చు. అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించే పద్ధతిలోనే అక్రమార్జనలను కూడా సక్రమార్జనలుగా గుర్తించే పథకాలు వెంటనే చేపట్టాలి. అధికారులు.. ఉద్యోగులు నానాగడ్డీ కరిచి పోగేసుకొనే సంపదలను దాచుకొనేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో స్వచ్ఛంద ప్రకటనలు వచ్చే వరకు నల్లసరుకును భద్రపరుచుకొనేందుకు సర్కార్లే గిడ్డంగులను నిర్వహించాలి. ఇసుక తవ్వకాల్లాంటి భారీ ప్రాజెక్టుల్లో పోగైన సొమ్ముకా గిడ్డంగులు చాలని పక్షంలో నేలమాళిగలు ఏర్పాట్ల దిశగా వెంటనే చర్యలు చేపట్టాలి. లంచగొండులకు తగినంత ధీమా కలిగిస్తే. విదేశాల్లో మూలిగేమన సొమ్మంతా స్వదేశానికి తరలొచ్చి జాతివనరుల నిర్మాణంలో తనవంతు నిర్మాణాత్మక పాత్ర తప్పక పోషిస్తుంది. ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితాలో ఎప్పుడూ మనదేశం నుంచి కేవలం ఒక్క అరడజను మించి పేర్లు కనిపించక పోవడం సిగ్గుపడదగ్గ విషయం. నల్లధనానిక్కూడా చట్టబద్ధత కల్పిస్తే ఒక్క మన దేశంనుంచే ఊరికి ఒక అరడజనుకు తగ్గకుండా కుబేరులు బైటపడ్డం ఖాయం. ఏమంటావ్ బాబాయ్?'

'నా మనసులోని ముచ్చట బైట పెట్టాలంటే నువ్వు నాకూ ముందొక వెయ్యినూటపదహార్లిచ్చుకోవాలంటానురా అబ్బీ. హ్హాఁ.. హ్హాఁ.. హ్హాఁ!' '!..!..!'

కృష్ణా జలాలపై సర్దుకుపోదాం

(మొదటి పేజీ తరువాయి)

తాగు నీటి అవసరాలు, ఇరు రాష్ట్రాల నీటి వాటాలు తదితర అంశాలపై చర్చించారు. సుమారు మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో వాడివేడిగా చర్చలు సాగాయి. తెలంగాణ , ఏపీ రాష్ట్రాల ఈఎన్‌సీలు ఎవరి రాష్ట్ర ప్రయోజనాలకు తగ్గట్టుగా వారు తమ అభిప్రాయాలు , వాదనలు వినిపించారు. సమావేశం అనంతరం తెలగాణ ఈఎన్‌సీ మురళీధర్ రావు మీడియాతో ముక్తసరిగా మాట్లాడుతూ సమావేశంలో ఏపీ సాగునీటి అవసరాలను ప్రతిపాదించిందని, అన్ని అంశాలు చర్చించి సానుకూలంగానే నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. అంతకు మించిన వివరాలు వెల్లడించలేనని పేర్కొన్నారు. ఏపీ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ నెల 20 దాక నాగార్జున సాగర్ కుడికాలువ కింద , ఎడమ కాలువ కింద సాగు నీటి అవసరాలపై చర్చించినట్టు తెలిపారు. బోర్డు సభ్యకార్యదర్శి పరశారన్ మీడియాతో ఏమి మాట్లాడకుండానే అక్కడినించి నిష్క్రమించారు. అయితే విశ్వసనీయ వర్గాల కథనం మేరకు త్రిసభ్యకమిటీ సమావేశం సర్దుబాటు దోరణిలోనే సామరస్య వాతావరణంలో సాగినట్టు తెలుస్తోంది. కృష్ణానది పరివాహకంగా శుక్రవారం నాటికి శ్రీశైలం,నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలను మాత్రమే త్రిసభ్యకమిటి పరిగణలోకి తీసుకుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, శుక్రవారం నాటికి ఈ రిజర్వాయర్‌లో నీటిమట్టం 840.9 అడుగుల వద్ద 63.194టీఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీశైలం రిజర్వాయర్ కనిష్ట నీటిమట్టం 834 అడుగుల స్థాయి వరకూ నీటిని వినియోగించుకోవా లని త్రిసభ్య కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా నాగార్జున సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ఈ జలాశయంలో ప్రస్తుతం నీటిమట్టం 522.8 అడుగులు వుంది. ఈ స్థాయిలో 154.43 టీఎంసీల నీరు నిలువ ఉంది. ఈ జలాశయంలో నీటిమట్టం 520 అడుగుల వరకూ నీటిని వినియోగించుకోవాని నిర్ణయించినట్టు సమాచారం. శ్రీశైలం , నాగార్జున సారగ్ జలాశయాల్లో కలిపి కనీస నీటిమట్టాలపైన 33టీఎంసీల లభ్యత నీటినిలువలు ఉన్నట్టు అంచనావేశారు. ఈ నీటిలో తెలంగాణ అవసరాల కోసం 24 టీఎంసీలు, ఏపీ అవసరాలకోసం 9 టీఎంసీల నీటిని వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీసమావేశంలో నిర్ణయించినట్టు సమాచారం. ఈ నెల 20 దాక ఈ నీటిని వినియోగించుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీనుంచి సానుకూల ధోరణిలు వ్యక్తం కావటంతో సోమవారం నీటిపంపిణీపై తుది ఉత్తర్వులు వెల్లడించే అవకాశాలు ఉన్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

[భారత రాజపత్రము, అసాధారణం,
భాగం -II, సెక్షన్ 3,
సబ్ సెక్షన్ (ii) లో ప్రచురించవలసినది]

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
(రోడ్డు రవాణా మరియు రహదారుల విభాగం)

ప్రకటన

మార్చి 3, 2018, న్యూఢిల్లీ

S.O. 807 (E) - నేషనల్ హైవేస్ యాక్ట్, 1956 (48 ఆఫ్ 1956) (ఇక పై సదరు చట్టంగా రిఫర్ చేయబడును) లోని సెక్షన్ 3Aలో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ, తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో కి.మీ. 14/000 నుండి కి.మీ 54/700 (హైదరాబాద్ - మన్నెగూడ సెక్షన్) వరకు భూమి విస్తరణలో, జాతీయ రహదారి నం. 163 నిర్మాణం (వెడల్పు చేయుట/నాలుగు లేన్ మొ॥వి), మెయిన్‌టెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో సంక్షిప్తంగా వివరించిన భూమి ప్రజోపయోగార్థం అవసరమైనదని సంతృప్తి చెందిన మీదట కేంద్ర ప్రభుత్వం సదరు భూమిని సేకరించాలనే దాని ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది. సదరు భూమిలో ప్రయోజనం గల ఎవరైనా వ్యక్తి అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై - ఒక్క రోజులలోగా, సదరు చట్టంలోని సెక్షన్ 3Cలో సబ్-సెక్షన్ (1) క్రింద పై ఉద్దేశ్యం కొరకు సదరు భూమి వినియోగానికి అభ్యంతరం తెలుపవచ్చు. అటువంటి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా రెవెన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ వారికి వ్రాతపూర్వకంగా, వాటి కారణాలను తెలుపుతూ తెలియజేయాలి. అభ్యంతరం తెలిపే వ్యక్తికి స్వయంగా కాని లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా కాని తెలియజేసే అవకాశాన్ని సమర్థ ప్రాధికారి ఇస్తారు. అటువంటి అన్ని అభ్యంతరాలను విచారించిన తరువాత మరియు ఏదేని తదుపరి విచారణ చేసిన తర్వాత, సమర్థ ప్రాధికారి అవసరమని భావించిన విధంగా, ఉత్తర్వు ద్వారా అభ్యంతరాలను అనుమతించవచ్చు లేదా అనుమతించకపోవచ్చు. "సదరు చట్టంలోని సెక్షన్ 3Cలో సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారి చేసిన ఏదేని ఉత్తర్వు తుదిగా ఉంటుంది. ఈ ప్రకటన క్రింద కవర్ అయిన భూమి ప్లాన్స్ మరియు భూమి ఇతర వివరాలు పైన తెలిపిన సమర్థ ప్రాధికారి కార్యాలయంలో లభిస్తాయి మరియు వాటిని ఆసక్తిగల వ్యక్తి తనిఖీ చేసుకోవచ్చును."

షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రహదారి నం. 163 లో కి.మీ. 14/000 నుండి కి.మీ. 54/700 (హైదరాబాద్ - మన్నెగూడ సెక్షన్) వరకు భూమి విస్తరణలోకి వచ్చే కట్టడంతో లేదా కట్టడం లేకుండా సేకరించనున్న భూమి సంక్షిప్త వివరణ.

సర్వే నంబరు	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం చ.మీ.లలో
(1)	(2)	(3)	(4)
జిల్లా : 1. రంగారెడ్డి			
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (1) హిమాయత్‌నగర్	
84	ప్రైవేట్	మెట్ట	1750
72	ప్రైవేట్	మెట్ట	1900
85	ప్రైవేట్	మెట్ట	1355
86	ప్రైవేట్	మెట్ట	600
71	ప్రైవేట్	మెట్ట	1620
87	ప్రైవేట్	మెట్ట	1400
70	ప్రైవేట్	మెట్ట	1320
88	ప్రైవేట్	మెట్ట	1800
69	ప్రైవేట్	మెట్ట	1100
89	ప్రైవేట్	మెట్ట	965
68	ప్రైవేట్	మెట్ట	1000
90	ప్రైవేట్	మెట్ట	410
67	ప్రైవేట్	మెట్ట	795
61	ప్రైవేట్	మెట్ట	1710
91	ప్రైవేట్	మెట్ట	4000
60	ప్రైవేట్	మెట్ట	1720
102	ప్రైవేట్	మెట్ట	1345
43	ప్రైవేట్	మెట్ట	3600
51	ప్రైవేట్	మెట్ట	150
52	ప్రైవేట్	మెట్ట	4500
53	ప్రైవేట్	మెట్ట	4000
54	ప్రైవేట్	మెట్ట	1000
62	ప్రైవేట్	మెట్ట	1300
63	ప్రైవేట్	మెట్ట	4000
64	ప్రైవేట్	మెట్ట	2200
73	ప్రైవేట్	మెట్ట	1500
92	ప్రైవేట్	మెట్ట	150
105	ప్రైవేట్	మెట్ట	3000
104	ప్రైవేట్	మెట్ట	2300
103	ప్రైవేట్	మెట్ట	4120
45	ప్రైవేట్	మెట్ట	4110
54	ప్రైవేట్	మెట్ట	4160
56	ప్రైవేట్	మెట్ట	1500
108	ప్రైవేట్	మెట్ట	500
109	ప్రైవేట్	మెట్ట	1500
59	ప్రైవేట్	మెట్ట	1520
110	ప్రైవేట్	మెట్ట	500
58	ప్రైవేట్	మెట్ట	4120
57	ప్రైవేట్	మెట్ట	7290
42	ప్రైవేట్	మెట్ట	18990
41	ప్రైవేట్	మెట్ట	5265
43	ప్రైవేట్	మెట్ట	3545
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	790
148	ప్రైవేట్	మెట్ట	3275
147	ప్రైవేట్	మెట్ట	915
149	ప్రైవేట్	మెట్ట	3500
146	ప్రైవేట్	మెట్ట	1000
		మొత్తం	**119090**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (2) నాగిరెడ్డిగూడ	
14	ప్రైవేట్	మెట్ట	305
15	ప్రైవేట్	మెట్ట	5175
16	ప్రైవేట్	మెట్ట	5430
		మొత్తం	**10910**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (3) చిలకూర్	
247	ప్రైవేట్	మెట్ట	4082.6725
268	ప్రభుత్వ	మెట్ట	33754.179
264	ప్రైవేట్	మెట్ట	5582.629
265	ప్రైవేట్	మెట్ట	10612.3035
262	ప్రైవేట్	మెట్ట	115
261	ప్రైవేట్	మెట్ట	16299.3295
260	ప్రైవేట్	మెట్ట	5611.103
రోడ్డు	ప్రభుత్వ	రోడ్డు	646.9095
259	ప్రైవేట్	మెట్ట	2181.872
258	ప్రైవేట్	మెట్ట	2513.4055
191	ప్రైవేట్	మెట్ట	3106.863
190	ప్రైవేట్	మెట్ట	2186.8975
786	ప్రైవేట్	మెట్ట	4441.438
		మొత్తం	**91134.602**
తాలుక/మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (4) ముర్తుజగూడ	
103	ప్రైవేట్	మెట్ట	1169.3775
104	ప్రైవేట్	మెట్ట	184803.85
135	ప్రైవేట్	మెట్ట	2510.1625
134	ప్రైవేట్	మెట్ట	1159.936
136	ప్రైవేట్	మెట్ట	12573.3295
133	ప్రైవేట్	మెట్ట	115
137	ప్రైవేట్	మెట్ట	17816.996
167	ప్రైవేట్	మెట్ట	57.5
168	ప్రైవేట్	మెట్ట	37.398
169	ప్రైవేట్	మెట్ట	4727.0635
170	ప్రైవేట్	మెట్ట	3464.697
178	ప్రైవేట్	మెట్ట	237.0955
179	ప్రైవేట్	మెట్ట	749.501
177	ప్రైవేట్	మెట్ట	4092.8155
208	ప్రైవేట్	మెట్ట	993.2665
209	ప్రైవేట్	మెట్ట	5040.036
210	ప్రైవేట్	మెట్ట	2098.1635
205	ప్రైవేట్	మెట్ట	115
217	ప్రైవేట్	మెట్ట	7038.529
రోడ్డు	ప్రభుత్వ	రోడ్డు	1404.9895
224	ప్రైవేట్	మెట్ట	115
223	ప్రైవేట్	మెట్ట	2562.246
218	ప్రైవేట్	మెట్ట	115
219	ప్రైవేట్	మెట్ట	2224.537
220	ప్రైవేట్	మెట్ట	115
222	ప్రైవేట్	మెట్ట	74.3245
221	ప్రైవేట్	మెట్ట	7191.2145
260	ప్రైవేట్	మెట్ట	476.192
259	ప్రైవేట్	మెట్ట	230
258	ప్రైవేట్	మెట్ట	8982.351
257	ప్రైవేట్	మెట్ట	6013.189
280	ప్రైవేట్	మెట్ట	2711.8725
256	ప్రైవేట్	మెట్ట	356.086
282	ప్రైవేట్	మెట్ట	10158.341
296	ప్రైవేట్	మెట్ట	4693.265
297	ప్రైవేట్	మెట్ట	1105.4605
రోడ్డు	ప్రభుత్వ	రోడ్డు	966.1265
294	ప్రైవేట్	మెట్ట	589.3175
298	ప్రైవేట్	మెట్ట	2635.2825
301	ప్రైవేట్	మెట్ట	2665.332
302	ప్రైవేట్	మెట్ట	3509.2365
321	ప్రైవేట్	మెట్ట	230
303	ప్రైవేట్	మెట్ట	2275.068
299	ప్రైవేట్	మెట్ట	5236.9735
300	ప్రైవేట్	మెట్ట	667.529
290	ప్రైవేట్	మెట్ట	787.658
285	ప్రైవేట్	మెట్ట	1820.3925
		మొత్తం	**318711.7015**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (5) యంకేపల్లి	
232	ప్రైవేట్	మెట్ట	5810
233	ప్రైవేట్	మెట్ట	715
231	ప్రైవేట్	మెట్ట	3600
230	ప్రైవేట్	మెట్ట	2330
234	ప్రైవేట్	మెట్ట	4125
229	ప్రైవేట్	మెట్ట	4565
228	ప్రైవేట్	మెట్ట	3875
220	ప్రైవేట్	మెట్ట	4500
		మొత్తం	**29520**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (6) సురంగల్	
122	ప్రైవేట్	మెట్ట	1890
123	ప్రైవేట్	మెట్ట	5950
124	ప్రైవేట్	మెట్ట	4250
120	ప్రైవేట్	మెట్ట	5270
125	ప్రైవేట్	మెట్ట	15885
126	ప్రైవేట్	మెట్ట	2355
55	ప్రైవేట్	మెట్ట	3275
54	ప్రైవేట్	మెట్ట	18730
58	ప్రైవేట్	మెట్ట	12815
61	ప్రైవేట్	మెట్ట	2195
60	ప్రైవేట్	మెట్ట	4445
		మొత్తం	**77060**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (7) చిన్నషాపూర్	
26	ప్రైవేట్	మెట్ట	5640
27	ప్రైవేట్	మెట్ట	3030
28	ప్రైవేట్	మెట్ట	3340
		మొత్తం	**12010**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (8) కనకమామిడి	
76	ప్రైవేట్	మెట్ట	3820
69	ప్రైవేట్	మెట్ట	14205
71	ప్రైవేట్	మెట్ట	6810
78	ప్రైవేట్	మెట్ట	2660
77	ప్రైవేట్	మెట్ట	1720
73	ప్రైవేట్	మెట్ట	11035
75	ప్రైవేట్	మెట్ట	1315
28	ప్రైవేట్	మెట్ట	560
29	ప్రైవేట్	మెట్ట	355
50	ప్రైవేట్	మెట్ట	6725
30	ప్రైవేట్	మెట్ట	970
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	85
45	ప్రైవేట్	మెట్ట	1100
49/1	ప్రైవేట్	మెట్ట	8200
49/2	ప్రైవేట్	మెట్ట	16350
చరాయి	ప్రభుత్వ	పోరంబోకు	1520
48/1	ప్రైవేట్	మెట్ట	8860
చరాయి	ప్రభుత్వ	పోరంబోకు	200
47	ప్రైవేట్	మెట్ట	360
494	ప్రైవేట్	మెట్ట	6235
చరాయి	ప్రభుత్వ	పోరంబోకు	8460
496	ప్రైవేట్	మెట్ట	1310
498	ప్రైవేట్	మెట్ట	8235
493	ప్రైవేట్	మెట్ట	1255
499	ప్రైవేట్	మెట్ట	2760
501	ప్రైవేట్	మెట్ట	1790
491	ప్రైవేట్	మెట్ట	1335
492	ప్రైవేట్	మెట్ట	555
497	ప్రైవేట్	మెట్ట	1340
377	ప్రైవేట్	మెట్ట	14365
378	ప్రైవేట్	మెట్ట	1030
		మొత్తం	**135520**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (9) సజ్జన్‌పల్లి	
13	ప్రైవేట్	మెట్ట	4000
14	ప్రైవేట్	మెట్ట	405
		మొత్తం	**4405**
మండలం : (1) మొయినాబాద్		గ్రామం : (10) బోలోకట్ట	
152	ప్రైవేట్	మెట్ట	7765
151	ప్రైవేట్	మెట్ట	5075
150	ప్రైవేట్	మెట్ట	2475
157	ప్రైవేట్	మెట్ట	4395
149	ప్రైవేట్	మెట్ట	1875
140/3	ప్రైవేట్	మెట్ట	1060
140/4	ప్రైవేట్	మెట్ట	5600
140/1	ప్రైవేట్	మెట్ట	3
140/2	ప్రైవేట్	మెట్ట	2390
141/4	ప్రైవేట్	మెట్ట	7510
141/3	ప్రైవేట్	మెట్ట	1925
145	ప్రైవేట్	మెట్ట	250
142	ప్రైవేట్	మెట్ట	30
143/3	ప్రైవేట్	మెట్ట	3250
143/1	ప్రైవేట్	మెట్ట	2740
		మొత్తం	**46343**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (1) చేవెళ్ళ	
364	ప్రైవేట్	మెట్ట	17454.6195
369	ప్రైవేట్	మెట్ట	7446.6065
371	ప్రైవేట్	మెట్ట	10106.9705
372	ప్రైవేట్	మెట్ట	19473.5365
371	ప్రైవేట్	మెట్ట	115
349	ప్రైవేట్	మెట్ట	5272.52
348	ప్రైవేట్	మెట్ట	28111.93
347	ప్రైవేట్	మెట్ట	115
346	ప్రైవేట్	మెట్ట	15341.99
రోడ్డు	ప్రభుత్వ	రోడ్డు	2286.08
344	ప్రైవేట్	మెట్ట	6056.98
343	ప్రైవేట్	మెట్ట	9978.94
342	ప్రైవేట్	మెట్ట	5012.24
283	ప్రైవేట్	మెట్ట	10502.5015
284	ప్రైవేట్	మెట్ట	2087.3535
Thari భూమి	ప్రైవేట్	మాగాణి	43183.15
168	ప్రైవేట్	మెట్ట	11050.38
163	ప్రైవేట్	మెట్ట	2950.233
162	ప్రైవేట్	మెట్ట	2187.9555
160	ప్రైవేట్	మెట్ట	1826.7175
81	ప్రైవేట్	మెట్ట	24873.28
84	ప్రైవేట్	మెట్ట	16704.3
85	ప్రైవేట్	మెట్ట	19421.982
86	ప్రైవేట్	మెట్ట	1932.621
104	ప్రైవేట్	మెట్ట	212.8075
89	ప్రైవేట్	మెట్ట	13670.6135
90	ప్రైవేట్	మెట్ట	14336.544
93	ప్రైవేట్	మెట్ట	11995.029
95	ప్రైవేట్	మెట్ట	10844.408
94	ప్రైవేట్	మెట్ట	115
		మొత్తం	**314667.289**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (2) కేశవరం	
118	ప్రైవేట్	మెట్ట	26693.28
117	ప్రైవేట్	మెట్ట	13558.85
116	ప్రైవేట్	మెట్ట	16075.75
115	ప్రైవేట్	మెట్ట	24995.83
114	ప్రైవేట్	మెట్ట	162.58
113	ప్రైవేట్	మెట్ట	4846.39
111	ప్రైవేట్	మెట్ట	21632.10
99	ప్రైవేట్	మెట్ట	13072.12
98	ప్రైవేట్	మెట్ట	2061.24
85/1	ప్రైవేట్	మెట్ట	1073.84
85/2	ప్రైవేట్	మెట్ట	11675.28
96	ప్రైవేట్	మెట్ట	1936.09
77	ప్రైవేట్	మెట్ట	391.35
76/1	ప్రైవేట్	మెట్ట	1904.14
76/2	ప్రైవేట్	మెట్ట	752.79
74/1	ప్రైవేట్	మెట్ట	542.34
74/2	ప్రైవేట్	మెట్ట	301.55
రోడ్డు	ప్రభుత్వ	రోడ్డు	353.80
రోడ్డు	ప్రభుత్వ	రోడ్డు	296.83
73/1	ప్రైవేట్	మెట్ట	4991.30
73/2	ప్రైవేట్	మెట్ట	2032.05
66	ప్రైవేట్	మెట్ట	896.25
65/1	ప్రైవేట్	మెట్ట	1861.91
65/2	ప్రైవేట్	మెట్ట	1438.33
61/1	ప్రైవేట్	మెట్ట	1784.28
61/2	ప్రైవేట్	మెట్ట	4646.85
62/1	ప్రైవేట్	మెట్ట	2514.58
62/2	ప్రైవేట్	మెట్ట	115
64	ప్రైవేట్	మెట్ట	57.5
		మొత్తం	**162664.165**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (3) ముడిమ్యాల్	
331	ప్రైవేట్	మెట్ట	6365
332	ప్రైవేట్	మెట్ట	11110
329	ప్రైవేట్	మెట్ట	525
333	ప్రైవేట్	మెట్ట	7675
338	ప్రైవేట్	మెట్ట	52200
337	ప్రభుత్వ	అటవి	106735
		మొత్తం	**184610**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (4) ఇబ్రహీంపల్లి	
22	రోడ్డు	పోరంబోకు	736
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	810
62/2	ప్రైవేట్	మెట్ట	1350
63/2	ప్రైవేట్	మెట్ట	3315
64/1	ప్రైవేట్	మెట్ట	365
64/2	ప్రైవేట్	మెట్ట	5865
55/1	ప్రభుత్వ	పోరంబోకు	670
65/1	ప్రైవేట్	మెట్ట	666
65/2	ప్రైవేట్	మెట్ట	1785
66/1	ప్రైవేట్	మెట్ట	525
66/2	ప్రైవేట్	మెట్ట	1735
67/1	ప్రైవేట్	మెట్ట	360
67/2	ప్రైవేట్	మెట్ట	4010
68/1	ప్రైవేట్	మెట్ట	320
68/2	ప్రైవేట్	మెట్ట	2675
69/1	ప్రైవేట్	మెట్ట	909
69/2	ప్రైవేట్	మెట్ట	1570
70/1	ప్రైవేట్	మెట్ట	2550
70/2	ప్రైవేట్	మెట్ట	3500
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	710
		మొత్తం	**34426**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (5) దామెర్‌గిద్ద	
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	2570
18	ప్రైవేట్	మెట్ట	8240
12/1	ప్రైవేట్	మెట్ట	3100
12/2	ప్రైవేట్	మెట్ట	10620
13	ప్రైవేట్	మెట్ట	50
8	ప్రైవేట్	మెట్ట	255
11/1	ప్రైవేట్	మెట్ట	1840
11/2	ప్రైవేట్	మెట్ట	6630
9/2	ప్రైవేట్	మెట్ట	980
9/1	ప్రైవేట్	మెట్ట	7660
332/1	ప్రైవేట్	మెట్ట	5150
332/2	ప్రైవేట్	మెట్ట	205
317	ప్రైవేట్	మెట్ట	2660
331/1	ప్రైవేట్	మెట్ట	2085
331/2	ప్రైవేట్	మెట్ట	8535
330/2	ప్రైవేట్	మెట్ట	795
330/1	ప్రైవేట్	మెట్ట	7760
325/2	ప్రైవేట్	మెట్ట	160
326	ప్రైవేట్	మెట్ట	920
325/1	ప్రైవేట్	మెట్ట	2650
327	ప్రైవేట్	మెట్ట	450
312/1	ప్రైవేట్	మెట్ట	3390
312/2	ప్రైవేట్	మెట్ట	195
310	ప్రైవేట్	మెట్ట	670
309/2	ప్రైవేట్	మెట్ట	2550
338/1	ప్రైవేట్	మెట్ట	1430
338/2	ప్రైవేట్	మెట్ట	1190
309/1	ప్రైవేట్	మెట్ట	5730
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	650
307/1	ప్రైవేట్	మెట్ట	1395
307/2	ప్రైవేట్	మెట్ట	1550
307/3	ప్రైవేట్	మెట్ట	125
308/1	ప్రైవేట్	మెట్ట	3890
308/2	ప్రైవేట్	మెట్ట	5310
299	ప్రైవేట్	మెట్ట	13100
		మొత్తం	**114490**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (6) నైన్‌చెరు	
62	ప్రైవేట్	మెట్ట	5200
61	ప్రైవేట్	మెట్ట	3550
59	ప్రైవేట్	మెట్ట	8695
58	ప్రైవేట్	మెట్ట	3840
57	ప్రైవేట్	మెట్ట	1210
56/1	ప్రైవేట్	మెట్ట	2655
		మొత్తం	**25150**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (7) ఆలూర్-I	
240	ప్రైవేట్	మెట్ట	1395
241	ప్రైవేట్	మెట్ట	1010
చంచలం జగిర్	ప్రభుత్వ	పోరంబోకు	13000
242	ప్రైవేట్	మెట్ట	450
243	ప్రైవేట్	మెట్ట	12600
141	ప్రైవేట్	మెట్ట	7344
పయాగసరఫగస్	ప్రభుత్వ	పోరంబోకు	6045
245	ప్రైవేట్	మెట్ట	4510
చంచలం జగిర్	ప్రభుత్వ	పోరంబోకు	48905
పయాగసరఫగస్	ప్రభుత్వ	పోరంబోకు	21635
చంచలం జగిర్	ప్రభుత్వ	పోరంబోకు	1995
పయాగసరఫగస్	ప్రభుత్వ	పోరంబోకు	4975
చంచలం జగిర్	ప్రభుత్వ	పోరంబోకు	2485
పయాగసరఫగస్	ప్రభుత్వ	పోరంబోకు	1420
339	ప్రైవేట్	మెట్ట	2310
340	ప్రైవేట్	మెట్ట	6515
341	ప్రైవేట్	మెట్ట	7030
పయాగసరఫగస్	ప్రభుత్వ	పోరంబోకు	5435
342	ప్రైవేట్	మెట్ట	510
343	ప్రైవేట్	మెట్ట	3775
పయాగసరఫగస్	ప్రభుత్వ	పోరంబోకు	33415
చంచలం జగిర్	ప్రభుత్వ	పోరంబోకు	505
		మొత్తం	**187264**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (8) అనంతవరం	
94	ప్రైవేట్	మెట్ట	30
95	ప్రైవేట్	మెట్ట	870
99	ప్రైవేట్	మెట్ట	3670
100	ప్రైవేట్	మెట్ట	1725
101	ప్రైవేట్	మెట్ట	1555
107	ప్రైవేట్	మెట్ట	565
106	ప్రైవేట్	మెట్ట	345
102	ప్రైవేట్	మెట్ట	4275
103	ప్రైవేట్	మెట్ట	2120
104	ప్రైవేట్	మెట్ట	765
105	ప్రైవేట్	మెట్ట	860
		మొత్తం	**16780**
మండలం : 2. చేవెళ్ళ		గ్రామం : (9) కిష్టాపూర్	
76	ప్రైవేట్	మెట్ట	8000
73/2	ప్రైవేట్	మెట్ట	7455
72/1	ప్రైవేట్	మెట్ట	15740
71/2	ప్రైవేట్	మెట్ట	1750
76/1	ప్రైవేట్	మెట్ట	11000
75	ప్రైవేట్	మెట్ట	4145
73/1	ప్రైవేట్	మెట్ట	20195
రోడ్డు	ప్రభుత్వ	పోరంబోకు	700
72/2	ప్రైవేట్	మెట్ట	3450
71/1	ప్రైవేట్	మెట్ట	12895
70	ప్రైవేట్	మెట్ట	1655
59	ప్రైవేట్	మెట్ట	2855
58/2	ప్రైవేట్	మెట్ట	1170
58/1	ప్రైవేట్	మెట్ట	7730
		మొత్తం	**98740**
		పూర్తి మొత్తం	**1983496**

[F.No: NHAI/PIU-HYD/NH-163/Hyd-Manneguda/LA/2017]

సం/- రాజేష్ గుప్త

డిప్యూటీ సెక్రటరీ భారత ప్రభుత్వం



ఎస్సార్ స్టీల్ టేకోవర్‌కు... ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్‌తో భాగస్వామ్యం

న్యూఢిల్లీ : ఎస్సార్ స్టీల్ ఆస్తులను కొను గోలు చేయడానికి ఆర్సిలర్ మిట్టల్... నిప్పాన్ స్టీల్ అండ్ సుమిటోమిటో మెటల్ కార్పొరేషన్ (ఎన్ఎ స్ఎస్ఎంసీ)తో భాగస్వామ్యం చేపట్టినట్లు శుక్రవారం నాడు పేర్కొంది. మిట్టల్‌కు చెందిన భారతీయ కంపెనీ ఆర్సిలర్ మిట్టల్ ఇం డియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎఎం ఐపీఎల్) ఎస్సార్ స్టీల్ కొనుగోలు చేయడానికి ఫిబ్రవరి 12వ తేదీన దరఖాస్తు చేసుకుంది. అటు తర్వాత ఎన్ ఎస్ఎస్ ఎంసీతో కలిసి ఎస్సార్ కొనుగోలు చేయడానికి అధికారికంగా బిడ్‌లు దాఖలు చేస్తున్నట్లు తెలిపింది. కాగా రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఎస్సార్‌తో పాటు మరో 12 కంపెనీలపై ఇన్సాల్వెన్సీ లేదా దివాలా ప్రక్రియను మొదలుపెట్టింది. కాగా ఆర్సిలర్ మి ట్టల్, ఎన్ఎస్ఎస్ఎంసీలు సంయుక్తంగా సమర్పించిన దరఖాస్తును నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ ఆమోదించిందని ఆర్సిలర్ మిట్టల్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఎస్సార్ స్టీల్‌ను టేకోవర్ చేసుకొని కంపెనీని తిరిగి గాడి నపెడతామని, ప్రస్తుతం భారత్‌లో ఉక్కుకు డిమాండ్ పెరుగుతోందని ఇది కలిసొచ్చే అంశమని మిట్టల్ కంపెనీ తెలిపింది. ఉక్కు రంగంలో తమకు ఉన్న అనుభవంతో పాటు రెండు కంపెనీలకు మంచి ట్రాక్ రికార్డు ఉందని పేర్కొంది. 20 సంవత్సరాల నుంచి తాము భాగస్వామ్యంలో అమెరికాలో మూడు ప్రాజెక్టులు చేపట్టామని ఆర్సిలర్ మిట్టల చైర్మన్ సీఈవో లక్ష్మి మిట్టల్ గుర్తు చేశారు. తమకున్న అనుభవం, టెక్నాలజీతో ఎస్సార్‌ను తిరిగి గాడిలో పెడతామని ఉత్పత్తిని పెంచుతామని, భారత్ తయారీరంగంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి తాము చేయూతనిస్తామని ప్రకటనలో వివరించింది. ఆర్సిలర్ మిట్టల్, ఎన్ఎస్ఎస్ఎంసీలు సంయుక్తంగా 1987 నుంచి భాగస్వామ్యంలో అమెరికాలోని ఇండియానాలో వ్యాపారాలు నిర్వహిస్తున్నాయి. 2014లో అమెరికాలో ఎఎం/ఎన్ఎస్ కాల్వెర్ట్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తున్న కంపెనీని కొనుగోలు చేసింది.

గ్లోబల్ స్టాక్ మార్కెట్లు ఢమాల్

- డీలాపడ్డ డాలర్ • గ్లోబల్ ట్రేడ్ వార్‌కు తెరతీసిన ట్రంప్
- ప్రతీకారం తీర్చుకుంటామంటున్న కెనెడా, యూరోప్, చైనాలు
- బంగారానికి, బాండ్లకు పెరిగిన గిరాకీ



లండన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెర తీయడంలో గ్లోబల్ స్టాక్ మార్కెట్లు కుప్ప కూలాయి... డాలర్ డీలాపడింది. లండన్‌స్టాక్ మార్కెట్ శుక్రవారానికి వారాంతపు నష్టం 2.5 శాతానికి పెరిగిపోయింది. మార్కెట్లు పేకమేడల్లా కూలిపోవడంతో కంగారుపడ్డ ఇన్వెస్టర్లు సంప్రదాయపెట్టుబడులైన ప్రభుత్వబాండ్లు, బంగారం, జపాన్ యెన్‌ల వైపు తమ పెట్టుబడులు తరలించారు.

ఇంతకు గ్లోబల్ మార్కెట్లు భారీగా నష్టపోవడానికి ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ... దిగుమతి చేసుకునే ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం దిగుమతి సుంకం పెంచుతున్నట్లు ప్రకటించడంతో అతి పెద్ద రిటైల్ వాణిజ్య భాగస్వాములు చైనా, యూరోప్‌తో పాటు పొరుగు దేశమైన కెనెడాలో ఆందోళనలో పడ్డాయి. ట్రంప్ ఝలక్‌కు యూరోప్‌కు చెందిన ఎస్‌టీఓఎక్స్ఎక్స్ 600 సూచి 1.5 శాతం క్షీణించింది. ప్రపంచంలోనే అతి పెద్ద ఉక్కుతయారీ కంపెనీ భారత్‌కు చెందిన లక్ష్మిమిట్టల్ కంపెనీ అర్సిలర్ మిట్టల్ ఎస్ఎ 2.5 శాతం క్షీణించగా.. ప్రాంతీయ కార్ల తయారీ కంపెనీల షేర్లు ఆరు శాతం వరకు క్షీణించాయి. ట్రంప్ తదుపరి లక్ష్యం తమ పైనే ఉంటుందని కార్ల కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి. వాల్‌స్ట్రీట్ ఫ్యూచర్ వరుసగా నాలుగో రోజు నష్టపోయింది. ఎస్అండ్‌పీ 500, డౌజోన్స్ ఇండస్ట్రియల్, నాస్‌డాక్ సూచిలు అదే రూటులో పయనిస్తాయి. కాగా ట్రంప్ శుక్రవారం నాడు ట్విట్టర్‌లో వాణిజ్య యుద్ధాలు మంచివే.. మనం తేలిగ్గా నెగ్గుతాం అని వ్యా ఖ్యానించడంలో గ్లోబల్ మార్కె ట్లో వణుకు మొదలైంది. డాలర్‌తో పాటు యూఎస్ ట్రెజరీ బిల్లు ఈ ల్డింగ్ పడిపోయింది. పది సంవ త్సరాల యూఎస్ ట్రెజరీ ఈల్డింగ్ 2.8024 శాతం క్షీణించి మూడు వారాల కనిష్ఠానికి దిగి వచ్చింది. చివరిగా ఫిబ్రవరి 21న 2.957 శాతం వద్ద ముగిసి నాలుగు సంవత్సరాల గరిష్ఠానికి ఎగబాకింది. విదేశీ కరెన్సీ లతో పోల్చుకుంటే డాలర్ అన్నీ మార్కెట్లలో పడిపోయింది. జపాన్‌కు చెందిన ఎన్‌తో పోల్చుకుంటే ఒక సంవత్సరం కనిష్ఠానికి 105.54కు దిగివచ్చింది. ఇక్కడ అసలు ఆందోళన ఏమిటంటే యూరోప్ గ్లోబల్ ఓపెన్ ఎకనమీ అని.. ఇది అమె రికా - చైనాల మధ్య వాణిజ్య యుద్ధం కాదని యూరోపి యన్ ఫండ్ మేనేజర్లు చెబుతున్నారు. ట్రంప్ వేసే పాచికలకు తప్పకుండా ప్రతీకారం ఉంటుంది. దీనిపై ఎలాంటి అనుమా నాలకు తావులేదని వారు అంటున్నారు. గత కొన్ని రోజుల నుంచి రాజకీయాల వల్ల యూరోప్ మార్కెట్లు దెబ్బతి న్నాయి. తాజాగా ట్రంప్ నిర్ణయంతో మళ్లీ యూరోప్ మా ర్కెట్లు కోలుకోలేని దెబ్బతినే అవకాశాలున్నాయని ఇక్కడ ట్రేడర్లు చెబుతున్నారు. ఇక నుంచి పెట్టుబడులు స్టాక్ మా ర్కెట్ల నుంచి బాండ్లు, బంగారం వైపు మరలుతాయి. ఇవి ఖరీదైన వ్యవహారంగా మారిపోతాయని అని మార్కెట్ విశ్లేష కులు చెబుతున్నారు.

ఉక్కు షేర్లు ఢమాల్

తాజా ట్రంప్ ప్రకటనలో ఆసియా మార్కెట్లు నష్టాల్లో జారుకున్నాయి. ప్రధానంగా చెప్పుకోవాలంటే ఉక్కు షేర్లు భారీనష్టాలను చవిచూశాయి. దక్షిణకొరియాకు చెందిన పోస్కో 3.3 శాతం, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ 3.8 శాతం వరకు నష్టపోయాయి. టయోటా మోటార్ షేరు 2.4 శాతం వరకు నష్టపోయింది. అమెరికాలో విక్రయించేకార్లు ట్రక్కుల ధరలు పెంచాల్సి వస్తుందని, ఎందుకంటే ఉక్కు ధర పెరిగితే ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుందని వివరణ టయోటా వివరణ ఇచ్చింది. ఇక ఆసియా మార్కెట్ల విషయానికి వస్తే జపాన్‌కు చెందిన నిక్కి 2.5 శాతం క్షీణించింది. ఈ వారం మొత్తానికి చూస్తే సూచి 3.3 శాతం నష్టపోయింది. ఆసియా పసిఫిక్ షేర్లు జపాన్ మార్కెట్‌ను తీసేస్తే 0.9 శాతం వరకు నష్టపోయాయి. వారం మొత్తానికి చూస్తే 2.1 శాతం వరకు నష్టపోయాయి. గురువారం నాడు వాల్‌స్ట్రీట్, ఎస్అండ్‌పీ 500.. 36.16 పాయింట్లు లేదా 1.33 శాతం క్షీణించి 2,677.67 వద్ద ముగిసింది. అంతకు ముందు రోజు ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు పెంచుతుందన్న వార్తలు రావడంతో అమ్మకాల ఒత్తిడి పెరిగింది.

ప్రతీకారం తీర్చుకుంటాం

ట్రంప్ దిగుమతి సుంకం ప్రకటన ప్రకంపనల నేపథ్యంలో పలు దేశాలు ఘుటుగా స్పందించాయి. కెనెడా తక్షణమే స్పందించి.. దీనికి ప్రతీకారం తీర్చుకుంటాం. కె నెడా తో పాటు చైనా... యూరోపియన్ యూనియన్‌లు కూడా కెనెడా బాటలో నడుస్తాయి. ఈ దేశాలు కూడా తమ ప్రయోజనాలు కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉం దంటున్నాయి. నిబంధన ప్రకారమే తాము నడు చుకుంటామమని తమ పరిశ్రమలను కాపాడుకోవడా నికి దీనికైనా సిద్ధమేనని యూరోపియన్ యూనియన్ కమి షన్ అధికార ప్రతినిధి చెప్పారు. కరెన్సీ మార్కెట్లో డాలర్ మారకంతో యూరో 1.2273కు ఎగబాకింది కాగా గురు వారం నాడు యూరో ఏడు వారాలకనిష్ఠానికి 1.21545కు దిగివచ్చింది. కాగా డాలర్ ఇండెక్స్ ఈ ఏడాది 2.1 శాతం క్షీణించింది. కాగా ట్రంప్ ప్రభుత్వం కూడా డాలర్‌ను బలహీనపర్చాలనే ఉద్దేశంతో ఉంది. దీంతో వాణిజ్యలోటును తగ్గించు కోవాలనేది ట్రంప్ ప్రభుత్వం ఉద్దేశం. కాగా వాణిజ్య యుద్ధం ఆందోళనతో చమురు ధరలు ఒత్తిడికి గుర య్యాయి. గురువారం ఒక శాతం వరకు చ మురు ధరలు తగ్గాయి. యూఎస్ క్రూడ్ ఆయిల్ ధర యూరోపియన్ మార్కెట్లో పీపా 60.88 డాలర్లలో ఎలాం టి మార్పులే దు. కాగా గురు వారం నాడు రెండు వారాల కనిష్ఠానికి 60.18 డాలర్లకు దిగివచ్చింది. మొత్తానికి ఈ వా రంలో 3.7 శాతం క్షీణించింది. బ్రెంట్‌ఫ్యూచర్స్ రెండు వారాల కనిష్ఠానికి 63.19 వద్ద ట్రేడ్ అయ్యింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విణిజ్య యుద్ధం మొదలు కావడానికి సిద్ధంగా ఉందని ఐఎన్‌జీ సింగపూర్ ఆసియా పసిఫిక్ రీసె ర్చి హెడ్ రాబర్ట్ కార్నెల్ చెప్పారు. బాండ్లపై ఈల్డింగ్ మరి చిపోండి .. ఇక్కడి నుంచి ఆర్థికమాంద్యం మొదల వుతుం దని చెప్పుకొచ్చారు. న్యూయార్కులో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌క్లింటన్ కూడా త్వరలోనే అమెరి కాలో ఆర్థికమాంద్యం రావచ్చునని గత మంగళవారం నాడు చెప్పారు. పరిస్థితులు ఇలానే ఉంటే గేట్స్ వాక్కు నిజం కాబోతుందేమో!

జెట్‌కు ఎథిహాద్ గుడ్‌బై?

- డిసెంబర్ నాటికి తెగదెంపులు..!
- కొత్త భాగస్వామి అన్వేషణలో జెట్
- పుకార్లంటున్న రెండు కంపెనీలు



న్యూఢిల్లీ : ఎథిహాద్ ఎయిర్‌వేస్‌కు జెట్‌ఎయిర్‌వేస్‌లో ఉన్న మొత్తం 24 శాతం వాటాలను డిసెంబర్‌లోగా విక్రయిస్తున్నట్లు కన్సల్టెన్సీ కంపెనీ కాపా - సెంటర్ ఫర్ ఏవియేషన్ పేర్కొంది. అయితే అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని ఎథిహాద్ స్పష్టం చేసింది. జెట్ ఎయిర్‌వేస్ మాత్రం ఇవన్నీ ఊహాగానాలేనని తేల్చి చెప్పింది. ఎథిహాద్ ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోగా వాటాలు విక్రియంచే అవకాశాలున్నాయని సిడ్నీ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న కన్సల్టెన్సీ కంపెనీ తెలిపింది.

భారత్ - గల్ఫ్ మధ్య ముఖ్యంగా అబుదబికి ప్రయాణికుల సంఖ్య తగ్గిందని కన్సల్టెన్సీ కారణం చెప్పింది. అయితే కాపా నివేదికలో నిజం లేదని.. జెట్‌ఎయిర్‌వేస్ తమకు విలువైన భాగస్వామి అని భాగస్వామ్యం నుంచి తొలగిపోయే ప్రసక్తి లేదని ఎథిహాద్ స్పష్టం చేసింది. జెట్ ఎయిర్‌వేస్ అధికార ప్రతినిధి మాత్రం ఊహాగానాలపై తాము వ్యాఖ్యానించమని తేల్చి చెప్పారు. జెట్ ఎయిర్‌వేస్ నుంచి ఎథిహాద్ తప్పుకుంటుందని గత ఏడాది నుంచి విమానయానరంగంలో పెద్దెత్తున పుకార్లు .. షికార్లు చేస్తున్నాయి. జెట్ చైర్మన్ నరేశ్ గోయెల్ కూడా ఇవన్నీ పుకార్లను ఖండించారు. మరో భాగస్వామిని వెతుకుతున్నట్లు వచ్చిన వార్తలనుకూడా ఆయన తోసిపుచ్చారు. ఎథిహాద్ తప్పుకుంటే దాని స్థానంలో ఎయిర్‌ఫ్రాన్స్, కెఎల్ఎం, డెల్టా ఎయిర్‌లైన్స్‌ను భాగస్వాములు చేయాలని జెట్ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. గతేడాది నవంబర్‌లో ఎయిర్‌ఫ్రాన్స్- కెఎల్ఎం చైర్మన్ జీన్ మార్క్ జానాల్లిక్ జెట్‌లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమేనన్నారు. ప్రస్తుతానికి అయితే ఇలాంటి ప్రతిపాదనలు లేవు. ఇది సంక్లిష్టమైన అంశమని ఎథిహాద్ తప్పుకుంటే దాని వాటాలు కొనుగోలు చేయడానికి సిద్ధమేనని ఆయన అన్నారు.

జోమోటో సహ వ్యవస్థాపకుడు పంకజ్‌చద్దా రాజీనామా

న్యూఢిల్లీ, ఆన్‌లైన్ రెస్టారెంట్ గైడ్, ఫుడ్ డెలివరీ యాప్ జోమోటో సహవ్యవస్థాపకుడు పంకజ్ చద్దా కంపెనీ నుంచి రాజీనామా చేసి కొత్త అవకాశాల కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. గత పదేళ్ల నుంచి కంపెనీలో పనిచేస్తున్న చద్దా మార్చి వరకు పదవిలో కొనసాగుతారు. ఢిల్లీ (ఐఐటి-డి) పూర్వ విద్యార్థి అయిన చద్దా మార్చి 2008లో జోమోటోలో చేరారు. అంతకు ముందు ఆయన బెయిన్ అండ్ కంపెనీ అసోసియేట్ కన్సల్టెంట్‌గా పనిచేశారు.

నిర్మాణ రంగంలో తెలంగాణ అగ్రస్థానం

- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో మంత్రి ఈటల



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మేకిన్ ఇండియా నినాదాన్ని మాటల్లో కాకుండా ఆచరణలో ప్రోత్సహించాలని, ప్రగతిశీల దృక్పథంతో కేంద్రం వ్యవహరించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతీయ జనతాపార్టీకి గుజరాత్ ఎన్నికల షాక్ తగిలిందని, అందుకే ఎన్నికల తర్వాత దాదాపు 250 వస్తువులపై జీఎస్టీ పన్ను శాతాన్ని తగ్గించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అక్రమ భూదందాలు, రాయలసీమ గూండాల అక్రమ కబ్జాలను విజయవంతంగా నిరోధించామని చెప్పారు. శుక్రవారం ఇక్కడ హైటెక్స్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) 6వ ఎడిషన్ ప్రాపర్టీ షోను మంత్రి ప్రారంభించారు. ఈ ప్రాపర్టీ షో మార్చి 4 వరకు ఉంటుంది. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, అభివృద్ధి అడుగంటుకు పోతుందని చాలా మంది అన్నారని, నిజంగా అలాగే జరుగుతుందా అని తాము కూడా ఆందోళనపడ్డామని, తీరా , రాష్ట్ర వచ్చాక సీఎం కె చంద్రశేఖరరావు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని, వృద్ధిరేటులో అగ్రస్థానంలో ఉన్నామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత పాలకుల పుణ్యమా అని హైదరాబాద్‌లో ప్లాట్లు కొనలేని పరిస్థితి ఉండేదని, ప్లాట్ కొన్నాక కొన్ని రోజుల తర్వాత ఇతరులు వచ్చి ఆ స్థలం తమదేనంటూ బోర్డు పెట్టేవారని, రాయలసీమ గూండాలు విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడేవని, అయితే, తెలంగాణ వచ్చాక వారి ఆగడాలని నిరోధించామని చెప్పారు. శాంతిభద్రతలు బాగుంటేనే ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందని అధికారంలోకి వచ్చిన మొదట్లో సీఎం కేసీఆర్‌తో పాటు తాము సింగపూర్, మలేషియా దేశాల పర్యటన తర్వాత తెలుసుకున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలకే సీఎం పెద్దపీట వేశారని, అందుకే అన్ని రంగాలలో రాష్ట్రం ప్రగతిపథంలో ఉందని ఈటల అన్నారు. పెద్దనోట్ల రద్దు తర్వాత నిర్మాణ రంగంపై కొంతమేరకు ప్రభావం పడినప్పటికీ అనతికాలంలోనే కోలుకున్నదని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని జీవన పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయని, ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో నిత్యం చెమటలు పట్టే పరిస్థితులు ఉన్నందున నిత్యం ఇబ్బందులు పడే కన్న హైదరాబాద్‌లో స్థిరపడదామనే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఇక్కడ మధ్యాహ్నం 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ సాయంత్రానికి చల్లబడుతుందని అందుకే పూర్వ ఎన్నికల ప్రధాన కమిషనర్ జేఎఫ్ లింగ్డో, రా చీఫ్ హైదరాబాద్ నిజమైన కాస్మోపాలిటన్ నగరంగా భావించి ఇక్కడే స్థిరపడ్డారని తెలియజేశారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించే రంగమేదైనా ఉందంటే అది నిర్మాణ రంగమేనని చెప్పారు. జీఎస్‌డీపీలో 40 వేల కోట్ల వాటా నిర్మాణరంగానిదేనని రియల్టర్లు తన దృష్టికి తెచ్చారని ఈటల గుర్తు చేశారు. ప్రస్తుతం ఆస్తులు కొంటే ఇబ్బంది లేదనే పరిస్థితి ఉన్నందున తెలంగాణలో ఈ రంగం బలోపేతమవుతోందన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్, సురక్షిత నీరు అందించడం, మహిళలు అర్ధరాత్రి కూడా స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు కల్పించడం ఇతర చర్యల వల్ల హైదరాబాద్ స్థిరపడే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. షీ టీంలు మహిళలకు భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. తదుపరి దశలకు సంబంధించి గోదావరి, కృష్ణా నదుల జలాలు హైదరాబాద్‌కు తరలించే కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని తెలిపారు. జీఎస్టీ సమావేశాల్లో శాస్త్రీయంగా వాదనలు వినిపించిన రాష్ట్రం తెలంగాణాయేనని అన్నారు. నిర్మాణ రంగానికి పరిశ్రమల హోదా కల్పించే విషయం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు. అదే విధంగా నాలా ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు సబ్సిడీ, నీటి సరఫరా, హెచ్ఎండీఎ, జీహెచ్ఎంసీ లేదా స్థానికంగానే భవనాల నిర్మాణానికి అనుమతులు, సబ్సిడీ విషయమై కూడా సీఎంతో చర్చిసామని హామీ ఇచ్చారు. క్రెడాయ్ తెలంగాణ శాఖ అధ్యక్షుడు జి రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో తిరిగి రియల్ బూమ్ మొదలైందని చెప్పారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగం రియల్ ఎస్టేట్ రంగమేనని అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు ఎస్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, నగరంలో అత్యుత్తమ జీవన ప్రమాణాలు ఉన్నందున నిర్మాణ రంగానికి మహర్దశ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ జనరల్ సెక్రెటరీ పి రామకృష్ణారావు,కోశాధికారి కె రాజేశ్వర్, ఇతర నాయకులు ఆదిత్య గౌర, ఆనంద్ రెడ్డి, డాక్టర్ ఎంఎస్ ఆనంద్ రావు, డి మురళీ కృష్ణారెడ్డి, వీ రాజేశ్వర్ రెడ్డి, సీజీ మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ జే స్వామినాథన్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీనియర్ అధికారి రాఘవేందర్ పెండ్యాల తదితరులను మంత్రి ఈటల ఘనంగా సత్కరించారు.

న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీ విస్తరణ

- చిత్ర పరిశ్రమలో డిజిటల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల అభివృద్ధి • అకాడమీ వైస్‌ప్రెసిడెంట్ డేవిడ్‌క్లెయిన్




హైదరాబాద్‌లో మీడియా సమావేశంలోమాట్లాడుతున్న డేవిడ్ క్లెయిమ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశవ్యాప్తంగా న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీ శిక్షణా కార్యక్రమాలను విస్తరించేందుకు చర్యలు ప్రారంభించామని ఆ సంస్థ ఉపాధ్యక్షుడు డేవిడ్ క్లెయిమ్ తెలిపారు. భారతీయ చలనచిత్ర రంగంలో అవసరాలను గుర్తించి డిజిటల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నటనకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఆవశ్యమని పేర్కొన్నారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమతో పాటు డిజిటల్ మీడియా, ఎన్‌టైన్‌మెంట్ విభాగాల అభి వృద్ధి వేగానికి సమాంతరంగా తమ అకాడమీ ద్వారా తీర్చి దిద్దే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. సందర్భంగా శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా ప్రతి నిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచం లోనే ప్రముఖ నట శిక్షణాల యాలలో న్యూయార్క్ ఫిల్మ్ స్కూల్ ఎంతో ప్రాముఖ్యత కలిగిందని చెప్పారు. లర్నింగ్ బై డూయింగ్ అన్న నినాదంతో న టనలోని కళలపై అవగా హన కల్పించడమే లక్ష్యంగా తమ సంస్థ ముందడుగు వె స్తోం దని అన్నారు. గత ఏడాది ముంబైలో ప్రారంభమైన ఫి ల్మ్ అకాడమీ కార్యకలాపాలు దేశ వ్యాప్తంగా అన్ని నగరాల్లో విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆస్ట్రేలియా నుంచి యూరప్ వరకు మొ త్తం 16 ప్రధాన నగరాల్లో ప్రస్తు తం శిక్షణా కార్యక్రమా లు కొ నసాగుతున్నా యని అన్నారు. అమెరికాలోని న్యూయా ర్క్, లాస్ ఏంజెల్స్, భారత్‌లోని ముంబై క్యాం పస్‌లలో అనేక మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, వారంతా భవి ష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించగల రన్న నమ్మకం తన కుందని చెప్పారు. తమ అకాడమీలో శిక్షణ పొందిన భా రతీయ నటీనటులు ఇప్పటికే అనేక సినిమాల్లో విజయం సాధించారని తెలిపారు. రాకేష్ వర్రె, హరిప్రసాద్ జయన్న, సం చిత్ సంజీవ్, నారా రోహిత్, పన్నాగ భరణ, నాగ చైతన్య, క్రిష్ జె.సతార్ వీరంతా సినీరంగంలో ఉజ్వల భవిష్యత్తు గల వారని, ఆ దిశగా తాము శిక్షణ ఇచ్చామని వెల్లడించారు.

ట్రిలియన్ డాలర్లకు ఆపిల్..!

- అమెరికాలో మొట్టమొదటి ట్రిలియన్ డాలర్ల కంపెనీ



కాలిఫోర్నియా : డాట్‌కామ్ క్రేజ్ ఉన్న 1990లో సి స్కో సిస్టమ్స్ ఐఎన్‌సీ ప్రపంచంలోనే అతి పెద్ద విలు వైన కంపెనీ. ట్రిలియన్ డాలర్ల (లక్షకోట్ల డాలర్ల) మా ర్కెట్ క్యాపిటలైజేషన్‌కు చేరుతుందని అందరూ ఊ హించారు. అయితే దాంట్లో సగభాగానికి చేరింది. తిరిగి మార్చి 2000 నాటికి టెక్నాలజీ రంగం తిరిగి జోరందుకున్న సమయంలో సిక్కో మార్కెట్ క్యాపి టలైజేషన్ సుమారు 55,000 కోట్ల డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు చేరింది. అటు నుంచి మొత్తం టె క్నాలజీ రంగం జోరు తగ్గముఖం పడుతూ వచ్చిం ది. అమెరికాలోని స్టాక్ మార్కెట్లు నాస్‌డాక్‌లో సిస్కో షేరు భారీగా పతనం అయ్యింది.కంపెనీ విలువలో 87 శాతం ఆవిరయింది. ప్రస్తుతం అంటే మార్చి 2వ తేదీన 18 సంవత్సరాల తర్వాత సిక్కో మార్కెట్ క్యా ప్ 221 బిలియన్ డాలర్లకు చేరింది. సరాసరిప్రతి ఏ డాది మైనస్ 2-17 శాతం తగ్గముఖం పడుతూ వచ్చిం ది. ప్రపం చం అంతా తిరిగి సి స్కో ట్రిలి య న్‌డాల ర్ల మార్కెట్ క్యాపి టలై జేషన్ ఎ ప్పుడువ స్తుందా అని ఎదురుచూస్తున్నా రు .ఇదిలాఉండగా స్టాం డర్డ్ అండ్ పూర్ 500, నాస్‌డాక్, డో జోన్స్ ఇండస్ట్రియల్ ఎవ రేజ్ మూడు ఎక్స్ఛేం జీల్లో ఈ షేర్లు ట్రేడ్ అవు తాయి. కాగా ఎస్‌అండ్‌పీ 500 మా ర్కెట్ క్యాపిటలైజేషన్ 23 లక్షల కోట్ల డాలర్లు అయితే ఆపిల్ వాటా నాలు గు శాతం వరకు ఉంటుంది. అదే విధంగా డోజోన్స్ లో 4.9 శాతం వాటాను ఆక్రమిస్తోంది. అలాగే నాస్ డాక్‌లో 100.. 7.85 లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ క్యాప్‌లో ఆపిల్ వాటా 11 శాతంతా తేలింది.


కొత్త ప్రొడక్టులు: రాబోయే రోజుల్లో ఆపిల్ మరి న్ని ప్రొడక్టులనుఅప్‌గ్రేడ్ చేస్తోంది. దీంతో కంపెనీ రెవెన్యూతో పాటు లాభాలు పెరుగుతాయి. కొత్త సర్వీ సెస్ విషయానికి వస్తే ఐఫోన్స్, ఎయిర్‌పాండ్స్, వైర్‌లైస్ చార్జర్స్, వోవర్ ది ఎయిర్ హెడ్‌ఫోన్స్, హోం డివైజ్‌లను తీసుకురాబోతోంది. కాబట్టి ఈ ఏడాది చివరిలోగా 100బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాప్‌కు చేరుతుందని అమెరికా మార్కెట్ వర్గాలు చెబుతు న్నాయి. ఆపిల్‌కు గట్టి పోటీ ఇవ్వడానికి అమెజాన్ డాట్‌కామ్‌కు చెందిన జెఫ్‌బెజోస్ కంపెనీ రేసులో ఉం ది. దీని మార్కెట్ క్యాప్ 732 బిలియన్ డాలర్లు.

ఆపిల్ కొత్త ప్రొడక్టులు

తిరిగి ఆపిల్ విషయానికి వస్తే ప్రస్తుతం 900 బిలియన్ డాలర్ల మార్కెట్‌క్యాపిటలైజేషన్‌కు ఎగ బాకింది. అంతకు ముందు 12 శాతం వరకు క్షీణిం చింది. ప్రస్తుతం ఆపిల్ షేరు యూఎస్ మార్కెట్లో 180.10 డాలర్ల వద్ద ఆల్‌టైం హై వద్ద ట్రేడ్ అవు తోంది. గత కొన్ని వారాల నుంచి ఆటు పో ట్లు ఎదు ర్కొన్నా.. ప్రస్తుతం షేరు క్రమంగా కోలుకుంటోం ది. పరిస్థితులు ఇలానే కొనసాగితే ఈ ఏ డాది చివరి నాటికి ఆపి ల్ అమెరికాలోనే మొట్ట మొ దటి ట్రిలి యన్ డా లర్ల కంపెనీగా అవతరి స్తుం ది. కాగా 20 12లో ఆపిల్ యాజమాన్యం పెద్దమొత్తంలో షేర్ల ను బైబ్యాక్ చేస్తామని ప్రకటించింది. 2013లో 6.6 బిలియన్ షేర్లు పబ్లిక్ ట్రేడింగ్‌కు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం ఇది కాస్తా తగ్గి 2.07 బిలియన్ డా లర్లకు దిగవచ్చాయి. అంటే 23.2 శాతం షేర్లు ప్రజల నుంచి తగ్గాయి. మళ్లీ ఆపిల్ బోర్డు 21000 కోట్ల డా లర్ల విలువ చేసే షేర్ల బైబ్యాక్‌ను ప్రకటించింది. మార్చి 2019 నాటికి ఇది ముగస్తుంది. రాబోయే రోజుల్లో యాజమాన్యం మరిన్ని బైబ్యాక్‌లు ప్రకటిం చవచ్చు. కాబట్టి వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో మరో 10 నుంచి 20 శాతం షేర్ల ట్రేడింగ్ తగ్గుతుం ది. షేర్ల ట్రేడింగ్ తగ్గితే..ప్రతి షేరుపై విలువ పెరుగుతుంది.

అమెరికాలో మళ్లీ ఆర్థిక మాంద్యం!

- 2008 నాటి పరిస్థితులు పునరావృతం • బిలిగేట్స్ అంచనా



న్యూయార్కు : అమెరికాలో తిరిగి 2008 నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయని అమెరికాకు చెందిన ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అమెరికా చరిత్రలో 2008లో గతంలో ఎన్నడూలేని విధంగా ఆర్థికమాంద్యం ఏర్పడింది. తాజాగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కూడా అమెరికా మరోసారి ఆర్థికమాంద్యం చిక్కుకోబోతోందని హెచ్చరించారు. మంగళవారం ఇక్కడ జరిగిన ఒక సదస్సులో సమీప భవిష్యత్తులో 2008 నాటి ఆర్థికసంక్షోభం తలెత్తే అవకాశాలున్నాయా అని ప్రశ్నించగా.. ఖచ్చితంగా వచ్చే అవకాశాలున్నాయని స్పష్టం చేశారు. అయినా కొంత ఆశలున్నాయని అయితే ఇది ముందుస్తు హెచ్చరిక అని చెప్పారు. అయితే ఖచ్చితంగా ఆర్థికమంద్యం ఎప్పుడు వస్తుందో చెప్పలేనని.. వచ్చేది మాత్రం పక్కా అన్నారు. అయితే గతంలో వచ్చిన ఆర్థికమాంద్యం నుంచి అదృష్టవశాత్తు గట్టెక్కామన్నారు. అటు తర్వాత తన మిత్రుడు బిలియనీర్ వారెన్ బఫెట్ వైపు చూసి.. తన కంటే ఈ అంశం గురించి ఆయనకు బాగా అవగాహన ఉంటుందన్నారు. 2008లో అమెరికాలో వచ్చిన ఆర్థిక మాంద్యం దెబ్బకు 88 లక్షల ఉద్యోగాలు పోయాయి. అమెరికన్ గృహస్తుల నికర విలువ 19 లక్షల ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టపోయారు. వేలాది కుటుంబాలు రోడ్డునపడ్డాయి. అటు తర్వాత గేట్స్ మాట్లాడుతూ.. భారీ ఆర్థికమాంద్యం ఏర్పడినా.. తర్వాత సంక్షోభం నుంచి కోలుకుంటారని ఇది మానవజాతిలో సర్వసాధారణంగా జరుగుతుంటుందన్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూయార్కులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ.. తాను తన భార్య ఇద్దరం కలిసి బిల్ మెలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా పేదరికాన్ని తగ్గించామన్నారు. ప్రపంచబ్యాంకు అంచనా ప్రకారం ప్రపంచంలోని పలు దేశాల్లో ప్రజలు రోజుకు 1.90 డాలర్ కంటే తక్కువ జీవితాలను వెళ్లదీస్తున్నారని పేర్కొందని చెప్పారు.

కారు–బస్సు ఢీకొని ఐదుగురి దుర్మరణం



సంగారెడ్డి, ప్రభన్యూస్: సంగారెడ్డి జిల్లా, కంది గ్రామ శివారులో 65వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు యువ కులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సంగారెడ్డి రూరల్ పోలీసుల కథనం ప్రకా రం.. సంగారెడ్డిపట్టణానికి చెందిన ఐదుగురు యువకులు కారు (టీఎస్ 15ఈజే 8699) నెంబరు గల కారులో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. కారు అతి వేగంగా వెళ్తూ ఐఐటీ సమీపాన రోడ్డు డివైడర్ దాటి వెళ్లగా హైదరాబాద్ నుంచి జహీరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు (పల్లెవెలుగు) అదుపు తప్పి కారును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కూడా తీవ్రగాయాలవడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో సంగారెడ్డి పట్టణానికి చెందిన మహేష్, రాజు, నరేందర్, మహేష్, వెంకట్‌రెడ్డి ఉన్నారు. విషయం తెలుసుకున్న సీఐ నరేందర్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

కారు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైదరాబాద్ బేగంపేటలో మద్యం మత్తులో కారు నడుపుతూ ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆటోను ఢీకొట్టాడు. శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. కారు, ఆటోను ఢీకొట్టి కొంతదూరం తీసుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ ఆటో డ్రైవర్ రఫిక్ స్పాట్‌లో మృతి చెందాడు. కారులో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అవ్వడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నవీన్‌కుమార్ బతికి బయటపడ్డాడు. గచ్చిబౌలి నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంటికి వెళుతూ బేగంపేటలో ఆటోను ఢీకొట్టాడు. ఘటనకు కారకుడైన నవీన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. టెక్కీ మద్యం మత్తులో ఉండటమే కాకుండా ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆటో డ్రైవర్ రఫిక్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

స్నేహితుని దారుణ హత్య



హత్యకు గురైన వెంకటరాజ్యం

హైదరాబాద్ (అమీర్‌పేట్), ప్రభ న్యూస్: మధురానగర్ జీ-బ్లాక్‌లో మెకా నిక్ షాపు నిర్వహించే కృష్ణ (36) మిత్రుడు వెంకటరాజ్యం(32) కు మూడేళ్ల క్రితం రూ.1.40 లక్షలు అప్పుగా ఇచ్చాడు. డబ్బు తీసుకొని వెంకటరాజ్యం ముఖం చాటేశాడు. బాకీ తీర్చాలని వెంకటరాజ్యంపై కృష్ణఒత్తిడి చేయగా గడువిస్తే బాకీ తీర్చేస్తానని వెంకటరాజ్యం చెప్పాడు. అప్పు తీర్చాల్సిందేనని పట్టుబట్టాడు. శుక్రవారం మధ్యాహ్నం షాపునకు మాట్లాడుకుందాం రమ్మని పిలిపించాడు. మాటల సందర్భంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఆవేశానికి గురైన కృష్ణ షాపులోని స్క్రూడ్రైవర్ తీసుకుని వెంకటరాజ్యంపై దాడి చేసి, అతని శరీరంపై విచక్షణారహితంగా పొడిచాడు. రక్తపు మడుగులో పడిపోయిన వెంకటరాజ్యం కుప్పకూలిపోయి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. హత్య జరిగిందన్న సమాచారం అందుకున్న ఎస్సార్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకేసులో నిందితుడు కృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వెంకటరాజ్యం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

ఎస్ఐ ఇంటిని దోచేశారు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్‌లో దొంగలు ఏకంగా ఓ ఎస్సై ఇంటిని దోచేశారు. ఈ ఘటన శుక్రవారం వెలుగుచూసింది. హైదరాబాద్ అంబర్‌పేట పటేల్‌నగర్‌లో రాంచందర్ అనే ఎస్సై నివాసం ఉంటున్నారు. బంధువుల ఇంట్లో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు కుటుంబంతో సహా బుధవారం వికారాబాద్ వెళ్లారు. గురువారం మధ్యాహ్నం ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని స్థానికులు గుర్తించి ఎస్సై రాంచందర్‌కు ఫోన్ ద్వారా వర్తమానం పంపారు. దీంతో ఆయన వికారాబాద్ నుంచి అంబర్‌పేటలోని తన ఇంటికి వచ్చారు. బీరువాలో దాచిన నాలుగు తులాల బంగారం, రూ.45 వేల నగదును దొంగలు ఊడ్చుకెళ్లారు. ఘటనపై ఎస్సై రాంచందర్ అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ కెమెరాల పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. ఎస్సై రాంచందర్ రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏఆర్‌ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు.

కంట్రీ క్లబ్ పేరుతో మోసం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: క్లబ్‌లో సభ్యత్వం, అందమైన అమ్మాయిలతో మాట్లాడుకునేందుకు వెసులుబాటు కూడా ఉంటుందంటూ పలువురిని ఈ మెయిల్ ద్వారా మోసం చేస్తున్న ఘరానా మోసగాడికి కోర్టు జైలు శిక్ష విధించింది. నవీ ముంబైకి చెందిన సర్వేష్ నిగమ్ అలియాస్ సందేష్ అలియాస్ మోహిత్ నగరంలోని బేగంపేట ప్రాంతంలోని కంట్రీక్లబ్‌లో సభ్యత్వం ఇస్తున్నామని, ఇందులో ప్లాటినం, గోల్డ్, సిల్వర్‌ల పేరుతో సభ్యత్వం ఉందని, ఈ సభ్యత్వం తీసుకోవడం వల్ల అందమైన కాలేజీ అమ్మాయిలు, బహుళజాతి కంపెనీలకు చెందిన అమ్మాయిలు, విదేశాలలోఉంటూ విడాకులు తీసుకున్న మహిళలు, భర్త చనిపోయిన యువతు లతో పరిచయాలకు వీలు కల్పిస్తామని ఇ మెయిల్ ద్వారా 2016లో నమ్మించి అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. ఈ విషయంపై ఫిర్యాదును అందుకున్న సిఐడి పోలీసులు కేసును నమోదు చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి లక్షా 10 వేల రూపాయల జరిమానాతో పాటు మూడేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు సిఐడి జారీ చేసిన ప్రకటన పేర్కొంది.

తెలంగాణ భవన్‌కు బాంబు బెదిరింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ భవన్‌ని పేల్చేస్తామంటూ బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌లో ఉన్న తెలంగాణ భవన్ కార్యాలయానికి ఫోన్ కాల్ చేసి వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని అదిలాబాద్ వాసిగా పోలీసులు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి నుంచి పోలీసులు మరింత సమాచారం రాబడుతున్నట్లు తెలుస్తోంది.

గాయపడ్డ కార్మికుని మరణం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జీడిమెట్ల పారిశ్రామికవాడలో జరిగిన అగ్ని ప్రమా దంలో గాయపడ్డ కార్మికుడు శుక్రవారం మృతి చెందాడు. సియాటిక్ పరిశ్రమలో గత మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో కుమారస్వామి అనే కార్మికుడు శుక్రవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతి చెందిన కుమారస్వామి కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైల్వే స్టేషన్‌లో సానిటరీ నాప్‌కిన్ డిస్పెన్సరీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కాచిగూడ రైల్వే స్టేషన్‌లో హ్యాపీ నారీ సానిటరీ నాప్‌కిన్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేశారు. మహిళల వెయిటింగ్ హాల్ సమీపంలోనే ఈ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సమక్షంలో రైల్వే మహిళా ఉద్యోగులు ఈ సానిటరీ నాప్‌కిన్ డిస్పెన్సర్‌ను ప్రారంభించారు. పలువురు రైల్వే ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని భారత రైల్వే తీసుకున్న నిర్ణయం మేరకు కాచిగూడ స్టేషన్‌లో ప్రప్రథమంగా సానిటరీ నాప్‌కిన్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఇప్పటికే ఏ వన్ స్టేషన్‌గా గుర్తించబడింది. కాచిగూడ స్టేషన్ నుండి ప్రతి రోజు సగటున 17000ల మంది మహిళలు రైలు ప్రయాణం చేస్తున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం అవశ్యకతను పరిగణలోకి తీసుకొని దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం సానిటరీ నాప్‌కిన్ డిస్పెన్సర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిందని డివిజనల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ఈ యంత్రం మహిళా ఉద్యోగులు, మహిళా ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

FORM-C
NOTIFICATION

(Under Section 11 of the Act where 10A Exemption is given)
(See rule 6/12)

Government of Telangana
Revenue (LA) Department

Collector, Khammam file No.G1/ 886/2018 Dt : 02-03-2018
RDO/LAO KMM File No. C1/237/2018. Dt : 02-03-2018

Whereas it appears to the Government of Telangana/ Collector, Khammam District that a total Extent of Acs. 42.02 ½ Gts of land is required in Nelapatla Village of Kusumanchi Mandal, KHAMMAM District for public purpose, namely four laning project of NH 365BB from Suryapeta to Khammam Section.

Therefore it is notified that for the above said project in Nelapatla Village of Kusumanchi Mandal, KHAMMAM District the land measuring, more or less Acs. 42.02 ½ gts of standard measurement, whose detail description is as following, is proposed for acquisition:

Village: NELAPATLA				Mandal: KUSUMANCHI		District: KHAMMAM	
Sl. No	Survey No.	Type of Title	Type of Land	Area under Acquisition (Ac. Gts)	Name and Address of Person interested	Boundaries	Structures /Trees /Etc., if any
1	507	Patta	Dry	0.02	Vadithya Biksham S/o Valya	E:512 W:506 N:513 S:508	Bore - 01 Pipes - 150 Well -
2	507 513 512	Patta	Dry	0.05 ½ 0.37 0.33	Banoth Biksham S/o Ramdas	E:512 W:506 N:514 S:508	
3	513	Patta	Dry	0.11 ¾	Vadithya Cheena S/o Bojya	E:512 W:506 N:514 S:507	Pipes - 10
4	513 514	Patta	Dry	0.17 ¼ 0.01 ½	Vadithya Laxman S/o Muniya	E:526 W:506 N: - S:507	Pipes - 50
5	513	Patta	Dry	0.00 ¾	Vadithya Ramesh S/o Bojya	E:512 W:506 N:514 S:507	Pipes - 50
6	513	Patta	Dry	0.32 ¼	Banoth Laxman S/o Vasram	E:512 W:506 N:514 S:507	
7	513	Patta	Dry	0.00¼	Vadithya Venkatram S/o Ganiya	E:512 W:506 N:514 S:507	Well-04 Pipes-30
8	513 514	Patta	Dry	0.08 ½ 0.16 ¼	Vadithya Ham S/o Tejya	E:526 W:506 N: - S:507	Pipes-40 Temple -01
9	520 512	Patta	Dry	0.08 ¾ 0.25 ½	Banoth Laxmi W/o Bodiya	E: 526 W:516 N:519 S:523	Pipes-25
10	520 512	Patta	Dry	0.19½ 0.07 ¼	Banoth Balaji S/o Valya	E: 526 W:516 N:519 S:523	
11	520	Patta	Dry	0.11 ¾	Vadithya Vijaya W/o Srinu	E: -526 W:516 N:519 S:523	
12	520	Patta	Dry	0.02 ¼	Jarpula Venkanna S/o Chandu	E: -526 W:516 N:519 S:523	Well-1 Neem Trees -06
13	505	Patta	Dry	0.07	Banoth Veeranna S/o Hemla	E:507 W:504 N:506 S:504	Well- 1 Neem Trees - 06
14	506	Patta	Dry	0.23 ½	Jarpula Nageswarao S/o Hemla	E:516 W:505 N: - S:507	Well-01 Bore-01 Neem Trees-0 సూబాబు లు-07
15	506	Patta	Dry	1.09 ½	Vadithya S/o Balya	E:516 W:505 N: - S:507	Pipes- 150 Well-01 Bore-01 సర్వారి నెల మామిడి మొక్కలు -20 సీతాఫలాలు -30
16	506	Patta	Dry	1.38	Vadithya Ramesh S/o Balya	E:516 W:505 N: - S:507	Bore-02
17	506	Patta	Dry	0.00 ¼	Halavath Saidamma W/o VijayPal	E:516 W:505 N: - S:507	
18	506	Patta	Dry	0.10 ½	Vadithya Baliya S/o Thariya	E:516 W:505 N: - S:507	
19	514	Patta	Dry	0.04 ½	Banoth Rama S/o Rama	E:520 W:506 N:516 S:508	Temple Neem Trees -02 గిన్నెచెట్లు - 1
20	514 512	Patta	Dry	0.04 ½ 0.12	Banoth Laxmi W/o Gandhi	E:528 W:508 N:517 S:511	Neem Trees-38 తుమ్మచెట్లు -01 Pipes-34 Well Bore
21	512	Patta	Dry	0.06 ½	Banoth Ramulu S/o Venkatram	E:528 W:508 N:514 S:511	
22	512	Patta	Dry	0.01	Banoth Ravi S/o Rupla	E:528 W:508 N:514 S:511	Neem Trees-10 Temple Pipes-60
23	512	Patta	Dry	0.29 ½	Banoth Ramulu S/o Ramjya	E:528 W:508 N:514 S:511	Neem Trees-03
24	497	Patta	Dry	0.03 ½	Vadithya Samgya S/o Dharma	E:584 W:512 N:522 S:620, 618	
25	523 527	Patta	Dry	0.03 ½ 0.02	Vadithya Rambabu S/o Venkanna	E:525 W:528 N:527 S:521	
26	523 596 527	Patta	Dry	0.03 ¼ 0.08 ½ 0.06	Vadithya Ramadasu S/o Saidulu	E:597 W:595 N:564 S:598	Well Temple Neem Trees -03
27	523	Patta	Dry	0.00 ¼	Vadithya Saidamma W/o Narasimha	E:525 W:528 N:527 S:521	
28	523	Patta	Dry	0.15 ¼	Vadithya S/o Ravi S/o Bhucha	E:525 W:528 N:527 S:521	
29	523	Patta	Dry	0.03 ½	Vadithya Sujatha W/o Ravi	E:525 W:528 N:527 S:521	సర్కారీ చెట్లు
30	527	Patta	Dry	0.13 ¾	Vadithya China S/o Mincha	E:526 W:520 N:528 S:524	
31	527	Patta	Dry	0.06 ¼	Vadithya Hari S/o Devula	E:526 W:520 N:528 S:524	
32	527	Patta	Dry	0.08 ½	Vadithya Ramesh S/o Venkanna	E:526 W:520 N:528 S:524	
33	527 524	Patta	Dry	0.01 ½ 0.03 ¾	Vadithya Kumar S/o Bodiya	E:525, 526 W:520 N:528 S:523	
34	527 527 524	Patta	Dry	0.06 0.01 ¼ 0.03 ½	Vadithya Srinu S/o Rama chandru	E:525, 526 W:520 N:528 S:523	Well - 01 Pipes-40 Neem Trees-12 మునగచెట్లు - 01 సర్కారీ చెట్లు - 12
35	527 526	Patta	Dry	0.03 ½ 0.01 ½	Vadithya Mangya S/o Bichya	E:583 W:520 N:528 S:523	సర్కారీ చెట్లు-04 Teak Trees-01
36	527	Patta	Dry	0.27	Boda Jagram S/o Tejya	E:526 W:520 N:528 S:524	Well లో Bore
37	527 524	Patta	Dry	0.08 0.07 ¾	Vadithya Ham S/o Tavurya	E:525, 526 W:520 N:528 S:523	Mango Trees-03 Neem Trees-04 Pipes-20 Temple
38	524	Patta	Dry	0.04 ¼	Vadithya Ravi S/o Buchya	E:527 W:528 N:527 S:526	
39	526	Patta	Dry	0.00 ¼	Vadithya Somla S/o Reddya	E:583 W:527 N:527 S:525	
40	526 525	Patta	Dry	0.03 ¾ 0.13 ¾	Jarpula Vashya S/o Raju	E:583 W:520 N:580, 528 S:497	చింతచెట్లు - 01 Neem Trees-05 Temple
41	525	Patta	Dry	0.11 ½	Vadithya Bheekya S/o Dhupya	E:583 W:527 N:583 S:583	Neem Trees-12
42	525	Patta	Dry	0.31	Jarpula Satyavathi W/o Ramu	E:583 W:527 N:583 S:583	Mango Trees-30 Neem Trees-03 తుమ్మ చెట్లు -02 Pipes-30 Well గుట్ట
43	525	Patta	Dry	0.16 ½	Jarpula Ramulu S/o Hemla	E:583 W:527 N:583 S:583	సర్కారీ చెట్లు-23 Neem Trees-05
44	583	Patta	Dry	0.02 ½	Banoth Saida S/o Ramu	E: 594 W:525 N:582 S:592	
45	583	Patta	Dry	0.14	Jarpula Jabbarlal S/o Mangthya	E: 594 W: 525 N:582 S:592	
46	583 582	Patta	Dry	0.29 0.07	Jarpula Lachiram S/o Kesiya	E: 594 W: 525 N: 582 S:592	Neem Trees-07 Neem Trees -02 Well లో Bore
47	583 594	Patta	Dry	0.09 ½ 0.02 ¾	Jarpula Seetharamulu S/o Hamiya	E: 594 W: 525 N:582 S:592	Well Teak Trees -12 Neem Trees - 02 చింతచెట్లు - 01 కుంకుడు చెట్లు - 01 Temple
48	583	Patta	Dry	0.01 ¼	Jarpula Vijaya W/o Mangiya	E: 594 W:525 N:582 S: 592	Neem Trees-02
49	594	Patta	Dry	0.05 ¾	Vadithya Somla S/o Dupiya	E:595 W:583 N:570 S: 593	Neem Trees-10 గిన్నె చెట్లు- 02
50	594	Patta	Dry	0.20	Vadithya Lalitha W/o Bheekya	E:595 W:583 N:570 S: 593	Neem Trees-04
51	594 569 595	Patta	Dry	1.12 ¼ 0.04 0.08 ¼	Banoth Ramdas S/o Hachiya	E:595 W:583 N:570 S: 593	Pipes-60 డ్రిప్
52	569	Patta	Dry	0.01 ¼	Vadithya Dasu S/o Somla	E:596 W:570 N:574 S:594	
53	595 596	Patta	Dry	0.27 ¼ 0.01 ½	Vadithya Ravi S/o Bhavsing	E:596 W:594 N:569 S:598	Bore Neem Trees -02
54	595 596	Patta	Dry	0.14 0.11	Vadithya Balu S/o Bhavsing	E:596 W:594 N:569 S:598	
55	564	Patta	Dry	0.35	Vadithya Umadevi W/o Ravi Kumar	E:602 W:567 N:560 S:597	
56	596	Patta	Dry	0.27 ¾	Vadithya Vimala W/o Hamu	E: 597 W:595 N:564 S:598	
57	596 602	Patta	Dry	0.06 0.30	Vadithya S/o Bhashya	E: 597 W:595 N:564 S:598	
58	602 100 71 86	Patta	Dry	1.00 0.09 0.08 ½ 0.02 ½	Vadithya Venkateswarlu S/o Bhashya	E:61 W:600 N:68 S:601	
59	561	Patta	Dry	0.01	Vadithya Venkanna S/o Sevya	E: 68 W:562 N:602 S:69	
60	68	Patta	Dry	1.24 ½	Vadithya Raju W/o Vachiya	E: 66 W:602 N:69 S:602	
61	68 72	Patta	Dry	1.31 0.20	Vadithya Srinu S/o Vachiya	E: 66 W:602 N:69 S:602	
62	68 72	Patta	Dry	0.09 ¼ 0.07 ½	Vadithya Srinu S/o Bicha	E:66 W:602 N:69 S:602	
63	72 73	Patta	Dry	0-01 ¼ 0.09 ½	Vadithya Ham S/o Sakkiya	E:74 W:73 N:75 S:66	
64	73	Patta	Dry	0.04	Vadithya Dasu S/o Somla	E: 71 W :69 N:74 S:69	
65	72	Patta	Dry	0.00 ¾	Malella Ramaiah S/o Dasaiah	E:74 W:73 N:75 S:66	
66	70 71	Patta	Dry	0.07 ¼ 0.05 ½	Vadithya Hachu S/o Tavurya	E: 93 W:66 N:72 S:66	
67	70 71	Patta	Dry	0.05 ½ 0.10	Vadithya Maru S/o Tavurya	E: 93 W:66 N:72 S:66	
68	100 71 86	Patta	Dry	0.02 0.08 0.10	Vadithya Surya S/o Sevya	E: 97 W:64 N:87 S: katta	
69	100 86	Patta	Dry	0.01 ½ 0.19 ¼	Vadithya Chinna Balu S/o Sakya	E:97 W:64 N:87 S: katta	
70	71	Patta	Dry	0.20	Vadithya Lokkiya S/o Sevya	E:86 W:76 N:72 S:66	
71	71	Patta	Dry	0.13 ¾	Vadithya Bhadru S/o Raju	E:86 W:76 N:72 S:66	
72	86	Patta	Dry	0.20	Vadithya Narayana S/o Bhashya	E:64 W:71 N:75 S:65	
73	86	Patta	Dry	0.14 ½	Mallela Krishnaiah S/o Ayyoraiah	E:64 W:71 N:75 S:65	Pipes-70
74	86 87 88 89	Patta	Dry	0.36 ½ 0.12 ¼ 0.06 0.12 ¼	Mallela Veerabhadram S/o Krishnaiah	E:64 W: 71 N: 75 S: 65	
75	87	Patta	Dry	0.02 ½	Jaggarapu Venkanna S/o Guravaiah	E : 93 W: 71 N: 86 S: 65	Pipes -30 Well లో Bore
76	87 88	Patta	Dry	0.01¼ 0.01	Jaggarapu Brahmmam S/o Pullaiah	E : 93 W: 71 N: 86 S: 65	Pipes -20
77	88	Patta	Dry	0.00 ½	Devineni Radhakrishna S/o Satya narayana	E : 92 W: 89 N: 89 S: 93	Neem Trees-01
78	88 89 92 93	Patta	Dry	0.37 ¼ 0.08 ½ 0.29 1.00	Mallela Krishnaiah S/o Venkaiah	E:92 W: 89 N: 89 S: 93	Pipes-120 Bore Neem Trees -01
79	89	Patta	Dry	0.05 ½	Jaggarapu Satyam S/o Pullaiah	E:88 W: 85 N: 90 S: 87	Pipes -10
80	92 93	Patta	Dry	1.14 ¼ 0.04	Mallela Manmadha rao S/o Appaiah	E:91 W: 88 N: 90 S: 93	Pipes-100 డ్రిప్ Pipes-100
81	92	Patta	Dry	0.16 ¼	Mallela Ramesh S/o Veerabhadram	E:91 W: 88 N: 90 S: 93	Pipes-100 Neem Trees-01
82	92	Patta	Dry	0.24 ¼	Mallela Madhavi W/o Shanmatha rao	E:91 W: 88 N: 90 S: 93	Pipes-150 డ్రిప్ Pipes-100
		Total		42.02½			

This notification is made under the provisions of Section-11(1) of The Right to Fair Compensation and Transparency in Land acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No.30/2013), as amended by the Right to Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Act, 2016 (Act No.21 of 2017) to all whom it may concern.

A plan of the land may be inspected in the office of the District Collector & Land Acquisition Officer & Revenue Divisional Officer, Khammam on any working day during the working hours. The Government of Telangana / Collector-cum-Appropriate Government are pleased to authorize Officer Land Acquisition Officer & Revenue Divisional Officer, Khammam and his staff to enter upon and survey land, take levels of any land, dig or bore into the sub-soil & do all other acts required for the proper execution of their work as provided and specified in section-12 of the said Act.

Under section 11(4) of the Act, no person shall make any transaction or cause any transaction of land i.e. sale/purchase, etc., or create any encumbrances on such land from the date of publication of such notification without prior approval of the Collector.

Objections to the acquisition if any, and claims from all the persons interested/affected for settlement by negotiation of the compensation, may be filed by the person interested in the land within 60 (sixty days) from the date of publication of this notification as provided under section 15 of the Act before District Collector/Authorized officer.

Sd/-
Land Acquisition Officer & Revenue Divisional Officer, Khammam

Sd/-
Joint Collector, Khammam

Sd/-
District Collector, Khammam

పెరుగుతున్న వక్ఫ్ బోర్డు రాబడి

● రూ. 6కోట్లనుండి రూ. 10 కోట్లకు పెరిగిన ఆదాయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ వక్ఫ్ బోర్డు అంతర్గత వనరుల పెంపు పైన దృష్టి కేంద్రీకరించింది. ఆస్తులను గుర్తించడం, ఆర్థిక వనరులుగా మలుచుకోవడం ప్రారంభించింది. పాత బకాయిలను వసూలు చేస్తుంది. ఆస్తులను అద్దెకివ్వడంలో టెండర్ విధానం అనుసరిస్తుంది. రాబోయే కాలంలో మరింత పారదర్శకంగా ఉండేందుకు రికార్డులను కంప్యూటరీకరిస్తున్నారు. ఇప్పటికే వక్ఫ్ ఆస్తులు అనేకం అన్యాక్రాంతమయ్యాయి. ఏళ్లతరబడి అద్దెలు వసూలు చేయలేని పరిస్థితి నెలకొంది. వక్ఫ్ భవనాలలో వ్యాపారాలు చేసుకుంటున్న వారిలో అత్యధికులు అద్దెలు చెల్లించడం లేదు. అద్దె వసూళ్లలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న వక్ఫ్ బోర్డు ముందుగా ఆదాయ వనరులపై దృష్టికేంద్రీకరించింది. పాత పది జిల్లాల పరిధిలో అద్దెకు ఇచ్చిన వక్ఫ్ ఆస్తులను గుర్తించింది. అందులో అద్దెకు ఉంటున్న వ్యాపారులు, దుకాణదారుల వివరాలు సేకరించింది. అన్యాక్రాంతం అవుతున్న ఆస్తులను గుర్తించి వక్ఫ్ బోర్డు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. అద్దెలివ్వడానికి మొండికేసిన వారిని ఖాళీ చేయించడం. టెండర్ ప్రక్రియ ద్వారా కొత్త వారికి అధిక అద్దెలకు కేటాయించడం జరుగుతుంది. దీంతో గడచిన ఆర్థిక సంవత్సరం కాలంలో అంతర్గత ఆదాయం రూ. 6 కోట్లు ఉండి. రూ. 10 కోట్లకు పెంచుకుంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అద్దెల రూపంలో వచ్చే ఆదాయం రూ. 20 కోట్లకు పెంచుకొనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారి తెలియచేశారు.


పాత పది జిల్లాల పరిధిలో 33,929 ఆస్తులను వక్ఫ్ బోర్డు కలిగి ఉంది. వీటి విలువ వేల కోట్లలో ఉంటుంది. అదే విధంగా తెలంగాణలో 77,538.07 ఎకరాల భూములు ఉన్నాయి. అందులో 57,423.9 ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. మిగతా భూములను రక్షించుకొనేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

వక్ఫ్ బోర్డు ఆరు ప్రధానమైన విద్యా సంస్థలను కూడా నిర్వహిస్తుంది. ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ముస్లీంల కోసం విద్యా, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం, ప్రోత్సాహకాలను ఇవ్వడం కోసం నిధులు వ్యయం చేస్తుంది. ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వక్ఫ్ బోర్డు చైర్మన్ మహ్మద్ సలీం ప్రత్యేక శ్రద్ధతో అంతర్గత ఆదాయం పెంపుకొనే ప్రయత్నాలు జరుగుతుందని ఉన్నతాధికారులు తెలిపారు.

హజ్ యాత్రికునికి ఆర్థిక సహాయం

మక్కాలో జరిగిన క్రేన్ ప్రమాదంలో గాయపడిన మహ్మద్ ముజీబ్‌కు తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ మసిహుల్లా ఖాన్ రూ. 50 వేల ఆర్థిక సహాయం అందచేశారు. 2015లో మక్కాలో జరిగిన ప్రమాదంలో హజ్ యాత్రకు వెళ్లిన మహ్మద్ ముజీబ్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన కుటుంబాన్ని పోషించుకొలేని స్థితిలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలుసుకొని తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ మసిహుల్లా ఒక నెల వేతనం రూ. 50 వేలను విరాళంగా అందచేశారు.

రచయిత దేవరాజు రవి కన్నుమూత



హైదరాబాద్ (మేడిపల్లి), ప్రభ న్యూస్: ప్రముఖ రచయిత, సీనియర్ సినీ విశ్లేషకులు దేవరాజు రవి (81) శుక్రవారం అనారోగ్యంతో మేడిపల్లిలోని ఆయన నివాసంలో కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా, పార్వతీపురం, మృత్యుంజయనగర్‌లో 1936లో జన్మించిన దేవరాజు రవికి ఇద్దరు కుమారులు శ్రీనివాస్, బాలకృష్ణ భార్య సీతారామలక్ష్మీలు ఉన్నారు. దేవరాజు రవి చిన్ననాటి నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకొని అనేక పుస్తకాలను తనదైన శైలిలో ఆవిష్కరించారు. మరోవైపు సినీ ప్రపంచంలో ఓ మంచి విశ్లేషకులుగా పేరు ప్రఖ్యాతులు గడించారు. సాహిత్యమే కాకుండా దేవరాజ్ రవి కుష్టు, ఎయిడ్స్ రోగులకు తన సేవలను అందించేవారు. 1912 నుంచే దేవరాజు నవలలను రచించడం మొదలు పెట్టారు. వాడేవీడు, రామం అనే నవలలను సరేద్దపల్లి రాధాకృష్ణన్, వివి.గిరి, బుర్గుల రామకృష్ణారావు, నీలం సంజీవరెడ్డి, అక్కినేని నాగేశ్వరరావులు మెచ్చుకున్నారు, ఆయన కవితలలను నుంచి 12 నవలలు 3 కవిత సంకలనాలు, 2 కథ సంకలనాలు, 200 పైగా కథలు, 1247 తెలుగు సినిమాలకు సమీక్షలు రాశారు. సీతార్, శివరంజని, శివరంజని, మేఘసందేశం, నంబర్-1, సినీవార పత్రికలలో సమీక్షలు ప్రచురించబడ్డాయి. దూరదర్శన్, ఆకాశవాణి కేంద్రాలనుంచి రచనలు ప్రసారమయ్యాయి. ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డుల పంపిణీ కమిటిలో రెండుసార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. దైవం మాసపత్రికలో 60 కి పైగా దైవ సంబంధిత వ్యాసాలను అందించారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహిత డాక్టర్ సి. నారాయణరెడ్డి, బాలసాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత చోక్కాపు వెంకటరమణ, దైవం మాసపత్రిక సంపాదకులు బాల్‌రెడ్డి, కెవి రమణాచారి దేవరాజుకు అత్యంత ఇష్టమైన విశిష్ట వ్యక్తులు. దేవ రాజు ఇకలేరు అనే విషయాన్ని సాహితి వేత్తలు, కుటుంబసభ్యులు జీర్ణించుకోలేక పోతున్నారు.

సీపీ భగవత్‌కు అరుదైన గుర్తింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న మనుషుల అక్రమ రవాణా నిరోధక బిల్లులో రాష్ట్ర పోలీసుల భాగస్వామ్యం కీలకంగా మారింది. ఈ బిల్లు కోసం ప్రధాన మంత్రి కార్యాలయం రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ అభిప్రాయాలను సేకరించింది. మహేష్ భగవత్ 13 ఏళ్లపాటు మనుషుల అక్రమ రవాణా నిరోధానికి చేసిన కృషి అనుభవాన్ని కేంద్రం పరిగణనలోనికి తీసుకుని ఆయన సూచనలను కోరింది. ఇటీవల వీడియో కాన్ఫరెన్స్‌లో దాదాపు 45 నిమిషాల పాటు పీఎంవో అధికారులు సీపీతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన సూచించిన అంశాలను ముసాయిదా బిల్లులో పొందుపర్చారు.



అసెంబ్లీ భద్రతా ఏసీపీగా రాందాస్ తేజ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : శాసనసభకు ఉన్న ప్రత్యేకతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎసిపి పోస్టును మంజూరు చేసింది. మొదటి ఎసిపిగా రాం దాస్ తేజను నియమించింది. సెంట్రల్ జోన్ డిసిపి నేతృత్వంలో సదరు ఎసిపి శాసనసభ సమావేశాలలో బందోబస్తు విధులను నిర్వహిస్తారు. మిగతా సమయాలలో ఇతర విధులను నిర్వహించాల్సి ఉంటుంది. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో సిఎం, మంత్రులతో పాటు విపక్ష నేతలు, పలు పార్టీలకు చెందిన ఎంఎల్ఎల బందోబస్తుతో పాటు ఆం దోళనలు, ప్రజా ప్రతినిధులను కలిసేందుకు వస్తుంటారు. ఈ సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అసెంబ్లీ బయట జరిగే నిరసనలు, అసెంబ్లీ ముట్టడి తదితర కార్యక్రమాల సందర్భంగా ఉద్రిక్తత నెలకొంటుంది. ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో ", ,కుని ప్రత్యేక ఎసిపిని నియమించారు. ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన రాందాస్‌తేజ ఇప్పటి వరకు పోలీసు అకా డమీలో డిఎస్‌పిగా విధులను నిర్వహించారు. అంతకు ముందు కంచన్‌బాగ్ సిఐగా, సిసిఎస్‌లో సిఐగా కూడా పని చేశారు. డిఎస్‌పిగా పదోన్నతి పొందిన అనం తరం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లోనూ పని చేశారు. అసెంబ్లీ సమావేశాలతో పాటు ఇతర కీలక సమయాల్లోనూ బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షణ, అవసరమై (అదనపు సిబ్బందిని అంచనా వేయడం, వారిని ఆయా ప్రాంతాల్లో మోహరింప చేయడం లాంటి బాధ్యతలను నూతనంగా నియమితులైన ఎసిపి నిర్వహిస్తారు.

నేటినుంచి సర్పంచ్‌ల సమ్మేళనాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో సర్పంచుల సమ్మేళనాలు నిర్వహించేందుకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. శనివారం మహబూబ్‌నగర్ జిల్లాలోని అప్పన్నపల్లి వైట్‌హౌస్ కన్వెన్షన్ హాల్‌లో సర్పంచుల సమ్మేళనాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్, గద్వాల, మేడ్చెల్, మల్కాజిగిరి నల్లగొండ, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల సర్పంచులు సమ్మేళనానికి హాజరు కానున్నారు. అదేవిధంగా ఈనెల 5న నిజామాబాద్‌లో సర్పంచుల సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈనెల రెండవ వారంలో వరంగల్‌లో సర్పంచుల సమ్మేళనం నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు.

కొలువుల కొరకే కొట్లాట


● ఉద్యోగం మా హక్కు: జేఏసీ చైర్మన్ కోదండరాం



పోస్టుకార్డు ఉద్యమానికి వచ్చిన ఉత్తరాలను పరిశీలిస్తున్న కోదండరాం

హైదరాబాద్ (సోమాజిగూడ), ప్రభన్యూస్: నీళ్లు, నిధులు, కొలువుల కొరకే తెలంగాణ ఏర్పడిందని జేఏసీ చైర్మన్ కోదండరామ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సీఎంకు నిరుద్యోగుల పోస్ట్‌కార్డ్ ఉద్యమ ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే నిరుద్యోగ సమస్య పరిష్కామవుతుందనుకుంటే ఎక్కడి సమస్య అక్కడే ఉందని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్య సీఎం దృష్టికి తీసుకుపోవడానికే పోస్ట్‌కార్డుల ఉద్యమం గాంధేయమార్గంలో చేపట్టినట్లు ప్రకటించారు. రూ.2 లక్షల 20వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు ఆర్టీఐ సమాచారం ద్వారా సేకరించినట్లు తెలిపారు. ఇన్ని ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా ఉద్యోగాల భర్తీ చేపట్టకుండా నిరుద్యోగులను తప్పుదారి పట్టిస్తూ కాలయాపన చేయడంపై ఆయన మండిపడ్డారు. వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి కల్పించి యువకులను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో త్వరలోనే కార్యాచరణ ప్రకటించి నిరుద్యోగుల కొరకు మరో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జేఏసీ కన్వీనర్ వెంకటరెడ్డి, నగర చైర్మన్ సత్యం, సీనియర్ జేఏసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, బలరాం, విద్యా వెంకట్, ఓయూ జేఏసీ నాయకులు రమేష్, అరుణ్, విద్యాసాగర్, నర్సయ్య, మధు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జలసౌధ వద్ద కల పోస్ట్ బాక్స్‌లో ఉత్తరాలను వేయడానికి తరలివెళ్లారు.

గవర్నర్‌తో హోం మంత్రి భేటీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తన మనవడి పుట్టినరోజు వేడుకలకు హాజరు కావాలంటూ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌కు ఆహ్వాన పత్రికను అందించారు. సోమవారం హోటల్ మారియట్‌లో సాత్విక్, సాన్వి మొదటి జన్మదిన వేడుకలు జరగనున్నాయి.

గవర్నర్‌తో మహమూద్ అలీ భేటీ

గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌తో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ భేటీ అయ్యారు. పుట్టిన రోజు సందర్భంగా గవర్నర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

ఇంటర్-2లో 20 మంది డిబార్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షల్లో 20 మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 మంది ఉన్నారు. వీరు కాకుండా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒకరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒకరు, నల్గొండలో ముగ్గురు, వికారాబాద్‌లో ఇద్దరు, మేడ్చల్ జిల్లాలో ఒకరు ఉన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాష అయిన తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, కన్నడ, మరాఠీ పేపర్-2 పరీక్ష శుక్రవారం జరిగింది. ప్రశ్నాపత్రం సెట్ ఏ ని ఎంపిక చేశారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 4,39,422 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 4,21,333 మంది హాజరయ్యారు. 18,089 మంది హాజరు కాలేదు. పరీక్షలకు 95,89 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. పరీక్షల కోసం 31 జిల్లాల్లో 1294 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 527 ప్రభుత్వ కాలేజీల్లో సెంటర్లు ఉండగా, 767 ప్రైవేటు కాలేజీల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు 25,395 మంది ఇన్వి జిలేటర్లను నియమించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు కావడంతో ఫ్లయింగ్‌స్క్వాడ్స్‌తోపాటు సిట్టింగ్ స్క్వాడ్స్ పరీక్షలను పర్యవేక్షించారు.

13న జరిగే పరీక్షను వాయిదా వేయండి

● ఇంటర్ బోర్డు కార్యదర్శికి విద్యార్థి సంఘాల వినతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇంటర్మీడియట్ కార్యదర్శి, విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఈ నెల 13న ఎమ్మార్పీఎస్ 24 గంటల బంద్ ఉన్నందున ఆరోజు పరీక్షను వాయిదా వేయాలని విద్యార్థి సంఘాలు కోరగా.. బంద్‌నే వాయిదా వేయాలని బోర్డు కార్యదర్శి అనడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షన వాతావరణం నెలకొన్నది. శుక్రవారం వివిధ విద్యార్థి సంఘాల నేతలు ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. బంద్ వల్ల రవాణ వ్యవస్థ స్థంభించడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతాయని ఆ రోజు పరీక్షను వాయిదా వేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ పలుమార్లు పరీక్షలను వాయిదా వేసిన విషయాన్ని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు వివరించారు.

పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

● స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి పరీక్షలకు విద్యార్థులు టెన్షన్ పడకుండా ఉండటం కోసం వారికి అవగాహనను కల్పించనున్నట్టు పాఠశాల విద్య సంచాలకులు తెలిపారు. నేటి నుంచి 9 వరకు మన టీవీ ద్వారా ప్రసారాలను చేస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. డీఈవోలు దీనిని ప్రధానోపాధ్యాయులు తెలియజేసి విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని విద్యార్థులు వారి సందేహాలను తీర్చుకునేలా చూడాలని ఆదేశించారు.

ప్రశాంతంగా ముగిసిన ఏపీ టెట్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం అయిన పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. పరీక్షలకు 91.94 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని కన్వీనర్ ఏ సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 190 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించినట్టు చెప్పారు. పేపర్-1, 2 పరీక్షలు 8 సెషన్లలో, పేపర్-3 మూడు సెషన్లలో జరిగిందన్నారు. ప్రాథమిక కీని 4న విడుదల చేస్తామని, అభ్యంతరాలను 9వ తేది సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. అభ్యంతరాలను ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తామని తెలిపారు.

కేంద్రంపై పోరుకు సిద్ధం

నేడు తెరాస పార్లమెంటరీ పక్ష నేతలతో కేసీఆర్ సమీక్ష



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నిర్ణ యించారు. రాష్ట్రం పంపిన అనేక ప్రతిపాదనలు గత ఏడాది కాలంగా పరిష్కారానికి నోచు కోక పో వడంతో ఆయన ఈ నిర్ణయం తీసు కన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అనేక ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించే క్రమంలోనూ కేంద్రం సహకరించడం లేదన్నది ఆయన వాదన. తాజాగా 2018-19 బడ్జెట్‌లోనూ రాష్ట్రానికి తగిన ప్రాధాన్యత దక్కకపోవడం, అదే సమయంలో రాష్ట్రంలో పెద్దఎత్తున రైతుల ఆందోళన కొనసాగుతున్నా కనీస మద్దతు ధరల విషయంలో స్పందించకపోవడం తదితర అంశాలను కేసీఆర్ తీవ్రంగా పరిగణించారు. వ్యవసాయ రంగం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్రం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఈ రంగానికి అనుసంధానం చేయాలన్న ప్రతిపాదనను ప్రధాని తిరస్కరించినట్లు సమాచారం. అత్యంత ప్రాధాన్యత కలిగిన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడం పట్ల ముఖ్యమంత్రి అసహనంతో ఉన్నారు. వీటన్నింటిపై కేంద్రాన్ని నిలదీసేందుకు ఈనెల 5 నుంచి పునఃప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు పార్టీ ఎంపీలను సంసిద్ధం చేస్తున్నారు.

సమన్వయంతో పనిచేయండి

అధికారులతో నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు



సిద్దిపేట, ప్రభన్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని ప్యాకేజీ పనులను వేగవంతం చేసి సిద్దిపేట, రాజన్న సిరిసిల్లా జిల్లాలోని రెవిన్యూ, నీటిపారుదలశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి సకాలంలో ప్రాజెక్ట్ పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసేలా ప్రతీ ఒక్కరు విధులు నిర్వర్తించాలని సూచించారు. రెండు జిల్లాలకు అనుసంధానమైన అనంతగిరి రిజర్వాయర్, కాళేశ్వరం ప్రాజెక్ట్ 10, 11, 12 ప్యాకేజీల్లోని కాలువ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ప్యాకేజీ-9 పనులు తొందరగా పూర్తి చేయాలని, టన్నెల్ లైనింగ్, పంపుహౌజ్ పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సిరిసిల్లా జిల్లా ఈఈ బుచ్చిరెడ్డిని ఆదేశించారు. అనంతగిరి రిజర్వాయర్ బండ్-3 పనులు నెలరోజుల్లో పూర్తి చేయాలని, క్వాలిటీ కంట్రోల్, నాణ్యత నియంత్రణాధికారులకు సూచించారు. అనంతగిరి రిజర్వాయర్ పనులు జూన్ నెలాఖరు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేసినందుకు సిరిసిల్లా కలెక్టర్, అధికారులను మంత్రి అభినందించారు.

భారీ పరిశ్రమలకు రాయితీలు కొనసాగిద్దాం

మంత్రి వర్గ ఉపసంఘం సుముఖత



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో భారీ పరిశ్రమలకు ఇదివరకటిలాగే రాయితీలను కొనసాగించేందుకు రాష్ట్రమంత్రివర్గ ఉపసంఘం సుముఖత వ్యక్తం చేసింది. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఈటెల రాజేందర్ , ఐటి పరిశ్రమల శాఖమంత్రి కేటీఆర్ , విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వరరెడ్డిలతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామికరంగానికి రాయితీలు, మూతపడిన పరిశ్రమలను తిరిగి తెరిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రధానంగా అదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్ నగర్ కాగితపు పరిశ్రమను తిరిగి పునరుద్ధరించేందుకు అవసరమైన ప్రతిపాదనలపై చర్చించారు. ఈ పరిశ్రమకు సంబంధించిన విద్యుత్ బకాయిల్లో రాయితీ, పన్నుల తగ్గింపు , నీటి కేటాయింపులు తదితర అంశాలపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం సానుకూలతను వ్యక్తపరిచింది. కాగితపు పరిశ్రమకు కావాల్సిన బొగ్గు, రెండు లక్షల మెట్రిక్ టన్నుల కలప తదితర అంశాలపై కూడా చర్చించారు. అంతే కాకుండా ఫౌల్ట్రీ, మీట్ పరిశ్రమలు, టైర్ల ముడిసరుకు పరిశ్రమలకు సంబంధించి 15 అంశాలపై చర్చించారు. మరోమారు సమావేశమై ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ , ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు ,విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి అజయ్ మిశ్రా. సింగరేణి సీఎండి శ్రీధర్ పాల్గొన్నారు.



శృంగేరీ పీఠాధిపతికి వస్త్రాలు పూలమాలలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డి.కె అరుణ

14న జనసేన పార్టీ ఆవిర్భావ మహాసభ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జనసేన పార్టీ ఆవిర్భావ మహాసభను ఈ నెల 14వ తేదీన గుంటూరులో తలపెట్టారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఉన్న35 ఎకరాల విస్తీర్ణ మైదానంలో సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రా ల నుంచే కాకుండా ఇతర రాష్ట్రా ల నుంచి కూడా పార్టీ అభిమానులు, జన సైనికులు మహాసభకు భారీగా తరలివచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కాంగ్రెస్, భాజపాలకు ఘోరీకడతాం

- రాష్ట్రంలోనూ విస్తరిస్తాం
- ముస్లిం వర్గాలను ఏకం చేస్తాం
- మజ్లిస్ పార్టీ డైమండ్ జూబ్లీ ఉత్సవాల వేడుకల్లో అసదుద్దీన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రం లో కాంగ్రెస్, భాజపా పార్టీలకు ఇక భవిష్యత్తు లేదని....ఆ రెండు పార్టీలకు ఘోరిక డతామని మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ లోక్‌సభ నియో జకవర్గం సభ్యుడు అసదుద్దీన్‌హెచ్చ రించారు. వచ్చే ఎన్నికల్లో తెలం గాణలో తమ బలం మరింత పెరుగు తుంద న్నారు. ప్రభుత్వం లోనూ నిర్ణయా త్మక పాత్రను పోషిస్తా మన్న ధీమా వ్యక్తం చేశారు. కేవలం తెలంగాణలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ముస్లిం వర్గాలను ఏకం చేసి వారి హక్కులు... సంక్షేమం కోసం పోరాటం చేస్తామన్నారు. దీనికి మజ్లిస్ పార్టీ త్వరలోనే ఒకకార్యాచరణ ప్రణాళికను రూపొం దిస్తామన్నారు. భవి ష్యత్తులో కేంద్రంలోనూ కీలకపాత్ర పోషించే విధంగా మజ్లిస్ పార్టీని అన్ని రాష్ట్రా ల్లో విస్తరింప చేస్తా మన్నారు.

మజ్లిస్ పార్టీనీ ఏర్పాటు చేసి నేటితో అరవై సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించు కుని శుక్రవారం నగరంలోని దారుస్సా లంలోన మజ్లిస్ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన నగరానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో పాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన నేతలను ఉద్దేశించి అసదుద్దీన్ ప్రసం గించారు.

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒక్క అసెంబ్లీ సెగ్మెంట్‌ను కూడా గెలుచుకునే పరిస్థితి లేద న్నారు. ఆ రెండు పార్టీలు చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. రాష్ట్రంలో మజ్లిస్ పార్టీ తన బలాన్ని మరింత పెంచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానంతో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గంపై కూడా మజ్లిస్ జెండా ఎగురవేస్తామన్నారు. అలాగే అసెంబ్లీలోనూ తమ బలం పెంచుకుని ప్రభుత్వంలో మరింత కీలక పాత్ర పోషిస్తా మన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం లోకి వస్తామన్న భ్రమలో కాంగ్రెస్, భాజపాలు ఉన్నాయని అసదుద్దీన్ వ్యంగ్యాస్త్రాలను సంధించారు. కానీ వారి ఆశలు.... కళగానే మిగిలిపోనున్నాయన్నారు. ముస్లిం ప్రజల ఆకాంక్ష మేరకు నడుచుకుంటామన్నారు. అరవై సంవత్సరాలలో మజ్లిస్ పార్టీ మైనార్టీలకు అన్ని వేళాల అండగా ఉందన్న విషయాన్ని ఈ సందర్భంగా అసదుద్దీన్ గుర్తు చేశారు. బాబ్రీ మజీద్‌పై కోర్టు ఉత్తర్వుల మేరకు నడుచుకుంటామన్నారు. ఈ తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మాట్లాడుతూ, మోదీపై విరుచుకపడ్డారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి రాగానే విదేశాల్లో ఉన్న నల్లడబ్బును భారత్‌కు తీసుకవస్తామన్నారు. నల్లడబ్బును కాదు....కాదా సామాన్య ప్రజల దగ్గర ఉన్న డబ్బును క ూడా మోదీ దోచుకున్నారని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందన్నారు. పెద్దనోట్ల రద్దుతో కేంద్రం ఏంసాధించిందని ఆయన ప్రశ్నించారు. పేదల కోసంగానీ....మైనార్టీల సంక్షేమం కోసం కేంద్రం ఏం చేసిందని ఆయన తనదైన శైలిలో ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ముస్లీంవర్గాల ప్రజల ఆకాంక్ష మేరకు మజ్లిస్ పనిచేస్తుందన్నారు.

'చీకటి ఒప్పందానికి బాబు కుట్ర'

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కేంద్రంతో మరో చీకటి ఒప్పందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధమయ్యారని వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పద్మ మాట్లాడుతూ ప్రత్యేకహోదాను తాకట్టుపెట్టి కమీషన్లకోసం పోలవరం తీసుకువచ్చిన చంద్రబాబు మరో కుట్రకు తెరలేపుతున్నారన్నారు. ప్రత్యేక హోదాకు రాష్ట్రప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారన్నారు.

మెట్టు దిగం

- జాతీయ పార్టీల దన్నుతో పోరాడుతాం
- రాజీపడం..రచ్చకీడుస్తాం
- ఎంపీల భేటీలో ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో రాజీపడే ప్రసక్తే లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రకటించారు. కేంద్రం దిగొచ్చేదాకా పార్లమెంట్ వేదికగా పార్ల మెంట్ సభ్యులు ఉద్యమ తీవ్రతను జాతీయ స్థాయికి తీసుకెళ్ళాలని . పార్లమెంట్ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన శుక్రవారం ఉండవల్లిలోని గ్రీవెన్స్ సెల్‌లో ఏర్పాటైన సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యమ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మారిన తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు జాతీయ పార్టీల తోడ్పాటుతోనే రాష్ట్ర ప్రయోజనాలు సాధించగలిగే పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. ఢిల్లీ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ఎంపీలు తమ వాదనను గట్టిగా వినిపించాలని నిర్దేశించారు. జాతీయ స్థాయిలో కూడా అన్ని రాజకీయపక్షాలను కలుపుకుపోవాలని, ప్రతి రాజకీయ పార్టీకి, ఎంపీలందరికీ కూడా రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై లేఖలు రాయాలని నిర్దేశించారు. మిత్రపక్షం కదా అని ఇన్నాళ్ళూ వేచి చూస్తే పొందిన ప్రతిఫలం ఇదేనా అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. వేరే రాష్ట్రా లకు హోదా కొనసాగిస్తే ఏపీకి కూడా అదే పేరుతో ఇవ్వాలని, తలసరి ఆదాయంలో రూ. 35 వేలు రాష్ట్రాల కన్నా వెనుకబడి ఉన్నామని, అఖిల భారత తలసరి ఆదాయంతో ఆంధ్రప్రదేశ్‌ను పోల్చడం సరికాదన్నారు. ప్రత్యేకహోదా ఒక్కటే సరిపోదని దాంతో పాటు చట్టంలో మిగిలిన అన్నింటినీ అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశా రు.

పొత్తుతోనే తెదేపాకు భవిష్యత్తు

తెలంగాణ తెలుగుదేశం పార్టీ వ్యవహారాలపై గత కొంతకాలంగా దూరంగా ఉంటున్న ఆ పార్టీ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవలసి వస్తే అది అధికార పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితితోనేనని ఆయన స్పష్టంచేశారు. పొత్తు పెట్టుకుంటే తప్ప కార్యకర్తల్లో మనోధైర్యం రాదన్నారు. ఎన్‌టిఆర్ ఆశీర్వాదం పొందిన నేతలంతా నేడు తెరాసలోనే ఉన్నారని, పొత్తు పెట్టుకుంటేనే ఎన్‌టిఆర్‌కు సరైన గౌరవం దక్కుతుందని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో పార్టీ చాలా ఇబ్బందుల్లో ఉందని, చంద్రబాబు సమయం కేటాయించి రాష్ట్రంలో పర్యటిస్తే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని ఇదివరకు తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదని సమర్థించుకున్నారు.

అటవీ అధికారుల పోస్టుల ఫలితాలపై స్టే

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ అటవీ బీట్ అధి కారుల (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్)నియామక పరీక్ష ఫలితాలపై హైకోర్టు స్టే విధించింది.ఆ ఫలితాలను ఎనిమిది వారాల పాటు నిలుపుదల చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్ పీఎస్సీ)ను హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యాజ్యంలో ప్రతివాదులైన తెలంగాణ హోంశాఖ, అటవీ శాఖల ముఖ్యకార్యదర్శులు, టీఎస్ పీఎస్సీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఉమ్మడి హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఎమ్మెస్.రామచంద్రరావు ఇటీవల ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశా రు. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేశారు. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న 1857 అటవీ బీట్ అధికారుల పోస్టుల భర్తీ నిమిత్తం గత సంవత్సరం జారీ చేసిన ఉద్యోగ ప్రకటనను సవాలు చేస్తూ మాజీ సైనిక ఉద్యోగి ఆర్.రఘుపతి రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పిటి షనర్ తరపు న్యాయవాది కె.వెంకటేష్ గుప్త వాదనలు వినిపిస్తూ..తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీసు రూల్స్ ప్రకారం మాజీ సైనికులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. సబార్డినేట్ రూల్స్ కు విరుద్ధంగా టీఎస్ పీఎస్సీ ఉద్యోగ ప్రకటన జారీ చేసిందన్నారు. సవరణ ప్రకటన ఇచ్చేలా టీఎస్ పీఎస్సీని ఆదేశించాలని అభ్యర్థించారు.

కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

- 5న ఢిల్లీలో ధర్నా
- వైకాపా అధినేత జగన్



ఒంగోలు, ప్రభ న్యూస్ బ్యూరో : రాష్ట్రానికి ప్రత్యేక హోదా మాత్రమే శరణ్యమని, అందుకోసం రాజీలేని పోరాటం చేస్తామని, వైసీపీ అధినేత జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వైసీపీ ధర్నా నిర్వహించనుంది. ఈ ధర్నా భారీ ఎత్తున నిర్వహించి తమ పార్టీ విధానాన్ని దేశ ప్రజలందరికీ అర్థమయ్యేలా చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ ఆదేశించారు. ఈ ధర్నానిమిత్తం బుధవారం ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తిలో ముఖ్యనేతలతో సమావేశమై మాట్లాడారు. ధర్నా అనంతరం పార్లమెంట్‌లో నిరసన వ్యక్తం చేస్తూనే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు సూచించారు. కేంద్రం దిగి రాకుంటే ఏప్రిల్ 6న ఎంపీలు రాజీనామాలు చేస్తారని, ఈలోగా కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులకు కూడా పరిగణనలోకి తీసుకోవాలని జగన్ నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమాలకు ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని ప్రత్యేకంగా నియమించారు. మిగిలిన పార్టీల పోరాటం, ప్రత్యేక హోదా కోసం నిర్వహిస్తున్న ఉద్యమాలను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు వ్యూహాలను మార్చుకొనేలా నాయకులు సిద్ధంగా ఉండాలని జగన్ సూచించారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 101వ రోజు ఉదయం 8 గంటలకు చీమకుర్తిలో పాదయాత్ర ప్రారంభించిన జగన్ మండలంలోని మంచికలపాడు, బండ్లమూడి, తొర్రగుడిపాడు క్రాస్, పల్లామల్లి, గాడిపర్తివారిపాలెం వరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు జగన్ పాదయాత్రకు హాజరయ్యారు. ప్రతి గ్రామంలోనూ అందరినీ పలకరిస్తూ జగన్ ముందుకు సాగారు. తమ నేత వైఎస్ జగన్ పాదయాత్రలో అనేక మార్పులు జరగడం పట్ల కార్యకర్తలు చాలా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.

సీపెక్‌కు ఖైదీలు

- చైనా, పాక్ ఆర్థిక కారిడార్ పనుల్లో నేరస్థులు
- జైళ్ల నుంచి తీసుకెళ్లిన ఇరుదేశాల అధికారులు



ఇస్లామాబాద్ : పాకిస్తాన్, చైనా దేశాలు హద్దులు మీరి ప్రవర్తిస్తున్నాయి. రెండు దేశాల వలసవాద బానిసత్వపు బుద్ధిని అందిపుచ్చుకున్నాయి. రెండు దేశాలను కలుపుతూ నిర్మిస్తున్న చైనా పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) కు జైలు ఖైదీలను ఉపయోగిస్తున్నాయి. ఆర్థిక నేరాలు చేసిన హేమాహేమీలు దర్జాగా రాజభోగాలనుభవిస్తున్నారు..చిన్నా చితకా దొంగతనాలు.. నేరాలు చేసిన వారిని చైనా,పాకిస్తాన్ సీపెక్ నిర్మాణానికి వినియోగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ మీదుగా ఆర్థిక కారిడార్ నిర్మించడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ పనులను ముందుకు సాగనివ్వడం అడ్డుపడుతోంది. అటు చైనా, ఇటు పాకిస్తాన్ ప్రవర్తనను మార్చుకోవాలని పదేపదే హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో చైనా-పాక్ ఆర్థిక కారిడార్ పనుల కోసం రెండు దేశాల్లోని ఖైదీలను వినియోగించడం చర్చనీయాంశమైంది.

ఏదో ఒక రోజు పాక్ చైనాకు ఖైదీ అవడం ఖాయం: యూసఫ్

ఈ రెండు దేశాల దుశ్చర్యను పాకిస్తాన్ ప్రతిపక్ష పార్టీ పీపీపీ నాయకుడు, ఎంపీ నవాబ్ మహ్మద్ యూసఫ్ తల్బూర్ వెల్లడించారు. ఇటీవల జరిగిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. పాకిస్తాన్, చైనా దేశాల్లో చిన్న చిన్న నేరాలు చేసి జైళ్లలో ఉన్న ఖైదీలను చైనా, పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో వివిధ పనులకు తీసుకెళ్తున్నారు. జైలు అధికారులను సంప్రదించిన తర్వాత నేను ఈ విషయాన్ని ధృవీకరించుకోగలిగాను. తన వ్యాఖ్యలకు పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ కూడా అంగీకరించింది. యూసఫ్ తప్పుబట్టారు. ఖైదీలను ఇలాంటి ప్రాజెక్టుల్లోకి తీసుకెళ్తే వారు మరిన్ని నేరాలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.చైనా చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తే ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా చైనాకు ఖైదీగా మారవచ్చని పీపీపీ నాయకుడు బాబు రాజేంద్ర చరణ్ ఆరోపించారు. పాకిస్తాన్ - చైనా మధ్య రహస్య ఒప్పందం జరిగిందని.. ఇందులో భాగంగా పాక్ ఖైదీలను చైనాకు పంపుతున్నారు.. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒకదేశం ఖైదీలను మరోదేశానికి పంపడం జాతి ద్రోహమని అభివర్ణించారు.

సీపెక్ నిర్మాణం కొనసాగుతున్న ఖైదీలలో చాలామంది కరాచీ ప్రాంతంలో ఏటీఎం లూటీ కేసుల్లో అరెస్టయిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రతిపక్ష నాయకుల ఆరోపణలను పాకిస్తాన్ అంతర్గత మంత్రిత్వ శాఖ కార్యదర్శి కొట్టిపారేశారు. పాకిస్తాన్-చైనా నిర్మించే సీపెక్ పై చైనా ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేసిందని ఖైదీలను ఎక్కడా వాడటం లేదని అన్నారు.

డ్యూటీ ఫస్ట్

- కూతురు చనిపోయినా విధుల్లో కానిస్టేబుల్
- కత్తి పోట్లకు గురైన వ్యక్తికి సాయం చేసిన యూపీ పోలీస్ భూపేందర్ తోమర్
- అభినందించిన డీజీపీ ఓపీ సింగ్



లక్నో : ఈ కాలంలో కుటుంబం ముఖ్యమా..? ఉద్యోగం ముఖ్యమా..? అని ప్రశ్నిస్తే.. కుటుంబమే ముఖ్యం అని టక్కున సమాధానం చెబుతుంటారు. ఉద్యోగం చేస్తుందే కుటుంబం కోసం.. ఫ్యామిలీ కష్టసుఖాల్లో పాలుపంచుకోని ఉద్యోగం ఉండి ఎందుకు..? అని అంటుంటారు. కానీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ పోలీస్ కానిస్టేబుల్ మాత్రం ఉద్యోగానికే మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. అది ఎలాంటి పరిస్థితిలో అని వింటే ఆయనకు చేతులు జోడించి నమస్కారం లేదంటే సెల్యూట్ చేయని వారు ఉండరు. మానవత్వానికే బ్రాండ్ అంబాసిడర్‌గా నిల్చుకుని అందరి మన్ననలు పొందుతున్నారు... వివరాల్లోకి వెళ్తే... భుపేంద్ర తోమర్ (57) ఉత్తర్‌ప్రదేశ్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అర్ధరాత్రి కావస్తున్నది. తోమర్ తన బృందంతో పెట్రోలింగ్‌లో ఉన్నాడు. ఆ సమయంలో ఓ ఫోన్ వచ్చింది.. ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు అతి దారుణంగా కత్తులతో పొడిచారు. చావు బతుకుల మధ్య ఉన్నాడు అని. అప్పుడు పెట్రోలింగ్ బృందం సహరన్‌పూర్ జిల్లా బడాగావ్ ఏరియాలో పెట్రోలింగ్‌లో ఉంది. సదరు వ్యక్తిని కాపాడటానికి బృందం వేగంగా కదిలింది. అదే సమయంలో మరో కాల్.. చూస్తే.. ఇంటి నుంచి.. లిఫ్ట్ చేసి వింటే.. కవాతురు చనిపోయిందనే వార్త.. బాత్రూంలో జారిపడి తోమర్ కుమార్తె మృతి చెందింది. ఆమెకు కేవలం 27 ఏళ్లు మాత్రమే.. ఆరోగ్యంగా ఉండే కూతురు శాశ్వతంగా కానరాని లోకాలకు వెళ్లిపోయింది. గుండె ఆగినంత పని. ఎవరైనా వార్త వినగానే ఉద్యోగాన్ని పక్కన పెట్టి ముందు ఇంటికి చేరుకుంటారు. కానీ తోమర్ మాత్రం విని గుండె నిబ్బరం చేసుకుని కత్తి పోట్లతో చావు బతుకుల మధ్య ఉన్న అతని వైపే వాహనం పోనిచ్చాడు. ముందు చావు బతుకుల మధ్య ఉన్న వ్యక్తికి ప్రాణాలు పోయాలనే తపనలోనే తోమర్ ఉన్నాడు. తరువాత ఇంటికి వెళ్దామని నిశ్చయించుకున్నాడు. కత్తి పోట్లకు గురైన వ్యక్తి వృత్తి రీత్యా పశువైద్యుడు. అతన్ని సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించి ప్రాణాలు కాపాడాడు. దీంతో వ్యక్తి తోమర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. ప్రాణాలు పోయిన వ్యక్తికంటే ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తికే నేను ప్రాధాన్యత ఇచ్చాను. కూతురు ఎలాగో చనిపోయింది. అక్కడికి వెళ్లి ఏం చేయలేను. అదే ప్రాణాలు పోతున్న వ్యక్తికి సాయం చేస్తే అయినా ప్రాణం నిలబడుతుందని నిశ్చయించుకున్నాను అని తోమర్ చెప్పుకొచ్చారు. నా కూతరు వృత్తి రీత్యా నర్సు. గతేడాదే పెళ్లి చేసి ఇచ్చాను. ఇలా జరుగుతుందని అనుకోలేదు అని బరువెక్కిన గుండెతో తోమర్ చెప్పుకొచ్చారు.

అభినందించిన ఉన్నతాధికారులు

తోమర్ మానవత్వాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు ఆయన్ను అభినందించారు. ప్రతీ ఒక్కరు భుపేంద్రను ఆదర్శంగా తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్ డీజీపీ ఓపీ సింగ్ అన్నారు. విషయం తెలుసుకున్న డీజీపీ తోమర్‌ను పిలిపించుకుని కూతురు మరణంపై ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా ఓ ప్రాణం కాపాడి వృత్తి ధర్మాన్ని నిర్వర్తించినందుకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా సహరన్‌పూర్ డీఐజీ శరద్ సచన్, సహరన్‌పూర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బబ్లూ కుమార్, కానిస్టేబుల్ భుపేంద్ర తోమర్‌ను అభినందించారు.

నేడు శ్రీదేవి అస్థికల నిమజ్జనం

ప్రత్యేక విమానంలో రామేశ్వరానికి చితాభస్మం



చెన్నయ్: బాలీవుడ్ సూపర్‌స్టార్ శ్రీదేవి చితాభస్మంతో కూడిన ఒక అస్థికలశాన్ని ఆమె భర్త బోనికపూర్ శుక్రవారం ఇక్కడకు ఒక ప్రత్యేక విమానంలో తీసుకువచ్చారు. అదే విమానంలో శనివారం రామేశ్వరానికి చేరుకొని చితాభస్మాన్ని అక్కడి సముద్రంలో నిమజ్జనం చేస్తారని విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. 54 ఏళ్ళ శ్రీదేవి ఈ నెల 24న దుబాయ్‌లోని ఒక హోటల్‌లో కన్నుమూశారు. ఆమె ప్రమాదవశాత్తూ హోటల్ గదిలోని బాత్ టబ్‌లో పడి మరణించారని దుబాయ్ అధికారులు ధృవీకరించారు. అనంతరం ఈ నెల 27న ఆమె పార్థివ దేహాన్ని ప్రత్యేక విమానంలో ముంబాయికి తరలించారు. మరుసటి రోజు అంటే ఈ నెల 28న శ్రీదేవి అంత్యక్రియలు జరిగాయి. తమిళనాడులోని ఒక గ్రామంలో జన్మించిన శ్రీదేవి తమిళ సినిమాలతోనే నటిగా తన ప్రస్థానానికి నాంది పలికారు. ఆమె ఆకస్మిక మరణంతో యావత్ భారతవాని దిగ్భ్రాంతి చెందింది.

రాజ్యసభ రేసులో కాంగ్రెస్..!

అమరుల కుటుంబం నుంచి బరిలో దింపే యోచన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిని బరిలో దింపే అంశంపై చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో వివిధ పార్టీలకు చెందిన ఇప్పుడున్న ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి చూస్తే త్వరలో జరగే మూడు స్థానాలను అధికార టీఆర్ఎస్ పార్టీనే గెలుచుకునే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిని బరిలోకి దింపాలా..? వద్దా..? అనే అంశంపైన ఆలోచన చేస్తున్నారు. రాష్ట్రం నుంచి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్న విషయం తెలిసిందే. ఒక్కో అభ్యర్థి విజయానికి 31 ఓట్లు అవసరం ఉంటుంది. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించగా.. అందులో ఇద్దరు (కిష్టారెడ్డి, రాంరెడ్డి వెంకట్‌రెడ్డి)లు మరణించారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ విజయం సాధించింది. మిగిలిన 20 మందిలో 7 గురు ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి 14 మంది ఎమ్మెల్యేలు ఉండగా టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డితో కలిపి 15 మంది ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభకు అభ్యర్థిని బరిలోకి దింపడం ద్వారా కాంగ్రెస్‌ను వీడిన ఎమ్మెల్యేలకు రాజకీయంగా చెక్ పెట్టొచ్చన్న భావనలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని బరిలోకి పెట్టాలా..? తెలంగాణ అమరవీరుల కుటుంబాల నుంచి ఒకరికి పోటి చేసే అవకాశం కల్పించాలనే అంశంపైన కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. అధికార టీఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులను గాను ఒక సీటుకు సీఎం కేసీఆర్ బంధువు సంతోష్ పోటి చేస్తారనే ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. సంతోష్‌కు బదులు తెలంగాణ అమరవీరుల కుటుంబాల నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఒక వేళ టీఆర్ఎస్ ముందుకు రాకపోతే కాంగ్రెస్ నుంచి బరిలోకి దింపుతామని కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ప్రకటించారు. దీంతో రాజ్యసభ సీటు విషయంలో అమరవీరుల కుటుంబాల చుట్టు తిరుగుతోంది.



ఇదిలా కాంగ్రెస్ పార్టీలో మరో వాదన కూడా వినిపిస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించే అవకాశం లేనందునే అమరులకుటుంబాల సెంటిమెంట్‌ను తెరపైకి తెస్తున్నారని అధికార టీఆర్ఎస్ నుంచి విమర్శలు వచ్చే ప్రమాదం ఉంటుందని కూడా అంటున్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకుందామనే చర్చ కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రాజ్యసభ ఎన్నికలకు దూరంగా ఉండటం కంటే పార్టీ నుంచి అభ్యర్థిని బరిలోకి దింపితేనే మేలని పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత అభిప్రాయపడ్డారు.

యుఎస్ కోర్టులో నీరవ్‌కు ఊరట

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన పిఎన్‌బి కుంభకోణం కేసులో విదేశాలకు పారిపోయిన నీరవ్‌మోడీ కి అమెరికా కోర్టులో ఊరట లభించింది. అమెరికాలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న నీరవ్ కు చెందిన ఫైర్‌స్టార్ డైమండ్స్ కంపెనీ గతవారం న్యూయార్క్ కోర్టులో దివాలా పిటిషన్ వేసిన విషయం విధితమే. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన కోర్టు బకాయిలు వసూళ్ళపై తాత్కాలికస్టే మంజూరు చేస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించింది. ఫైర్‌స్టార్ డైమండ్స్ కంపెనీకి రుణాలిచ్చిన బ్యాంకులుగానీ, ఫైనాన్సర్లు గానీ బకాయిల వసూళ్ళకు సంబంధించి ఎటువంటి వత్తిళ్ళు చేయరాదని కోర్టు జారీ చేసిన రెండు పేజీలస్టే ఉత్తర్వులలో పేర్కొంది. స్టే ఉత్తర్వుల కాపీలను ఫైర్‌స్టార్ డైమండ్స్‌లో వాటాదారులకు, రుణాలిచ్చిన వారికి కూ డా కోర్టు పంపించింది. వసూళ్ళ కోసం ఫోన్లు చేయ డం కానీ, మెయిల్స్ పంపడం లేదా ఇతరత్రా వేధిం చడం వంటి చర్యలకు పాల్పడడం కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన నేరంగా పరిగణించాల్సి వుంటుందని న్యూయార్క్ కోర్టు హెచ్చరించింది. ఇదిలావుండగా, పిఎన్‌బిలో భారీ కుంభకోణానికి పాల్పడిన నీరవ్ మో ది, అధిక భాగం నిధులను అమెరికాలోని ఫైర్ స్టార్ డైమండ్స్ కంపెనీకి దాని అనుబంధ సంస్థలకు మళ్ళిం చారు. కుంభకోణం నేపథ్యంలో విచారణకు హాజరు కావాల్సిందిగా సిబిఐ, ఈడీ లు పంపిన వారెంట్ లను ఖాతరు చేయకుండా తన లాయర్ల బృందంతో వ్యవహారం నడిపించడం చర్చనీయాంశమైంది.

సప్త వర్ణాల్లో తడిసిన ఢిల్లీ

సంబరాల్లో మునిగితేలిన తెలుగు ప్రజలు



హోలీ సంబరాల్లో భట్టీ విక్రమార్క

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దేశ రాజధాని ఢిల్లీ ఇంద్రధనుస్సు రంగుల్లో తడిసి ముద్దయింది. ఉత్తరాది వారికి హోలీ అతిపెద్ద పండుగ కావడంతో పెద్దఎత్తున ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల ముందు నుంచే పండుగ జరుపుకుంటారు. చోటా హోలీ పేరుతో గురువారం నుంచే వేడుకలు మొదలయ్యాయి. అర్ధరాత్రి వరకూ జనం రంగులు చల్లుకుంటూ ఆడిపాడారు. చాలా చోట్ల రాత్రి పూటే కాముని దహనం చేశారు. మళ్లీ శుక్రవారం తెలతెలవారుతూనే పండుగ సంబరాలు మొదలయ్యాయి. చిన్నా- పెద్దా, పేద -ధనిక, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సప్త వర్ణాల్లో మునిగి తేలారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు కావడంతో మహానగరం బోసి పోయింది. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న తెలుగు వారూ ఘనంగా పండుగ జరుపుకున్నారు. పార్కులు, ఖాళీ ప్రాంగాల్లోకి చేరి రంగులు పూసుకుంటూ, నీళ్లు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు.

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

బాలానగర్, ప్రభన్యూస్ : మూడుముళ్లు, ఏడడుగుల బంధం అపహాస్యం చేసే ఘటనలు ఈ మధ్య కాలంలో అధికమవుతున్నాయి. భర్తపై వ్యతిరేకత, పరాయి మగాడిపై మోజుతో నాగర్‌కర్నూల్‌కు చెందిన స్వాతి, రాచర్లకు చెందిన జ్యోతి, గుంటూరుకు చెందిన శ్రీవిద్యలు మర్డర్ ప్లాన్లను అమలుపర్చిన రీతిలో హైదరాబాద్‌లోనూ ప్రియుడితో శాశ్వత అనుబంధానికి యత్నించి మరో మహిళ పోలీసులకు అడ్డంగా చిక్కింది. ఈ సంఘటన హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ ఏసీపీ గోవర్ధన్, సీఐ కిషన్‌కుమార్, ఎస్సై వీరప్రసాద్‌లతో కలిసి శుక్రవారం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. విజయనగరం జిల్లాకు చెందిన జగదీశ్వర్‌రావు అదే ప్రాంతానికి చెందిన తులసితో 2012లో వివాహమైంది. జీవనోపాధి కోసం నగరానికి వచ్చి రంగారెడ్డినగర్ పంచశీల కాలనీలో నివాసముంటూ గాంధీనగర్‌లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జగదీశ్వర్‌రావు కార్మికుడిగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సజావుగా సాగిన వీరి కాపురంలో అదే ప్రాంతంలో నివసించే సూర్యపేటకు చెందిన వీరబాబు జగదీశ్వర్‌రావు చేసే కంపెనీలోనే కార్మికుడిగా పనిచేస్తుండడంతో ఇద్దరికి స్నేహం ఏర్పడింది. ఈ స్నేహంతో వీరబాబు జగదీశ్వర్‌రావు ఇంటికి తరుచూ వెళ్తుండేవాడు. ఈ నేపథ్యంలో వీరబాబుకు తులసికి మధ్య స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం ప్రేమగా మారి వివాహేతర సంబంధానికి దారితీసింది. కొంత కాలానికి విషయం తెలుసుకున్న జగదీశ్వర్‌రావు భార్య తులసిని మందలించాడు. మందలించడమే కాకుండా ఇద్దరి మధ్య గొడవ సాగింది. నన్నే అనుమానిస్తావా అంటూ వాదనకు దిగింది. ఈ క్రమంలో తమ సంబంధానికి అడ్డువస్తున్న జగదీశ్వర్‌రావును హత్య చేయాలని భార్య తులసి ప్రియుడు వీరబాబు పథకం పన్నారు. ఈ పథకంలో భాగంగా గత నెల



24వ తేదిన వీరబాబు అర్ధరాత్రి జగదీశ్వర్‌రావు ఇంటికి వచ్చాడు. పథకం ప్రకారం జగదీశ్వర్‌రావు కాళ్లు తులసి పట్టుకోగా వీరబాబు చున్నీతో మెడకు బిగించి లాగారు. దీంతో జగదీశ్వర్‌రావు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసును తప్పుదోవ పట్టించేందుకు భార్య తులసి తరువాతి రోజు గుండెపోటుతో తన భర్త మృతి చెందాడని చుట్టుప్రక్కల వారిని నమ్మపలికింది. అనుమానం వచ్చిన జగదీశ్వర్‌రావు బంధువులు శంకర్‌రావు మృతిపై అనుమానం ఉందని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తులసిని పిలిచి విచారించగా తాను వీరబాబు కలిసి జగదీశ్వర్‌రావును హత్య చేశామని ఒప్పుకున్నారు. దీంతో ఇద్దరిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద రెండు సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకున్నారు.

ఇంట్లో చిన్నారుల మృతదేహాలు

అమెరికాలోని మసచుసెట్స్‌లో ఘటన

పశ్చిమబ్రూక్‌ఫీల్డ్ (యూఎస్) : అమెరికాలోని మసచుసెట్స్‌లో విషాదం చోటు చేసుకుంది. ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులతో పాటు పలువురు ఓ ఇంట్లో విగత జీవులుగా కనిపించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా విషయం వెలుగులోకి వచ్చింది. పశ్చిమ బూస్టన్‌కు 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న పశ్చిమ బ్రూక్‌ఫీల్డ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. వారు ఎలా చనిపోయారు..? ఎంత మంది చనిపోయారు..? అనే విషయాన్ని ఇప్పటికీ నిర్ధారణకు రాలేదని పోలీసులు తెలిపారు. క్వాబోగ్ రీజినల్ స్కూల్ డిస్ట్రిక్‌కు చెందిన సూపరింటెండెంట్ తన ఫేస్‌బుక్ పేజీలో ఈ విషయాన్ని పొందుపర్చారు. వారు ఎవరు అనే విషయమై విచారణ చేపడుతున్నారు. సూపరింటెండెంట్ బ్రెట్ కస్టిగియన్ మాట్లాడుతూ... ఇంటి పై అంతస్తులోని పడక గదిలో మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసులకు వచ్చిన ఓ కాల్ ప్రకారం అక్కడికి వెళ్లి పరిశీలించాం. ఇంటి చుట్టూ గాలింపు చర్యలు చేపట్టాం. ఇద్దరు చిన్నారులు స్థానిక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులుగా గుర్తించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు బ్రెట్ తెలిపారు.

మిచిగాన్ సెంట్రల్ వర్సిటీలో కాల్పులు ఇద్దరు మృతి

మౌంట్ ప్రైజెంట్, అమెరికా: సెంట్రల్ మిచిగాన్ యూనివర్శిటీలో ఒక నివాస హాలు వద్ద శుక్రవారం చోటు చేసుకున్న కాల్పుల్లో ఇద్దరు దుర్మరణం చెందారని స్కూల్ తెలిపింది. దాడికి పాల్పడినట్టుగా భావిస్తున్న 19 ఏళ్ళ అనుమానితుని కోసం దర్యాప్తు అధికారులు గాలిస్తున్నారు. మృతులు తమ విద్యార్థులు కారని యూనివర్శిటీ తెలిపింది. స్కూల్‌లో దాదాపు 23వేల మంది విద్యార్థులు ఉన్నారు. అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు స్కూల్ విజ్ఞప్తి చేసింది. ఇతర మృతులు, గాయపడినవారి వివరాలు, కాల్పులకు కారణాలు తెలియరాలేదని తెలిపింది. లాన్సింగ్‌కు దాదాపు 112.6 కి.మీ.ల దూరంలో మౌంట్ ప్రైజెంట్‌లోని క్యాంపస్‌లో క్యాంప్‌బెల్ హాలులో కాల్పులు గురించి స్కూల్ ఉదయం దాదాపు 9.30 గంటలకు తన ఫేస్‌బుక్ పేజీలో అప్రమత్తం చేసింది. విద్యార్థులకు ఒక ఆటోమేటెడ్ ఫోన్ మెస్సేజ్ కూడా పంపించింది. వసంతకాలపు సెలవులు మొదలవుతాయనగా తరగతులకు చివరి రోజున కాల్పులు చోటు చేసుకున్నాయి. మద్యం, పొగాకు, మారణాయుధాలు, పేలుడు పదార్థాల బ్యూరో తన ఏజెంట్లను క్యాంపస్‌కు పంపింది.


క్రెడాయ్ ప్రదర్శనలో 150 స్టాల్స్

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : హైదరాబాద్ రైజింగ్ పేర నిర్వహిస్తున్న క్రెడాయ్ 6 వ ఎడిషన్ ప్రాపర్టీ షోకు జనం తాకిడి పెరిగింది. ప్రాపర్టీ షోను ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం ప్రారంభించారు. ప్రాపర్టీషోలో దాదాపు 150 కి పైగా రియలెస్టేట్ కంపెనీలు తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. ఆ ప్రదర్శన శాలలను చూసేందుకు, ప్లాట్లు, ఫ్లాట్ల ధరలను తెలుసుకునేందుకు జనం క్యూ కట్టారు. ఈ నెల 4 వరకు మూడు రోజుల పాటు ఉండే ఈ ప్రదర్శనకు 50 వేల మంది వస్తారని నిర్వాహకుల అంచనా. ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్‌లు, అపార్ట్ మెంట్లు, వ్యక్తిగత గృహాలు, గేటెడ్ కమ్యూనిటీలు, గ్రీన్ బిల్డింగులు, విల్లాలు, రిటైల్ విల్లాలను విక్రయించే. కమర్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. దాదాపు 15 వేల ప్రాజెక్టులను ఈ సందర్భంగా ప్రదర్శిస్తున్నారు. లైవ్ షోలు, ప్యానల్ చర్చలు కూడా నిర్వహిస్తున్నారు. రాష్ట్రం, దేశ, విదేశాలలో పేరెన్నిక గన్న నిర్మాణ సంస్థలు కూడా తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. ఇళ్ల నిర్మాణాలకు రుణం మంజూరు వివరాలు వివరించేందుకు ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి తదితర బ్యాంకులు కూడా తమ ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశాయి.

భూపాలపల్లిలో ఎకో టూరిజం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భూపాలపల్లిలో ఎకో టూరిజం ప్రత్యేక ప్యాకేజీలను అటవీ శాఖ ప్రకటించింది. ఏటూరు నాగారం వణ్యప్రాణి పరిరక్షణ కేంద్రం, లక్నవరం సరస్సు, బొగత వాటర్ ఫాల్స్, సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతం, కాళేశ్వరం గుడి, ప్రతాపగిరికోట ప్రాంతాలను ప్యాకేజీ పరిధిలోకి తెచ్చారు. పర్యాటకులు ఒకటి రెండు రోజులు అడవిలోనే గడిపేందుకు వీలుగా తాడ్వాయి హట్స్‌ను సరికొత్తగా రూపొందించారు. అడవిలోనే పర్యాటకులు రాత్రి పూట గడిపేందుకు వీలుగా ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేశారు. పర్యావరణంపై అవగాహన కలిగించడానికి అడవిలో సైక్లింగ్, ట్రెక్కింగ్ సదుపాయం అందుబాటులోకి తేవడం జరిగింది. ఆదిమ మానవుల గుహలు, బ్లాక్ బెర్రీ ద్వీపం, కొండేటి వ్యూ పాయింట్ లాంటి ప్రాంతాలకు ఒక రోజు బస, భోజన సౌకర్యం, గైడ్‌తో కలిపి ఒకొక్కరికి రూ. 2000ల చొప్పున ఒక ప్యాకేజీ, లక్నవరం ఫెస్టివల్‌లో భాగంగా మరో ప్యాకేజీని ప్రకటించారు.

మంత్రుల నివేదిక ఏమైంది?



హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారి సమస్యలపై మంత్రులు తయారు చేసిన నివేదిక ఏమైందని 80 కులసంఘాలు, 15 బీసీ సంఘాలు ప్రశ్నించాయి. బీసీలను జాగృతం చేయడం కోసం త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్రను చేపట్టనున్నట్టు శుక్రవారం నిర్వహించిన సమావేశం ఏకగ్రీవంగ్రా తీర్మానించింది. 15 రోజుల్లో బీసీ జేఏసీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు-బీసీల వాటా అనే అంశంపై శుక్రవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కులసంఘాలు, బీసీ సంఘాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో వివిధ కుల సంఘాలు, బీసీ సంఘాల నాయకులు గోషిక యాదగిరి, ఏఎల్ మల్లయ్య, కుందారపు గణేష్ చారి, పల్లపు భిక్షపతి, బంగారు నర్సింహ, పులిగిల్ల రంగాచారి, బెల్లంకొండ పద్మావతి, భాగ్యలక్ష్మి, దుర్గయ్యగౌడ్, శ్యాం కురుమ, కుల్కచర్ల శ్రీనివాస్, పాలకూరి కిరణ్, స్వరూప, సువర్ణ, సంగెం సూర్యారావు తదతరులు పాల్గొన్నారు. బీసీలు ఉద్యమిస్తే తప్ప హక్కులు సాధించుకోవడం గానీ, రాజ్యాధికారంలోకి రావడం గానీ జరగవని, అందుకే ఉద్యమించాల్సిన అవసరం ఉందని సంఘాల నేతలు తీర్మానించారు. మంత్రులు బీసీ సమస్యలపై నివేదికను మూడు నెలల క్రితమే తయారు చేసినా ఇప్పటి వరకు ఎందుకు ప్రకటించడం లేదని జాజుల ప్రశ్నించారు. నివేదికను వెంటనే అమలు చేయాలని, బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం కేసీఆర్ స్వయంగా తెలుసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో బీసీ భవన్‌ను నిర్మించాలన్నారు ఇందుకోసం రూ. 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ భవన్‌లో అన్ని సౌకర్యాలు కల్పించి అధ్యయన కేంద్రంగా మార్చాలన్నారు. బీసీల ఐక్యత కోసం సమావేశం ఏర్పాటు చేశామని 15 రోజుల్లో బీసీ జేఏసీని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

కంది రైతుల్ని ఆదుకోండి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కంది రైతులను ఆదుకోవాలని కోరుతూ భాజపా రాష్ట్ర నేతలు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే. జోషిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఇందులో పార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసుదన్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ నేతలు బద్దంబాల్‌రెడ్డి, సుధాకర్‌శర్మ, ప్రేమేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు

టీఆర్ఎస్, బీజేపీ మధ్య ఫ్రెండ్లీ ఫైట్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బీజేపీ, టీఆర్ఎస్ మధ్య జరిగేది ఫ్రెండ్లీ ఫైట్ మాత్రమేనని ఏఐసీసీ కార్యదర్శి వి. హనుమంతరావు అన్నారు. రెండు పార్టీల నేతలు ఒకరిపై ఒకరూ విమర్శలు చేసుకోవడం ఒక డ్రామా అని ఆయన విమర్శించారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతులకు బేడిలు వేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు.

పారిస్‌లో దోపిడీ

పారిస్: స్థానిక మెట్రో స్టేషన్‌లోకి ప్రవేశిస్తున్న ఇద్దరు భారతీయ వజ్ర వ్యాపారుల నుంచి 3,70,000 డాలర్ల విలువైన మణి, మాణిక్యాలను దొంగలు దోచుకున్నారని దర్యాప్తు వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఒక వ్యాపార సమావేశాన్ని ముగించుకొని తిరిగి వస్తున్న ఇద్దరు వ్యాపారులపై ఇద్దరు ఆగంతకులు సోమవారం మధ్యాహ్నం దాడి చేశారని వారు చెప్పారు. ఫ్రెంచి మ్యాగజైన్ లే పాయింట్‌లో వచ్చిన వార్తను నిర్ధారించారు. ముందస్తు వ్యూహంతో జరిపిన దాడిలో విలువైన రాళ్ళతో కూడిన ఒక బ్యాగ్ చోరీకి గురైంది. దాంట్లో వజ్రాలు లేవు తెలిపారు. వజ్రాల వ్యాపారానికి కేంద్రమైన సెంట్రల్ నైన్త్ అర్రొండిస్సెమెంట్ వద్ద చోరీ చోటు చేసుకుంది. పారిస్ మహానగరం కొద్ది సంవత్సరాలుగా ఆభరణాల దొంగతనాలకు పేరుగాంచింది. తాజాగా జనవరిలో రిట్జ్ హోటల్‌లో భారీ దోపిడీ యత్నం జరిగింది. ఆయుధాలతో స్టార్ హోటల్‌లోకి చొరబడిన దొంగల ముఠా కింది అంతస్తులో ఆభరణాల దుకాణాల అద్దాలను పగలగొట్టింది. పారిపోవడానికి ప్రయత్నించింది. కానీ తలుపులు తెరుచుకోకపోవడంతో అడ్డంగా దొరికిపోయింది. ముగ్గురు వ్యక్తులపై చోరీ అభియోగం మోపారు. అమెరికా రియాల్టీ టీవీ స్టార్ కిమ్ కర్దాసియన్‌పైన కూడా 2016, అక్టోబర్‌లో ఇలాంటి దాడే జరిగింది. పారిస్ ఫ్యాషన్ వీక్ కోసం ఒక విలాసవంతమైన నివాసంలో బస చేసిన ఆమెపై ఆగంతకులు దాడి చేశారు.

ఇండో అమెరికన్ శాస్త్రవేత్తకు రివార్డు

హూస్టన్: ఇండో అమెరికన్ శాస్త్రవేత్త నవీన్ వరదరాజన్‌కు 1.1మిలియన్ డాలర్ల నగదు పురస్కారం లభించింది. క్యాన్సర్‌పై ఆయన చేసిన పరిశోధనకుగానూ ఈ నగదు పురస్కారాన్ని ప్రకటించారు. నవీన్‌తోపాటు మరో పరిశోధకుడు సంగ్యాయుక్ చుంగ్ కూడా ఈ పురస్కారాన్ని పంచుకోనున్నారు. వీరు క్యాన్సర్ నిరోధానికి చేసిన కృషిని గుర్తించిన క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్సాస్ (సీపీఆర్ఐటీ) సంస్థ వీరికి పురస్కారం ప్రకటించింది. ఈ నిధులను క్యాన్సర్ పరిశోధక కార్యక్రమాల కోసం వినియోగించనున్నారు. నవీన్ బయోమాలిక్యులర్ అండ్ కెమికల్ ఇంజినీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు 1,173,420 అమెరికన్ డాలర్లు, సహచర పరిశోధకుడు సంగ్యాయుక్ చుంగ్‌కు 8,11,617 డాలర్లు లభించనున్నాయి. చుంగ్ బయోలజీ అండ్ బయోకెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. సర్వికల్ క్యాన్సర్ నిరోధానికి టి సెల్ ఇమ్యూనోథెరపీపై వీరు చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ భారీ నగదు పురస్కారం లభించింది.

అమ్మమ్మకు రాహుల్ సర్‌ప్రైజ్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన అమ్మమ్మను సర్‌ప్రైజ్ చేసేందుకు ఇటలీ పయనమయ్యారు. ఈ హోలీ వేడుకలను ఆయన ఇటలీలో జరుపుకోనున్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి ఆయన హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. మా నానీకి ఇప్పుడు 93 సంవత్సరాలు, ఆమె చాలా దయా స్వభావి. మా అమ్మమ్మను ఆశ్చర్యపరిచేందుకు ఇటలీ వెళుతున్నాను. అమ్మమ్మను కౌగిలించుకునేందుకు ఆరాటపడుతున్నాను అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. హోలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుతున్నాను అని రాహుల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

రాజకీయ వ్యవస్థ మారాలి: వరుణ్

కొయంబత్తూర్: భారత రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల పనితీరు బాగాలేకపోతే వారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు ఉండాలన్నారు. ప్రజాప్రాతినిధ్యంలో మహిళాశాతం పెరగాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలదే ప్రధాన భూమిక అన్నారు. కాగా ప్రజలు వారు ఎన్ను కునే ప్రజాప్రతినిధులపై సరైన అవగాహన లేకుండానే ఎన్నుకుంటున్నారన్నారు. కులం, మతం, ప్రాంతాల ప్రాతిపదికగానే ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటున్నారని వరుణ్ గాంధీ అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ఇది సరైన పద్ధతి కాదన్నారు. శ్రీ కృష్ణ సంస్థలు నిర్వహించిన యువ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వరుణ్ గాంధీ ప్రసంగిస్తూ దేశ రాజకీయాలపై ఆసక్తికర చర్చకు తెర లేపారు. దేశ రాజకీయ వ్యవస్థలో మార్పు రాకపోతే ఇక దేనిలోనూ మార్పు రాదన్నారు. ప్రజలు ఎక్కువమంది మాట్లాడితేనే ప్రత్యక్ష ప్రజాస్వామ్యం లభిస్తుందన్నారు.

'కార్తీని సీబీఐ కస్టడీకి పంపడం సరైందే'

న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా కేసులో నిందితుడైన కార్తీ చిదంబరాన్ని సీబీఐ కస్టడీకి పంపడం సరైన నిర్ణయమేనని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి అన్నారు. కార్తీ చిదంబరాన్ని 14 రోజులపాటు సీబీఐ కస్టడీకి పంపుతూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయమని ఆయన అన్నారు. కార్తీ చిదంబరం న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి చేసిన వాదనల్లో పస లేదని, ఆ వాదనల్లో వాస్తవాలు లేనందునే కోర్టు కార్తీకి వ్యతిరేకంగా ఆదేశాలు జారీ చేసిందని స్వామి చెప్పారు.

శశికళ ఎఫెక్ట్: జైలు అధికారులపై కేసు

బెంగళూరు: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జయలలిత నెచ్చెలి శశికళ బెంగళూరులోని పరప్పన జైలులో జైలు యూనిఫారం తెల్ల దుస్తులు వేసుకోకుండా తిరుగుతున్నారు. ఈ అంశానికి సంబంధించి లంచం తీసుకున్న ఇద్దరు జైలు అధికారులపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.

మాకేం అభ్యంతరం లేదు

- దలైలామా ఎక్కడైనా పర్యటించొచ్చు: భారత్

న్యూఢిల్లీ: టిబెట్ మత గురువు దలైలామాపై ఉన్న ప్రేమను భారత్ మరోసారి చాటుకుంది. చైనాకు సంస్కారం నేర్పించేలా కేంద్ర ప్రభుత్వం బుద్ధి చెప్పింది. దలైలామా విషయంలో తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని, దేశ వ్యాప్తంగా ఎక్కడైనా పర్యటించి మతపరమైన అంశాలు బోధించడం, విస్తరింపజేసుకోవడంలో తమకెలాంటి అభ్యంతరం లేదని కేంద్రం చెప్పుకొచ్చింది. దలైలామా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల నుంచి ప్రభుత్వ అధికారులు దూరంగా ఉండాలని వస్తున్న వార్తల నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ పైవిధంగా స్పందించింది. దలైలామా విషయంలో వివాదాలు తలెత్తు తూనే ఉన్నాయి.

అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండండి

బెలగవి: చిన్నపిల్లల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని కేంద్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి మేనకా గాంధీ అధికారులను ఆదేశించారు. కర్నాటకలో సువర్ణ విధాన సౌధ కార్యక్రమంలో ప్రసంగించిన మంత్రి.. మహిళా సమానత్వం కోసం ప్రతీ ఒక్కరూ చేయి చేయి కలపాల్సిన అవసరముందని అన్నారు. అన్ని అనాధాశ్రమాల్లోని చిన్నారుల పరిరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో.. బేటీ పఢావో అద్భుతమైనదని అభివర్ణించారు. ఈ కార్యక్రమం దేశ ప్రజల్లో ఎంతగానో అవగాహన కల్పిస్తోందని చెప్పారు.

అమ్మకోసం తిరిగొచ్చిన ఉగ్రవాది

జమ్ము/శ్రీనగర్: కాశ్మీర్లో మరో ఉగ్రవాది తన తల్లి వినతిమేరకు ఉగ్రవాదాన్ని వదిలిపెట్టి అమ్మ ఒడికి చేరుకున్నాడు. దారితప్పి ఉగ్ర వాదం వైపు మళ్లిన ఓ యువకుడు తన తల్లి కన్నీటి విజ్ఞప్తికి మనసు మారి ఉగ్రవాద చెరనుంచి బయటపడ్డాడని కాశ్మీర్ డీజీపీ ఎస్.పి.వైద్ తెలిపారు. అయితే ఉగ్రవాద బాట విడిచి తన కుటుంబంతో కలిసిన ఆ యువకుడి వివరాలను వారి భద్రత దృష్ట్యా బహిరంగంగా వెల్లడించలేమన్నారు. గతేడాది నుంచి ఇప్పటివరకు కాశ్మీర్లో సుమారు 12మందికి పైగా ఉగ్రవాదులు ఆయుధాలను వదిలి జనస్రవంతిలో కలిసిపోయారన్నారు. ఒకవైపు ఉగ్రవాదులకు, రక్షక దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతున్నా యువత ఉగ్రబాటను విడిచిపెట్టాలని పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వీరంతా సరెండరయ్యారని పోలీసులు తెలిపారు.

త్రిపుర మంత్రి జమాటియా కన్నుమూత

అగర్తలా : సీపీఎం నేత, త్రిపుర మత్స్య, సహకార శాఖ మంత్రి ఖగేంద్ర జమాటియా శుక్రవారం ఢిల్లీలో కన్నుమూశారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల బరిలో నిల్చున్నట్టు డిప్యూటీ స్పీకర్ పబిత్ర ఖర్ తెలిపారు. జమాటియా సీపీఎం అభ్యర్థిగా ఫిబ్రవరి 18న నిర్వహించిన ఎన్నికల్లో క్రిష్ణపురం నియోజకవర్గం నుంచి పోటీచేశారు. 64 ఏళ్ల జమాటియాకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఫిబ్రవరి 19న అనారోగ్యం కారణంగా ఢిల్లీలోని గోబింద బల్లవ్ పంత్ ఆస్పత్రిలో చేరారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం జమాటియాను ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఫిబ్రవరి 25న తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు.

ఆఫ్ఘన్ రాయబారిగా వినయ్‌కుమార్

న్యూఢిల్లీ: ఆఫ్ఘనిస్తాన్‌కు భారతదేశ రాయబారిగా వినయ్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌లో రాయబారిగా పని చేస్తున్న మన్‌ప్రీత్ వోహ్రా నుంచి వినయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరిస్తారు. 1992 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) అధికారి అయిన వినయ్‌కుమార్ ప్రస్తుతం విదేశాంగ మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వినయ్ కుమార్ త్వరలో బాధ్యతలు చేపడతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

'అమెరికా తొత్తుగా పాక్ వ్యవహరించదు'

ఇస్లామాబాద్: అమెరికాకు తొత్తుగా పాకిస్తాన్ ఎంతమాత్రమూ వ్యవహరించదని పాక్ విదేశాంగ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ చెప్పారు. గతంలో మాదిరిగా ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికా తొత్తుగా పాకిస్తాన్ వ్యవహ రించదని ఖవాజా చెప్పినట్లు పాక్ పత్రిక డాన్ పేర్కొంది. అమెరికా అభీష్టాలను నెరవేర్చడానికి తమ లక్ష్యాలను వదులుకోబోమని ఖవాజా చెప్పారు. అమెరికాతో సంబంధాల విషయంలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆయన అన్నారు.

ఫ్రెంచ్ ఎంబెస్సీపై ఉగ్రదాడి

బుర్కినా ఫాసో: ఫ్రెంచ్ రాయబార కార్యాలయంపైనా, రక్షణ శాఖ ప్రధాన కార్యాలయంపైనా, వాహనంలో వచ్చిన ఉగ్రవాదులు వరుసపెట్టి కాల్పులు జరిపారు. కాల్పులు జరిపిన వారు ఇస్లామిక్ జిహాదీలనీ,వారిపై సైన్యం ఎదురు కాల్పులు జరపడంతో నలుగురు మరణించారని పోలీసులు తెలిపారు. జిహాదీలుగా చెప్పుకున్న ఈ సాయుధులు ఎక్కడి నుంచి వచ్చిందీ తెలియరాలేదు.బుర్కినా ఫాస్ ఆఫ్రికా పశ్చిమ ప్రాంతంలో ఉంది.ఈ దేశ రాజధాని నగరంపై జిహాదీల పేరిట ఉగ్రవాదులు తరచూ దాడులు జరుపుతున్నారు.గత ఆగస్టులో జిహాదీలు జరిపిన దాడుల్లో 18 మంది మరణించారు. కాల్పులుజరిపిన ఉగ్రవాదులు బాంబులు కూడా విసిరినట్టు సమాచారం.కాగా,ఈ ఘటనలతో ఆందోళన చెందిన ఫ్రెంచ్ జాతీయులను ఇళ్ళు వదిలి బయటకురావద్దని ప్రభుత్వం హెచ్చరించింది. దాడి జరిపిన జిహాదీలలో కొందరు పారిపోయారు.వారి కోసం గాలింపు జరుగుతోంది. రెండేళ్ళ క్రితం జనవరిలో జరిగిన దాడిలో 30 మంది మరణించారు.

యూరప్‌పై మంచు పంజా

- భారీ హిమపాతంతో జనం ఇళ్లకే పరిమితం
- వంద మంది మృతి
- ఉక్రెయిన్‌లో స్తంభించిన గ్యాస్ సరఫరా
- రైళ్లు, విమానాలు రద్దు





లండన్: యూరప్‌లోని పెక్కు దేశాల్లో భారీ హిమపాతం కారణంగా విమాన సర్వీసులు,రైలు సర్వీసులు స్తంభించి పోయాయి. వాహనాలు ఎక్క డివి అక్కడే నిలిచిపోయాయి.ఇళ్ళలో నుంచి బయ టకు వచ్చేందుకు జనం భయపడుతున్నారు.భారీ హిమపాతం వల్ల యూరప్ దేశాల్లో మొత్తం 100 మంది పైగా మరణించినట్టు సమాచారం అందింది. వీరిలో ఎక్కువ మంది అంటే 25మంది పోలెండ్ లోనే మరణించారు.మంచులో అనేక ఇళ్ళు కూరు కుని పోయాయి. ఆ ఇళ్ళల్లో ఎంత మంది ఉన్నదీ తెలియదు. ప్రభుత్వం అత్యవసర సర్వీసులను మాత్రమే అనుమతిస్తోంది. ఈ హిమపాతం వల్ల నిరుపేదలు నివసించే ప్రాంతాల్లో వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పోలెండ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హిమపాతం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యూరప్‌లోని దేశాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ విజ్ఞప్తి చేసింది.జెనీవా,డబ్లిన్‌లలో విమానాశ్రయాలు మూత పడ్డాయి. ఉక్రెయిన్‌లో గ్యాస్ పైప్ లైన్లు మంచుతో కప్పబడి పోవడంతో గ్యాస్ సరఫరా స్తంభించి పోయింది. ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో మూడువేల మంది నిరాశ్రయులయ్యారు. ప్రధానవీధుల్లో వాహనాలు ఎక్కడివి అక్కడ నిలిచి పోయా యి.ఈ మధ్య కాలంలో ఇంతటి హిమపాతాన్ని ఎన్నడూ చూడలేదని సీనియర్ సిటిజన్లు అంటున్నారు.వృద్ధులు, బాలలు ఎక్కువగా ఈ హిమపాతం వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నారు.స్లోవాకియాలో ఏడుగురు,చెక్ రాజ ధానిలో ఆరుగురు మరణించినట్టు వార్తలు అందా యి. బెర్లిన్‌లో ఎన్నడూ లేని విధంగా మంచు నిరవధికంగా పడుతోంది.దీంతో ప్రజలు బయటికి రావ డానికి సాహసించడం లేదు. లండన్,బ్రస్సేల్స్, పారిస్‌ల మధ్య రైలు సర్వీసులు స్తంభించి పోయా యి.నిత్యావసరాలు అందక ప్రజలు అలమటిస్తు న్నారు. విద్యుత్ సరఫరా స్తంభించడంతో ఎలక్ట్రికల్ హీటర్ల ద్వారా వెచ్చదనాన్ని పొందే అవకాశం కూడా ప్రజలు కోల్పోయారు. అనేక చోట్ల వాహనాలు మంచులో కూరుకుని పోయాయి. మంచు చరియల కింద ఎవరైనా మరణించిఉంటారేమోనని అనుమానిస్తున్నారు.

ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు నేడే

- త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ కౌటింగ్
- త్రిపురలో బీజేపీదే గెలుపంటూ ఎగ్జిట్‌పోల్స్



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఈశాన్య రాష్ట్రాలు త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు మూడు రాష్ట్రాలలోనూ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పూర్తి ఆధిక్యాన్ని సాధించనున్నట్లు రెండు ఎగ్జిట్ పోల్ ఫలితాలు ప్రకటించాయి. మేఘాలయ, నాగాలాండ్‌లలో మాత్రం బీజేపీ బలమైన శక్తిగా అవతరించనున్నట్లు ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడించాయి. త్రిపురలో 25 ఏళ్లుగా సాగుతున్న వామపక్ష కోటను బీజేపీ బద్దలు కోటనున్నట్లు ఎగ్జిట్ పోల్ ఫలితాలు చెప్పడంతో కౌంటింగ్‌లో ఎలాంటి ఫలితాలు వస్తాయన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక మేఘాలయలో కాంగ్రెస్ పార్టీ పదేళ్లుగా కొనసాగుతండగా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్ 15ఏళ్ల నుంచి అధికారంలో కొనసాగుతోంది. అసోంలో తొలుత గెలుపురుచి చూసిన బీజేపీ ఆ తర్వాత వరుసగా మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, అరుణాచల్ ప్రదేశ్‌లోనూ రాజకీయ సమీకరణలతో అధికారాన్ని హస్తగతం చేసుకుంది. ఈశాన్య రాష్ట్రాలన్నీ తమ వశం చేసుకోవాలన్న ప్రణాళికలో భాగంగా బిజెపి ఈ రాష్ట్రాలపై ఫోకస్‌గా పనిచేస్తోంది.

శనివారం ఉదయం 8గంలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎన్నికల సంఘం అధికారులు చెప్పారు. త్రిపురలో ఫిబ్రవరి 18న ఎన్నికలు జరగ్గా, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లఈఎన్నికలు ఫిబ్రవరి 27న జరిగాయి. మూడు రాష్ట్రాల్లోనూ 60 అసెంబ్లీ స్థానాలుండగా, ప్రభుత్వ ఏర్పాటుకు 31 అసెంబ్లీ సీట్లు కావాల్సి ఉంటుంది. త్రిపుర, మేఘాలయలో ఒక్కొక స్థానంలో అభ్యర్థులు చనిపోవడంతో అక్కడ ఎన్నిక వాయిదా పడింది. నాగాలాండ్‌లో ఎన్‌డిపిపి నేత నైపు రియో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేఘాలయలో బీజేపీ 47 అసెంబ్లీ సీట్లకు పోటీచేసింది. కాగా మేఘాలయ సిఎం ముకుల్‌సంగ్మా రెండు అసెంబ్లీ సీట్లనుంచి పోటీకి దిగడం గమనార్హం. నాగాలాండ్‌లో ఎన్‌డిపిపితో చేతులు కలిపిన బీజేపీ అక్కడ 20 స్థానాలకు మాత్రమే పోటీ చేసింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం 18 సీట్లకు మాత్రమే పోటీకి దిగింది. తిరుగుబాట్ల నేపథ్యంలో నాగాలాండ్‌లో ఎన్నికల ప్రక్రియ ఎన్నికల సంఘానికి సవాల్‌గా మారిన సంగతి తెలిసిందే.త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ చిన్న రాష్ట్రాలైనప్పటికీ రాజకీయంగా దాని ప్రభావం జాతీయస్థాయిలో ఉండే అవకాశం ఉంది. వామపక్షాల కంచుకోటగా ఉన్న త్రిపురలో కాషాయజెండా ఎగరేస్తుందని పలు ఎగ్జిట్ పోల్ ఫలితాలు ప్రకటించారు. బీజేపీ కూటమికి 35-45 సీట్లు వస్తాయని, లెఫ్ట్ ఫ్రటంట్‌కు 14-23 సీట్లు వస్తాయని తెలిపింది. సీ-ఓటర్ మాత్రం లెఫ్ట్ ఫ్రం ట్‌కు 26-34, బీజేపీ కూటమికి 24-32 వస్తాయని పోటీ నువ్వానేనా అన్నట్లుగా ఉంటుందని వెల్లడించింది.

త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో గనుక బీజేపీ గెలిస్తే సీపీఎం తన రాజకీయ పంథాను మార్చుకునే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల పార్టీ కేంద్ర కమిటీ భవిష్యత్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి వెళ్లకూడదని నిర్ణయం తీసుకుంది. బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్‌తో కలిసివెళ్లాలన్న సీపీఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి ప్రతిపాదన వీగిపోయిన సంగతి తెలిసిందే. ఒక వేళ త్రిపురలో గనుక సీపీఎం ఓడిపోతే, తిరిగి కాంగ్రెస్‌తో సీపీఎం చెట్టాపట్టాల్ వేసుకునేలా తన వ్యూహాన్ని మార్చుకునే అవకాశముంది.

అలాగే మేఘాలయలోనూ కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. నాగాలాండ్ ప్రాంతీయ పార్టీలతో అవగాహనతో ప్రభుత్వంలోకి రావాలని బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నారు. మొత్తానికి త్రిపుర, మేఘాలయలో సీపీఎం, కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగులుతుందని బీజేపీ నేతలు చెపుతున్నారు. ఫలితాల్లోనూ ఇదే గనుక వస్తే, కాంగ్రెస్, లెఫ్ట్ జాతీయ స్థాయిలో ఏకమై మోడీకి వ్యతిరేక ఫ్రంట్ ను ఏర్పాటు చేసే అవకాశముంది.

ప్రసారభారతికి నిధులు నిలుపుదల

- అవాస్తవమంటూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ: కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి స్మృతి ఇరాని, ప్రసార భారతి బోర్డు ఛైర్మన్ సూర్యప్రకాష్ మధ్య నెలకొన్న ప్రచ్ఛన్న యుద్ధంతో దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోకు చెందిన దాదాపు 5,000 మంది వేతనాలకు ఎసరు వచ్చిందని ఒక జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. ఫలితంగా భారత ప్రభుత్వ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జనవరి, ఫిబ్రవరి మాసాలకు సిబ్బంది వేతనాలను అత్యవసర నిధి కింద చెల్లించాల్సి వచ్చిందని ప్రసార భారతి వర్గాలను సదరు మీడియా సంస్థ ఉటంకించింది. ప్రతిష్ఠంభన ఇలాగే కొనసాగిన పక్షంలో ఏప్రిల్ మాసానికి వచ్చేసరికి ప్రసార భారతి వద్ద నిధులు నిండు కుంటాయని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో ప్రసార భారతికి దాదాపు రూ.2,800 కోట్లు కేటాయించింది. ఈ కేటాయింపు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా జరుగుతుంది. మంత్రిత్వ శాఖ ఉద్యోగుల వేతనాల కోసం ప్రసారభారతికి నగదు విడుదల చేస్తుంది. దూరదర్శన్‌ను పణంగా పెట్టి ఒక ప్రయివేట్ కంపెనీకి దాదాపు రూ.3 కోట్లు చెల్లించడానికి ప్రసారభారతి నిరాకరించడంతో గడచిన రెండు నెలలుగా వేతనాలకు సరిపడ నగదు విడుదలను మంత్రిత్వశాఖ నిలిపివేసిందని మీడియా సంస్థ ఒక ప్రత్యేక కథనంలో పేర్కొంది. అంతేకాక మంత్రి సిఫార్సు చేసిన ఇద్దరు పాత్రికేయుల నియామకానికి ప్రసారభారతి ఛైర్మన్ సూర్యప్రకాష్ నిరాకరించడం జీతాల నిధుల నిలుపదల వెనుక కారణాల్లో ఒకటిగా తెలిపింది. నిధుల నిలుపదల వార్త అప్రతిష్టాకరమైన వార్తగా ప్రభుత్వం పేర్కొంది. ఆ తప్పుడు సమాచారం దురుద్దేశ్యపూర్వకమైనది. అవా స్తవ మైనది. ప్రజల దృష్టిలో ప్రభుత్వ ప్రతిష్ఠను మంటగలుపుతున్నది మంత్రిత్వ శాఖ పేర్కొంది.

'బడిలో యూనిఫాం వివాదం'

టోక్యో: టోక్యోలోని ఒక ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు 80 వేల యెన్‌లు ఖరీదు చేసే యూనిఫారంలు ధరించాలని పాఠశాల యాజమాన్యం నిబంధనలు విధించడంతో తల్లితండ్రుల్లోనే కాక, స్థానికుల్లో ఆందోళన ప్రారంభమైంది.అంతఖరీదైన యూనిఫారంలు ధరించి వచ్చే పిల్లలను కొందరు ఆటపట్టించేందుకు గేలిచేస్తున్నారు. పిల్లల భద్రత కోసం ఆ పాఠశాల యాజమాన్యం భారీ భద్రతకు ప్రత్యేక సెక్యూరిటీ గార్డు వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇంతకీ ఇటలీకి చెందిన ఫ్యాషన్ డిజైన్ సంస్థ ఆయూనిఫారంను తయారు చేసి ఇచ్చిందట. అంత ఖరీదైన యూనిఫారంలను పిల్లలకు వేయడం వల్ల ఆర్థిక పరమైన సమస్యలే కాకుండా,ఇతర సమస్యలు ఎదురవుతాయని తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు.అయితే,ఈవిషయంలో రాజీ లేదనీ, పిల్లలంతా ఆ యూనిఫారంను ధరించాల్సిందేనని యాజమాన్యం పేర్కొంటోంది. సంపన్నులు నివసించేప్రాంతంలో నెలకొని ఉన్న ఆ పాఠశాలలో ఇంత ఖరీదైన యూనిఫారంలను ప్రవేశపెట్టడంలో తప్పులేదని స్కూలు యాజమాన్యం వాదిస్తోంది.మొత్తం మీద ఈయూనిఫారం టోక్యోలో పెద్ద కలకలాన్ని సృష్టించింది.

బైజాన్‌లో 30 మంది సజీవ దహనం

బాకూ: పూర్వపు సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌లో భాగమైన అజర్ బైజాన్ రాజధాని బాకూలో మాదక ద్రవ్యాల బాధితుల పునరావాస కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవించి 24మంది సజీవ దహనం అయ్యారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొంటున్నారు.అజర్ బైజాన్ లో మాదక ద్రవ్యాలకు బానిసలైనవారు వేలాదిమందిఉన్నారు. వారి కోసం 250 పైగా పునరావాస కేంద్రాలు పని చేస్తున్నాయి.అవన్నీ కిక్కిరిసి ఉంటున్నాయి. కొత్తగా పునరావాస కేంద్రాలను ప్రారంభించాలన్న ఒత్తిడి ప్రభుత్వంపై పెరుగుతోంది.బాకూలోని ఒక పునరావాస కేంద్రంలో సంభవించిన ఈ ప్రమాదం కలకలాన్ని సృష్టించింది.దేశాధ్యక్షుడు ఇల్హామ్ అలి యేవ్ ఈ వార్త వినగానే ఆ ప్రదేశాన్ని పరిశీలించారు.సహాయ, రక్షణఏర్పాట్లను పర్యవేక్షించారు.

వారి అబద్ధాలు డస్ట్‌బిన్‌లోను వేస్తే

బెంగళూరు: అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నవేళ కర్నాటకలో కాంగ్రెస్,బీజేపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని కర్నాటక మంత్రి కె.జె జార్జ్ అన్నారు. బీజేపీ చెబుతున్న అబద్ధాలు చెత్తబుట్టలో వేసేందుకు కూడా అనర్హమైనవని వ్యాఖ్యానించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని..ముడుపులు ముట్టనిదే రాష్ట్రంలో ఏపని జరగదని ప్రధాని నరేంద్రమోడీ సహా బీజేపీ నేతలంతా ఆరోపిస్తున్న నేపథ్యంలో జార్జ్ మండిపడ్డారు.ప్రధాని మోడీ వచ్చిన..బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా వచ్చిన వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి 55 సీట్లకంటే ఎక్కువ రావని జోస్యం చెప్పారు.

బీజేపీ సేవ్ బెంగళూరు మార్చ్

బెంగళూరు: వచ్చే ఎన్నికల్లో కర్నాటకలో అధికారమే లక్ష్యంగా బీజేపీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు బుద్ది చెప్పాలంటూ నియోజకవర్గాలను చుట్టేస్తోంది. రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున యాత్ర నిర్వహిస్తున్న బీజేపీ 14 వ రోజు బెంగళూరులో మార్చ్ నిర్వహించింది. బెంగళూరును కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ బీజేపీ నేతలు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కేంద్ర మంత్రులు సదానందగౌడ, ప్రకాశ్ జవదేకర్ కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగతం పాడి బెంగళూరును కాపాడుకుందామంటూ నేతలు నినదించారు. గుడ్ గవర్నెన్స్ కు గుండా రాజ్‌కు తేడా తెలుసుకోవాలని ప్రకాశ్ జవదేకర్ ప్రజలకు సూచించారు.

మంచువర్షంలో ముగ్గురు మృతి

- గుర్తించిన రెస్క్యూ బృందం
- ఫిబ్రవరి 24న కనిపించకుండా పోయిన బృందం



జమ్మూ కాశ్మీర్ : లోయ హిమపాతం బీభత్సం సృష్టిస్తున్నది. నాలుగు రోజుల క్రితం దక్షిణ కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో మంచు వర్షంలో ముగ్గురు ఇరుక్కుపోయి జాడ తెలియకుండా పోయారు. దీంతో రెస్క్యూ బృందం గాలింపు చర్యలు చేపట్టగా, గురువారం వారి మృతదేహాలను కనుగొన్నారు. మృతులను పోలీసులు గుర్తించారు. వీరు కుప్వారాకు చెందిన గులాం మహ్మద్ లోన్ (37), మహ్మద్ అల్తాఫ్ మీర్ (25), బషీర్ అహ్మద్ గనీ (30)గా పోలీసులు తెలిపారు. వీరంతా వేటాడే బృందంలోని సభ్యులు. ఫిబ్రవరి 24న గుచ్చిబల్ బెహక్ వద్దనుంచి అచూకీ తెలియకుండా పోయారు. 60 మంది సభ్యులుగల ఆర్మీ రెస్క్యూ బృందం, పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ సభ్యులు, స్థానికులు కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. జాగిలాల సహాయం కూడా తీసుకున్నారు. లష్‌కోటే అడవుల్లో బేస్ క్యాంపును ఏర్పాటు చేసుకున్నారు. ఐదుగురు సభ్యులున్న వేటగాళ్ల బృందం ఫిబ్రవరి 23న కుప్వారా నుంచి బయలుదేరింది. ఇద్దరు మాత్రమే తిరిగి రాగలిగారు. బతుకు జీవుడా అంటూ తిరిగి వచ్చిన వారి సాయంతో మిగిలిన వారి కోసం గాలింపు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. కుప్వారా జిల్లా, మచిల్ సమీపంలోని ఎల్ఓసీ వద్ద కూడా ఏర్పడిన హిమపాతంతో ముగ్గురు ఆర్మీ జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే...

వంట బాగోలేదని విడాకులా?

ముంబై: భార్య రుచికరమైన వంట చేయడం లేదని విడాకులు కోరిన భర్తకు బాంబే హైకోర్టు మొట్టికాయలు వేసింది. వంట బాగోలేదనో.. ఉదయాన్నే లేవడం లేదనో విడాకులు కోరడం సరికాదని వ్యాఖ్యానించింది. ఇలాంటి ఆరోపణలు క్రూరత్వం కిందకు రావని విడాకుల ప్రస్తావణ మరచి పోవాలని జస్టిస్ కేకే టెటెడ్,జస్టిస్ సరంగ్ కొత్వాల్ లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. భర్తతో పాటు ఉద్యోగానికి వెళ్తున్న భార్య.. సాయంత్రం 6 గంటలకు ఇంటికి వస్తున్నప్పటికీ ఇంటిల్లిపాదికి వంట చేసిపెట్టినా.. ఇంకా తప్పుబట్టడం తప్పిదమేనని కోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగ బాధ్యతలతో పాటు ఇంటిపని చేయడం అదనపు పనేనని ఇందుకు ఆమెను తప్పుబట్టడం సరికాదని వ్యాఖ్యానించింది. భార్య వైఖరి నచ్చక గతంలో ఫ్యామిలీ కోర్టుకు వెళ్లిన పిటిషనర్ కు అక్కడ చుక్కెదురవడంతో బాంబే హైకోర్టును ఆశ్రయించాడు.

"కలిసి ఉండలేం.. విడాకులివ్వండి"

శ్రీనగర్: సంవత్సరాల తరబడి తమ వివాహబంధం కోలుకోలేనంతగా దెబ్బతిందని. అందుకు తాను రెండో పెళ్లి చేసుకుంటాను, విడాకులు ఇప్పించండని జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కోర్టును ఆశ్రయించారు. తన భార్య పాయల్‌తో కొంతకాలంగా విబేధాలు ఉన్నాయని. అవిపరిష్కరించలేనివని. కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒమర్ అబ్దుల్లా పిటిషన్ తరుపు వాదనలు విన్న కోర్టు ఒమర్ భార్య పాయల్ అనుమతి తెలియజేయాలని ఆమెను ఆదేశించింది. ఒమర్ అబ్దుల్లా 2016లోనే విడాకుల కోర్టును ఆశ్రయించారు కానీ అప్పట్లో ఆయన సరైన ఆధారాలు చూపించలేని కారణంగా కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో తాజాగా ఒమర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలావుంటే ఒమర్, పాయల్‌లకు 1994, సెప్టెంబర్ 1న వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

నెతన్యాహుకు బిగుస్తున్న ఉచ్చు

- టెలీ కమ్యూనికేషన్‌ల కంపెనీ బెజెక్ అవినీతిలో ప్రమేయం
- రాజకీయ భవితవ్యంపై ఆందోళన
- బెంజిమన్ భార్యకూ ప్రశ్నల వర్షం
- వారంక్రితం 9మంది అరెస్టు



జెరూసలెం : మోసం, లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహును మెడ చుట్టూ అవినీతి ఉచ్చు బిగుస్తున్నట్టు కనిపిస్తున్నది. లంచం తీసుకున్నట్టు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను శుక్రవారం పోలీసులు విచారించారు. ఈ విషయమై ఇప్పటి వరకు 8సార్లు బెంజిమెన్‌ను పోలీసులు ప్రశ్నించారు. జెరూసలెంలోని నెతన్యాహు అధికార గృహానికి సుమారు 9 గంటల ప్రాంతంలో రెండు వాహనాల్లో డిటెక్టివ్‌లు చేరుకున్నారు. పోలీసులు ఎందుకు వచ్చారు..? ఎలాంటి ప్రశ్నలు అడిగారు..? అనే అంశాలపై అధికారులు అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. అదే సమయంలో బెంజిమెన్ భార్యసారాను సైతం టెల్అవీవ్ సమీపంలోని స్క్వాడ్ హెడ్‌క్వార్టర్‌లో ప్రశ్నించారు. ఏక కాలంలో వీరిపై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించారు. అవినీతి, లంచం తీసుకున్న విషయమై కొద్ది రోజుల క్రితం నెత న్యాహుతో పాటు పేరొందిన వ్యాపారవేత్తను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. బెంజిమెన్ కుటుంబానికి మీడియా సలహాదారుగా ఉన్న నిర్ హెఫ్జ్, బెజిక్ టెలికాం గ్రూప్ షేర్ హోల్డర్ వాటాదారు షౌల్ ఎలోవిట్చ్‌తో పాటు మరో ఏడుగురు అనుమానితులను గత వారమే పోలీసులు అరెస్టు చేశారు. వ్యాపారంలో భాగంగా వార్తల వెబ్‌సైట్‌లో బెంజి మెన్, ఎలోవిట్చ్‌కు రాయితీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో అవినీతికి పాల్ప డినట్టు పోలీసులు అనుమా నిస్తున్నారు. నెత న్యాహు, బెజిక్, వాల్లకు చెందిన యజ మానులతో హెఫ్ట్ రాయ బారిగా ఉన్నట్టు పోలీసులు అంటున్నారు. ప్రధాని బెంజిమెన్ భార్య సారా నెతన్యాహుపై దర్యాప్తును అడ్డుకునేందుకు రిటైర్డ్ జడ్జికి లంచం ఇవ్వడానికి యత్నించారని అను మాని స్తున్నారు. సారా నెతన్యాహుపై ప్రజా నిధులను దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. 2017 నుంచి ఇప్పటి వరకు ప్రధాని నెతన్యాహును 8 సార్లు పోలీసులు విచారించారు. అవినీతి, మోసం, ట్రస్టు నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు వేరే రెండు కేసులకు సంబంధించిన అన్నీ సాక్షాధారాలు తమ వద్ద ఉన్నాయని పోలీసులు గత నెలలో చెప్పారు. ఈ విషయమై ప్రధాని బెంజి మెన్‌పై చర్యలు తీసుకునే అధికారం ఉన్నట్టు వివరించారు. బెంజిమెన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు సంపన్నులు, వ్యాపారుల నుంచి అత్యంత ఖరీదైన సిగరెట్లు, శాంపియన్‌ల తో పాటు బంగారు ఆభరణాలు తీసుకుం టున్నట్టు అను మానిస్తున్నారు. వీటి విలువ 1 మిలియన్ షెకెల్స్ (2,85,000 డాలర్లు) విలువ ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

క్రీడాప్రభ

అరుణకు ఘన స్వాగతం



హైదరాబాద్: ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ పోటీలో భారత్‌కు తొలి పతకం సాధించిపెట్టిన హైదరాబాద్ జిమ్నాస్ట్ అరుణా బుద్ధారెడ్డికి శుక్రవారం రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(సాట్స్) చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, కోచ్ రవీందర్, ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు రంగారావు, కార్యదర్శి ఎస్ ఆర్ ప్రేమ్‌రాజ్, తెలంగా వ్యాయామ విద్య సంఘం అధ్యక్షుడు సోమేశ్వర్ రావు, కార్యదర్శి బాలరాజు తదతరులు ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. విమానాశ్రయం వద్ద అశేష క్రీడాభిమానులతో రద్దీ నెలకొంది. అనంతరం ర్యాలీగా విమానాశ్రయం నుంచి ముందుకు సాగిన అరుణ అత్తాపూర్‌లోని తన నివాసానికి చేరుకుంది. అరుణకు నేడు ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి పద్మారావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సన్మానం చేయనుంది.

నేటి నుంచి సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నీ

● అర్జెంటీనాతో తలపడనున్న భారత్



ఇపోహ్(మలేసియా): సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నీకి నేడు తెర లేవనుంది. 27వ సారి నిర్వహిస్తున్న ఈ టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో భారత్, ప్రపంచ నెం.2 అర్జెంటీనాతో తలపడనుంది. కాగా గురువారం జరిగిన వార్మప్ మ్యాచ్‌లో సర్దార్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు ప్రపంచ నెంబర్ 1 ఆస్ట్రేలియా చేతిలో 2-1 తేడాతో ఓటమి చవిచూసింది. వైస్ కెప్టెన్ రమణ్‌దీప్ సింగ్ భారత తరపున ఒకే ఒక్క గోల్ చేశాడు. అయితే చీఫ్ కోచ్ జోయర్డ్ మరిజ్నే మాత్రం ఓటమిని సకారాత్మకంగానే తీసుకుంటున్నాడు. 'అక్కడి తేమతో కూడిన వాతావరణానికి అలవాటు పడటానికి భారత్‌కు మూడు క్వార్టర్ల సమయం పట్టింది. ఈ ప్రదర్శన నాకు సంతృప్తి నిచ్చింది. ఈ ఆటతో టోర్నీలో జరిగే తొలి మ్యాచ్‌లో అర్జెంటీనా ఢీకొనడం సులువవుతుంది' అని మారిజ్నే అన్నాడు. అర్జెంటీనాతో భారత్ చివరిసారిగా వరల్డ్ లీగ్ ఫైనల్లో భువనేశ్వర్‌లో ఆడింది. భారత్ టైటిల్ 0-1 తేడాతో కోల్పోయింది. ఒలింపిక్ ఛాంపియన్ అర్జెంటీనా 2008లో సుల్తాన్ అజ్లాన్ షా ట్రోఫీని గెలుచుకుంది. ఫైనల్లో ఆ టీం భారత్‌ను 2-1 తేడాతో ఓడించింది. ప్రస్తుతం కెప్టెన్‌గా ఉన్న సర్దార్ సింగ్ గతంలో ఈ టోర్నీలో పాల్గొన్న సమయంలో భారత్ జట్టు కచ్చితంగా పతకంతో తిరిగి వచ్చింది. 2008లో రజతం, 2015లో కాంస్యం, 2016లో రజత పతకాన్ని భారత్ పొందింది.

మెరిసిన నవజోత్‌కౌర్

● ఆసియన్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి స్వర్ణం



బిషెకెక్: సీనియర్ ఆసియన్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రెజ్లర్ నవజోత్ కౌర్ తొలి స్వర్ణ పతకాన్ని భారత్‌కు అందించింది. శుక్రవారం జరిగిన ఫైనల్ బౌట్‌లో మహిళల 65కిలోల విభాగంలో నవజోత్ జపాన్ రెజ్లర్ మియా ఇమాయ్‌పై 9-1 తేడాతో మట్టి కరిపించింది. కాగా, 62 కిలోల విభాగంలో రియో ఒలింపిక్స్ కాంస్య పతన విజేత సాక్షి మాలిక్ కజకిస్తాన్‌కు చెందిన అయయులిం కస్సిమోవాతో జరిగిన పోరులో 10-7 తేడాతో గెలిచి కాంస్య పతాకాన్ని కైవసం చేసుకుంది. ఈ రెండు పతకాలతో ఈ పోటీల్లో భారత్ గెలుచుకున్న పతకాల సంఖ్య ఆరుకు చేరింది.వీటిలో ఒక స్వర్ణం, ఒక రజతం, నాలుగు కాంస్యాలున్నాయి. వినేష్ పోగట్ 50 కిలోల విభాగంలో చైనా రెజ్లర్ చున్ లీ చేతిలో 2-3 తేడాతో ఓడి రజతాన్ని గెలుచుకుంది. మరో మహిళా రెజ్లర్ సంగీత 59 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో కొరియా రెజ్లర్ జియున్ ఉమ్‌పై విజయం సాధించి కాంస్యాన్ని గెలుచుకుంది.

ప్రపంచ కప్ టీం స్నూకర్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్

దోహా: ఐబీఎస్ఎఫ్ ప్రపంచ కప్ టీం స్నూకర్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్‌ను ఢీకొననుంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో భారత జంట పంకజ్ అద్వాని, మనన్‌లు ఇరాన్ ఆటగాళ్లను 3-2 తేడాతో ఓడించాడు. అద్వాని, చంద్ర జంట సింగిల్స్ మ్యాచుల్లో విజయం సాధించినప్పటికి.. డబుల్స్‌లో వారు ఓటమి చెందారు. మనన్ తన అనుభవాన్నంతా ఉపయోగించి ఆడి విజయం సాధించి భారత్‌ను ఫైనల్‌కు చేర్చాడు. పాకిస్తాన్ సెమీస్‌లో హాంగ్‌కాంగ్‌ను 3-2 తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరింది.

అన్ని క్రీడలను ఆదరించాలి

దేశంలో క్రీడా సంస్కృతి లోపించింది

భవిష్యత్తులో గోవా ఫుట్‌బాల్ హబ్‌గా అవతరిస్తుంది: కోహ్లీ

దేశంలో ఒక్క క్రికెట్‌కే అధిక ఆదరణ లభిస్తోం దని మిగతా క్రీడలకు ఆదరణ కరువైందని భారత క్రికెట్ కెప్టెన్ కోహ్లీ వ్యాఖ్యానించాడు. ఇతర క్రీడలను ప్రోత్సహించడాన్ని నామోషీ గా భావించటంలేదు. ఇది క్రీడా సంస్కృతిలో భాగం. దాన్ని పెంపొందించు కుంటున్నాను అని కోహ్లీ గోవాలో అన్న మాటలు అతని నిజాయితిని చాటుతున్నాయి. ఇవి ఇతర క్రీడాకారులకు స్ఫూర్తి నిస్తాయనటంలో సందేహం లేదు. గోవాఫుట్‌బాల్ జట్టుకు సహయజమానిగా వ్యవహరిస్తున్న కోహ్లీ శుక్రవారం తన అభిప్రాయాలను మీడియాతో పంచుకున్నాడు



పానాజి: దేశంలో క్రికెట్‌తోపాటు ఫుట్‌బాల్ క్రీడను కూడా ప్రోత్సహించాల్సినవసరముందని భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్నాడు. ఫుట్ బాల్ ఆట అందమైన క్రీడ తాను ఆ క్రీడను అమితంగా ఇష్టపడతానని కోహ్లీ అన్నాడు. ఇతర క్రీడలను ప్రమోట్ చేయడానికి తాను వెనకడుగు వేయటంలేదని ఇది క్రీడా సంస్కృతిలో భాగమని కోహ్లీ అన్నాడు. శుక్రవారం మార్మ్ గోవాలోని నెహ్రూ స్టేడియం(ఫాటోర్డా)లో విరాట్ కోహ్లీ కన్పించడంతో సందర్శకులు ఆనందానికి.. ఆశ్చర్యానికి గురయ్యారు. కోహ్లీ ఎఫ్‌సి గోవా ఫుట్‌బాల్ జట్టుకు సహ యజమానిగా వ్యవహరిస్తున్నాడు. ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో పాల్గొంటున్న ఎఫ్‌సి గోవా జట్టుకు ప్రేరణగా నిలిచి ఈ టోర్నీలో గెలవడానికి తనవంతు కృషి చేయడానికి ఇక్కడికి వచ్చానని కోహ్లీ తెలిపాడు. ఈసందర్భంగా మీడియాతో ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు.

ముమ్మాటికి నేను ఫుట్‌బాల్ అభిమానినే...

ఫుట్‌బాల్ క్రీడలో పెట్టుబడి పెట్టడం వ్యాపార దృక్పథం కాదు. నిజంగా నేను ఫుట్‌బాల్ అభిమానినే.. నాకు ఈ ఆటపట్ల అభిరుచి ఉంది. కొన్ని విషయాల్లో పాలుపంచుకో కుండా.. ఇందులో భాగం కాలేను. కొన్ని బ్రాండ్లకు ప్రచారకర్తగా సంతకం చేసినప్పటికీ ఫలితం ఉండదు. ఈ సూత్రంను కచ్చితంగా అనుసరిస్తున్నాను. నేను చేస్తున్న పనుల్లో భాగంగా అంతర్గతంగా కూడా పాలుపంచుకోవాలని భావిస్తాను. నేను అన్నివేళలా ఫుట్‌బాల్‌ను అభిమానిస్తూ అనుసరిస్తున్నాను అని కోహ్లీ తెలిపాడు. ఇప్పటికి పలువురు క్రికెటర్లు, ఫుట్‌బాల్ ఆడుతూ ఉద్విగ్నతకు లోనవుతున్నారు. ఈ క్రీడను అర్థం చేసుకోవడం తేలిక. బంతి మన ముందు ఉంటుంది. దానితో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. ఈ క్రీడలో చైతన్యం ఉంటుందన్నాడు. తన కెరియర్‌లో క్రీడా సంస్కృతిని పెంచుకోలేకపోయానని కోహ్లీ ఆవేదనను వ్యక్తం చేశాడు. ఫుట్‌బాల్ క్రీడలో క్రీడా సంస్కృతి కన్పిస్తుందన్నాడు. ఫుట్‌బాల్‌ను అభిమానించేవారు ఆ క్రీడను అర్థం చేసుకుం టారు. ఇది బంతిని బాది పరుగెత్తడం లేదా బంతి వెనుక పరుగెత్తే గేమ్ కాదు. ఈ క్రీడను అర్థం చేసుకున్నవారికి ఈ క్రీడ అంతరార్థం తెలు స్తుంది. ఇతర ఆట గాళ్లతో కలసి ముందు కు సాగాల్సి ఉం టుంది. క్రికెట్‌తోపాటు ఈ లీగ్‌తో నా సాహచర్యం కొనసాగుతుం గిల్ష్ణీఐ౹సి౼ ౼శీష్ణ౹౼ౖ౹ధిలి ఐ౹...దన్నాడు. ఐఎస్ఎల్ భారత ఫుట్‌బాల్‌ను విశ్వవ్యాప్తం చేసిందన్నాడు. దేశ క్రీడల్లో ఇది సరికొత్త ముందడుగుగా కోహ్లీ పేర్కొన్నాడు. ఈ మార్పును తాను స్వాగతిస్తున్నానన్నాడు.





దేశంలో అన్ని క్రీడలను సమానం చూసే దృష్టి కొరవ డిందని కోహ్లీ వ్యాఖ్యానించాడు. ప్రజలు అన్ని ఆటలను సమంగా ఆదరిస్తేనే అది క్రీడా సంస్కృతిని కాపాడినట్లేనని కోహ్లీ అన్నాడు. భవిష్యత్తులో గోవా ఫుట్‌బాల్ 'క్రీడా హబ్'గా మారుతుందని అన్నాడు. వచ్చే 10-15 ఏళ్లలో గోవాలో శిక్షణ పొంది ఫుట్‌బాల్‌ఆటగాళ్లుగా బయటకు వస్తారన్నాడు. 'నేను ఒక గొప్ప ఫుట్‌బాలర్ కావాలంటే.. గోవాకు వెళ్లి శిక్షణ పొందాల్సి ఉంటుంది. భారత్‌లో క్రికెట్‌కున్న క్రేజ్, ఫుట్‌బాల్‌కు ఎందుకులేదంటే.. మేజర్ స్థాయిలో లీగ్ పోటీలు లేకపోవడమే.. క్రీడలు టెలివిజన్లలో ప్రత్యక్షప్రసారం చేయడంతో ఆయా క్రీడలపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందన్నాడు. వ్యక్తిగతంగా ఆటగాళ్లకు కూడా గుర్తింపు వస్తుందన్నాడు. ఉదాహరణకు తాను అండర్-19 క్రికెట్ ప్రపంచకప్‌లో ఆడుతున్నప్పుడు టెలివిజన్‌లో ప్రసారం కాబట్టే ఇప్పుడు ఇక్కడ మీముందు ఉన్నానని కోహ్లీ వ్యాఖ్యానించాడు. అప్పుడే మన గురించి ప్రజలు మాట్లాడుకోవడం ప్రారంభమవు తుందన్నాడు. ఇతర క్రీడల్లో ఆటగాళ్లకు సహాయం చేయడం క్రీడా సంస్కృతిలో భాగంగా నేను భావిస్తాను. క్రికెట్ కూడా ఒక క్రీడ. మన లక్ష్యం క్రీడా సంస్కృతిని పెంచడం.. నేను అదే కోరుకుంటున్నాను. నా శక్తిమేరకు ఇతర క్రీడల ఆటగాళ్లకు సహాయం చేస్తానని కోహ్లీ తెలిపాడు. క్రికెట్‌లో ఉంటూ ఫుట్‌బాల్ ఆడుతూ దేనికి న్యాయం చేస్తారు అన్న ప్రశ్నకు కోహ్లీ బదులిస్తూ.. ఫుట్‌బాల్ క్రీడను అభిమానిస్తాము. ఫుట్ బాల్ క్రీడలో ఒక ప్రేరణ శక్తి ఉంది. ఉదాహరణకు ఫీల్డ్‌లో 20 చుట్లు పరుగెత్తాలని నన్ను కోరితే.. కొంచెం సేపటికే విసుగొస్తుంది. శిక్షణ అనం తరం ఒక ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడాలని కోరితే.. బంతిని తరుముతూ పరుగెత్తు తూనే ఉంటాను. ఎందుకంటే నాకో లక్ష్యం ఉంది. బంతిని నియంత్రిస్తూ గోల్‌వైపు దూసుకుపోవడం లేదా సహచరులకు పాస్ చేయటం జరుగుతుంది. ఇది ఒక అందమైన ఆట. జట్టులో అందరూ ఇష్ట పడతారు. టోర్నీలో అదేవిధంగా రాణిస్తారు అని కోహ్లీ చెప్పాడు.

దేశంలో క్రీడా సంస్కృతిని పెంచడమే తన జీవిత లక్ష్యం



బరిలోకి దిగుతా

● బరోడా ఆల్‌రౌండర్ దీపక్ హుడా



ముంబై: వచ్చే మార్చిలో శ్రీలం కలో జరుగ నున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో బరోడా ఆల్ రౌండర్ దీపక్ హుడా బరిలోకి దిగే అవకాశాలు మెరుగయ్యాయి. కీలక సీనియర్ ఆటగాళ్లు కోహ్లీ, ధోనీలకు సెలక్టర్లు విశ్రాంతినివ్వడంతో వర్ధమాన క్రికెటర్‌కు మరోసారి అవకాశం కలిసి వచ్చింది. గత ఏడాది డిసెంబర్లో కూడా శ్రీలంకతో ఆడిన ద్వైపాక్షిక మూడు మ్యాచుల టీ20 సిరీస్‌కు హుడాను ఎంపిక చేశారు కాని హుడాకు బరిలోకి దిగే అవకాశం రాలేదు. రోహతక్‌లో జన్మించిన దీపక్ మళ్లీ ఈసారి శ్రీలంకలో జరిగే ముక్కోణపు టీ20 టోర్నీలో పాల్గొనే భారత జట్టులో చోటు సంపాదించాడు. రోహిత్ శర్మ నేతృత్వంలో తుది 11మందిలో తనకు చోటు వస్తుందని దీపక్ ఆశిస్తున్నాడు. మార్చి 6న కొలంబోలోని ప్రేమ దాస స్టేడియంలో తొలి మ్యాచ్ భారత్ ఆడనుం ది. శుక్రవారం దీపక్ మీడియాతో మాట్లాడాడు. 'ఇది నా కెరియర్‌లో అత్యంత ముఖ్యమైన సిరీస్. తొలి సిరీస్‌లో జట్టుకు ఎంపికయి నప్పటికి.. నాకు ఆడటానికి అవకాశం రాలేదు. ఈ సారీ అవకాశం వస్తుందని ఆశిస్తున్నాను. నేను నూటికి నూటపది రెట్లు నా సామర్థ్యం చూపాలని అనుకుంటున్నా ను' అని దీపక్ అన్నాడు. దీపక్ హుడా రైట్ హ్యాండెడ్ బ్యాట్స్‌మన్, రైటార్మ్ ఆఫ్ స్పిన్నర్. ఇప్పటివరకు బరోడా తరపున 31 ఫస్ట్‌క్లాస్ మ్యాచులాడిన దీపక్ 2208 పరుగులు చేసి 7 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. తొలి సిరీస్‌లో భాగంగా డ్రెస్సింగ్ రూంలో సీనియర్లైన ధోనీ, తదితర క్రికెటర్లతో సాహచర్యం లభించడం తన అదృష్టమన్నాడు. వారు తన ఆటపై అనేక సూచనలు చేశారని తెలిపాడు. గతంలో దీపక్ రెండు సార్లు శ్రీలంకకు వెళ్లానని అక్కడి వాతావరణ పరిస్థితులు మిగతా ఆసియా దేశాల్లో ఉండే వాతావరణం మాదిరిగానే ఉంటుందని దీపక్ చెప్పాడు. దీపక్ గత ఏడాది సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపును ఐపీఎల్ పాల్గొన్నాడు. ఈ అనుభవం శ్రీలంకలో ఆడుతున్నప్పుడు ఉపయోగపడుతుందని దీపక్ భావిస్తున్నాడు.

జూనియర్ల ఎంపిక కమిటీ చైర్మన్ వెంకటేష్ ప్రసాద్ రాజీనామా



న్యూఢిల్లీ: జూనియర్ క్రికెట్ జట్టు ఆటగాళ్ల సెలక్షన్ కమిటీ చైర్మన్ పదవికి వెంకటేష్ ప్రసాద్ తన రాజీనామాను సమర్పించాడు. ఇటీవల అండర్-19 ప్రపంచ కప్‌ను భారత జట్టు గెలుచుకొని ఇంకా నెలరోజులు కూడా పూర్తి కానప్పటికి... ఆ ఘనతలో చైర్మన్‌గా మాజీ భారత సీమర్ ప్రసాద్‌కు భాగస్వా మ్యమున్నప్పటికి శుక్రవారం తన పదవికి రాజీనామా చేసి ప్రసాద్ సంచ లనం రేపాడు. ప్రసాద్ జూనియర్ జట్టు ఆటగాళ్ల సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా 30 నెలలు పనిచేశాడు. ఇటీవల బీసీసీఐ ఉన్నతాధికారులతో ప్రసాద్ సంబం ధాలు దెబ్బతిన్నాయని పరిశీలకులంటు న్నారు. కాగా రాజీనామాకు కారణం వ్యక్తిగత కారణాలని ప్రసాద్ మీడియాకు తెలిపాడు. రెండు ప్రయోజనాల మధ్య ఘర్షణకు తావివొద్దని తాను రాజీనామాను చేస్తున్నానని ప్రసాద్ చెప్పడాని కొందరు అంటున్నారు. ఐపీఎల్, కోచ్ అధ్యక్ష పదవిల మధ్య ఏదో ఒకటి ఎంచుకోవాలనన్న కారణంతో రాజీనామా చేశాడని అంటున్నారు. అయితే రాజీనామాకు సరైన కారణం స్పష్టం కాలేదని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడు సి కె ఖన్నా రాజీనామాపై ప్రసాద్‌ను వివరణ కోరానని తెలుపుతూ.. 'నేను రాజీనామా ఉపసంహరించుకోవాలని సర్దిచెప్పడానికి ప్రయత్నించా. కాని ప్రసాద్ బాగా ఆలోచించే రాజీనామాకు సిద్ధమయ్యాడు. ప్రసాద్ మంచి నైపుణ్యమున్న సెలెక్టర్, క్రికెటర్, ఆయన ఇంకా ఈ పదవిలో కొనసాగాల్సింది. విజయాన్ని అందించే జూనియర్ జట్టును ఎంపిక చేశాడు' అని అన్నాడు. 2016లో సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా ప్రసాద్‌ను నియమించాలని బీసీసీఐ నిర్ణయించింది. కాని ఎందుకనో మళ్లీ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గానే కొనసాగించింది.

నగదు పురస్కారం అందలేదనే..

ఇటీవల అండర్-19 భారత జట్టు ప్రపంచ కప్‌ను గెలిచినప్పటికి ప్రసాద్‌కు ఎలాంటి నగదు పురస్కారం బీసీసీఐ ప్రకటించలేదు. మరోవైపు సీనియర్ పురుషుల జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో, సీనియర్ మహిళా జట్టు ప్రపంచ కప్‌లో ఓటమి పొందినప్పటికి సీనియర్ సెలక్షన్ ప్యానెల్, మహిళా ప్యానెల్‌కు మంచి రివార్డులను బీసీసీఐ ప్రకటించింది. బీసీసీఐ సీనియర్ అధికారితో ప్రసాద్ సంబంధాలు దెబ్బతినడంతో జూనియర్ టీం ప్రపంచకప్ అందుకున్నప్పటికి ప్రసాద్‌కు నగదు పురస్కారం అందలేదని పరిశీలకులు అంటున్నారు.



హైదరాబాద్‌లో ఇటీవల ముగిసిన సౌత్ జోన్ అండర్-23 మహిళా క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్ర జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. పరమిత ఓవర్ల వన్డే మ్యాచ్ ప్రాతిపదికన జరిగిన ఈ టోర్నీలో ఆంధ్ర, కేరళలు చెరి 16 పాయింట్లతో సమానంగా నిలిచాయి. అయితే నెట్ రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో ఆంధ్ర జట్టు టైటిల్‌ను గెలుచుకుంది. ఈ టోర్నీలో పోటీ పడ్డ మిగతా జట్లలో రైల్వేస్, ముంబై, బెంగాల్ జట్లు ఉన్నాయి.

ధోని, డ్వానె బ్రేవోలను అనుసరిస్తా: మార్క్‌వుడ్

చెన్నై: భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎం ఎస్ ధోని, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వానె బ్రేవో మెదళ్లను తీసుకుని వారి ఆటను నేర్చుకుని ఐపీఎల్ టోర్నీలో మ్యాచ్ విన్నర్‌గా మారుతానని ఇంగ్లండ్ పేస్ బౌలర్ మార్క్‌వుడ్ అన్నాడు. మార్క్‌వుడ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగుతున్నాడు. 'ఒత్తిడి పరిస్థితులను అధిగమించడానికి నైపుణ్యమున్న ఆటగాళ్ల నుంచి ఆటను నేర్చుకోవడం ఉపకరిస్తుంది. మా జట్టు కెప్టెన్ ధోని ఆటతీరు ఆయనకే ప్రత్యేకం, పరిమితం.. అలాంటి వ్యక్తి మెదడులో పుట్టిన ఆట తమకు మార్గదర్శకంగా మారింది. ఆయనతో కలసి ఆటలో పాల్గొనడంవల్ల ఆటను లోతుగా పరిశీలించే అవకాశం దొరుకుతుం ది. డ్వానె బ్రేవోతో కలసి ఆడటం వల్ల నా బౌలింగ్ తీరును మెరుగు పరుచుకోవచ్చు' అని 28 ఏళ్ల మార్క్‌వుడ్ అన్నాడు. శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) వెబ్‌సైట్‌లో వుడ్ తన ఆటతీరును విశ్లేషించాడు.

సీఎస్‌కే తరపున ఆడుతున్నందుకు గర్వంగా ఉంది



సీఎస్‌కే తరపున ఐపీఎల్ లో ఆడుతున్నందుకు గర్వంగా ఉందని వుడ్ పేర్కొన్నాడు. ఐపీఎల్ ఒ క గొప్ప టోర్నీ అంటూ, మంచి జట్టు తరపు న తాను ఆడు తున్నం దుకు సంతోషంగా ఉందని.. అందరికి ఈ అవకాశం రాదన్నాడు. ఇది నా అదృ ష్టం.. నేను జట్టు గెలుపులో మ్యాచ్ విన్నర్‌గా ఉంటానని ఆశాభావం వ్య క్తం చేశాడు. ఇంగ్లండ్‌లో దుర్హం కౌంటి క్రికెట్ జట్టులో కీలక పాత్ర పోషిస్తున్న వుడ్ సాధారణంగా వేసే బంతులు గంటకు 140 కిలో మీటర్ల వేగంతో ఉంటాయి. అయితే తాను ఒత్తిడి సందర్భాల్లో రాణించాల్సి ఉందని వుడ్ తెలిపాడు. సీఎస్‌కే తరపున బరిలోకి దిగనున్న బౌలర్లలో సఫారీ జట్టు బౌలర్ లుంగి ఎన్గిడి, భారత బౌలర్ శార్దూల్ ఠాకూర్‌లు ఉన్నారు. వీరితో కలిసి బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తామని వుడ్ తెలిపాడు. 'అన్ని వేళలా మనమనుకున్న దారిలో పయనించలేము. అయితే మనం నేర్చుకున్న నైపుణ్యంను ప్రతీ బంతికి వినియోగిస్తే అనుకున్న ఫలితాలను రాబట్టవచ్చు' అని వుడ్ అన్నాడు. సీఎస్‌కే జట్టు సీఈవో కె ఎస్ విశ్వనాథన్ వుడ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తమ జట్టు నిలకడగా గంటకు 140 కిలోమీటర్లవేగంతో బంతులను వేసే ఒక మంచి బౌలర్‌కోసం చూస్తున్న నేపథ్యంలో జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ తమకు మార్క్‌వుడ్ పేరును సూచించాడన్నాడు.

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.





ప్రేమ అంటే ఏమిటి...దాన్ని నిర్వచించడం, ఆ అనుభూతిని మాటల్లోకి అనువదించడం అంత తేలికైన విషయం కాదు. కానీ ప్రేమకు ప్రతిరూపం ఎవరు...అంటే మాత్రం.. మనం ఒక్కమాటలో అమ్మ అనే సమాధానం చెప్పవచ్చు. అమ్మ పంచే ప్రేమని మరో ప్రేమతో పోల్చలేము. మాతా అమృతానందమయి....అలాంటి ప్రేమనే ప్రపంచానికి పంచుతున్నారు. ప్రపంచాన్ని శాంతివనంలా మార్చాలనే తపనతో ఆమె నిరంతరం విలువలను బోధిస్తూ...ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. అలాగే సేవామార్గంతో మాత్రమే శాంతిని సాధించగలం... అంటూ అనేక విధాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. విద్య, గ్రామాల అభివృద్ధి, పర్యావరణ హితమైన ఉత్పాదనలు...ఇవన్నీ మాతా అమృతానందమయి ఆధ్వర్యంలో అందుతున్న సేవల్లో భాగాలు. ముఖ్యంగా మనముంటున్న ప్రపంచాన్ని ప్రేమపూరితంగా, పర్యావరణ హితంగా మార్చాలనేది అమ్మ ఆశయం, సందేశం. మాతా అమృతానందమయి మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ దిశగా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి....అందులో ఒకటి... నీటితో శుభ్రం చేసుకుని తిరిగి వాడుకోదగిన శానిటరీ న్యాప్‌కిన్స్ తయారీ. వీటి వివరాలతో పాటు...అమ్మ ఆశయాలు తననెంతగా ఆకర్షించాయో వెల్లడించిన సుభామృత స్వామీజీ మనోభావాలు మీకోసం. ఈయన మాతా అమృతానందమయి విదేశీపర్యటనలు, సంబంధిత కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంటారు-



ప్రేమపూరితం...పర్యావరణహితం!

అమ్మాయిలకు..అమ్మకానుక!

మహిళల అవసరం సమాజానికి ఇంటికి ఎంత స్థాయిలో ఉంది...వారి బాధ్యతలు ఏమిటి, విధులు ఏమిటి...వాళ్లు కుటుంబాన్ని ఎంతగా ప్రేమించాలి...ఎంత ఓర్పు సహనంతో ఉండాలి...లాంటి విషయాలు మనకు ఎక్కడ చూసినా కనబడుతుంటాయి...వినబడుతుంటాయి. కానీ సమాజం నుండి, కుటుంబం నుండి స్త్రీలకు ఏమేమి అందాలి...అనే విషయంలో మాత్రం అంతటి స్పందన ఉండదు. అదే ఉంటే...ఇప్పుడు ప్యాడ్‌మ్యాన్ అనే సినిమా రావాల్సిన అవసరమే ఉండేది కాదు... ఈ ప్రపంచంలో జన్మించిన మొట్టమొదటి స్త్రీ ఎదుర్కొన్న...రుతుక్రమంలో శుభ్రత, వసతుల లేమి...లాంటి సమస్యలను నేడు ఈ 21 శతాబ్దంలో, ఈ టెక్నాలజీ యుగంలోనూ మహిళలు ఎదుర్కొనే వారు కానేకాదు. నిజానికి శానిటరీ న్యాప్‌కిన్ అనేది స్వచ్ఛభారత్‌లో మొట్టమొదట ఉండాల్సిన పదం. కానీ అది స్త్రీలకు మాత్రమే సంబంధించిన విషయం కాబట్టి...దాని ప్రాముఖ్యత ప్రభుత్వాలకు పట్టదు. సమాజహితులు, ప్రగతివాదులు ఈ విషయాన్ని ఈ మధ్యకాలంలో ఎక్కువగా తెరపైకి తెస్తున్నారు. మాతా అమృతానందమయి మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలోనూ ఇలాంటి మంచి ప్రయత్నం ఒకటి జరిగింది.

ఆరోగ్య భరితంగా... పర్యావరణ హితంగా న్యాప్‌కిన్లు

నీటితో శుభ్రపరచుకుని తిరిగి వాడుకునేందుకు వీలయిన బట్టతో



రూపొందించిన శానిటరీ న్యాప్‌కిన్స్‌కి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపకల్పన చేశారు. మంజులా ఛండాలియా... ఈ ఉత్పత్తులకు సబంధించిన విషయాలను పర్యవేక్షిస్తున్నారు. జైన్ మార్వాడీ అయిన మంజుల...అమ్మ ఆలోచనలు ఆశయాలు నచ్చి ట్రస్ట్ తరపున పనిచేస్తున్నారు. నాలుగేళ్లుగా వీటిని తయారుచేస్తున్నామని, రుతుక్రమంలో వాడేందుకు అనుకూలమైన న్యాప్‌కిన్స్ లేకపోవటం వలన స్త్రీలకు ఆరోగ్యహాని ఉండకూడదని, పైగా పర్యావరణానికి హానిచేసే ప్లాస్టిక్‌తో కూడిన న్యాప్‌కిన్స్ వాడకూడదనే ఉద్దేశ్యంతోనే అమ్మ వీటికి రూపకల్పన చేయించారని మంజుల చెప్పారు. గ్రామాల్లో మహిళలకు వీటి తయారీలో శిక్షణ ఇస్తున్నామని...తెలంగాణ, మెదక్ జిల్లా కోడూరులోనే కాకుండా ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, అసోం, బీహార్ తదితర రాష్ట్రాల్లోనూ వీటి తయారీ యూనిట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. పూర్తిగా బట్టతో తయారయి...మరకలు పడకుండా ఆపే సురక్షితమైన విధానంతో వీటిని తయారుచేశారు. నాలుగేళ్లుగా వీటిని తయారుచేస్తున్నామని, 2015-16లో ఎన్ఐఆర్‌డి ప్రదర్శనలో ఉత్తమ సృజనాత్మక ఉత్పాదనగా ఈ న్యాప్‌కిన్స్‌కి గుర్తింపు వచ్చిందని మంజుల తెలిపారు. కోడూరులో తయారవుతున్న న్యాప్‌కిన్స్‌కి వికారాబాద్ కలెక్టర్ నుండి ఆర్డర్ వచ్చిందని...విద్యార్థినులైన అనాథ బాలికల కోసం కొనుగోలు చేశారని ఆమె చెప్పారు. వీటిని పూర్తిగా చేతులతోనే రూపొందిస్తున్నారు.

ఇప్పటి అమ్మాయిలు సైతం వీటిని ఇష్టపడుతున్నారని, ఇవి పర్యావరణానికి హానిచేయనివే కాకుండా...మార్కెట్‌లో దొరుకుతున్న వాటిలా ర్యాషెస్ లాంటి అనారోగ్యాలను కలిగించవని మంజుల పేర్కొన్నారు. దాంతోపాటు స్త్రీలకు ఉపాధిని అందిస్తున్న వీటి ఉత్పత్తులను గణనీయంగా పెంచాలని, విస్తృతంగా ప్రచారంలోకి తేవాలని అమ్మ భావిస్తున్నారని మంజుల తెలిపారు.

ఆ ఆశ్చర్యమే... అమ్మ బాట పట్టించింది!

మాతా అమృతానందమయికి ప్రపంచవ్యాప్తంగా శిష్యులు, అనుచరులు, అభిమానులు, భక్తులు ఉన్నారు. అలాంటివారిలో సుభామృత స్వామీజీ ఒకరు. ముంబయి యూనివర్సిటీలో మైక్రోబయాలజీ, బయోకెమికల్స్‌లో ఆనర్స్ చదువుకున్న ఆయన, 1987లో ముంబయిలో అమ్మను కలిశారు. అప్పట్లో ఆయనకు చదువు, క్రికెట్ అంటే ప్రాణం. క్రికెట్‌ఆటకు కామెంటేటర్‌గా కూడా పనిచేశారు. అప్పటివరకు ఆధ్యాత్మికత అంటే స్పష్టతలేని తనకి...అమ్మని చూశాక ఆమె మాటలు విన్నాకే అందులో ఉన్న ఆనందం తెలిసిందంటారు. అమ్మ ప్రపంచంలో అందరినీ సమానంగా చూసేతీరు. అందరికీ అందుబాటులో ఉండటం, అత్యంత నిరాడంబరమైన ఆమె వ్యవహారశైలి, సేవాగుణం ఇవన్నీ తనకు నచ్చాయని ఆయన తెలిపారు. 'ఒకసారి...అమ్మ అందరినీ ఆలింగనం చేసుకుంటున్న సమయంలో...ఒక కుష్టువ్యాధిగ్రస్తుడు అమ్మ దర్శనం కోసం వచ్చాడు. మేమందరం ఆశ్చర్యంతో చూస్తున్నాం. అమ్మ అతడిని ఎలా అక్కున చేర్చుకుంటారో అని ఆసక్తిగా చూస్తున్నాం. అమ్మ అతడిని ఒక పక్కన కూర్చోమని చెప్పారు. భక్తులందరు అయిపోయాక అతడిని అక్కున చేర్చుకుని ఓదార్చారు. మా ఆశ్చర్యాన్ని గమనించి.. మీ అందరికీ అతను వేరు మీరు వేరు...కానీ నాకు మాత్రం అతని గాయాలు...నా గాయాలే...' అని అమ్మ అన్నారంటూ ఆ సందర్భాన్ని వివరించారు సుభామృత స్వామీజీ. అలాంటి ఆశ్చర్యపూరితమైన సేవాభావమే...తనను ఆమె బాటలో నడిచేలా చేసిందని ఆయన తెలిపారు. అమ్మ దృష్టిలో సృష్టి, సృష్టికర్త ఒక్కరేనని...అందుకే ఆమె సృష్టిలోని ప్రాణులన్నింటినీ సమానంగా ప్రేమించగలరని ఆయన



అన్నారు. ప్రతి సంవత్సరం కొన్నినెలల పాటు అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, సింగపూర్, మలేషియా మొదలైన దేశాలకు పర్యటించే అమ్మకు సంబంధించిన విదేశీ కార్యక్రమాలను సుభామృత స్వామీజీ పర్యవేక్షిస్తుంటారు.

✍ వడ్లమూడి దుర్గాంబ

బంగారం విలువైందే...కానీ దానిని ధరించేవారికి నగల డిజైన్లు మరింత ముఖ్యమైనవి విలువైనవి. బంగారానికి అద్భుతమైన డిజైన్ తోడయితే కానీ...అది మగువల మనసులకు నచ్చదు...వారిని మురిపించదు. నగల విషయంలో డిజైన్లకున్న ప్రాధాన్యత అలాంటిది. ఇక్కడ కనబడుతున్నవన్నీ అలాంటి అందమైన డిజైన్లే...ఈ నగలన్నీ బంగారంలాంటి డిజైన్లలో మెరిసిపోతున్నా...ఇవన్నీ బంగారు నగలు కాదు. వన్‌గ్రామ్ గోల్డ్ గా చాలా పాపులర్ అయి...ఆభరణాల అభిమానుల మనసులను దోచుకుంటున్న నగలు ఇవి.

బంగారంలాంటి వధువుకి డిజైన్లు!



లక్ష్మీహారం
అదే డిజైన్‌తో బుట్టలు


మ్యాట్ ఫినిషింగ్ హారం

సీజడ్స్‌తో కాసుల పేరు



మ్యాట్ ఫినిషింగ్ నెక్లెస్ హారం

వన్‌గ్రామ్‌గోల్డ్‌లో తయారవుతున్న యాంటిక్ ఫినిషింగ్ మోడల్ నగలు నేటితరం అమ్మాయిలను సైతం బాగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పెళ్లి కూతురి అలంకరణలో ఇవి మెరుపులీనుతున్నాయి. వీటిలో చెవికి బుట్టలతోపాటు వస్తున్న లక్ష్మీహారం మరింతగా ఆకట్టుకుంటోంది. ఇంకా చెంపసవరాలు, మాటీలు, చోకర్లు, పాపిడిచైన్లు, జడ, అరవంకీలు, వడ్డాణం ఇలా అన్నిరకాల ఆభరణాలు...పెళ్లి కుమార్తె ముస్తాబుకి పనికొచ్చేలా ఈ వన్‌గ్రామ్‌లో ఫ్యాషన్ నగలుగా లభిస్తున్నాయి. ఇప్పుడున్న టెక్నాలజీని బట్టి...గోల్డ్ సీజెడ్ స్టోన్స్‌కి దీటుగా ఇమిటేషన్ సీజెడ్స్ ఉంటున్నాయి, చాలా నిశితంగా మైక్రోస్కోప్‌తో చూస్తే తప్ప వీటి మధ్య తేడాలను పట్టుకోలేము. అంతటి అత్యంత నాణ్యమైన ఇమిటేషన్ నగలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. యాంటిక్ ఫినిషింగ్, మ్యాట్ ఫినిషింగ్, సీజెడ్స్, గుట్టపూసలు వంటివి చూపు తిప్పలేనంత అందంతో బంగారాన్ని తలపించేలా అందాలొలుకుతున్నాయి. ముఖ్యంగా మ్యాట్‌ఫినిషింగ్, సీజెడ్స్‌తో పలురకాల కొత్తమోడళ్లు వస్తున్నాయి. పాతమోడల్ కాసుల పేరులకు సీజడ్స్ అనుసంధానంతో... ఓల్డ్ ట్రెడిషన్, న్యూట్రెండ్ అన్నట్టుగా ఉండి...అటు ఆ తరం వారిని ఇటు ఈ తరం వారిని అలరిస్తున్నాయి. వధువు అలంకరణలో వీటిని వాడితే...బంగారు...అనుభూతి సొంతమైతీరుతుంది.



కె.మమత
ఫోన్:9705133666

ఆ'పని'...వేధింపులు!

పనిచేసేచోట వేధింపులు...ఆధునిక మహిళ ఎదుర్కొంటున్న సమస్యల్లో ముఖ్యమైనది. స్త్రీలు ఎంతగా బయటకు వస్తే...అంతగా వారి జీవితాలు బాగుపడతాయని, సాధికారత పెరుగుతుందని...మహిళల అభివృద్ధిని కోరుకునే వారు ఆశిస్తున్నారు. అయితే అంతేస్థాయిలో ఉంటున్న వేధింపులు, అఘాయిత్యాలు, హింసలను గురించి అభివృద్ధి కంటే ఎక్కువగా మాట్లాడుకోవాల్సి వస్తోంది. ఉద్యోగాలు ఇతర ఉపాధులకోసం బయటకు వస్తున్న స్త్రీల సంఖ్య పెరిగింది...మరి సాధికారత పెరిగిందా...అంటే...రెండు సమాధానాలు చెప్పాలి. సాధికారత పెరిగింది...పని ప్రదేశాల్లో సమస్యలూ పెరిగాయని. అంతేకాదు...ఈ రెండు సమాధానాలను మించిన సమాధానం మరొకటి ఉంది. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఎంతగా పెరిగినా..దాన్ని అరికట్టడానికి చట్టాలున్నా...ఆ వేధింపులపై పిర్యాదు చేస్తున్నవారు 30శాతం మందే. మిగిలిన 70శాతం మంది వాటిని మౌనంగా భరిస్తున్నారు.

ఢిల్లీలో 2012 నిర్భయఘటన తరువాత...ఇప్పటికైనా చట్టాలు కఠినతరం అవుతాయి...ఇకముందైనా ఆడవారికి రక్షణ పెరుగుతుందని నమ్మినవారి ఆశలు వమ్మే అయ్యాయి. ఆ విషయం నేడు మరింతగా పెరిగిన అఘాయిత్యాలు, అత్యాచారాల సంఖ్య చెబుతోంది. హింసని తగ్గించాలనే ప్రయత్నాలు చేసినా అది ఫలించలేదు. 2013లో పనిప్రదేశాల్లో మహిళలపై హింసని తగ్గించేందుకు చట్టాన్ని తీసుకువచ్చారు. అయితే ఇది బాగా పనిచేస్తుందా...అనే ప్రశ్నవేసుకుంటే...అసలు అది పనిచేయాలంటే ముందు ఫిర్యాదు చేసేవారు ఉండాలి కదా అనే సమాధానం చెప్పాల్సివస్తుంది. గత ఏడాది ఇండియన్ బార్ అసోసియేషన్ నిర్వహించిన ఒక సర్వేలో ఈ విషయం తేలింది. 6,047మందిని సర్వేకోసం ప్రశ్నించగా అందులో త70శాతం మంది.. తాము అలాంటి వేధింపులు ఎదుర్కొన్నా...ఎవరికీ ఫిర్యాదు చేయటం లేదని పేర్కొన్నారు. అలా చేస్తే..తరువాత ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సివస్తుందోననే భయంతోనే తాము రిపోర్టు చేయటం లేదని వారు చెప్పారు.

ఎందుకిలా జరుగుతోంది...

పనిప్రదేశంలో లైంగికవేధింపులు పెరుగుతూనే ఉన్నాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. కానీ ఫిర్యాదు చేస్తున్నవారి సంఖ్య ఎందుకు తగ్గుతోంది. ఈ ప్రశ్నకు సమాధానంకోసం ఇదే విషయంపై పరిశోధనలు జరుపుతున్న అనఘా సర్పోద్దార్ ప్రయత్నించారు. ఆమె తెలుసుకున్న సమాచారాన్ని బట్టి...మహిళలు లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నా...యాజమాన్యాలు...వారి ప్రతిష్ట దెబ్బతింటుందనే భయంతో వారిని ఫిర్యాదు చేయకుండా ఆపుతున్నారు. కొంతమంది ఫిర్యాదు చేయాలని అనుకున్నా...వారికి ఎక్కడికి వెళ్లి ఎవరికి చెప్పాలో తెలియటం లేదు. పోనీ అలా తెలుసుకుని వెళ్లి ఫిర్యాదు చేసినా...ఆయా సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీల్లో ఉంటున్నవారు...తమ యాజమాన్యాల చేతుల్లో కీలుబొమ్మలై ఉంటున్నారని అనఘ తెలిపారు. పనిప్రదేశాల్లో లైంగికవేధింపులకు ఎలా ఫిర్యాదు చేయాలి...ఎలాంటి చట్టాలున్నాయి...లాంటి సమాచారాన్ని బహిరంగంగా ప్రకటించాల్సిఉంది. అంతేకాకుండా అన్ని ప్రభుత్వ శాఖల్లో మంత్రిత్వ శాఖల్లో లైంగికవేధింపులపై అవగాహన కలిగించాల్సిందిగా ఐసిసి (అంతర్గత ఫిర్యాదుల కమిటీ)కి కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని ఎవరూ పాటించడం లేదని ఢిల్లీకి చెందిన లాయరు షిఖా ఛిబ్బెన్ అన్నారు. చాలా సంస్థల్లో...పనిప్రదేశాల్లో లైగింకవేధింపులపై ట్రైనింగ్ సెషన్ అనేది నామమాత్రంగా ఉంటున్నదని...అసలు చట్టాలు అమలుచేయడానికి...వారికి స్త్రీపురుష సమానత్వంపై అవగాహనే లేదని...షిఖా అన్నారు.





ఒక ప్రశ్న... రెండు సమాధానాలు..!

వరల్డ్ ఉమెన్స్ డే -2018

చింతన

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

పూల పూజ



(గత సంచిక తరువాయి భాగం)

30-6-47

'సరిపోయింది. ఇవ్వదలచుకుంటే ఇంటి వద్దనే ఇచ్చుకునేది. ఇక్కడెందుకు? ఒక్కరివ్వగానే అందరూ ఆరంభిస్తారు. అది చూచి కొత్తగా వచ్చిన వారు పూలు పంచాలి కాబోలనుకుని కొన్నైనా తెస్తారు. అదొక ఉపద్రవం. నేనెప్పుడూ పూలు తాకి ఎరుగను. కొన్ని చోట్ల పూల మాలలు వేయటం మామూలు కదా? అందువల్ల చాలా మంది పూలు తెస్తారు. నేను మాత్రం ఎప్పుడూ ఆ పాద పూజలు చేయాలని ఎవరు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదు. ఆ వాడుక అంతా మనకెందుకు' అన్నారు భగవాన్. పాపమామె భయభక్తులతో 'ఇక తీసుకుని రా'నన్నది. భగవాన్ 'సరి మంచిది' అని మందహాసం చేస్తూ, సమీపవర్తులతో 'ఇదుగో, ఒకసారి ఏమయిందనుకున్నావు? ఒక భక్తుడు, పుష్పాంజలి అనే పుస్తకం అచ్చు వేయించి తెచ్చి చదువుతానన్నాడు. సరేనంటే కొంచెం వెనుకగా నిలిచి చదువటం ప్రారంభించాడు. ముందే వళ్లో పూలు దాచి ఉంచాడు కాబోలు చదవటం పూర్తి కావచ్చే సరికి, పువ్వులు మస్తుగా నా కాళ్ళ మీద పడినాయి. ఎవరి పనా ఇది అని చూస్తే వారి చేష్ట, చెపితే ఒప్పనని ఇలా చేశారు'. 'ఏం చేసేదీ! అలా చేస్తే కానీ పూజ కాదు కాబోలు' అన్నారు.

నేనిక్కడికి వచ్చిన కొత్తలో ఒకరిద్దరు సువాసినులులవరలక్ష్మీ వ్రతం నాడు భగవాన్ పాదాల మీద పూలు చల్లి నమస్కరించి పూజకు సెలవడిగి వెళ్ళారు. మరు సంవత్సరం అంతా అదే విధంగా చేయసాగారు. భగవాన్ తీవ్ర దృష్టిలో చూచి, 'అదుగో మొదలు ఒకరిని చూచి ఒకరుగా అంతా సాగించారు. ఎందుకిది? అప్పుడే ఖండించక పోనీలే అని ఉపేక్షించినందుకు ఇది ఫలం. చాలు చా'లని వారించారు. భగవాన్ తమ విషయమే కాక దేవతా పూజ విషయంలో కూడా పత్ర పుష్పాలను వినియోగించుట గురించి భక్తులలో కొందరిని ఛలోక్తిగా మందలించడం కూడా ఉంది. ఎచ్చమ్మగారి పత్రి పూజను గురించి ఇంతకు ముందు రాసాను కదా? మరొక విషయం ఏమంటే, శ్రీవారు భక్తులతో సహా మజిలీలు మజిలీలుగా మకాం చేసుకుంటూ గిరి ప్రదక్షిణానికి వెళ్లే రోజుల్లో ఒకనాటి ప్రదక్షిణ సందర్భంలో మధ్యాహ్నా వేళకు గౌతమాశ్రమం మజిలీగా నిలిచారట. స్త్రీ పురుషులంతా వండి, తిని, విశ్రమించి లేచిన తరువాత సాయంకాలానికి ఆశ్రమం చేరుకుందామని బయలుదేరుతూ ఉంటే భగవాన్ వద్ద స్వతంత్రంగా మాట్లాడుతూ వుండే బాల్య మిత్రురాలైన లక్ష్మమ్మ (ఆమె జన్మ భూమి తిరుచ్ఛుళియే) అక్కడ విరబూసి ఉన్న శ్మశాన మల్లెలూ, తంగేడు పూలూ చెట్లనున్నవన్నీ కోసి బుట్టలో పెట్టుకుంటూ ఉన్నదట. భగవాన్ అది గమనించి నవ్వుతూ, 'లక్ష్మీ ఏం చేస్తున్నావమ్మా!' అన్నారట. ఆమె 'పూలు కోస్తున్నా'నన్నదట. 'సరిసరి అదా పని. మంచిదే కాని అన్ని పూలెందుకు?' అన్నారట భగవాన్. 'పూజకు' అన్నదామె. 'ఓహో ఇన్ని పత్రాలతో పూజిస్తే కానీ పూజ కాదుట కాబోలు? అన్నారట భగవాన్. 'ఏమో ఈ చెట్లు విరబూసి ఉన్నవి. అందువల్ల కోస్తున్నా' నన్నదామె. 'అవునవును

(తరువాయి భాగం రేపటి సంచికలో)

- సూరి నాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దినఫలాలు

మేష రాశి: కుటుంబ సఖ్యత పెరుగుతుంది. విద్యా ప్రయత్నాలు లాభిస్తాయి. అధికారులతో సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆధ్యాత్మిక కార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆదాయంలో మెరుగైన వాతావరణం ప్రారంభమవుతుంది.

వృషభ రాశి: ఆరోగ్య పరీక్షలు మేలు కలిగిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యం విషయంలో ఖర్చులు, రాజకీయ ఒత్తిడులు పెరుగుతాయి. ఆదాయంలో ఇబ్బందులను నెట్టుకు రాగలుగుతారు.

మిథున రాశి: గృహ కార్యక్రమాలు అనుకూలం. అసహన పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ఆరోగ్యం పర్వాలేదు. శ్రమతో కూడిన కార్యాలు, అసంతృప్తి ఉంటాయి. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు తప్పనిసరి. కర్కాటక రాశి: ఆరోగ్య పరీక్షలు ఉపశమనం కలిగిస్తాయి. స్థిరాస్తి విషయాలు అనుకూలం. మానసిక ధైర్యం పెరుగుతుంది. కొన్ని నిర్ణయాలు అమలుపరచగలుగుతారు. రాజకీయ వ్యవహారాల్లో చుక్కెదురు ఉంటుంది. ఆదాయంలో అనుకూలత పెరుగుతుంది.

సింహ రాశి: ఆర్థిక లావాదేవీలు ఊరట కలిగిస్తాయి. స్థిరాస్తి, వాహన విషయాలు లాభిస్తాయి. ఋణ ఒత్తిడులు కొనసాగుతాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆందోళన పరిస్థితులు అధిగమించగలుగుతారు. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా ముందుకు సాగగలుగుతారు.

కన్య రాశి: సాహస నిర్ణయాలు లాభిస్తాయి. వాహన విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. ప్రభుత్వ జరిమానాలు పెరుగుతాయి. ఆదాయంలో ఆశించిన ఫలితాలు పొందగలుగుతారు.

తుల రాశి: స్థిరాస్తి కొనుగోళ్లు, ఆరోగ్య పరీక్షలు ఉపకరిస్తాయి. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. వేగవంతమైన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. పొరపాట్లను విస్మరించటం ద్వారా సమస్యలు ఎదురవుతాయి. ఆదాయంలో ప్రోత్సాహక పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

వృశ్చిక రాశి: రాజకీయ నిర్ణయాలు అనుకూలం. నూతన ఒప్పందాలు కలసి వస్తాయి. పరీక్షలు ఆరోగ్యపరంగా ఉపకరిస్తాయి. శ్రమ అధికమవుతుంది ఆరోగ్యంలో జాగ్రత్తలు పాటించాలి. పనులలో ఆలస్యం ఉంటుంది. శ్రమ పెరుగుతుంది. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: విదేశీ సంభాషణలు, లావాదేవీలు లాభిస్తాయి. వత్తిడులు వేగంగా ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్యంలో అనుకూలత పెరుగుతుంది. వృత్తిలో పోటీ పెరుగుతుంది. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: వ్యాపార ఒప్పందాలు ఊరట కలిగిస్తాయి. అవమానకర పరిస్థితుల్ని ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్య ప్రతికూలత ఉంటుంది. మంచి కార్యాలలో కూడా విమర్శలకు గురవుతారు. ఆదాయంలో ఆటంకాలు చవి చూస్తారు.

కుంభ రాశి: విదేశీ లావాదేవీలు ఉపకరిస్తాయి. ఆనందకర సంఘటనలు గృహంలో ఏర్పడతాయి. శ్రమ అధికంగా ఉన్నా విజయాలు సాధ్యపడతాయి. ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుంది స్థిరాస్తి విషయాల్లో శ్రద్ధ తప్పనిసరి. నూతన ప్రణాళికలు వృత్తిలో లాభిస్తాయి. ఆదాయంలో ప్రోత్సాహక పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

మీన రాశి: విదేశీ ప్రయాణాలు కలసి వస్తాయి. శ్రమ అధికమవుతుంది. అవకాశాలు సద్వినియోగపరచుకోగలుగుతారు. ఆరోగ్య ప్రతికూలత ఉంటుంది. ఉద్యోగ వ్యవహారాల్లో అనుకూల వాతావరణం ఉంటుంది. ఆదాయంలో అనుకూల మార్పులుంటాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com



ప్రేమే దైవమా?

ప్రేమకు ఉచ్ఛ శిఖరం స్నేహం. స్నేహమే పరిశుద్ధమైన ప్రేమ. ప్రేమించడమనేది సర్వోన్నత ఆదర్శం కావాలి. మీ ప్రేమ ఇతరులకు సంతోషాన్నిస్తుంది. మీరు ప్రేమించగలిగితే, అది మీ జీవితంలో ఒక ముఖ్య భాగమైతే మీది ఉత్కృష్టమైన స్నేహం.

అవి రెండే అక్షరాలు. కాని ఆ పదం అనుభూతిని మాటలలో వ్యక్తపరచడం చాలా కష్టం. ఆ పదమే 'ప్రేమ' దానిని కేవలం అనుభవించగలం. ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువు ఓషో ప్రేమ గురించి ఎంతో చెప్పాడు. అందులో ముఖ్య విషయాలు ప్రతి ప్రేమ హృదయం కలవాడు తెలుసుకోవాలి. 'ప్రేమే జీవిత మూల్యాలను పెంచుతుంది. ఈ జీవితంలో అసలు సిసలైన ప్రేమ స్నేహమే. ప్రేమ ఉన్న చోట శాంతి ఉంటుంది. ప్రేమకు ఉచ్ఛ శిఖరం స్నేహం. స్నేహమే పరిశుద్ధమైన ప్రేమ. ప్రేమించడమనేది సర్వోన్నత ఆదర్శం కావాలి. మీ ప్రేమ ఇతరులకు సంతోషాన్నిస్తుంది. మీరు ప్రేమించగలిగితే, అది మీ జీవితంలో ఒక ముఖ్య భాగమైతే మీది ఉత్కృష్టమైన స్నేహం. ప్రేమ స్వేచ్ఛను కోరుతుంది. ప్రేమ ఆకాశంలో ఎగిరే పక్షిలాంటిది. మీ జీవితం ప్రేమ మయమైతే దానిలో నిండా మునిగిపోతే అద్వితీయమైన ఆనందం కలుగుతుంది. మీరు నిజంగా ప్రేమించగలిగితే మీ చెంతకు మోసకారులు, కపట ఆలోచనాపరులు చేరలేరు' అని ఆయన పేర్కొన్నారు. ఓషో ప్రేమ గురించి ఎన్నెన్నో ఉపన్యాసాలిచ్చారు. ఎందరి హృదయాలనో ప్రేమమయం చేశాడు.

ఇటువంటి మహత్వపూర్ణమైన ఆ రెండక్షరాల ప్రేమను ఆధునిక తరంలో కుదించడమే కాక వక్ర భాష్యాలు ఇస్తున్నారు. ఒక గిరి గీసుకుని స్వార్థంతో నిండిన గుండెలతో ఇచ్చిపుచ్చుకోవడాలే ప్రేమ అని భ్రమిస్తున్నారు. చాలా మందికి ప్రేమ అంటే ఒక సంకుచిత అర్థమే తెలుసు. లబ్ధ ప్రతిష్ఠులైన కవి, కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి సంకుచితార్థంలో ఈ ప్రేమ అనే పదాన్ని వాడటం అసహజమని భావించి ఉంటారు. అందుకే వారిలాగ అన్నారు.

ప్రేయసి ప్రేమలో కనిపించెడితీయని స్వర్గమొక్కటే
ధ్యేయము కాదు, హీనులతి దీనుల్, మ్లాన తనుల్ దరిద్ర నా
రాయణులేడ్చుచుండిరి తదశ్రువుల్ తుడవంగ పొమ్మా నీ
ప్రేయసితోడ నీకట లభించును కోట్ల కొలది స్వర్గముల్

భార్యాభర్తల నడుమ ఉండేది ప్రేమే. కాదనలేము. ఆ ప్రేమ కూడా స్నేహ జనితమైనదే. భార్యను భర్త స్నేహ భావంతోనే చూడాలని పెద్దలు చెబుతారు. అంటే భార్య మీద భర్త అధికారం చలాయించరాదని భావం. నేనూ . నా కుటుంబం అని గిరి గీసుకుఇన కూర్చోవడం సామాజిక నేరం. కుటుంబ సభ్యుల మధ్య పరస్పరమైన ప్రేమ ఉండాలి. అలా ఉండడం సహజం. ఏ ఒక్కరి స్నేహం ఆ ఒక్క కుటుంబానికే పరిమితం కారాదు. ఏడడుగులు కలిసి నడిస్తే వారు మిత్రవుతారు అంటారు. అంటే అంత తక్కువ సమయంలోనూ స్నేహం ఏర్పడుతుంది. మనం ప్రేమించవలసిన వారు ఇంకా ఎందరో ఉన్నారు. 'ప్రేమ లేని చోట శాంతి ఉండదు. పవిత్రత లేని చోట ప్రేమ ఉండదు.

ప్రేమించడం అంటే ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా మన ఆనందాన్ని మరొకరికి పంచి పెట్టడమే' అని ఒక పాశ్చాత్య ప్రముఖుడన్నారు. ఇదే విషయాన్ని శ్రీ శారదా మాత ఈ మాటల్లో చెప్పారు 'మనకు అత్యంత ప్రధాన విషయం ప్రేమ. శ్రీరామకృష్ణుల పారమార్థిక కుటుంబం యావత్తూ ఈ ప్రేమ ద్వారారా మాత్రమే విస్తరించి, వికాసం పొందింది'. ఇరుగు పొరుగులను, సమాజాన్ని ప్రేమించడం అలవాటు చేసుకుంటే వారి ప్రేమను పొందగలగడమే కాక మన ఆత్మ వికాసం పెరుగుతుంది. అది మన వికాసంతో పాటు సమాజ వికాసానికి తోడ్పడుతుంది. హృదయంలో ప్రేమ ఉంటే ద్వేషం ఉండదు. వెలుతురు ఉన్న చోట చీకటి ఉండలేదు కదా?

ఇతరులను ప్రేమించడానికి, సేవించడానికి ఆర్థిక స్తోమత అడ్డం రాదు. కష్టాలలో ఉన్న వారికి మాట సాయం చేయవచ్చు. ఆత్మీయంగా పలకరించవచ్చు. అలా మనం వారితో ఆత్మీయంగా ప్రవర్తిస్తే వారు అంతకు రెండింతల ప్రేమను కృతజ్ఞతాపూర్వకంగా అందించకుండా ఉంటారా?

మన హృదయంలో ప్రేమ ఉంటే అది పరోపకారానికి ప్రేరణ ఇస్తుంది. ఇతరుల కష్టాలు తన కష్టాలవంటివేనని



భావించి సేవ చేసే వారు నిజంగా ధన్య జీవులు. ఇదే విషయాన్ని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత 12వ అధ్యాయం భక్తి యోగం 15వ శ్లోకంలో చెప్పాడు. మనం ఇతరులకు నిస్వార్థంగా సేవ చేసినప్పుడే శారీరకంగా, మానసికంగా, భౌతికంగా, ఆధ్యాత్మికంగా పెరుగుతాము. సేవా భావం లేని వ్యక్తికి సమాజంలో నిజమైన గౌరవం లభించదు.

ప్రేమే భగవంతుని సాక్షాత్కరింపజేస్తుంది. భగంతుడ ప్రపంచం మీద చూపే ప్రేమను కరుణ అంటారు. దైవంపై మనం చూపే ప్రేమను భక్తి అని అంటారు. భగవంతుడు ప్రేమరూపుడు అయినందునే **'సాత్వస్మిన్ పరమ ప్రేమరూపా, అమృత రూపా'** అని నారదుడు నిర్వచించాడు. సర్వ వ్యాపకుడు, సర్వ శక్తిమంతుడు అయిన పరమేశ్వరునిపై 'సంపూర్ణ ప్రేమే' భక్తి అని స్పష్టం చేసాడు. తల్లి తన బిడ్డలను అపారంగా ప్రేమిస్తుంది. ఆ ప్రేమను 'వాత్సల్యం' అంటారు. ఎక్కడైనా కుపుత్రులులంటారేమో కాని కుమాతలుండరు. పిల్లలు తమ తల్లిని ప్రేమిస్తారు. ఆ ప్రేమను 'అనురాగం' అంటారు. దీన దుఃఖితులను ఆదుకునే ప్రేమను 'దయ' అంటారు. ఇద్దరు మిత్రుల మధ్య ఉండే ప్రేమను 'స్నేహం' అంటారు. పెద్దల పట్ల చూపే ప్రేమ భావనను 'గౌరవించడం' అంటారు. ఇలా ప్రేమ ఎన్నెన్నో రూపాల్లో ఉంటుంది. అందుచేతనే ప్రేమను 'దైవం' అంటారు ప్రేమించగల హృదయం ఉన్న వాడు దైవంతో సమానం. 'ప్రతి పురుషుని, స్త్రీని, ప్రాణిని భగవత్స్వరూపంగా వీక్షించి, ప్రేమించి సేవించాలి. అలా సేవ చేయగల శక్తిని భగవంతుడు నీకు ప్రసాదించాడు. దానిని నీవు వృథా చేయకుంటే అదృష్టవంతుడివే' అంటారు స్వామి వివేకానంద.

గుమ్మా ప్రసాదరావు
భిలాయ్ నుంచి
9755110398

కీర్తి కోసం దానం అనర్థ హేతువు




పేరు ప్రతి'ష్ఠ'లు కోరేవాడు జనానికి నచ్చేలా కనిపించడానికి, తనకు మాత్రమే నచ్చేవి రహస్యంగా చేయడానికి ప్రయత్నించే ద్వంద్వ వైఖరి వల్ల వ్యక్తిత్వాన్ని పూర్తిగా కోల్పోతాడు. దానం వల్ల కీర్తిని కోరితే చాలా ప్రమాదం. దానం చేస్తాడని కీర్తి వస్తే నిజంగా అవసరమైన వారే కాక బద్ధకస్తులు సైతం వచ్చి వేధిస్తారు. ఆ కీర్తి ఇంకా పెరిగితే ఆ వత్తిడి తట్టుకోలేక అప్పు చేసే పరిస్థితి వస్తుంది. చేసిన దానాలన్నీ సద్వినియోగం కాక పోవచ్చు. అలా కీర్తి పెరిగిన తర్వాత అడిగిన వారికి నిరాకరించే అవకాశమూ ఉండదు. అలా కీర్తి శేషుడైన తర్వాత పిల్లలు అప్పులు తీర్చలేక, తండ్రి ప్రతిష్ఠను నిలబెట్టలేక ఇబ్బందుల పాలవుతారు. ఇందుకు ఉదాహరణగా ఒక కథ చెబుతారు. ఇక వ్యక్తి బాగా అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేదని అందరూ తనని తిట్టుకుంటారే అని అతనికి అవసాన దశలో బాధ వచ్చింది. ఆ సమయంలో తను ఆ అప్పులు తీర్చే ప్రయత్నం ఇక చేయలేడు. తన కుమారుడు కష్టించి అప్పులు తీరుస్తాడోలేదో తెలియదు. అయితే తీర్చడం తీర్చక పోవడం కాక తనకు మంచి పేరు తెస్తే అదే చాలు అనుకున్నాడు. మరణించే ముందు తన కుమారుణ్ణి పిలిచి, 'నన్ను అందరూ తిట్టుకుంటున్నారు. నువ్వైనా నాకు మంచి పేరు వచ్చేలా ప్రవర్తించు' అన్నాడు. తండ్రి మరణించిన తర్వాత కుమారుడు ఆలోచించాడు. తాను తండ్రి చేసిన అప్పులు తీర్చేస్తే తండ్రి దుర్మార్గుడైనా కొడుకు మంచివాడని పొగుడుతారు. తన తండ్రికి చెడ్డపేరు తొలగదు. అందుచేత బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు. తాను కూడా అప్పులు చేసి, వాటిని తీర్చమని వచ్చినవారి కాళ్ళు విరగ్గొడతానన్నాడు. దానితో అప్పుల వాళ్లు 'తండ్రే మంచివాడు. అప్పులు చేసి తీర్చలేదు. కాని తీర్చమన్న వారిని కొట్టే వాడు కాదు. ఈ కొడుకు అప్పులు చేయడమే కాక తీర్చమని వచ్చిన వారిని కొడతానంటున్నాడు అన్నారు. ఆ విధంగా అతను తండ్రి మంచివాడు అనిపించాడు.

కీర్తి కోసం దానం చేస్తే జీవించి ఉండగా కష్టాలు వస్తాయి. దాని వల్ల ఫలితం ఉండక పోగా జీవితానంతరం ఎటువంటి ఉపయోగం ఉండదు. కాబట్టి గుప్తదానం చేయాలి. ఆధ్యాత్మిక వాదులకు 'ప్రతిష్ఠా సూంకరీ విష్ఠా' అని అంటారు. అంటే అటువంటి నిజమైన ఆధ్యాత్మిక వాదులకు ప్రతిష్ఠ పంది పెంటతో సమానం.

ఇది దానాలు చేయవద్దని చెప్పడం కాదు. కీర్తి కోసం దానాలకు సిద్ధపడవద్దని చెప్పడం మాత్రమే. డబ్బున్న వాడు లోభంతో దానం చేయక పోవడం, డబ్బులేనివాడు తన శక్తికి మించి దానం చేయడం రెండూ దోషమేనంటారు. ఈ సత్యాన్ని గుర్తించాలి.

(డా. సివిబి సుబ్రహ్మణ్యంగారి వ్యాసం ఆధారంగా)

ఆరోగ్యకరమైన శిశువుల కోసం మంత్రం



ఓం విధాత్రే నమః

మంత్ర జప విధానం

ప్రాతఃకాలమునే లేచి స్నానాదులు ముగించుకుని పరిశుద్ధమైన వస్త్రములు ధరించి నుదుటున తిలకమును దిద్దుకుని

ధర్మం-మర్మం

పూజామందిరంలో దీపారాధన చేసి తమ నిత్య కృత్యములైన సంధ్యావందనాది కార్యక్రమములను ముగించుకుని నిశ్చలమైన పరిశుద్ధమైన మనస్సుతో తమ శక్తికి అనుగుణంగా మంత్రమును జపించవలెను.



- డా॥ కందాడై రామానుజాచార్య

భగవద్గీత



అంత్యకాలంలో ఓంకారాన్ని నన్ను తలిస్తే సద్గతి

అధ్యాయం 8
శ్లోకం 13

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ
వ్యాహరన్ మామనుస్మరన్।
యః ప్రయాతి త్యజన్ దేహం
స యాతి పరమాం గతిమ్॥

తాత్పర్యం

ఈ యోగావిధానములో నెలకొన్న దివ్యాక్షరాల సమాహారమైన ఓంకారాన్ని జపించిన పిదప మానవుడు దేవదేవుడైన నన్ను తలుస్తూ శరీరాన్ని త్యజిస్తే నిశ్చయంగా ఆధ్యాత్మికలోకాలను పొందగలడు.

భాష్యం

ఇక్కడ స్పష్టంగా తెలియజేయ బడినదేమిటంటే 'ఓం', బ్రహ్మము, శ్రీకృష్ణుడు వేరు కాదు అని. కృష్ణుని నిరాకార శబ్దరూపమే 'ఓం'. కానీ హరే కృష్ణమంత్రము 'ఓం' ను కూడా కలిగి ఉంటుంది కనుక ఈ యుగ ధర్మమైన 'హరే కృష్ణహరే కృష్ణకృష్ణ కృష్ణహరే హరే / హరే రామ హరే రామ రామ రామ హరే హరే ' స్మరిస్తూ ఎవరైతే శరీరాన్ని వదులుతారో వారు వారి వారి భావాలను బట్టి గోలోకబృందావనమైన కృష్ణలోకానికిగానీ, మిగిలిన విష్ణు రూపాలను స్మరించిన వైకుంఠ లోకాలకు గానీ వెళతారు. ఇక నిరాకార వాదులు బ్రహ్మజ్యోతి నందే ఉండిపోతారు.

....పరమపూజ్యశ్రీ శ్రీమత్ ఎ సి భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి 'భగవద్గీత యథాతథం' నుంచి ఇస్కాన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో .....

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యథాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.



వేమన పద్యం

పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టెనేని బిగియబట్టవలయు
బిట్టి విడుచుటకన్న బరగ జచ్చుట మేలు
విశ్వదాభిరామ వినురవేమ!

తాత్పర్యం: కార్యమునకు ముందు పట్టుదల చేయరాదు. పట్టుదల పట్టిన తర్వాత కార్యాన్ని వదలరాదు. పట్టుదల పట్టి విడుచుట కన్నా చచ్చుట మంచిది.

బాలప్రభ

పొడుపు కథ

ఎందరు ఎక్కినా
విరగని మంచం

మతి మరుపు మల్లన్న

కథ

మతిమరుపుకు అమాయకత్వానికి మరో పేరు ఎవరంటే ఆ ఊళ్లో అంతా మల్లన్ననే చూపిస్తారు. అలాంటి మల్లన్న పెరిగి పెద్దవాడయ్యాడు. తండ్రికి పొలం పనులలో సాయంగా ఉండేవాడు. తల్లికానీ ముఖ్యమైన పనులేమైనా వుంటే చిన్న కొడుకు పుల్లన్నకే చెప్పేవాళ్లు.
ఇలా ఉండగా మల్లన్న గురించి తెలిసిన గ్రామస్థులెవరూ తమ ఇంటి ఆడపిల్లను ఇచ్చి పెళ్లి చేయడానికి ముందుకు రాలేదు. దాంతో చేసేది లేక మల్లన్న తండ్రి ఏటికవతలున్న మరో ఊరి సంబంధం తెచ్చి కొడుక్కి పెళ్లి చేసాడు. పెళ్లైన కొన్నాళ్ల తర్వాత ఏదో పనిగా అత్తగారి ఊరికి వెళ్లాల్సి వచ్చింది మల్లన్న.




అనుకోకుండా అల్లుడు అలా ఇంటికొచ్చేసరికి అత్తగారు ఏదైనా ఫలహారం చేసిపెడదామని ఇంట్లో ఉన్న బియ్యపు పిండి, బెల్లం ఉపయోగించి కుడుములు చేసిపెట్టింది. చాలా రుచిగా ఉన్నాయని మెచ్చుకుంటూ అల్లుడు తినటం చూసి, ఇంటికి పట్టుకెళ్లి కూతురికి పెట్టి తినమని కొన్ని కుడుములు అరటి ఆకులో పొట్లం కట్టిచ్చింది అత్త.
''ఈ వంటకం మా ఇంట్లో ఎప్పుడూ చెయ్యలేదు. దీనిపేరేమిటి అత్తా?'' అని అడిగాడు మల్లన్న.
''దీన్ని కుడుములు అంటారు అల్లుడుగారు. మా అమ్మాయికి ఇది చేయడం బాగా తెలుసు. నీకెప్పుడూ తినాలనిపించినా అమ్మాయితో చెప్పి చేయించుకోండి'' అంది అత్త.
పేరు మరిచిపోతానేమో అని 'కుడుములు.. కుడుములు' అనుకుంటూ బయలుదేరాడు. ఆ రోజు ఏరు విపరీతమైన ప్రవాహంతో ప్రవహిస్తోంది. ఏరుదాటే హడావిడిలో కుడుముల పొట్లం ఎక్కడో జారి కొట్టుకుపోయింది. పేరు కూడా మరిచిపోయాడు.
ఇల్లు చేరిన మల్లన్న మర్నాడు తన భార్యను ''నిన్న మీ అమ్మ ఒక ఫలహారం చేసిపెట్టింది. చాలా బాగుంది. అది చెయ్యి'' అన్నాడు.
దానికామె ''అవునా. సరే ఏమిటా ఫలహారం చెప్పండి చేసిపెడతాను'' అని అడిగింది.
''అరె.. పేరు గుర్తు రావట్లేదు. కొంచెం లావుగా ఉంది. అది చేసిపెట్టు. నా కిప్పుడే తినాలని ఉంది'' అన్నాడు.
అదంటే నాకేం తెలుస్తుంది. లడ్డునా, జాంగ్రినా లేక అరిసెలా?''
అడిగిందామె.
అవన్నీ కాదు. మీ అమ్మ చేసిపెట్టిందే అది. నీకు బాగా తెలుసని కూడా చెప్పిందామె. అది చేసి పెడతావా లేదా?'' అన్నాడు కోపంగా.
''అరె ఎంతసేపూ అది అది అంటే నాకేం తెలుసు?'' అని విసుక్కుంది భార్య.
కోపం వచ్చిన మల్లన్న పిడికిలి బిగించి భార్య నడుం వంచి పిడిగుద్దులు గుద్దేశాడు. ఆమె బాధతో కుయ్యో మొర్రో అంటూ అరవసాగింది.
అరుపులు విని మల్లన్న అమ్మ నాన్న తమ్ముడు అంతా వచ్చారు.
ఏమైందిరా పిచ్చి మల్లన్నా, పిల్ల వీపంతా కుడుములు కుడుములుగా వాచేలా కొట్టావ్'? అంటూ తల్లి కేకలేసింది.
అది విన్న మల్లన్న సంతోషంతో ''ఆ.. అదే.. కుడుములు... అది.. నేను అడిగింది'' అన్నాడు. ఆ మాటలకు అందరూ నవ్వాలో ఏడవాలో తెలియక బిత్తరపోయారు.
''సాయంత్రం పొలం దగ్గర్నుంచి వచ్చేసరికి కుడుములు చేసి పెట్టు'' అనేసి మల్లన్న వెళ్లిపోయాడు.
కొట్టినా కల్మషం లేని అతని అమాయకత్వానికి భార్య మాత్రం నవ్వుకుని బాధ మరిచిపోయింది.

- దేగల అనితాసూరి

సామాజిక సమస్యల్ని జానపద కథలుగా చెప్పాలి

చిన్న చిన్న పదాలతో జంతు, పక్షుల పాత్రలతో కథలు రాయటంలో దిట్ట బివి పట్నాయక్ మావయ్య.
విజయనగరం జిల్లా పార్వతీపురంలో ఆగస్టు 15 1965న పుట్టారు. అమ్మ రాజేశ్వరి, నాన్న గంగారామ్. వీరి పూర్తిపేరు బెలగాం వెంకటేశ్వర పట్నాయక్. ఎంఎ బిఇడి పూర్తి చేసి ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లబురిడి నందు గణిత పాఠశాల సహాయకునిగా పనిచేయుచున్నారు.
వృత్తిలో గణితం. ప్రవృత్తిలో బాలసాహిత్యం వీరికి రెండు కళ్ళు. ఇప్పటికీ సుమారు ఐదువందల వరకు పిల్లలకు సంబంధించిన రచనలు చేశారు. 1982లో మొదటి రచన బాలజ్యోతిలో తెలివైన కోయిల అనే పిట్టకథ ప్రచురణ అయ్యింది. జంతువులు, పక్షులతో మాట్లాడించి పిల్లలకు కథ చెప్పడం అంటే వీరికి భలే ఇష్టం. హంసనారి (పక్షుల సీరియల్) ఆంధ్రప్రభ వీక్లీ బాలప్రభ నందు 1985లో ప్రచురణ జరిగి అందరి ప్రశంసలు అందుకోవడం జరిగింది.
కరుణామయి(జంతువుల సీరియల్) బాలతేజం నందు ప్రచురణ జరిగింది. సాంఘిక సమస్యలను జానపద కథల రూపంలో పిల్లలకు తెలియజేసినా మంచి ఫలితం ఉంటుందని వీరి నమ్మకం. పిల్లలకు చిన్న చిన్న కథలు ఇష్టంతో పాటు ఆసక్తిని కలుగజేస్తాయి. ఆ బాటలోనే హాయ్ బుజ్జీ (ఈనాడు) నందు వీరి కథలు 60 వరకు ప్రచురణ జరిగాయి.
తెలుగు భాషను రక్షించుకోవడానికి బాలసాహిత్యం విరివిగా రావాలని వీరు అనుకుంటాను. పిల్లలకు మంచి బాలసాహిత్యం అందిస్తే మంచి సమాజాన్ని నిర్మించుకోగలం. రైతుల గురించి బాలసాహిత్యం చొప్పించి వ్యవసాయ వాచకాలు రెండురాసారు. ఇవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణలు పరమానందయ్య శిష్యులు, కూరగాయల పంటలు, తీరుమారిన తీర్పు, పండ్ల మొక్కల పెంపకం. ఇవిగాక పాలనారహస్యం. కొంగ ఎత్తు- నక్క చిత్తు- చిలకమ్మ చిట్కా.

చిరునామా
బీవీ పట్నాయక్
7-95, పండా వీధి
పార్వతీపురం
విజయనగరం జిల్లా -535501
సెల్ : 9441349275



సాహసవంతుడు (కథల సంపుటాలు) నా కాలి మువ్వ (గేయ సంపుటి) ప్రచురించారు. వీరి కథలు పరిశీలిస్తే నీతి, వినోదం మేళవింపుతో చివరి వరకు చదివించే శైలి కనబడుతుంది. ఒకే కుటుంబం నుంచి ముగ్గురు బాలసాహితీవేత్తలు ఉండటం

బాలసాహితీ బంధువులు-42


చాలా అరుదు. ప్రముఖ బాలసాహితీవేత్త బెలగాం భీమేశ్వరరావు. బెలగాం కేశవరావు వీరి సొంతం అన్నలు కావటం విశేషం. వీరు బెలగాం భీమేశ్వరరావు, పాయల సత్యనారాయణ కథలు చదివి స్ఫూర్తి పొంది కథలు రాయటం మొదలుపెట్టారు. వీరి సాహితీ సేవలు గుర్తించి డాక్టర్ రావూరి భరద్వాజ బాలల విజ్ఞానపీఠం, బాలసాహిత్య పరిషత్ వంటి అనేక సంస్థలు ఘనంగా సత్కరించాయి.
వీరి రచనల వెనుక పిల్లలు శ్రీసుమ, సృజనలతో పాటు సహచరిణి శోభారాణిల సహకారం ఎంతో ఉంది.
ఆంగ్ల మాధ్యం రాజ్యం ఏలుతున్న ఈ కాలంలో పిల్లలకు తెలుగు భాషపై మమకారం పెంచేందుకు బాలసాహిత్యం అవసరముంది అంటారు బివి పట్నాయక్ మావయ్య.



నిర్వహణ: పైడిమర్రి రామకృష్ణ
సెల్: 9247564699

పక పక

ఊహించుకో..



చింటూ: నా భార్య నిన్న చనిపోయింది... నేను ఏడవడానికి ప్రయత్నించాను. కానీ కంటి నుంచి నీళ్లు రావడంలేదు. నేనేం చేయాలి?
బంటి: నో ప్రాబ్లమ్. ఆమె మళ్లీ వస్తుందని ఊహించుకో సరిపోతుంది.

రంగువేయి



వృద్ధుడికి తలమీద 8 వెంట్రుకలు ఉన్నాయి. అతను బార్బర్ షాప్‌కి వెళ్లాడు.
బార్బర్: ఈ వెంట్రుకలను కట్ చేయాలా? కౌంట్ చేయాలా?
వృద్ధుడు: అర్జెంటుగా ఈ వెంట్రుకలకు రంగు వేయి

అన్ని సబ్జెక్టులు ఎలా నేర్చుకుంటాడు?



టీచర్: ఇవ్వాళ అన్ని సబ్జెక్టులకు సెలవు. టీచర్లు ఎవరూ రాలేదు. సెలవు తీసుకున్నారు.
విద్యార్థి: సింగిల్ టీచర్ అన్ని సబ్జెక్టులు చెప్పలేరు కానీ.. అన్ని సబ్జెక్టులను సింగిల్ విద్యార్థి ఏ విధంగా నేర్చుకుంటాడు?

సర్‌ప్రైజ్



డాక్టర్: మీరెందుకు యాంటీబయోటిక్ మెడిసిన్ సాయంత్రం 6 గంటలకే తీసుకుంటున్నారు. నేను 9 గంటలు అని చెప్పాను కదా?
రోగి: నేను బ్యాక్టీరియాకి సర్‌ప్రైజ్ ఇవ్వదలచుకున్నాను.

రంగుల ప్రపంచ పండుగ

హాయ్ ఫ్రెండ్స్..
గత వారం మీకు మామూలుగా హోలిపండుగ విశేషాలు చెప్పాను. ఈ వారం ఆక్లాండ్ (న్యూజిలాండ్)లో హోలి ఎలా జరిగిందో చెప్పాలనిపిస్తుంది... ఈ పండుగ హరే రాం, హరే కృష్ణవారు నిర్వహించారు. మా ఇంటికి సుమారు 40 నిమిషాల దూరంలో ఉంటుంది. వారి మందిరం అందరం కార్లలో బయలుదేరాం. కానీ ఆ దారిలో ఆ రోజు విపరీతంగా జనం రద్దీగా ఉంది. ఎందుకంటే అందరూ అంటే విదేశీయులు కూడా అక్కడకిఎంతో ఆనందంగా వస్తున్నారు. వందలాదికార్లు, వేలాది మంది జనం... ఆ మందిరంవైపు ఒక ప్రవాహంలా సాగింది. ఒక కిలోమీటర్ దూరంలో కార్లు నిలబెట్టి నడుచుకుంటూ ఆ మైదానానికి చేరుకున్నాం.. దూరం నుంచి చూస్తుంటే ఆకాశం నిండా ఏడురంగులు ఎగిసిపడుతున్నాయి. అంటే అక్కడ చేరిన వారంతా రంగులు చల్లుకుంటున్నారు. మైదానం వద్దకు వస్తుంటే ఏదో ఆనందం. నేను భారత్‌లో ఉన్నానా అనిపించింది. మందిరం దగ్గరరకు చేరుకున్నాక మా వద్ద ఉన్న సంచులను పరిశీలించాను. ఎందుకంటే మనం ఎలాంటి రంగులు ఇంటి నుంచి తీసుకువెళ్లడానికి వీలులేదు. రంగులన్నీ మనకు వారే ఉచితంగా అందిస్తారు. ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు. బ్రిటీష్, అమెరికా, చైనా, కెనెడా, ఆఫ్రికా, పాకిస్తాన్‌తో పాటు భారతీయులు ఎందరో అక్కడికి చేరుకున్నారు. అంతేకాదు మనదేశంలోని పంజాబ్, ఉత్తరప్రదేశ్, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి కూడా ఎందరో అక్కడికి వచ్చారు. అక్కడో పెద్ద వేదికపై శివతాండవం, సుమధుర సంగీతం వినిపిస్తుండగా వివిధ రంగుల ఫౌంటెన్లనుంచి రంగులు వచ్చిపడుతున్నాయి.
వచ్చినవారికి ఉపహారం కూడా అందించారు. మొత్తం హిందూ సంప్రదాయం.. మరో విషయం ఏమంటే రంగులను ఎవరి కుటుంబ సభ్యులు,



స్నేహితులపైన చల్లుకుంటూ ఆనందిస్తున్నారు కానీ ఇతరులు పక్కన ఉన్నా ఏమీ అనడం లేదు. ఇది వారి సంస్కారానికి ప్రతీక. తెల్లవారు అంటే బ్రిటన్, అమెరికా, కెనెడా వారు కూడ రంగులు వేసుకుంటూ ఎంతో ఆనందిస్తున్నారు. చల్లుకునేవి ఏడు రంగులే కావచ్చు. కానీ వివిధ భాషలు వివిధ మతాలు , వివిధ దేశాల వారందరిని చూస్తుంటే మానవ సమాజానికి ఇది సరైన పండుగ అనిపించింది. ఎలాంటి అరమరికలు లేకుండా ఒకరిపై ఒకరు రగులు చల్లుకుంటూ ఆనందిస్తున్నారు. తమపై పడిన రంగులను చూసుకుంటూ మురిసిపోతున్నారు. సెల్‌ఫోన్లతో సెల్ఫీలు, కెమెరాలతో, వీడియోలతో నాటి ఆనందాలను బంధిస్తున్నారు. ఈ పండుగ ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచినందుకు ఒక భారతీయుడిగా ఎంతో గర్వపడ్డాను. పండుగ పరమార్థం ఏదో తెలుసుకున్నట్టు అనిపించింది. మీరంతా ఇక్కడ లేరు కదా. అందుకే మీతో నా ఆనందాన్ని పంచుకోవాలని మీకు చెప్పాలని అనిపించింది.

- టి. వేదాంతసూరి

బంగారు పలుకు



జీవితం అంటే
విలాసం కాదు
అనుభవాల
నుంచి
గుణపాఠం

- స్వామి వివేకానంద




చింటుగాడి కథలు

రచన: రాంకీ
బొమ్మలు: జానకీరాం

''బాలకథామాల''

పుస్తకాల తోట



ఏమర్రా తమ్ముళ్లూ .. చెల్లాయిలు. ఏమిటి విశేషాలు? రంగుల పండుగ ఆనందంగా జరుపుకున్నారు కదూ! మిగతా పండగల కన్నా ఈ హోలిపండుగ ఎలా ప్రత్యేకమైందో ఈ వారం మనపుస్తకాల తోటలో మీరు చదవబోయే పుస్తకం కూడా అలాగే ప్రత్యేకతను కలిగి ఉంది. బహుషా మీరు రేడియో అక్కయ్య అన్నయ్య అనే పేర్లు వినే ఉండవచ్చు! ఆ ఇద్దరు దంపతులు మన బాలసాహిత్యం కోసం వారి జీవితాలనే అంకితం చేశారు. అలాంటి మహనీయుల్లో ఒకరైన రేడియో అక్కయ్య న్యాయపతి కామేశ్వరి శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాలానంద సంఘం వారు ప్రచురించిన ''బాలకథామాల'' పుస్తకం. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇందులోని కథలన్నీ మీలాంటి పిల్లలు స్వయంగా వ్రాసిన కథలే! మొత్తం 19 కథలున్న ఈ పుస్తకం రచనలు చేయాలి కథలు, కవితలు, వ్రాయాలనుకునే పిల్లలకు మంచి మార్గదర్శిగా వుంది. చక్కని ఆత్మస్థయిర్యం అందిస్తుంది.
ఇక ఇందులోని కథల విషయాని కొస్తే కోదాడకు చెందిన పుష్పాల సృజన వ్రాసిన ''కుందేలు- కంజిర- మూడుదెబ్బలు'' కథ. వినోదంతో కూడిన విజ్ఞానంతో ఎంత బాగుందో! దీపావళి పండక్కి పరమాన్నం వండుకోవడానికి. తల్లి కుందేలు తన బిడ్డ కుందేలును సరుకుల కోసం సంతకు పంపుతూ ఆత్మరక్షణ కోసం ఇచ్చిన 'కంజిర' తో అది ఆపదల నుంచి తెలివిగా ఎలా బయటపడిందో ఈ కథ చెబుతుంది. రామచంద్రపురానికి చెందిన 'సౌభాగ్య' అక్క వ్రాసిన రాజుగారు జామపండు బాటసారి కథ రాజుగారు బాటసారి చేసిన తప్పుకు వేసిన వింతశిక్ష గురించి మాత్రమే గాక రాజు సలహాదారుడిగా వుండాల్సిన వారి లక్షణాలు గురించి తెలుసుకోవాలంటే ఈ కథ తప్పక చదవాల్సిందే మరి. అలాగే తునికి చెందిన రవికిరణ్ అన్నయ్య వ్రాసిన కుక్కపిల్ల కథ జంతు ప్రేమ గురించి చెబుతూ సహకారగుణంతో కఠినాత్మునిలో కుక్కపిల్ల తెచ్చిన మార్పు గురించి కళ్లకు కడుతుంది. ప్రతిభతో పాటు వినయ విధేయతలు కూడా కలిసి వుంటేనే దానికి రాణింపు వుంటుందనే నిజమైన సత్యాన్ని చాటేకథ అద్దంకి చెందిన శశాంకమౌళి వ్రాసిన ఆస్థానకవి ఇలా పందొమ్మిది మంది బాలరచయితలచే వ్రాయబడ్డ కథల విరిదండ ఈ బాల కథామాల. ఈ పుస్తకం మీరంతా తప్పకుండా చదవాలి సుమా!

పేజీలు 64. ధర రూ 50, ప్రతులకు: ఆంధ్రాబాలానంద సంఘం, 3-4-665, బాలానందం నారాయణగూడ, హైదరాబాద్, 500027, ఫోన్: 040-27561443

పరిచయకర్త: డాక్టర్ అమ్మిన


మహేష్‌బాబు

25వ చిత్రానికి శరవేగంగా సన్నాహాలు

మహేష్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న భరత్ అనే నేను చిత్రం చిత్రీకరణ తుది దశకు చేరుకోవడంతో ఆయన నటించనున్న 25వ చిత్రానికి మరోవైపు సన్నాహాలు వేగవంతమయ్యాయి. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతీ మూవీస్ పతాకాలపై సి.అశ్వనీదత్, దిల్‌రాజులు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఈ చిత్రానికి ప్రముఖ బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ పనిచేయనున్నారు. బాలీవుడ్‌లో 2006లో వచ్చిన డాన్ చిత్రానికి, అలాగే తలాష్, రయీస్ వంటి భారీ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్‌ని మోహనన్ అందించారు. మహేష్‌బాబు సరసన పూజాహెగ్డే నాయికగా నటించనున్న ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కథ: వంశీ పైడిపల్లి, హరి, సాల్మన్, సినిమాటోగ్రఫీ: కె.యు.మోహనన్, నిర్మాతలు: సి.అశ్వనీదత్, దిల్‌రాజు, దర్శకత్వం: వంశీ పైడిపల్లి.

అసంతృప్తి ఎప్పుడూ లేదు..!


రాశీ ఖన్నా


ఊహలు గుసగుసలాడే చిత్రంతో తెలుగు తెరకొచ్చిన ఢిల్లీ సుందరి రాశీ ఖన్నా. రాగానే ముందుగా అందంతో అందరినీ పడేసింది. నటిగా నెమ్మదిగా ఎదుగుతూ వచ్చింది. చాలా చిన్న వయసులో నాయిక కావడం వల్ల...పరిశ్రమలో ఆమెకంటూ ఓ ప్రత్యేక స్థానం దొరికింది. కుర్ర కథానాయకులతో పాటు కొత్తదనాన్ని కోరుకునే పేరున్న హీరోలతోనూ నటించింది. రెండు తరాల కథానాయకులతో నటిస్తూ తన అవకాశాల పరిధి పెంచుకుంది రాశీ ఖన్నా. ఇలా రెండు తరాల కథానాయకులతో మెప్పించడం వల్ల ఒకరితో సినిమా ఆడకున్నా...మరో కథానాయకుడితో విజయాన్ని అందుకుంటోంది. ఇటీవల రాశీ రవితేజతో కలిసి నటించిన టచ్ చేసి చూడు సినిమా అపజయం పాలైంది. ఇంతలో వరుణ్ తేజ్ సరసన నటించిన తొలి ప్రేమ మంచి విజయాన్ని అందించింది. ఇలా నట ప్రయాణాన్ని సమతూకం చేసుకునే ఆస్కారం ఈ భామకు దక్కుతోంది. ఇలాంటి ప్రత్యేకమైన ప్రయాణంలో ఇతర నాయికల నుంచి పోటీ సాధారణంగానే ఉంటుంది. అయితే తాను అలాంటి పోటీ గురించి ఆలోచించడం లేదంటోంది రాశీ ఖన్నా. తనకున్న ప్రతిభకు, అందానికి ఎక్కువే పేరు వచ్చిందంటోంది. వచ్చిన గుర్తింపుతో సంతృప్తి పడతానని చెబుతోంది. రాశీ మాట్లాడుతూ...ఈతరం నాయికల్లో కామెడీ చేస్తున్నది నేనే కావొచ్చు. ఇది కావాలని కోరుకున్నది కాదు. అలాంటి అవకాశాలు వస్తున్నాయి. ప్రతి చిత్రానికీ ఎదుగుతున్నాను. నా తోటి నాయికలు చాలా మంది మంచి మిత్రురాళ్లే. వాళ్లతో కలిసి పార్టీలు చేసుకుంటాను. పోటీ అనేది నేను పట్టించుకోను. నా ప్రతిభకు నాకు దక్కాల్సింది దక్కుతుంది. ఇదే అదృష్టమనుకుంటాను. ఇక్కడ ప్రతి ఒక్కరికీ అవకాశం ఉంటుంది. మరొకరిని పోటీగా భావించాల్సిన అవసరం లేదు. అని చెప్పింది.

ప్రశాంతంగా థియేటర్ల బంద్

దక్షిణాది ఐదు రాష్ట్రాల్లోని సినిమా థియేటర్లు బంద్ కారణంగా శుక్రవారం మూతపడ్డాయి. ఐదు రాష్ట్రాల్లోని థియేటర్లను మూసివేశారని, ప్రశాంతంగా బంద్ కొనసాగుతోందని చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు వెల్లడించా రు. తమ డిమాండ్లు పరిష్కా రమయ్యేం తవరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల బంద్ కొనసాగుతుందని, మిగతా దక్షిణాది మూడు రాష్ట్రాలలో తమకు మద్దతుగా శుక్రవారం ఒక్కరోజు బంద్ పాటించారని వారు తెలిపారు. ముందు ముందు సమస్యకు పరిష్కారం లభించకపోతే ఆ మూడు రాష్ట్రాలు కూడా తమతో పాటు బంద్‌లో పాల్గొనేందుకు సుముఖంగా ఉన్నారని తెలుగు ఫిలించాంబర్ కార్యదర్శి, జాయింట్ యాక్షన్ కమిటీకి చెందిన ముత్యాల రాందాస్ తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ ప్రొవైడర్లతో చర్చలు జరుగుతూనే ఉన్నాయని, ఎప్పుడు ఫలప్రదమైతే అప్పట్నుంచే థియేటర్లు యధావిధిగా పనిచేస్తాయని ఆయన వివరించారు. ఎగ్జిబిటర్లు అంతా బంద్ పిలుపుకు అనుగుణంగా థియేటర్లను మూసివేశారని ఆయన చెప్పా రు. తమకు తెలిసిన సమాచారం మేరకు బంద్ ప్రశాంతంగా, స్వచ్ఛందంగా కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఇది ఇలా ఉండగా కొన్ని ఇతర రాష్ట్రాలో బంద్ పాక్షికంగా జరిగినట్లు తెలిసింది.

చావుకే దేవుడ్నిరా...

కాలా అంటే నలుపు...కరికాలన్ అంటే గాడ్ ఆఫ్ డెత్ (చావుకే దేవుడు)..గొడవపడైనా సరే కాపాడేవాడు...వీరయ్య బిడ్డని రా..నేనొక్కడినే వచ్చా. దమ్మున్నోడు రండిరా...మీరింకా నా పూర్తి రౌడీయిజన్ని చూడలేదు..చూస్తారు అంటూ కాలా చిత్రంలో రజనీకాంత్ తనదైన స్టైల్‌లో చెప్పిన డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. రజనీకాంత్ కథానాయకుడిగా, నానాపటేకర్ ప్రతినాయకుడిగా పి.ఎ.రంజిత్ దర్శకత్వంలో వండర్‌బార్ ఫిలిమ్స్ పతాకంపై ధనుష్ నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ టీజర్లను శుక్రవారం విడుదలచేశారు. తమిళ టీజర్‌ను కాస్త ముందుగా విడుదలచేసిన చిత్రబృందం పది గంటలకు తెలుగు టీజర్‌ను విడుదలచేశారు. వాస్తవానికి టీజర్ గురువారమే విడుదల కావాల్సివుండగా కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి పరమపదించిన నేపథ్యంలో టీజర్ విడుదలను శుక్రవారానికి వాయిదావేశారు. రజనీ కరికాలన్ అనే డాన్ లుక్‌లో కనిపిస్తున్న ఈ టీజర్‌లోని డైలాగులు అదరగొట్టేలా ఆకట్టుకుంటున్నాయి. ప్రతినాయకుడైన నానాపటేకర్... కాలా ఇదేం పేరు అన్నప్పుడు రజనీకాంత్ పైవిధంగా స్పందిస్తూ చెప్పిన డైలాగులు సినిమాకు ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అంటున్నారు. బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి కీలక పాత్రలో నటించిన ఈ చిత్రంలోని ఇతర ముఖ్యపాత్రల్లో ఈశ్వరీరావు, షియాజీషిండే తదితరులు తారాగణం. సంతోష్ నారాయణ్ సంగీతం అందించారు. చిత్రీకరణ అధికభాగం ముంబాయిలో జరిగింది. ఏప్రిల్ 27న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


రజనీకాంత్

భారీ యాక్షన్‌తో మొదలైంది...

సాక్ష్యం చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో కథానాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ తన తదుపరి చిత్రాన్ని పట్టాలపైకి తెచ్చేశారు. నూతన దర్శకుడు శ్రీనివాస్ దర్శకత్వంలో వంశధార క్రియేషన్స్ పతాకంపై రూపొందే ప్రొడక్షన్ నెం.1 చిత్రం ఇటీవల లాంఛనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ హోలీ సందర్భంగా శుక్రవారం నుంచి మొదలైంది. ఫైట్ మాస్టర్ స్టంట్ శివ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. సాక్ష్యం చిత్రం ఇంకా సెట్స్‌పై ఉండగానే బ్రేక్ సైతం తీసుకోకుండా ఇప్పుడిప్పుడే పేరు సంపాదించుకుంటున్న హీరో సాయి శ్రీనివాస్ కొత్త చిత్రం షూటింగ్‌లో వెంటనే పాల్గొనడం అతనిలోని కమిట్‌మెంట్‌కు దర్పణంగా నిలుస్తుందని నిర్మాతలు వెల్లడించారు. చిత్రంలో ఇద్దరు హీరోయిన్లు ఉంటారని, వారెవరన్నది త్వరలో వెల్లడిస్తామని, రచయిత అబ్బూరి రవి, ఛాయాగ్రాహకుడు చోటా కె.నాయుడు, సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్ ఈ చిత్రానికి పనిచేయడం చాలా ఆనందంగా ఉందని నిర్మాతలు తెలిపారు. విజయవంతమైన చిత్రాలకు కో-డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో దర్శకుడు శ్రీనివాస్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తారన్న నమ్మకం ఉందన్నారు.


బెల్లంకొండ సాయిశ్రీనివాస్

కణం నాకు ప్రత్యేకమైన సినిమా

సాయిపల్లవి

ఛలో చిత్రంతో తాజాగా హిట్‌ను అందుకున్న నాగశౌర్య, ఫిదా, ఎంసీఏ చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకులను అలరించిన సాయిపల్లవి నాయకానాయికలుగా నటించిన చిత్రం కణం. విజయ్ దర్శకుడు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై ఎన్.వి.ఆర్. సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ప్రీ రిలీజ్ వేడుక ఈ నెల 5న హైదరాబాద్‌లో జరగనుంది. కాగా ఈ వేడుకలో సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని ఎన్‌విఆర్ అధినేత వెల్లడించారు. సినిమా గురించి సాయిపల్లవి మాట్లాడుతూ, తల్లి, కూతురికి మధ్య ఉండే భావోద్వేగాల ఆధారంగా ఉంటుంది. నేను ఏదైనా సినిమా చేస్తున్నప్పుడు అందులో నా పాత్రకు ఎలా న్యాయం చేయగలను అనేది చూసుకంటాను. దర్శకుడు ఈ కథ చెప్పి, ఇందులో నేను తల్లి పాత్ర చేయాలి అని అడిగినపుడు పాత్రలోని ఎమోషన్స్‌ను పండించగలనా? అని అనుకున్నాను. ఎందుకంటే ఇలాంటి పాత్ర ఇదివరకు నేను చేయలేదు. ఇలా సినిమా గురించి దర్శకుడు, నేను చాలా చర్చించుకున్నాం. చిత్రంలో నాకు కూతురిగా కనిపించే వెరోనికాతో చాలా సమయం గడిపాను. మేమిద్దరం నిజంగానే తల్లీకూతుళ్లలా కలిసిపోయాం. అందువల్ల సినిమాలో కనిపించే ఎమోషన్స్ అన్నీ చాలా సహజంగా ఉంటాయి. దర్శకుడు ఎంతో సహకారం అందించారు. సన్నివేశాల పరంగా తనకు ఏం కావాలో అన్నది దర్శకుడికి స్పష్టంగా తెలిసినపుడు నటీనటుల పని చాలా సులువు అవుతుంది. నటిగా ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైంది. పాత్రని ఎంతో ఇష్టపడి చేశా అని అన్నారు.


సాయిపల్లవి నాగశౌర్య

ఈ చిత్రానికి నిరవ్‌షా, శ్యామ్ సి.ఎస్., ఎల్.జయశ్రీ, స్టంట్ సెల్వ, ఆంటోని, విజయ్, సత్య, పట్టణం రషీద్, ఎం.ఆర్.రాజకృష్ణన్, కె.మణివర్మ, రామసుబ్బు, సప్నషా, వినయదేవ్, మోడేపల్లి రమణ, కె.భార్గవి, ప్రత్యూష, ఎస్.ఎం.రాజ్‌కుమార్, ఎస్.శివశరవణన్, షియామ్ తదితరులు పనిచేస్తున్న సాంకేతికవర్గం.

హీరోలు చేయలేనిది మేం చేస్తాం...

బాలీవుడ్‌లో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నారు నవాజుద్దీన్ సిద్ధికీ. ఆయన నటించిన గ్యాంగ్స్ ఆఫ్ వాసేన్‌పూర్, లంచ్‌బాక్స్, ఫ్రీకి అలీ, భజ్రంగీ భాయిజాన్ లాంటి చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులను మెప్పించింది. పరిధి దాటి నటించడం కథానాయకులకు సాధ్యం కాదు..కానీ నటులు ఆ పని చేయగలరు అంటున్నారు నవాజుద్దీన్. గత అరవై ఏళ్లుగా బాలీవుడ్‌లో ఒకే తరహా హీరోయిజాన్ని చూస్తున్నామని, అయితే నటులకు కొత్త తరహా పాత్రలు చేసే అకాశం ఉంటుందని చెబుతున్నారు. హిందీ సినిమాలో గొప్ప మార్పేమీ రాలేదని, మూస అలాగే ఉందని బాహాటంగా చెప్పారు. తాజాగా నవాజుద్దీన్ మాట్లాడుతూ....ఒకే తరహాకు ఓ హీరో కట్టుబడుతాడు. కానీ నటులుగా మేము విలక్షణ పాత్రలు చేసే అవకాశం ఉంటుంది. గత అరవై ఏళ్లలో బాలీవుడ్ సినిమా హీరో అంటే నాయికల పక్కన నృత్యాలు చేయడం, ప్రతి నాయకలతో పోరాటాలు చేయడమే చూస్తున్నాం. అంత పోరాటం చేశాక కూడా అందంగానే ఉంటాడు హీరో. మేము ప్రతి చిత్రంలో ఓ కొత్త తరహా పాత్రలు చేసే ఆస్కారం ఉంటుంది. హిందీ చిత్ర పరిశ్రమలో గతంలో కొందరు దర్శకులు గొప్ప చిత్రాలు చేశారు. ప్రస్తుతం మన సినిమా బాగా మారింది అనే విషయాన్ని అంగీకరించను. ఇంకా మార్పు రావాల్సి ఉంది. అన్నారు.


నవాజుద్దీన్ సిద్ధికి